# రచన : కలియుగ నారద

## శ్రీ సాలిగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయం,

యోగిమల్లవరం, తిరుచానూరు.



# VEDAM
by Kaliyuga Narada, (Tirumala -Tirupati - Tiruchanoor)

**ఓం నమో వేంకటేశాయ**

# వేదం

**రచన:**

**కలియుగనారద**

**శ్రీ సాలిగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయం**

**యోగిమల్లవరం, తిరుచానూరు.**

© 2017 సర్వహక్కులు రచయితవి. **mail id:** kaliyuganarada@yahoo.in

విజ్ఞప్తి : ఈ పుస్తకంలో ఏ భాగాన్నయినా పూర్తిగా కానీ, కొంతకానీ కాపీరైట్ హోల్డర్ మరియు రచయిత నుంచి ముందుగా రాత పూర్వకంగా అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా కాపీరైట్ చట్టరీత్యా నేరం.

- రచయిత

# వేదం


| | | |
|---|---|---|
| 1. | స్తుతి ప్రియాయ నమః | 1 |
| 2. | పరమాత్మకు ఆహ్వానం | 5 |
| 3. | ఓం నమో వేంకటేశాయ... స్తుతి | 10 |
| 4. | దీనజన బంధువుకు నైవేద్యం | 30 |
| 5. | సర్వజగద్రక్షకుడికి... ప్రార్థన | 32 |
| 6. | సంకల్పంతో ఆశీస్సులు | 59 |
| 7. | వైదిక ప్రార్థన... ఆశీర్వచనం | 76 |
| 8. | కృతజ్ఞతా... నీరాజనం | 79 |
| 9. | వేదమార్గంలో పరమాత్మ చెంతకు | 80 |

# స్తుతి ప్రియాయ నమ:

పరమాత్మ లీలలను, రూపాన్ని, క్రియలను ఆయనకే స్తుతి రూపంలో వినిపించాలని... తద్వారా ఆయన అనుగ్రహాన్ని, రక్షణను పొందాలని... తమను కూడా అలాగే రక్షించమని గుర్తు చేయాలని... ఇలా అనేక కారణాలతో వేద కాలం నుంచి ఇప్పటి వరకు దైవ స్తుతి దైనందిన జీవితంలో ఒక భాగంగా వుంటోంది. నాలుగు వేదాల్లో స్తుతి ఎందుకు చేసేవారో వివరించే మంత్రాలను ఓ ప్రత్యేక అధ్యాయంగా ఇస్తున్నాం. తద్వారా వేదాన్ని అర్థం చేసుకోవటానికి వీలవుతుంది.
అయితే వేదంలో అనేక అనేక దైవాలను పేర్కొన్నారు. విశ్వగురువు విష్వక్సేనుల వారి అనుగ్రహంతో వేదాన్ని ఒకే దేవుడికి వర్తింపజేశాం.
వేదంలో ఏ దేవుడిని స్తుతించినా, ప్రార్థించినా ఆ మంత్రంలో వేంకటేశ్వరస్వామిని దర్శించాం. స్తుతి ఎందుకో ఈ అధ్యాయంలో తెలుసుకోగలం.

## దేవుడు ఒక్కరే...

## బ్రహ్మోత్సవ ఉపనిషత్తు చదవగలరు

ఇప్పటికే మనం అందించిన "బ్రహ్మోత్సవ ఉపనిషత్తు" పుస్తకంలో దేవుడంటే ఎవరో... దేవుడు ఒకరే... ఎలాగో... ప్రత్యేక అధ్యాయంలో ఇచ్చాం. ఆ పుస్తకంలోని ఆ అధ్యాయాన్ని చదువుకోగలరు.

## ఈ స్తుతిని వేంకటేశ్వరస్వామి వినును గాత

మా స్తోత్రరూప, శస్త్రరూప వాక్కును మా ముందుకు వచ్చి వేంకటేశ్వరస్వామి వినును గాత. (సా ఉత్తరార్చిక 9వ అ. 7వ ఖం.4.1)

వేంకటేశ్వరుని తప్ప ఇతరులను స్తుతించకండి. ఆధ్యాత్మికంగా బలహీనులు కాకండి. (సా ఉత్తరార్చిక 11వ అ. 2వ ఖం.2.1)

ఓ వేంకటేశ్వరా! మేము మీ వారము. స్తుతించుటకు మిమ్మల్ని మించిన దైవం లేరు. మీరు మా స్తుతులను వాంఛించండి. (ఋ 57.4)

ఓ వేంకటేశ్వరా! మీరే మానవులకు సుఖములు ప్రసాదించగలరు. అన్యులకు సాధ్యపడదు. మేము మిమ్మల్నే స్తుతించుచున్నాము. (ఋ 84.19)

ఓ వేంకటేశా! మీరు తప్ప సుఖదాత మరి లేడు. కావున మిమ్మల్నే స్తుతులతో కీర్తించుచున్నాను. (సా ఉత్తరార్చిక 19వ అ. 1వ ఖం.5.1)

బహుస్తుతుల, బహు ఆహ్వానములతో వేంకటేశ్వరుని యశస్సును గానము చేయండి. వేంకటేశ్వరుని మాత్రమే మీ స్తుతులచే కీర్తించండి. (అ 20వ కాండ 5వ అ. 24.4)

ఎవడు తన శక్తిచే ద్యావాపృథ్వులను, పర్వతములను, జలములను తనయందు దాల్చినాడో అట్టి వేంకటేశ్వరుని కీర్తించండి. (అ 20వ కాండ 5వ అ. 24.5)

పరమాత్మ ఈ స్తుతులు మిమ్ము ఉప్పొంగించును. మీకు హర్షం కలిగించును గాత. మిమ్మల్ని అర్చించినవాడు అల్పుడు అయినను వానిని అనల్పుని చేతురు గాత. (ఋ 81.2)

ఓ వేంకటేశ్వరా! మీ తేజము వలననే మీరు స్తుతించబడుచున్నారు. (య 27.38)

ఓ వేంకటేశ్వరా! మిమ్మల్ని పూర్వపు భృగువులు స్తుతించినారు. పితరులు స్తుతించినారు. పూర్వపు, ప్రస్తుత యజ్ఞకర్తలు స్తుతించినారు. నేను మిమ్మల్ని అట్లే స్తుతించుచున్నాను. (య 4వ ప్ర. 9 అనువాకములో 1వ పేరా)

వేంకటేశ్వరా! మా ఈ స్తోత్రములు మీకు ప్రియములు కావలెను గాత. (ఋ 30.5)
సుఖప్రదములగు వాక్కుల నుతింతుము గాత. (ఋ 54.3)

## పరిపూర్ణ స్తుతులతో...

యజ్ఞగృహమున వేంకటేశ్వరుని పరిపూర్ణ స్తుతులచే అర్పించుచున్నాము. ధనదాతకు అసంపూర్ణ స్తుతి ఉపయుక్తము కాదు. కావున పరిపూర్ణ స్తుతులచే అర్పించుచున్నాము. (అ 20వ కాండ 3వ అ. 4.1)

## తేనకన్నా తీపి పదములతో...

గోవులను నిరోధించని స్తుతిమంతుడగు ప్రకాశకుడగు వేంకటేశ్వరుని నేతికన్న, తేనెకన్న తీపి పదములచే స్తుతించండి. (అ 20వ కాండ 5వ అ. 28.2)

## స్తుతులు వేంకటేశ్వరుని అందేలా...

బంతి విసరువాడు అందుకొను వానిని దృష్టిలో ఉంచుకొని విసరుచున్నాడు. స్తోతలారా! ఆ విధముగనే స్తుతులు వేంకటేశ్వరుని అందునట్లు గానము చేయండి. మంత్రవాణితో వాణిని దాటండి. (అ 20వ కాండ 7వ అ. 18.1)

## స్తుతులపై మనసు ఉంచి...

ప్రాచీన మహా స్తుతులచే వేంకటేశ్వరుని అర్పించండి. మనసు స్తుతులందు ఉంచండి. (అ 20వ కాండ 9వ అ. 823.1)

**స్నేహితుడిగా... తండ్రిగా...**
ప్రియమిత్రుని స్తుతించు రీతి వేంకటేశ్వరస్వామిని కీర్తించుచున్నాను. (య 27.42)
వేంకటేశ్వరస్వామితో స్నేహం కోసం స్తోత్ర రూపంలో స్తుతిస్తున్నాను. (ఋ 6వ మం. 19.13)

వేంకటేశ్వరా! నీవు స్వయం భువుడవు. తండ్రి పుత్రుని గ్రహించిన రీతి మీరు స్తోత్రములను గ్రహించుము. (ఋ 3వ మం. 15.2)

**పరిచర్యగా... పరమాత్మ స్తుతి..**
మానవులు దేవాభిలాషులు. వారు స్తుతుల ద్వారా నీకు పరిచర్యలు చేయుదురు.
(ఋ 4వ మం. 11.5)

**కృతజ్ఞతతో స్తుతి**
వేంకటేశ్వరస్వామి మాకు ఇచ్చిన భృతికి సమముగా మేము అతనికి అభినవ స్తుతులు సమర్పించుచున్నాము. (ఋ 8వ మం. 55.11)

**ఆచమనంతో తృప్తిపరిచినట్టు... స్తుతి...**

జీవజంతువులకూ... మనుషులకూ నీరు ఇవ్వటం ద్వారా అవి తృప్తి పొందుతున్నాయి. అలాగే స్తోతలు స్తోత్రములు చదివి ఆ పరమాత్మను తృప్తి చెందింతురు. (ఋ 2వ మం. 13.5)

**పరమాత్మ దినదినాభివృద్ధి కోసం..**
నదులు సముద్రమును నింపినట్లు స్తోతలు మహా స్తుతులతో మీకు దినదినాభివృద్ధి కలిగింతురు. (సా ఉత్తరార్చిక 1వ అ. 6వ ఖం.4.2)

పిల్లకాలువను మడుగులు నింపును. అట్లే స్తుతులు అన్నియు వేంకటేశ్వరుని చేరుచున్నది. అతని బలమును పెంచుచున్నవి. (ఋ 52.7)

**పరమాత్మను పొందేందుకు**
వేంకటేశ్వరా ! స్తుతివచనములతో మిమ్ములను మేము పొందగలము. (ఋ 8వ మం. 24.6)

**వేంకటేశ్వరుని ప్రసన్నం చేసుకోవటానికి**

వేంకటేశ్వర స్వామి మా స్తుతికి ప్రసన్నుడు అగును గాత. (ఋ 2వ మం. 35.1)
ఓ వేంకటేశ్వరా! అభిషవించునపుడు, స్తుతులద్వారా మిమ్మల్ని ప్రసన్నులను చేయుటకు హంసల శబ్దోచ్చారణవలె స్తుతి మంత్రములను ఉచ్చరిస్తున్నాం. (ఋ 3వ మం. 53.10)

ఓ వేంకటేశ్వరా! మిమ్మల్ని ప్రసన్నుని చేయుటకు, సంతోషింపజేయటానికి, మాకు సుఖములు కలుగుటకును మేము స్తుతిస్తున్నాము. (ఋ 9.4), (ఋ 25.3) (ఋ 26.5)

వేంకటేశ్వరా! ప్రార్థించగనే మీరు ప్రసన్నుడు అవుతారు. మిమ్మల్ని స్తుతించినవారి కోరికలను బండికి ఇరుసువలె కూర్చెదరు. (ఋ 30.14, 15)

పూజలకు ప్రసన్నులు కావలెను. (ఋ 5వ మం. 46.2)

అత్యంత శ్రేష్ఠమగు పరిచర్యలు చేయుదుము. స్తుతింతుము. నీవు ప్రసన్నుడవగుము. (ఋ 5వ మం. 25.3)

నారాయణా! మిమ్ము స్తుతులతో ఆరాధిస్తే మీరు ప్రసన్నులు అవుదురు గాత. (సా పూర్వార్చిక 1వ అ. 8.2)

**అనుగ్రహం కోసం స్తుతి...**
: నిన్ను స్తుతించువాడు నీ అనుగ్రహ పాత్రుడు అగును. (ఋ 4వ మం. 4.6)

ఓ వేంకటేశ్వరా! మీరు అనుగ్రహబుద్ధి గలవారు. మిమ్ము మేము పూజించుచున్నాము. స్తుతిరూపము. మీ మనసునకు నచ్చును గాత. మమ్ము అనుగ్రహింపుము. (య 2వ ప్ర. 14.8)

ఓ వేంకటేశా! మీరు స్తుతులు విని మేల్కొందురు. మమ్ము అనుగ్రహించెదరు గాత. (సా పూర్వార్చిక 1వ అ. 2.5)

**వేంకటేశ్వరుని లీలలనే స్తుతిగా...**
నీరు తోడుకొనుటకు జనులు నూతిచుట్టు చేరుదురు. మీరు కోట్లకొలది జనులకు చూపిన మహత్కార్యములనే మేము స్తుతులుగా అర్చిస్తున్నాము. (ఋ 55.8)

**నైవేద్యం.. స్తుతి...**
నరునకు అన్నమువలె, ఓ వేంకటేశ్వరా! మీకు స్తుతులను నైవేద్యంగా సమర్పించుకుంటున్నాము. (ఋ 61.2)

**పరమాత్మకు రథం ... స్తుతి...**
రథము నిర్మించువాడు రథమును యజమాని వద్దకు పంపును. అట్లే ప్రశంసాత్మకమయిన స్తుతులను వేంకటేశ్వరునకు పంపుచున్నాను. శస్త్రములవంటి శుభంకర వచనములు సమర్పిస్తున్నాను. (ఋ 61.4)

సుందర స్తోత్రములను రథమువలెను, వస్త్రమువలెను మేము నీకు అర్పింతుము. (ఋ 5వ మం. 29.5)

**వేంకటేశ్వరునికి ప్రియంగా... స్తుతి...**
ఓ వేంకటేశ్వరా! మా స్తుతులు మీ మనసుకు, హృదయానికీ, ప్రియములు కావలెను గాత. (ఋ 73.10)

ఓ వేంకటేశ్వరా! మిమ్మల్ని సంతోష పెట్టునట్లు స్తుతించుటకు మాకు శక్తిలేదు. (ఋ 76.1)

**వేంకటేశ్వరుడు సదా వెంట వుండేందుకు... స్తుతి...**
ఓ వేంకటేశ్వరా! నేను కవిని. మీకు నలుదిశల ప్రకాశము కలుగునట్టి అత్యుత్తమ స్తోత్రమును రచించినాను. మీరే మాకు మాతాపితరులు. మీరు సర్వదా మా వెంట ఉండవలెను. మాకు తృప్తి కలిగించు పదార్థములను ప్రసాదించవలెను. పాలించవలెను గాత. (ఋ 185.10)

**వేంకటేశ్వరుని సంతుష్టుని చేసేందుకు... స్తుతి**
గోపాలుడు గడ్డి అందించి గోవులను సంతుష్టులను చేయును. అట్లే నీ నలువైపుల ఉక్థలు చదివి నిన్ను సంతుష్టుని చేసెదము. (ఋ 8వ మం. 81.12)

ఓ వేంకటేశ్వరా! మా స్తుతులను గ్రహించండి. సంతుష్టులు కండి. (య 1వ ప్ర. 13.8)

**వేంకటేశ్వరస్వామి ఆనందం కోసం... స్తుతి...**
ఓ వేంకటేశ్వరా! మిమ్ము ఆనందపరచ దలచినందున మేము సుబుద్ధులము అయినాము. కావున మరణము వరకు మిమ్మల్నే స్తుతింతుము. (కృ.య 6వ ప్ర. 12.10)

ఓ వేంకటేశ్వరా! మా స్తోత్రములను విని మీరు ఆనందించెదరు గాత. (సా పూర్వార్చిక 3వ అ. 4.10)

**ఆశీర్వాదం కోసం**
స్వామి! మీరు మిమ్మల్ని స్తుతించు వారిని ఆశీర్వదించుదురు గాత. (సా పూర్వార్చిక 6వ అ. 4.11)

**వస్త్రాదిభూషణాల్లా... స్తుతి...**
ఓ వేంకటేశ్వరా! మామ కూతురునిచ్చునపుడు అల్లునగు వస్త్రాది భూషణములచే అలంకరించినట్లు నేను మీ కొరకు ఈ స్తోత్రమును అలంకరించినాను. (ఋ 10వ మం. 39.14)

**వేంకటేశ్వరుడు ఇష్టపడాలని... స్తుతి...**
ఓ వేంకటేశ్వరా! మా స్తుతులు వర్ధిల్లునవి. అవి మిమ్మల్ని చుట్టుకొనును గాత. మా సేవలు మీరు ఇష్టమగును గాత. (య 3వ ప్ర. 1.14)

**ద్యులోకం నుంచి స్వామిని ఆకర్షించేందుకు... స్తుతి...**
నేను వత్సుడను. మిమ్ము స్తుతించుచున్నాను. మీ మనసునకు ఆనందము కలిగించుచున్నాను. స్తుతులతో మిమ్ము ద్యులోకము నుండి ఆకర్షించగలము గాత. (సా పూర్వార్చిక 1వ అ. 1.8)

మేము చేయు స్తుతులు ఆడపడచుల వంటివి. అవి మిమ్ము కీర్తించును. దరికి చేరును. వాయువు వలె ప్రజ్వలింప చేయును. స్థిరపడును. (సా పూర్వార్చిక 1వ అ. 2.3)

**వేంకటేశ్వరునికి ఆత్మీయులు కావటానికి... స్తుతి...**
ఓ వేంకటేశా! మిమ్ము స్తుతించు వారిని మీరు, మీ ఆత్మీయులుగా చేసికొనెదరు గాత. (సా ఉత్తరార్చిక 12వ అ. 2వ ఖం.1.2)

**వేంకటేశ్వరస్వామిని.. తమవాడిగా చేసుకోవటానికి...**
ఓ వేంకటేశా! మిమ్మల్ని తమ వారిగా చేసికొనదలచిన వారు ఏ ప్రయోజనము ఆశించి మిమ్ము స్తుతించుచున్నారో, మేము అట్లే మిమ్ము స్తుతించెదము. మేమూ మీ వారలము అగుదుము గాత. (సా ఉత్తరార్చిక 2వ అ. 1వ ఖం.3.1), (సా ఉత్తరార్చిక 6వ అ. 3వ ఖం.2.2)

**ఫల ప్రదాత కోసం :**
విద్వాంసుల స్తుతులకు సంతుష్టుడవగుము. ఫలప్రదాతవు అగుము. (ఋ 27.9)

**స్తోత్రం వల్ల రక్ష/పాపవిముక్తి :**
ఏ స్తోత్రము ద్వారా మాకు దేవతల రక్షణ కలుగునో, దేనివలన పాపపు సీమను అతిక్రమించగలమో అట్టి స్తోత్రమును ఉచ్చరింతుము. (ఋ 5వ మం. 45.11)

**స్తుతితో... రక్షణ...**
పరమాత్మ! మిమ్మల్ని పూర్వ ఋషులు వారి రక్షణ కొఱకును, ఆహారము కొఱకును స్తుతించినారు. (ఋ 48.14)

వేంకటేశ్వరా! మేము మిమ్మల్ని స్తుతించుచున్నాము. మాకు తరగని సుఖములను ప్రసాదించండి. ఇనుప కవచము వంటి రక్షణను అనుగ్రహించండి. పాపముల నుండి కాపాడండి. (ఋ 58.8)

ఓ వేంకటేశ్వరా! రక్షింపుము. నిన్ను స్తుతించువారిని గుర్తింపుము. (ఋ 10వ మం. 93.11)

వెంకటరమణా! మమ్ము రక్షించుమని స్తుతించి మిమ్ము అర్థించుచున్నాము. (సా పూర్వార్చిక 1వ అ. 5.4)

భగవాన్! మేము మా రక్షణకు సుందర స్తుతులచే మిమ్ము నుతించుచున్నాము. (సా పూర్వార్చిక 4వ అ. 3.8)

లోకములకు ప్రభువగు వేంకటేశ్వరస్వామిని చక్కని స్తుతులచే నుతించండి. అతడు మమ్ము శత్రువుల నుండి రక్షించును గాత. (అ 6వ కాండ 4వ అ. 2.1)

**సుఖముల కోసం... స్తుతి...**
ఓ వేంకటేశ్వరా! సుఖములనిచ్చు స్తుతులన్నియు మీ యందే ఉన్నవి. (య 4వ ప్ర. 46.3)

**ఘన కార్యాలు చేసేందుకు .. స్తుతి...**
ఘన కార్యములు చేయుటకు, బలసాధ్య కార్యములు

చేయుటకు పూజించవలసి ఉన్నది.(ఋ 10వ మం. 50.2)

## స్తుతితో... సమృద్ధి...

వేంకటేశ్వరుడు పాపి అగు స్తోతకూ విశాల గృహమున నివసించు ఉపాయము చేయును. హింసక పరిచారకునికి సహితము సమృద్ధిని ప్రసాదించును. (ఋ 5వ మం. 65.4)

## స్తుతితో... సత్కర్మలకు పరమాత్మ రక్ష

యోగ్యులు సత్కర్మము చేయుచున్నారు. నిన్ను కీర్తించుచున్నారు. సుఖములు అనుభవించుచున్నారు. ఆ విధముగా మీరు సత్కర్మలను రక్షించుచున్నారు. (ఋ 147.3)

## మంచి కర్మల కోసం...

హింసింపబడనివి, నిరోధింపబడనివి, శత్రుసంహారకములు, కళ్యాణప్రదములు అయిన కర్మలు  మమ్ము ఆశ్రయించవలెను గాత. (ఋ 89.1)

## స్తుతించిన వారికి.. పుత్ర పౌత్రాదులు

వేంకటేశ్వరా! నిన్ను స్తుతించువారు పుత్రపౌత్రాదులు కలిగి ఉన్నారు. అట్లే మాకును పుత్రపౌత్రాదులు కలుగవలెను. (ఋ 97.4)

స్వామి వేంకటేశ్వరా! రక్షణ కోరి  మాటి మాటికి స్తుతించిన వారు... వీర్యవంతులు అయినారు. (ఋ 61.14)

ఓ వేంకటేశ్వరా! స్తుతులతో పూజించగోరు యజమానికి వీరులగు పుత్రులు కలుగుదురు గాత.  (ఋ 8వ మం. 31.18)

ఓ వేంకటేశ్వరా! మా స్తుతులను అందుకుని వీరపుత్ర యుక్త, గోయుక్త ధనమును ప్రసాదించవలెను. అతడు మమ్ము ఎల్లవేళల శుభములిచ్చి పాలించును గాత.
(య 20.54)

## ధనము,కీర్తి, పుత్రులు

మిమ్మల్ని స్తుతించుటకు, మాకు ధనమును కీర్తిని కలుగజేసి, ఈ స్తుతికర్మలను ఆచరించు పుత్రుని ప్రసాదింతురు గాత.  (ఋ 31.8)

## ప్రఖ్యాతుడు కావటానికి...స్తుతి

వేంకటేశ్వరుడు! సర్వదా వృద్ధిశీలుడు. అందరకు స్తుతియోగ్యుడు. మహామహుడు.  యజ్ఞము ద్వారా అనుకూలము చేసికొన్న వ్యక్తియే కర్మలతో ప్రఖ్యాతుడగును.  (ఋ 8వ మం. 59.3)

## పరమాత్మ స్తుతితో...   కీర్తి ...

నారాయణా! మిమ్మల్ని  స్తుతులతో కీర్తించుచున్నాము. మాకు దీప్యమగు కీర్తిని, అన్నమును ప్రత్యక్షముగ ప్రసాదించెదరు గాత. (సా పూర్వార్చిక 5వ అ. 11.2)

## దండ విముక్తి కోసం..

మేము దండ విముక్తులము అగుదుము. నిన్ను స్తుతింతుము (ఋ 24.15)

## ధనముల కోసం

తమను స్తుతించువారికి ఆ వేంకటేశ్వరస్వామి ధనములు ప్రసాదింతురు గాత. (ఋ 64.5)

మంత్రములకు లభించువాడును, మహామహుడగు వేంకటేశ్వరస్వామిని సంసార సముద్రాన్ని దాటించు నావ వలె స్తుతించండి. బహుప్రసిద్ధుడు, ప్రసన్నదాయకుడగు కొండలరాయడుకి మీ స్తుతలు వినిపించండి. ఆ నారాయణుడు మీకు మరింత ధనము ఇవ్వగలడు. (ఋ 8వ మం. 85.11,12)

ఓ వేంకటేశ్వరా! గోతముడు ధనముకోరి స్తుతివాక్కులతో మిమ్మల్ని సేవించినాడు. మేము కూడా అట్లే సేవింతుము గాత. (ఋ 78.2) అన్నము కోసం అంగిరములు అన్నము కోరి మిమ్మల్ని స్తుతించినారు. మేము కూడ అట్లే స్తుతింతుము గాత. (ఋ 78.3)

ఓ వేంకటేశా!  మిమ్ము స్తుతించు వారికి ఇష్ట కామ్య సాధకమగు ధనమును ఇచ్చుదురు గాత.  (సా ఉత్తరార్చిక 13వ అ. 6వ ఖం.3.2)

ఓ వేంకటేశా! మీరు స్తోతలకు మరింత ధనము, సౌభాగ్య ధనము, అనుభవయోగ్య ధనము ఇచ్చుదురు గాత.  (సా ఉత్తరార్చిక 20వ అ. 5వ ఖం.2.5)

## దీప్తివంతులు అవటానికి..

ఓ వేంకటేశ్వరా! బాధలలో ఉన్నపుడు మిమ్మల్ని స్తుతించేవారు... దీప్తివంతులు అగుదరు గాత. (ఋ 4వ మం. 23.4)

## వీరులు... నేతలు కావటానికి...

పరమాత్మ యొక్క శ్రేష్ఠ కర్మను స్తుతించువారు వీరులు, నేతలు అగుదురు గాత. యుద్ధమున ఆసురీమాయను అణచి వేతురు గాత. (ఋ 7వ మం. 1.10)

పరమాత్మ యొక్క శ్రేష్ఠ కర్మను స్తుతించువారు వీరులు, నేతలు అగుదురు. యుద్ధమున ఆసురీమాయను అణచి వేతురు గాత. (ఋ 7వ మం. 1.10)

## యుద్ధంలో విజయం కోసం

ఓ వేంకటేశ్వరా ! మీ  స్తోత విజయము కొరకు యుద్ధమున మీరు ఆయుధము ధరింతురు గాత. స్తోతలను స్తుత్యులను చేయదురు గాత. (ఋ 10వ మం. 48.9)

## సుఖముల కోసం..

ఓ వేంకటేశ్వరా! మా స్తుతులతో, పూజలతో మీరు సుఖవంతులు కండు. నాకు సుఖములు కలిగించండి.  (య 1వ ప్ర. 13.9)

మిమ్ము స్తుతించువారు సుఖింతురు గాక. (సా పూర్వార్చిక 1వ అ. 4.4), (సా పూర్వార్చిక 1వ అ. 9.7)

### కోరికలు తీరటానికి

ఓ వేంకటేశా! మా కోరికలు తీరుటకు మిమ్ము స్తుతించుచున్నాము. (సా పూర్వార్చిక 1వ అ. 5.5)

నారాయణా! ఈ స్తుతి హితకారి, రమణీయము, ధనసహితము, నిరాటంకము, సర్వప్రాప్యము అగునుగాత. (సా ఉత్తరార్చిక 7వ అ. 3వ ఖం.2.2)

### బలాఢ్యుడు కావటానికి.

ఓ వేంకటేశా! మిమ్ములను స్తుతులతో అర్చించు వానిని గెలువ గలవాడు ఉండడు గాత. అతని బలములు అందరు వినదగినవై యుండును గాత. (సా ఉత్తరార్చిక 12వ అ. 5వ ఖం.1.2)

### రోగరహితులు కావటానికి...

గిరీశా! నిన్ను మంగళకర స్తుతి రూప వచనములచే ప్రార్థించుచున్నాను. మమ్ము, సమస్త ప్రాణిజాలమును రోగరహితులను, మంచి మనసుకల వారుగా చేయుదువు గాత. (కృ.య 4వ కాం. 5వ ప్ర. 1.5)

### స్తుతితో... ఆయువు

స్వామి మిమ్మల్ని స్తుతించుచున్నాము. ఆయువు కోరుచున్నాను. ఆయువును తగ్గించరు గాత. (ఋ 24.11)

స్తుతించి హవిస్సులు అర్పించు విద్వాంసులకు ఆ స్వామి... సంపూర్ణ ఆయువు కలిగింపుము గాత. (ఋ 73.5)

### మరణం నుంచి దూరంగా...

ఓ వేంకటేశా! మిమ్ము స్తుతించువాడు మిమ్ము వదలకుండవలెను. యముని బాటన పోకుండును గాత. (ఋ 38.5)

వేంకటేశ్వరుడు... శత్రుంజయుడు. వరణీయుడు. బలప్రదాత. స్వర్గజలస్వామి. దేవ, మానవుల కొరకు భూలోక, స్వర్గలోకములను కల్పించినవాడు. అట్టి వేంకటేశ్వరుని స్తోతలు, యజమానులు మధుర కీర్తనలచే స్తుతించుచున్నారు. (అ 20వ కాండ 1వ అ.11.8)

వేంకటేశ్వరుడు మహాదాత. మహానుడు. మహాధరుడు. సత్యశీలుడు. మహాబలశాలి. జలపాతము వంటి దుర్ధర్షుడు. విశ్వమును పోషించగలవాడు. అట్టి వేంకటేశ్వరుని స్తుతించుచున్నాము. (అ 20వ కాండ 2వ అ. 2.1)

వేంకటేశ్వరునికి అభిముఖముగ నిలిచి హృదయ పూర్వకముగ ఆయన్ను స్తుతించుచున్నాము. మా స్తుతులు స్వర్గప్రదములు, పరస్పర సమ్మిళితములు, వేంకటేశ్వరుని చేరునవి అగుచున్నవి. పిల్లలను కనుతల్లి భర్తను ఆలింగనము చేసికొన్నట్లు పుత్రాదులు తండ్రిని చుట్టుకున్నట్లు మా స్తుతులు రక్షణ కొరకు వేంకటేశ్వరుని ఆశ్రయించుచున్నవి. (అ 20వ కాండ 2వ అ. 4.1)

## స్తుతి నైవేద్యం...

మా వేంకటేశ్వరునికి... అన్నమువంటి స్తుతిని అర్పించుచున్నాను. (అ 20వ కాండ 4వ అ. 2.2)

# పరమాత్మకు ఆహ్వానం...

పరమాత్మ పిలిస్తే పలుకుతారు. ఆహ్వానిస్తే వస్తారు. వేద మంత్రాలు దీన్నే చెప్పింది. యజ్ఞం, యాగం, హెూమం చేసేపుడు దైవాన్ని ఆహ్వానించటం వేదధర్మం. ఆగమోక్త పూజల్లో చేసే 16 (షోడష) ఉపచారాల్లో ఆవాహన ఒకటి. వేద ఆహ్వానానికి ప్రతిరూపమే ఆవాహన. వేదంలో ఎన్నో రకాల దేవీదేవతలను ఇలా ఆహ్వానిస్తూ మంత్రాలున్నాయి. ఒక్కో గుణాన్ని, ఒక్కో అవసరానికి ఒక్కో దేవుడిని పేర్కొనటం వేదంలో వున్నది.
దేవుడు ఒక్కడే...
వేదంలో రక రకాల దేవుళ్లను ఆహ్వానించటానికి వినియోగించిన మంత్రాలతో ఆ ఒకే ఒక్క దేవుడిని... ఆహ్వానిస్తే ఎలా వుంటుందో తెలిపిదే... "పరమాత్మకు ఆహ్వానం" అనే ఈ అధ్యాయం.
ఈ అధ్యాయంలోనూ, తదుపరి అధ్యాయంలోనూ వున్న మంత్రాలను రోజుకు కొన్ని కొన్ని అయినా మీ ఇంట్లో తెలుగులోనే మనసులో అయినా సరే... అప్పుడప్పుడు చదవండి. ఫలితం చూడండి.

సత్యప్రకాశకులు, ప్రశస్త తేజోవంతులైన వేంకటేశ్వరా!. మీకు ఆహ్వానం... (ఋ 23.5)

ఓ వేంకటేశ్వరా! మా త్రికాల పూజలకు... మా ఇంటికి మూడు పూటలా రండి (ఋ 34.4)

ఓ పరమాత్మ! మీ నివాస స్థానము బాధారహితము. మా వద్దకు రండి. (ఋ 3వ మం. 51.7)

### స్తుతులను ఆలకించటానికి.. రండి...

వేంకటేశ్వరా! మేము మిమ్మల్ని స్తుతించబోతున్నాము. మా స్తుతులు వినుటకు ఓడలలోను, నేలమీద రథములమీదను రండు. (ఋ 46.7)

ఓ వేంకటేశ్వరా! మీకు నచ్చిన, మనోహరమగు స్తుతులచే స్తుతించుచున్నాను. పరమోత్తమ ద్యులోకము నుండి ఇచటికి ఆహ్వానించుచున్నాను. దయచేసి రండి. (సా ఉత్తరార్చిక 8వ అ. 6వ ఖం.1.1)

వేంకటేశ్వరా! మిమ్ము స్తుతిమంత్రములతోను, పూజా మంత్రములతో, మాకు అభిముఖముగా ఆహ్వానిస్తున్నాం. (ఋ 47.10)

మా స్తుతులు వినేందుకు , స్తోత్రములు దయచేసి విచ్చేయండి (ఋ 142.13)

స్వామి! మేము నిత్యం మీ స్తుతులు గానము చేస్తున్నాము. ఇకపై కూడా గానము చేస్తాము. దయచేసి విచ్చేయండి. (య 26.13)
లోక రక్షకుడు, దీర్ఘబాహువు, జగత్పాలకుడు, ధనదాత, బృహత్ స్తుతులు గల వేంకటేశ్వరుడిని ఆహ్వానించుచున్నాము. (సా పూర్వార్చిక 2వ అ. 11.4)

వేంకటేశ్వరా! చక్కని ఉచ్చారణలచే మిమ్మల్ని స్తుతించనున్నాం... ఆలకించటానికి విచ్చేయుము. (సా పూర్వార్చిక 1వ అ. 1.7),(సా పూర్వార్చిక 3వ అ. 6.2), (సా పూర్వార్చిక 2వ అ. 4వ ఖం.1.1), (సా ఉత్తరార్చిక 3వ అ. 2వ ఖం.4.3)

### స్తుతులకు ప్రసన్నులై రండి...

ఓ వేంకటేశ్వరా ! మా స్తోత్రములు మీ చెవిన పడునట్లు సకల దిశలందు ఉచ్చరిస్తున్నాము. మీరు సంతృప్తులై దయచేసి రండి. (ఋ 4వ మం. 29.3)

ఓ పరమాత్మా! మా స్తుతులకు ప్రసన్నులై... రండి. సంపూర్ణ స్తోత్రములను ఆలకించేందుకు దయచేసి రండి. (ఋ 5వ మం. 43.11)

### వేంకటేశ్వరా! మమ్ము రక్షించేందుకు రండి...

ఓ వేంకటేశ్వరా! మమ్ము రక్షించటానికి అతి త్వరగా మా వద్దకు రండి. మా వ్యాధులకు చికిత్స చేయండి. (ఋ 8వ మం. 22.10)

వేంకటేశ్వరా! మమ్మల్ని రక్షించేందుకు దయచేసి రండి. (ఋ 23.3), (ఋ 111.4)

### మా అర్చనలు అందుకోవటానికి రండి...

ఓ వేంకటేశ్వరా! సమస్త సైన్యసమేతుడవై సుమనస్కుడవై మా అర్చనలను అందుకొనుము. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 4.25)

ఓ వేంకటేశ్వరా! మేము బంధువుల వలె స్వర్గరక్షకుడ వగు నిన్నే కదా ఆరాధించుచున్నాము. మీరు రండి. (సా ఉత్తరార్చిక 1వ అ. 6వ ఖం.3.2)

### మా పాపాలను పోగొట్టేందుకు రండి...

వేంకటేశ్వరా! సకల పాపములను హరింపచేయుటకు మీకు మా ఆహ్వానం (ఋ 35.3)

### ద్యులోకంలో వున్నా... విచ్చేయండి...

వేంకటేశ్వరా! మీరు దూరంగా ఉన్నా... దగ్గర ఉన్నా... ద్యులోకంలో ఉన్నా... అంతరిక్షమున ఉన్నా.. మా వద్దకు విచ్చేగలరు. (ఋ 107.9)

పరమాత్మ ! ద్యులోకంలో... భూలోకంలో... పర్వతాల్లో... సస్యముల్లో... నీటిలో... ఎక్కడ ఉన్నా... మా కోసం రాగలరు. (ఋ 107.11)

**ఎక్కడ వున్నా.... దయచేసి రండి..**

వేంకటేశ్వరా! మీరు స్వర్గపు దీప్తి స్థానమున ఉన్నా, సముద్ర మధ్యమందు ఎక్కడనో ఉన్నా, భూలోకమున ఎచట ఉన్నా, అంతరిక్షమున ఉన్నా... దయచేసి విచ్చేయండి. (ఋ 8వ మం. 86.5)

వేంకటేశ్వరా! మీరు దగ్గరలో ఉన్నా.., దూరమున ఉన్నా... విచ్చేయండి. పరలోకంలో ఉన్నా మా వద్దకు విచ్చేయండి. (అ 20వ కాండ 3వ అ. 3.4)

వేంకటేశ్వరా! మీరు భూలోక, స్వర్గలోక, మహర్లోకములందు ఎచ్చట ఉన్నా దయతో విచ్చేయండి. (అ 20వ కాండ 6వ అ. 4.6)

వేంకటేశ్వరా! మేము మిమ్మల్ని పూర్వ, పశ్చిమ, ఉత్తర, దక్షిణ దిశల్లో ఏదిశ నుంచి పిలిచినా విచ్చేయండి. (అ 20వ కాండ 9వ అ. 24.1)

వేంకటేశ్వరా! మీరు దూర ద్యులోకమున ఉండుము. లేదా దగ్గరి అంతరిక్షమున ఉండుము. ఈ లోకము నుండి మేము మిమ్ము సర్వత్ర వ్యాపించు కాంతి కిరణముల వంటి స్తుతులతో ఆహ్వానించనున్నాము. దయచేసి రండి. (సా పూర్వార్చిక 3వ అ. 4.2)

వేంకటేశ్వరా! మీరు ఉదయభానుని కాంతులచే ప్రకాశవంతమయిన అంతరిక్షంలో ఆనందంగా ఉండవచ్చు. అయినా మా పూజకు రండి. (ఋ 107.12)

**దర్భాసనముపై ఆసీనులు అవ్వండి...**

దయతో రండి... వచ్చి దర్భాసనమునపై ఆసీనులు కండు. (ఋ 109.5)

ఓ వేంకటేశ్వరా! మీరు మహామహులు. మీరు నా ఆహ్వానమును ఆలకించండి. మాకు సుఖములు కలిగించటానికి ఇచటికి విచ్చేయండి. దర్భాసనమున ఆసీనులు కండి. (య 7.34), (య 33.88), (సా పూర్వార్చిక 1వ అ. 3.3)

**రోగగ్రస్తుల సర్వరక్షణకు... రండి...**

నారాయణ ! మీరు ఉత్తమ పరిపాలకులు. స్తోత్రార్హులు. రోగగ్రస్తులను ఆరోగ్యవంతులుగా చేయగలవారు. సర్వరక్షణతో విచ్చేయండి. (ఋ 117.19)

**సుఖములను ప్రసాదించేందుకు రండి...**

సుఖములు ప్రసాదించు దేవాదిదేవ మీకు మా ఆహ్వానం. (ఋ 127.8)

**ఓ మిత్రుడిలా రండి...**

ఓ వేంకటేశా! మీతో స్నేహము చేయాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. మిత్రలవలె విచ్చేయండి. సంతుష్ట మనస్కులు కండి. అభీష్టఫలములు ఇవ్వండి. మాకు సుఖములు కలిగించుటకు మా వద్దకు విచ్చేయుము. అభ్యుదయము కలిగించుటకు మిత్రసముడవు అగును. (ఋ 10వ మం. 66.14) (ఋ 138.2), (సా ఉత్తరార్చిక 2వ అ. 3వ ఖం.4.3), (సా ఉత్తరార్చిక 4వ అ. 2వ ఖం.2.1)

**మనసును మించిన వేగంతో రండి...**

వేంకటేశ్వరా ! మీ రథము మనసును మించిన వేగముగలది. అది త్రిబంధురకరము. త్రిచక్రము. బంగారము, వెండి, రాగి విశిష్ట సమ్మిశ్రణము గలది. అభీష్ట ప్రదాత్రి. ఆ రథమును సిద్ధము చేయుడు. పక్షులు రెక్కల బలమున ఎగిరినట్లు మీరు ఆ రథమున సుకృతములు చేయువాని ఇంటికి చేరుదురు. (ఋ 183.1)

**మాపై దయతో రండి...**

కొండలరాయుడా! నా తండ్రీ దయతో రమ్ము (ఋ 187.3)

**ప్రసన్న వదనముతో రండి...**

నారాయణ! ప్రసన్నుడవయి, ప్రసన్న వదనమున మా వద్దకు విచ్చేయుము. మాకు హితాభిలాషివి అగుము. (ఋ 3వ మం. 18.1), (ఋ 3వ మం. 35.6)

నీ మనస్సును, నేత్రములను ప్రసన్నముచేసి మాముందు నిన్ను ప్రేరితుని చేయవలెను. (ఋ 3వ మం. 37.2)

**ఏ సమయంలోనైనా రండి...**

వెంకటరమణా! మీరు ఏ సమయంలో అయినా రండి. రాత్రిశేషమున పాలు పితుకుకాలమున ప్రాత: కాలమున, రాత్రిపూట. ఎప్పుడైనా సరే దయచేసి రండి. (ఋ 5వ మం. 76.3)

**బలాన్ని తీసుకుని... రండి...**

పరమాత్మ! సమృద్ధిగా అనాన్నీ, బలాన్నీ తీసికొని మా వద్దకు రండి. (ఋ 5వ మం. 76.4)

**వేగవంతమైన అశ్వంలాగా... రండి...**

దేవా! వృక్షశాఖలవలె మేధావుల స్తోత్రములు అన్నివైపుల వ్యాపిస్తున్నాయి. వేగవంతమగు అశ్వమువలె మా వద్దకు రండి. (ఋ 7వ మం. 43.1, 43.2)

**అన్ని దిక్కుల నుంచి రండి...**

స్వామి! తూర్పు, పడమర, దక్షిణ ఉత్తర దిశలనుండి రండి.

రారండి. సమస్త ప్రజలకు హితవు కలిగించే సంపద తీసికొనిరండి. (ఋ 7వ మం. 73.5)

**శత్రువులను దూరం చేస్తూ రండి...**

వేంకటేశ్వరా! ధనముతో రండి. శత్రువులను దూరము చేస్తూ రండి. మమ్మల్ని భయరహితులను చేస్తూ రండి. ద్వేషులను వేరుచేయుచు రండి. (ఋ 7వ మం. 77.4)

**ఆహ్వానాన్ని ఆలకించండి...**

తండ్రీ ! మిమ్ము ఆహ్వానిస్తున్నాము. ఆలకించండి. రక్షించండి. శుభములు కలిగించండి. (ఋ 10వ మం. 63.11)

**మేమే మీకు రథములం... రండి..**

తిరుమలవాసా! మేము మీకు రథము వంటివారము. మా రక్షణ మరియు సుఖముల కొరకు మిమ్ము ఆహ్వానించుచున్నాము. (ఋ 8వ మం. 57.1)

**మీ రాకను ఆకాంక్షిస్తున్నాం...**

విష్ణుదేవా! నేను మిమ్ము మంత్రయుక్తంగా నమస్కరించి ఆహ్వానించుచున్నాను. మేమంతా మీ రాకను ఆకాంక్షిస్తున్నాము. దయచేసి రండి. (య 21.2)

**మా మనసు అన్యులను ఆశ్రయించకున్నది...**

వేంకటేశ్వరా ! నా మనసు మిమ్మల్ని చేరినది. వదలకున్నది. అన్యులను ఆశ్రయించుకున్నది. దేవాదిదేవా! రాజు సింహాసనము మీద వలె దర్భాసనమున ఆసీనుడవగుము. (అ 20వ కాండ 2వ అ. 4.2)

**సుఖాలతో రండి...**

మీరు మాకు సుఖములు కలిగించుచు విచ్చేయండి. (య 8.4)

**శుభాలతో రండి...**

కళ్యాణకారి! మీరు శుభములను వెంటపెట్టుకుని రావలెను. (య 27.31)

**దేహాలను పటిష్టం చేసేందుకు రండి...**

ఓ వేంకటేశ్వరా! బాల్య, యవ్వన, వృద్ధావస్థలందు మా దేహములను పటిష్టము చేయుటకు మిమ్ము ఆహ్వానిస్తున్నాము. (య 34.48)

**మనసుతో పిలుస్తున్నాం...**

వేంకటేశ్వరా! మా మనసులను, బుద్ధి వృత్తులను ఏకాగ్రము చేసి పిలుస్తున్నాము. దయచేయండి. (య 37.2)

వేంకటేశ్వరా! నేను మంచి మనసున్నవాడను. స్తుతులతో మీ గొప్పతనాన్ని తెలుసుకుని, ఆహ్వానించుచున్నాను. మాకు పుత్ర పౌత్రులనిమ్ము. కీర్తి కలిగింపుము. (య 4వ ప్ర. 46.1)

**పాప విముక్తులను చేసేందుకు... రండి..**

మమ్ము పాప విముక్తులను చేయండి. రండి తొలగిపోకండి. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 13.17)

వేంకటేశ్వరా! మీ తేజస్సుకు నమస్కారము. మీకు ఆహ్వానం. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 1.12)

విష్ణుదేవా! మీరు సముద్రమంతటి గొప్ప వారు. ఆకాశమంతటి విస్తీర్ణులు. వర్ష ప్రదుడవు. ఇహ, పర సుఖములను ఇచ్చువారు. మీరు దయతో మా వద్దకు విచ్చేయండి. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 12.9)

**సకలమూ ఇవ్వటానికి రండి...**

వేంకటేశ్వరా! మాకు గోవులను ఇచ్చుటకు, అశ్వములను ఇచ్చుటకు, రథములు ఇచ్చుటకు కీర్తి కరమగు ధనమును, అన్నపానములను ఇచ్చుటకు విచ్చేయుము.
(సా పూర్వార్చిక 2వ అ. 8.2, 2వ అ. 9.9)

వేంకటేశ్వరా! మిమ్మల్ని ఇచ్చటకు రండి అని ఆహ్వానించుచున్నాము. అందువలన సర్వజనులు మాతో స్నేహము చేయుదురు గాక. సుమనస్కులగుదురు గాక. దాన మివ్వ నిచ్చగించు వారలు అగుదురు గాక. (అ 3వ కాండ 4వ అ. 5.6)

రక్షకుడగు విష్ణువును ఆహ్వానించుచున్నాము. అభయమిచ్చు అపదమొక్కుల స్వామిని ఆహ్వానించుచున్నాము. వేంకటేశ్వరుడు మాకు శుభములు కలిగించునుగాక. (అ 7వ కాండ 8వ అ. 2.1(3)

వేంకటేశ్వరా మిమ్మల్ని వాక్కు, శ్రవణము, మనసులతో ఆహ్వానించుచున్నాను. (అ 13వ కాండ 1వ అ. 1.13), (అ 19వ కాండ 7వ అ. 4.5)

వేంకటేశ్వరా! మీరు మీ తేజస్సుచే నా యందు ప్రవేశించుస్వామి (అ 13వ కాండ 1వ అ. 1.15)

వేంకటేశ్వరా ! మీరు గుణాఢ్యులు. అపూర్వులు, మిమ్మిల్ని అన్నము ప్రసాదించుమని సమంత్రకముగ ఆహ్వానించుచున్నాము. (అ 20వ కాండ 2వ అ. 1.1)

అన్ని విధాల తోడు పడేందుకు రండి...

వేంకటేశ్వరా! మీరు స్థిరులు, అపూర్వులు, ఇతరుల వైపు వెళ్లకండి. దయతో మాకు అన్ని విధాల తోడు పడాలని మిమ్మల్ని ఆహ్వానించుచున్నాము. (అ 20వ కాండ 5వ అ. 25.1)

ఓ వేంకటేశ్వరా! మా కర్మలచేతను మనసుతోను కన్నులతోను దర్శించుచున్నాము. మనసుతోను ఇంద్రియములతోను దర్శించుచున్నాము. దయచేసి రండి. (ఋ 139.2)

వేంకటేశ్వరుడు దర్శనీయుడు. బాధానివారకుడు. ధేనువులు వత్సముల వద్దకు వలె మేము వేంకటేశ్వరుని స్తుతించి

ఆహ్వానించుచున్నాము. (అ 20వ కాండ 1వ అ. 9.1)
వేంకటేశ్వరుడు.. ప్రచండ బలశాలి. సుఖప్రదాత. అతనిని యజ్ఞనములకు ఆహ్వానించుచున్నాము. అన్నము కలిగించుటకు ఆహ్వానించుచున్నాము. సంగ్రామ విజేత, ధనప్రదాత అయిన వేంకటేశ్వరుని ఆహ్వానించుచున్నాము. (అ 20వ కాండ 1వ అ. 11.11)

వరదుని, వజ్రబాహువును, వసిష్ఠుని, వేంకటేశ్వర స్వామిని.. స్తుతులచే కీర్తించుచున్నాము. మా స్తుతులు విని వేంకటేశ్వరుడు మాకు పుత్ర, గోధనములను ఇచ్చునుగాక. వేంకటేశ్వరుడు మమ్ము నిత్యము శుభములు కలిగించుచు పాలించునుగాక. (అ 20వ కాండ 1వ అ. 12.6)

వేంకటేశ్వరా! నీవు బహుస్తుతుడవు. మేము నీవారలము. నిన్ను ఆశ్రయించి జీవించుచున్నాము. నీవు కాక అన్యుడు మా విన్నపమును ఆలకించజాలడు. రాజు ప్రజల మొరలు విన్నట్లు మా విన్నపములు వినుము. (అ 20వ కాండ 2వ అ. 2.4)

పాడియావులు దూడల పైన ప్రేమతో అరచినట్లు ఋత్విజులు ఓ వేంకటేశ్వరా మీ కోసం స్తుతిస్తున్నారు. రండి. దయచేయండి. (సా ఉత్తరార్చిక 9వ అ. 3వ ఖం.1.2)

ఓ వేంకటేశ్వరా ! సంతానము ప్రసాదించుటకు మా ఇంటికి రండి. (ఋ 6వ మం. 62.10)

ఓ వేంకటేశ్వరా ! మా క్షేమము కోరి మిమ్ము ఆహ్వానించుచునున్నాము. దయచేసి రండి. (ఋ 17.2)

# ఓం నమో వేంకటేశాయ... స్తుతి

పరమాత్మకు ఆహ్వానం అధ్యాయంలో ఆయన్ను ఆహ్వానించాం. ఆయన వచ్చారు. పరమాత్మ వచ్చిన తరువాత ఏం చేయాలి? వేదంలో స్తుతించారు. వారు ఏ కార్యసిద్ధి కోసం యజ్ఞం చేస్తున్నారో... ఆ కార్యాన్ని సిద్ధింపజేసేందుకు దైవానికి ఏఏ గుణాలు వుండాలో... ఆయా గుణాలతో స్తుతించారు. ఉధాహరణకు యుద్ధానికి ముందు యజ్ఞం చేసేవారు. అప్పుడు యుద్ధంలో విజయం కోసం ఒక దేవుడిని స్తుతించేవారు. అంతేకాదు... యజ్ఞం చేసే వారిలో ఏఏ గుణాలు వుంటే... ఆ కార్యసిద్ధి జరుగుతుందో... ఆయా గుణాలను దేవుడికి వున్నట్టు చెప్పటమో... లేదూ... యుద్ధానికి అవసరమైన ఆయా గుణాలను తమకు ఇవ్వమని అడగటమో వేద మంత్రాల్లో కోరేవారు.

దేవుడు ఒక్కరే...

దేవుడు ఒక్కరే ఎలాగో తెలుసుకోవాలంటే...

ఇది వరకే 'కలియుగ నారద' ఆధ్వర్యంలో విడుదలైన 'బ్రహ్మోత్సవ ఉపనిషత్తు'' గ్రంథంలో దేవుడి గురించి ప్రత్యేకంగా వున్న అధ్యాయాన్ని చదవగలరు.

అప్పుడు బ్రహ్మ, విష్ణువు, శివుడు... ఇంద్రుడు... శ్రీరంగనాథుడు, గోవిందరాజస్వామి వీరందరూ ఎలా ఒకటో స్పష్టంగా అర్థం అవుతుంది.

వేదంలో రకరకాల దేవుళ్లను స్తుతించటానికి వినియోగించిన వేద మంత్రాలన్నింటితో వేంకటేశ్వరస్వామిని స్తుతిస్తే ఎలా వుంటుందో... ఈ అధ్యాయాన్ని మీరూ చదివితే... అనుభవైకవేద్యం అవుతుంది.

### ఓం నమో వేంకటేశాయ... స్తుతి...

సమస్త సంపదల ప్రధాతా నమస్కారం (ఋ 1.1)
పవిత్రమైన బలము కలవాడా నమస్కారం (ఋ 2.7)
సర్వమూ వహించువాడా నమస్కారం (ఋ 3.9)
సంపదల రక్షకుడా నమస్కారం (ఋ 4.10)

గుణాధికుడా నమస్కారం (ఋ 4.10)
సత్కర్మలు చేయువాడా నమస్కారం (ఋ 4.10)
మాయందు స్నేహభావం కలవాడా నమస్కారం (ఋ 4.10)
మా రక్షణ కోసం ఉగ్రుడైన వాడా నమస్కారం (ఋ 7.4)

భద్రమైన నీ రక్షణకు నమస్కారం (ఋ 7.4)
నరులందరికీ అధిపతి నమస్కారం (ఋ 7.9)
ధనములకు అధిపతి నమస్కారం (ఋ 7.9)

సూర్యకిరణములతో పర్వతము మున్నగు సమస్త వస్తువులను పక్రాశింపచేసిన వాడా నమస్కారం (ఋ 7.3)
నివాసములకు కారణభూతుడైన వేంకటేశ్వరుడా నమస్కారం (ఋ 10.4)
బలములకు ప్రభువా నమస్కారం (ఋ 11.2)
రోగనాశకుడైన నారాయణా నమస్కారం (ఋ 12.7)

తీయని పలుకులవాడా నమస్కారం (ఋ 13.3)
నిష్కపటులకు సర్వకార్యసిద్ధి ధాతా ఓ వేంకటేశ్వరా నమస్కారం (ఋ 20.4)
అజేయుడా నమస్కారం (ఋ 22.18)
ధర్మరక్షణక దేవా నమస్కారం (ఋ 22.18)

బుద్ధికి అధిపతీ నమస్కారం (ఋ 23.3)
శాశ్వతుడా నారాయణా నమస్కారం (ఋ 1.2)
సర్వవ్యాపకుడైన విష్ణు నమస్కారం (ఋ 3.9)
క్షయరహితుడా నమస్కారం (ఋ 3.9)

వజ్రవంతుడా నమస్కారం (ఋ 7.2)
స్వర్ణవంతుడా నమస్కారం (ఋ 7.2)
కాంతివంతుడా నమస్కారం (ఋ 7.2)
సూర్యుని ఆకసమున నిలిపినాడా నమస్కారం (ఋ 7.3)

అయిదు లోకములకు అధిపతి నమస్కారం (ఋ 7.9)
వరేణ్యుడా నమస్కారం (ఋ 9.5)
విభుడా నమస్కారం (ఋ 9.5)
ప్రభువా నమస్కారం (ఋ 9.5)
సముద్రమంతటి కంటే విశాలుడా నమస్కారం (ఋ 11.1)
విశ్వప్రియుడా నమస్కారం (ఋ 12.2)
సత్యధర్ముడా నమస్కారం (ఋ 12.7)
నాశ రహితుడా నమస్కారం (ఋ 13.9)

జ్వలించు అగ్నిసముడా నమస్కారం (ఋ 15.11)
శోభాయమానుడా నమస్కారం (ఋ 19.5)
స్వర్గలోకపు ప్రకాశకుడా (ఋ 19.6)
పాదధూళి సమస్త విశ్వము నిండి ఉన్నవాడా నమస్కారం (ఋ 22.17)

సకల విశ్వమును పాలించువాడా నమస్కారం (ఋ 22.18)
మనోవేగము కలవాడా వేంకటేశా నమస్కారం
వేయి కన్నులవాడా నారాయణా నమస్కారం
ఆపదలు హరించు ఓ హరి మీకు నమస్కారం (ఋ 24.14)

ప్రజ్ఞావంత పరమాత్మా మీకు నమస్కారం (ఋ 24.14)
విశ్వంలో పూర్వం జరిగినవీ, జరగనున్నవీ తెలిసిన ఓ దేవా మీకు నమస్కారం (ఋ 25.11)

విశ్వహితా నమస్కారం (ఋ 27.9)
జగద్రక్షకుడా వేంకటేశా నమస్కారం (ఋ 44.5)

శక్తిమంత దేవా నమస్కారం (ఋ 27.9)
కార్యశూరుడా నమస్కారం (ఋ 29.2)
విశిష్ట జ్ఞాని నమస్కారం (ఋ 31.6)
సమస్త వస్తుజ్ఞానము కలవాడా నమస్కారం (ఋ 44.4)

దోష రహితుడా నమస్కారం(ఋ 31.9)
మాకు పాలకుడా నమస్కారం (ఋ 31.10)
మాకు మిత్రుడా నమస్కారం (ఋ 31.10)
సర్వము గమనించగల వేంకటేశా నమస్కారం (ఋ 31.17)

గుణాధికుడివైన స్వామి నమస్కారం (ఋ 36.9)
వరములను ఇచ్చు దేవా నమస్కారం (ఋ 43.1)
స్తుతులకు ప్రభువా నమస్కారం (ఋ 43.4)
కీర్తనీయుడా నమస్కారం (ఋ 44.6)

స్తుతి ప్రియుడా నమస్కారం (ఋ 45.2)
విన్నపములు వినే వేంకటేశా నమస్కారం (ఋ 45.7)
తీపిమాటల వాడా నమస్కారం (ఋ 44.6)
అనంతకాంతివంతుడా నమస్కారం (ఋ 44.10)

అమరుడా నమస్కారం (ఋ 44.11)
కర్మలకు ఆధారభూతుడా నమస్కారం (ఋ 52.8)
మానవులకు మేలు తలపెట్టు స్వామీ నమస్కారం (ఋ 52.8)
అంతటా విస్తరించిన నారాయణా నమస్కారం (ఋ 52.13)

అంతము లేని బలముగల స్వామీ నమస్కారం (ఋ 54.1)
శక్తిమంతుడా నమస్కారం (ఋ 54.2)
ప్రజ్ఞావంతుడా నమస్కారం (ఋ 54.2)
స్తోత్రప్రియుడా నమస్కారం (ఋ 54.2)

భూమ్యాకాశములకు అలంకారమైనవాడా నమస్కారం (ఋ 54.2)
వర్షమును ఇచ్చు వేంకటేశా నమస్కారం (ఋ 54.2)
అపార బలమున్న స్వామి నమస్కారం (ఋ 54.8)
అపారమైన బుద్ధిఉన్న స్వామి నమస్కారం (ఋ 54.8)

ద్యులోకమును మించిన ప్రాభవము వున్న వేంకటేశా నమస్కారం (ఋ 55.1)
భూమిని మించిన మహత్వమున్న నారాయణా నమస్కారం (ఋ 55.1)
వృద్ధి కలిగించు స్వామి నమస్కారం (ఋ 56.2)
ఉత్తమ దాత వేంకటేశా నమస్కారం (ఋ 30.16), (ఋ 57.1)

సత్యబలశాలి నమస్కారం (ఋ 57.1)
సుందరాకారుడైన భగవాన్ నమస్కారం (ఋ 57.1)

శత్రుమర్దనుడైన వేంకటేశా నమస్కారం (ఋ 61.9)
తేజో విరాజితుడా నమస్కారం (ఋ 61.9)

సర్వసమర్థుడైన స్వామి నమస్కారం (ఋ 61.9)
అపరిమితుడైన స్వామి నమస్కారం (ఋ 61.9)
త్వరితుడైన స్వామి నమస్కారం (ఋ 61.12)
కంటితో చూడ శక్యముకాని దేవా! మీకు నమస్కారం (ఋ 62.9)

శుభప్రదుడైన స్వామి నమస్కారం (ఋ 62.9)
నల్లని, ఎర్రని గోవులకు కూడా తెల్లని పాలనే కల్పించిన వాడా నమస్కారం (ఋ 62.9)
నరులకు హితకారివైన ఓ హరీ మీకు నమస్కారం (ఋ 63.3)
జగములో మిమ్ము మించిన బంధువు, మిమ్మల్ని మించిన ఆశ్రయించదగిన వాడు లేడు వేంకటేశా (ఋ 75.3)

జనుల బంధువుడవు వైన స్వామి నమస్కారం (ఋ 75.4)
జనుల మిత్రుడవైన దేవా నమస్కారం (ఋ 75.4)
స్తోతవ్యుడైన దేవాదిదేవా నమస్కారం (ఋ 75.4)
తేజోవంతుడైన పరమాత్మ నమస్కారం (ఋ 84.19)

సేనలకు జయములు ఇచ్చు పరమాత్మ నమస్కారం (ఋ 91.21)
సమస్త ఓషధుల సృష్టికర్త నమస్కారం (ఋ 91.22)
గోవులను సృష్టించిన దేవా నమస్కారం (ఋ 91.22)
అంతరిక్షమును విస్తరింప చేసిన విశ్వాత్మ నమస్కారం (ఋ 91.22)

వెలుగుతో చీకటిని పారదోలే దేవా నమస్కారం (ఋ 91.22)
జగత్తును ప్రతిదినము సంస్కరించు వేంకటేశా నమస్కారం (ఋ 92.1)
వేగవంతులకన్న వేగవంతుడైన వేంకటేశా నమస్కారం
వర్షించువారికన్న వర్షించుదేవా నమస్కారం

మిత్రులకన్న మిత్రుడైన పరమాత్మ నమస్కారం
పూజ్యులకన్న పూజ్యుడైన వేంకటేశా నమస్కారం (ఋ 99.4)
నదులను ప్రవహింపజేసే మీ బలమునకు నమస్కారం (ఋ 105.12)
సూర్యుడు వెలుగుకు కారణమైన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 105.12)

మునులకు దు:ఖములేని మార్గము చూపిన దేవా నమస్కారం (ఋ 112.16)
మాకు బ్రతుకు మార్గము చూపిన వేంకటేశా నమస్కారం (ఋ 112.16)
ఆపదల్లో ప్రార్థించిన వారిని ఆదుకునే పరమాత్మ నమస్కారం (ఋ 112.5)
అంధత్వము పోగొట్టిన వేంకటేశా నమస్కారం (ఋ 112.5), (ఋ 147.3)

అత్యంత పూజార్హుడవైన దేవా మీకు నమస్కారం (ఋ 127.2)
పాపముల నుండి రక్షించు పరమాత్మ నమస్కారం (ఋ 128.5)
పాప బాధను తొలగించగల వేంకటేశా నమస్కారం (ఋ 128.5)
బాధలు దూరము చేయు శక్తిగల వేంకటేశా మీకు నమస్కారం (ఋ 128.7)

సుఖములు కలిగించగల మీకు నమస్కారం (ఋ 128.7)
సత్కర్మలను రక్షించే వేంకటేశా నమస్కారం (ఋ 147.3)
స్తోత్రప్రియ విష్ణు నమస్కారం. (ఋ 155.1)
సర్వమునకు స్వామి మీకు నమస్కారం (ఋ 155.4)

సర్వ కాల స్వరూపుడైన విష్ణువుకు నమస్కారం (ఋ 155.6)
జలములకు కారకుడైన వేంకటేశా నమస్కారం. (ఋ 156.1)
సమృద్ధిగా అన్నము కలిగించే వేంకటేశా నమస్కారం (ఋ 156.1)
సర్వవిధాల అధికుడవైన స్వామి నమస్కారం (ఋ 156.1)

నిత్యుడవైన స్వామి మీకు నమస్కారం (ఋ 156.2)
జగత్కర్త మీకు నమస్కారం (ఋ 156.2)
నిత్యనూతనుడా మీకు నమస్కారం (ఋ 156.2)
స్వయంభు స్వామి మీకు నమస్కారం (ఋ 156.2)

అనాది సిద్ధుడు. యజ్ఞస్వరూపుడు. జలముల కర్త. (ఋ 156.3)
ఇష్ట ప్రదాత వేంకటేశా నమస్కారం (ఋ 158.1)
నివాసములను ఇచ్చు దేవ నమస్కారం (ఋ 158.2)
సమస్త ప్రాణులను సృష్టించిన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 169.8)

అభీష్ట ఫల ప్రదాత నమస్కారం (ఋ 171.5), (ఋ 186.6)
సనాతనుడవైన దేవా మీకు నమస్కారం (ఋ 171.5)
విరాట్ స్వరూపా వేంకటేశా నమస్కారం (ఋ 186.6)
మంగళమయుడ స్వామి నమస్కారం (ఋ 187.3)

కళ్యాణకారివైన స్వామి నమస్కారం (ఋ 187.3)
నిత్యయవ్వన స్వరూపా వేంకటేశా నమస్కారం (ఋ 189.4)
హితమును కూర్చు వెలుగు గల స్వామి నమస్కారం (ఋ 2వ మం. 1.5)
విశాలుడవైన స్వామి నమస్కారం (ఋ 2వ మం. 1.12)

సర్వవ్యాపకుడైన దేవా నమస్కారం (ఋ 2వ మం. 1.12)
సేవించు వారిని రక్షించే వేంకటేశా నమస్కారం (ఋ 2వ మం. 1.7)
దేహములను కాంతిమంతములు చేయు పరమాత్మ నమస్కారం (ఋ 2వ మం. 1.9)
పుత్రుడవు, సఖుడవు, శుభంకరుడవైన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 1.9)

శుభదర్శనుడైన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 2.3)
జ్వాలా స్వరూపుపా మీకు నమస్కారం (ఋ 2వ మం. 2.3)
చైతన్యవంత వేంకటేశా నమస్కారం (ఋ 2వ మం. 6.8)
సర్వసేవనీయుడైన వేంకటేశా నమస్కారం (ఋ 2వ మం. 10.1)

అమరుడు, ప్రజ్ఞావంతుడైన వేంకటేశా నమస్కారం (ఋ 2వ మం. 10.2)
ఓషధులందు గర్భస్థమై వుండే వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 10.3)
అంతరిక్షమును నిర్మించిన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 12.2)
సూర్యుని ఉదయింప చేయు స్వామి మీకు నమస్కారం. (ఋ 2వ మం. 12.7)

జలమును ప్రేరేపించు దేవా మీకు నమస్కారం (ఋ 2వ మం. 12.7)
నదుల ప్రవాహములకు మార్గములు కల్పించిన పరమాత్మ నమస్కారం (ఋ 2వ మం. 13.5)
మహామహుడగు వేంకటేశ్వరురా మీరు లేని లోకము లేదు. మీకు నమస్కారం (ఋ 2వ మం. 16.2)
లోకముల కొఱకు పరివ్యాప్తుడివైన పరమాత్మ మీకు నమస్కారం. (ఋ 2వ మం. 17.6)

సర్వ రక్షక నమస్కారం.(ఋ 2వ మం. 17.6)
జ్ఞానమున సకల లోకములను నిర్మించిన విశ్వవ్యాపి మీకు నమస్కారం (ఋ 2వ మం. 17.6)

ధనంజయుడు, స్వర్గజయుడు, సదాజయుడు, మానవజయుడు, విశ్వజయుడు, అశ్వజయుడు, గోజయుడు, జలజయుడు, సర్వజయుడు, పూజనీయుడు అగు వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 21.1)

భోక్త, అజేయుడు, పూర్ణగ్రీవుడు, సర్వవిధాత, సర్వవోఢ, ఇతరులకు సర్వదాజయశీలుడైన వేంకటేశ్వరునికి నమస్కారం (ఋ 2వ మం. 21.2)

గంభీరుడు. దర్శనీయుడు. కర్మలందు అపరాజితుడు. ఉత్సాహకారకుడైన వేంకటేశ్వరునికి నమస్కారం (ఋ 2వ మం. 21.4)

మంత్రములకు స్వామి నమస్కారం (ఋ 2వ మం. 23.1)
మధుర భాషివి నమస్కారం (ఋ 2వ మం. 23.8)
సత్యపరాక్రమ దేవా నమస్కారం. (ఋ 2వ మం. 23.11)
మదోన్మత్తులను అణచి వేసే నారాయణ మీకు నమస్కారం (ఋ 2వ మం. 23.11)

భూమిలో నీటికి కారణమైన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 28.4)
నదులు ప్రవహించటానికి కారణమైన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 28.4)

మాలోని క్రోధము దూరము చేయు పరమాత్మ నమస్కారం (ఋ 2వ

మం. 33.5)
వైద్యుల్లో సర్వశ్రేష్ఠువైన నారాయణ నమస్కారం (ఋ 2వ మం. 33.4)

బహుధన దాత. సాధు రక్షక నమస్కారం(ఋ 2వ మం. 35.1)
సకలవిశ్వములకు ఈశ్వరుడా మీకు నమస్కారం (ఋ 2వ మం. 36.1)
సకల దేవతల హితాభిలాషి నమస్కారం (ఋ 3వ మం. 2.5)

దు:ఖనాశక వేంకటేశా నమస్కారం (ఋ 3వ మం. 2.5)
అత్యంత తేజస్వి, మరణ రహిత దేవా నమస్కారం (ఋ 3వ మం. 2.11)

దీప్తిశాలి, శుద్ధుడు, మహంతుడైన పరమాత్మ నమస్కారం (ఋ 3వ మం. 5.7)
సర్వజనుల మిత్రుమా నమస్కారం (ఋ 3వ మం. 5.9)

నాయకుడా మీకు నమస్కారం (ఋ 3వ మం. 11.5)
లోకముల తృప్తికర్త నమస్కారం (ఋ 3వ మం. 20.3)
అంతరిక్షమున వ్యాపించిన వేంకటేశా నమస్కారం (ఋ 3వ మం. 22.2)
అభీష్ట వర్షివి, విజేతవు, శత్రుహింసకుడవైన వేంకటేశా నమస్కారం (ఋ 3వ మం. 30.3)
సూర్యుడు ప్రేరకుడా ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం (ఋ 3వ మం. 30.12)

శాంత మనస్కుడైన పరమాత్మ నమస్కారం (ఋ 3వ మం. 31.16)
సకల జగములకు ఆనందము కలిగించు స్వామి నమస్కారం (ఋ 3వ మం. 31.16)

రాత్రింబవళ్లు జగములను తమ వ్యాపారములకు ప్రేరేపించు దేవా మీకు నమస్కారం (ఋ 3వ మం. 31.16)
దినమును సృష్టించిన దేవా నమస్కారం (ఋ 3వ మం. 34.4)

విశ్వరూపధారి మీకు నమస్కారం (ఋ 3వ మం. 37.4)
సర్వాంతర్యాములను ప్రేరేపించు పరమాత్మ నమస్కారం (ఋ 3వ మం. 37.4)
అభీష్ట వర్షి మీకు నమస్కారం (ఋ 2వ మం. 37.5)
సర్వశ్రేష్టి మీకు నమస్కారం (ఋ 2వ మం. 37.5)

సూక్తముల ద్వారా ప్రశంసనీయుడైన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 2వ మం. 51.1)
సర్వజగములకు నేత. అన్నదాత మీకు నమస్కారం .(ఋ 3వ మం. 51.2)

శాసకుడా నమస్కారం (ఋ 3వ మం. 51.5)
పాదమున సమస్త జగమును ఆక్రమించిన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 3వ మం. 54.14)

మహా అంతరిక్షపు మూలస్థానమున ఆవిర్భవించిన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 4వ మం. 1.11)

శరీరముల అంతర్భాగమున దాగి ఉండు వేంకటేశా మీకు నమస్కారం (ఋ 4వ మం. 1.11)

కోట్లకోట్ల మంది ఆరాధించే వేంకటేశా మీకు నమస్కారం. (ఋ 4వ మం. 2.20)

అంతరిక్షమున దీప్తిమంత స్వామి మీకు నమస్కారం (ఋ 4వ మం. 5.9)

శీఘ్ర స్పందమాన పరమాత్మ నమస్కారం (ఋ 4వ మం. 5.9)
శీఘ్రగమన కారి నమస్కారం (ఋ 4వ మం. 5.9)
మాయారహితుడివైన స్వామి మీకు నమస్కారం (ఋ 4వ మం. 7.3)
ప్రజారక్షక నమస్కారం (ఋ 4వ మం. 7.4)

దృశ్యమానమయిన సమస్త జగమును సృష్టించిన వేంకటేశా మీకు నమస్కారం (ఋ 4వ మం. 17.12)
ఓ వేంకటేశ్వరా! నదులు తమ 'అలలా' శబ్దముతో మీ మహత్తును ప్రకటిస్తూ బహువిధ శబ్దములు చేయుచు ప్రవహిస్తున్నాయి. అలాంటి మీకు నమస్కారం. (ఋ 4వ మం. 18.6)

మానవహితకారి వేంకటేశా మీకు నమస్కారం (ఋ 4వ మం. 29.2)

గ్రుడ్డి, కుంటివానికి కళ్లు, కాళ్లు ప్రసాదించినావు. మీకు నమస్కారం. (ఋ 4వ మం. 30.19)

లోకత్రయమునూ, మూడు ద్యులోకములను, మూడు పృథ్వులనూ, అంతరిక్షత్రయమునా వ్యాపించిన వేంకటేశా మీకు నమస్కారం. (ఋ 4వ మం. 53.5)

అగ్ని, వాయు, ఆదిత్యులనూ వ్యాపించిన విష్ణు మీకు నమస్కారం. (ఋ 4వ మం. 53.5)

గ్రీష్మ, వర్ష, హిమ ఋతువులతో మమ్ము అనుగ్రహ పూర్వకముగ రక్షిస్తున్న వేంకటేశా మీకు నమస్కారం. (ఋ 4వ మం. 53.5)

స్థావర జంగమాత్మక లోకములను తన వశంలో పెట్టుకున్న వేంకటేశ్వరునికి నమస్కారం. (ఋ 4వ మం. 53.6)

అంధకారములను నాశనము చేయు, నిత్యాభీష్ట ఫలప్రదాత ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (ఋ 4వ మం. 55.2), (ఋ 5వ మం. 1.12) (ఋ 5వ మం. 40.4) (ఋ 5వ మం. 40.3)

గోవును రక్షించే పరమాత్మ మీకు నమస్కారం (ఋ 5వ మం. 2.5)

అంతరంగమున, బహిరంగమున వుండే వేంకటేశ్వర మీకు నమస్కారం.(ఋ 5వ మం. 30.2)

మీ తేజమున జగములను నింపిన సర్వవ్యాపివైన వేంకటేశ్వరా మీకు నమస్కారం (ఋ 5వ మం. 33.6)

తల్లి బిడ్డను దగ్గరకు తీసుకున్నట్లు మమ్ము అక్కున చేర్చుకున్న ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 5వ మం. 42.2)

సమదర్శి మీకు నమస్కారం. (ఋ 5వ మం. 44.7)
అగ్రగామి మీకు నమస్కారం (ఋ 5వ మం. 44.7)

దు:ఖ నివారక వేంకటేశా మీకు నమస్కారం. (ఋ 5వ మం. 65.5)

సర్వవ్యాపి వేంకటేశా! మీలోనే అనంత ధనములు ఉన్నవి. మీకు నమస్కారం. (ఋ 6వ మం. 1.13)

సర్వదర్శివి వేంకటేశా మీకు నమస్కారం. (ఋ 6వ మం. 2.1)

ఓ వేంకటేశా! మీరే కాదు.. మీ మహాత్మ్యము కూడా సర్వవ్యాప్తం. మీకు నమస్కారం. (ఋ 6వ మం. 15.14)

నవీన దీప్తితో విస్తీర్ణ అంతరిక్షమును మరింత విస్తరింపచేయు వేంకటేశా! మీకు నమస్కారం. (ఋ 6వ మం. 16.21)

విధాతస్వరూప వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 6వ మం. 16.22)

దీప్తిమంతుడు. శాసనకారి. లోకమును అభినందించువాడు. ప్రచండుడు. బలప్రదుడు అయిన వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 6వ మం. 19.11)

హింసకుల హింసకుడైన పరమాత్మ మీకు నమస్కారం.
అతిశయ ఓజస్వి మీకు నమస్కారం.

బలశాలి, అన్నప్రదాత, ప్రవృద్ధ తేజోవంతుడైన నారాయణుడికి నమస్కారం (ఋ 6వ మం. 20.3)

బహుకార్యములు నిర్వహించు వేంకటేశ్వరా! మీకు నమస్కారం (ఋ 6వ మం. 21.5)

మంత్రములతో ప్రాపణీయుడైన దేవా మీకు నమస్కారం. (ఋ 6వ మం. 21.6)

వేంకటేశ్వరా! మీకు సమానుడయిన మరొక దేవుడు లేడు. అలాంటి మీకు నమస్కారం. (ఋ 6వ మం. 21.10)

ఆశ్రయదాత ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 6వ మం. 22.5)

స్వర్గజనులకు, భూలోకవాసులకు ఈశ్వరుడవైన మీకు నమస్కారం. (ఋ 6వ మం. 22.9)

స్తుతులకు అధిపతివైన వేంకటేశ్వరా మీకు నమస్కారం. (ఋ 6వ మం. 24.1)

ఓ వేంకటేశ్వరా! నదులు పారుటుకు మీరే బాటలు వేశారు. మీ ఆదేశం వల్లే పర్వతములు నిశ్చలములై నిలిచాయి. సమస్త లోకాలు నీవలననే స్థిరములు అయ్యాయి. (ఋ 6వ మం. 30.3)

మీకు సదృశుడు మరొకడు లేడు. (ఋ 6వ మం. 30.4)

ఈ సమస్త లోకములు మీ ఆజ్ఞానువర్తనులయి ఉన్నవి. (ఋ 6వ మం. 31.1)

మీ భయమున మేఘములు వర్షించుచున్నవి. (ఋ 6వ మం. 31.2)

మీరు స్వర్గపు సేవనకర్త. పృథ్వికి వర్షకర్తవు. స్థావర జంగమ విశ్వమునకు అభీష్టకర్తవు. (ఋ 6వ మం. 44.21)

సత్యస్వభావ మీకు నమస్కారం.(ఋ 6వ మం. 45.10)

అప్రతిహత కార్యాలతో జగములను పావనము చేయు పరమాత్మ మీ యశస్సును నమస్కారం. (ఋ 6వ మం. 51.3)

దేవతల మిత్రులైన ఓ పరమాత్మ మీకు నమస్కారం (ఋ 7వ మం. 7.2)

విశ్వపతి, మధువచనుడైన మీకు నమస్కారం. (ఋ 7వ మం. 7.4)

శాంత మనస్కుడికి నమస్కారం. (ఋ 7వ మం. 9.2)

ఓ పరమాత్మ ! నదులన్నీ సముద్రునకు ప్రణమిల్లును. అలాగే సమస్త మానవజాతి స్వచ్ఛందంగా మీకు ప్రణమిల్లుదురు. (ఋ 8వ మం. 6.4)

వేంకటేశ్వరా ! అభిషేకసేవలో మిమ్మల్ని వర్థిల్ల చేయటానికే ఆవులు పాలు, నేయి ఇస్తున్నాయి. (ఋ 8వ మం. 6.19)

సూర్యున్ని, సముద్రాన్ని సృష్టించిన దేవాదిదేవ మీకు నమస్కారం. (ఋ 8వ మం. 12.2)

ఓ వేంకటేశ్వరా! ఈ భువనములకు మీరు ఏకమాత్ర ప్రభువవు. రక్షణలయక్తుడవై శోభిల్లుదువు గాత. (ఋ 8వ మం. 37.3)

ఓ వేంకటేశ్వరా! వజ్రధరుడవు. ప్రేరకుడవు. ప్రీతికరుడవుయ, వీరుడవు. ధనికుడవు. మీకు నమస్కారం (ఋ 8వ మం. 40.9)

దిశలను ధరించు వేంకటేశ్వరా! మీకు నమస్కారం (ఋ 8వ మం. 41.4)

సప్తసింధులకు అధీశ్వరుడా! మీకు నమస్కారం. (ఋ 8వ మం. 41.9)

శుద్ధుడవు, ఆహుతడవగు వేంకటేశ్వరా మీకు నమస్కారం. (ఋ 8వ మం. 43.13)

సాధువులలో సాధువవు మీకు నమస్కారం. (ఋ 8వ మం. 43.14)

సకల ప్రజకు సమదర్శివైన పరమాత్మ మీకు నమస్కారం. (ఋ 8వ మం. 43.21)

ఉపద్రవ రక్షకుడా మీకు నమస్కారం. (ఋ 8వ మం. 45.13)

మీరు చేసిన దానిలో ఏ కాసింత చేసినా మానవులు భూమి మీద ప్రసిద్ధులగుదురు. అలాంటి మీకు నమస్కారం. (ఋ 8వ మం. 45.32)

ఓ వేంకటేశ్వరా! గమనశీలుడవు సంపూర్ణగామివి. సేచకుడవు. సకల జనుల ఈశ్వరుడవు. నమస్కరించియు, స్తుతించియు గుణ కీర్తనము చేయుదుము. (ఋ 8వ మం. 46.17)

స్వామి! మీ రక్షణలు శోభాయమానములు". మీకు నమస్కారం. (ఋ 8వ మం. 47.2)

సేవకుని గృహము వర్ధిల్లచేసే వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 8వ మం. 50.14)

వేంకటేశ్వరా! మీరు సర్వము తెలిసినవారు. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 50.15)

మీ మనసు అత్యంత నిర్మలము. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 51.5)

వేంకటేశ్వరా! సకల వీరకృత్యములు, సకల కర్తవ్య నిర్వహణలుమీలోనే వున్నాయి. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 52.6)

వేంకటేశ్వరా! విశ్వవ్యాపక మహత్వమున జగములను పూరించిన మీకు నమస్కారం. (ఋ 8వ మం. 57.2)

మీ స్వభావము రెండు విధములది. ఉగ్రము, అనుగ్రము. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 59.2)

వేంకటేశ్వరా! వంద ద్యులోకములు ఒక్కటైనను నీకు సరితూగవు. వంద భూలోకములయనను నీకు సరిరావు. వంద మంది సూర్యులైనను నిన్ను ప్రకాశింపచేయజాలరు. ఈ లోకమునందలి సృష్టిసాంతము, ద్యావాపృథ్వులు నీకు హద్దులు కాలేవు. (ఋ 8వ మం. 59.5)

అభీష్టవరదా! మీకు నమస్కారం. (ఋ 8వ మం. 59.6)
శత్రుగర్వధ్వంసకుడా! మీకు నమస్కారం (ఋ 8వ మం. 63.13)

వేంకటేశ్వరా! మీరు ఎవరిని తిరస్కరించరు. ఎవరితోను ఓటమి ఎరుగరు. మీరు లోకములను చూస్తారు. వింటారు. అలాంటి మీకు నమస్కారం. (ఋ 8వ మం. 67.5)

వేంకటేశ్వరా! మీ మనసున క్రోధమునకు స్థానము లేదు. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 67.6)

మీలో సమస్త ధనములు ఇమిడి ఉన్నవి. సమస్త సౌభాగ్యములు ఉన్నవి. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 67.8)

బహుకర్మ, బహుదాత, బహుధని, బహు రక్షణల వాడవైన ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 8వ మం. 69.2)

వేంకటేశ్వరా! సర్వదేవుడవు, సర్వాధికుడవు. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 87.2)

నలువైపుల వ్యాపించిన వాడవు. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 87.4)

సత్యస్వరూప. మీకు నమస్కారం. (ఋ 8వ మం. 87.5)
తండ్రి వంటి పోషకుడా! మీకు నమస్కారం. (ఋ 8వ మం. 87.11)

విరాటమూర్తి. మీకు నమస్కారం. (ఋ 10వ మం. 23.2)

భగవాన్! నేతలకు నేతవు. అందరి సృష్టికర్త. ఇంద్రుని శక్తి ఆశ్చర్యకరము, కీర్తి విపులము, సంపద సుఖకరము. మీకు నమస్కారం. (ఋ 10వ మం. 29.2), (ఋ 10వ మం. 50.1)

అంతము కాని, ద్యులోక, భూలోకముల సృష్టికర్త. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 10వ మం. 31.8)

భగవంతుని ఆదేశముననుసరించియే గంగాది సప్తనదులు పల్లమునకు ప్రవహించుచున్నవి. వ్యవసాయమును వృద్ధి చేయుచున్నవి. అలాంటి పరమాత్మకు నమస్కారం. (ఋ 10వ మం. 43.3), (ఋ 10వ మం. 49.9)

గోవు స్తనములందు స్పృహణీయ, దీప్త మధుర, దుగ్ధములను ఏర్పరచిన భగవంతుడా! మీకు నమస్కారం. (ఋ 10వ మం. 49.10)

సర్వవ్యాపివైన వేంకటేశ్వరా! జలములందును, ఓషధులందును మీరే ఉన్నారు. అలాంటి మీకు నమస్కారం. (ఋ 10వ మం. 51.3)

జ్ఞాన సముద్రుడా! మీకు నమస్కారం. (ఋ 10వ మం. 66.5)

పరమాత్మ నేత్రములు, పరమాత్మ ముఖము, పరమాత్మ బాహువులు, పరమాత్మ పాదములు సర్వదిశలందున్నవి. ఆ దివ్య పురుషుడు కరచరణములచే ద్యావాపృథ్వులను సృష్టించినాడు. అతడు ఒక్కడే అగును "ఏక:". ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 81.3)

పరమాత్మ మనసు బృహత్తరము. అతడు స్వయముగా బృహత్తరుడు. సర్వశ్రేష్ఠుడు. సర్వర్షుల స్థానదర్శకుడు. విద్వాంసులు అతడు ఒక్కడే శ్రేష్ఠుడు అందురు. "పర: ఏకవమ్ ఆహు:." ఆ వేంకటేశ్వరస్వామి నమస్కారం. (ఋ 10వ మం. 82.2)

పరమాత్మ మాకు పాలకుడు. స్రష్ట సకల భువనకర్త విశ్వమందలి సకల ధామములను తెలిసినవాడు. దేవతలకు పేర్లు పెట్టువాడు ఒక్కడే 'ఏక ఏవ" సకల భువనములు అతనికే మా నమస్కారములు. (ఋ 10వ మం. 82.3)

స్థావర జంగమాత్మక విశ్వము ఏర్పడినది. పరమాత్మ అజుడు. జన్మరహితుడు. అతని నాభియందు బ్రహ్మాండము నిలిచినది. ఆ బ్రహ్మాండమునందు సకలప్రాణులు ఉన్నవి. ఆ వేంకటేశ్వరునకి నమస్కారం. (ఋ 10వ మం. 82.6)

సకల భువనములను సృష్టించిన పరమాత్మను చాలా మంది ఎరుగరు. వారి బుద్ధికి అతనిని తెలిసికొను శక్తి లేదు. అజ్ఞానమను మంచు కప్పిన జనులు నానా కల్పనలు చేయుదురు. వారు ఇహ భోగములకే యత్నింతురు. మేము ఆ సృష్టికర్త వేంకటేశ్వరస్వామికి నమస్కరిస్తున్నాం. (ఋ 10వ మం. 82.7)

విరాట్ పురుషునకు అనంతశిరములు, అనంత చక్షువులు, అనంత పాదములు కలవు. అతడు బ్రహ్మాండము నందంతటను వ్యాపించినాడు. ఆ వేంకటేశ్వరస్వామికి మా నమస్కారం.(ఋ 10వ మం. 90.1)

ఇంతవరకు జరిగినది, జరుగనున్నది అంతయు అతడే. ప్రాణులు అనుభవించుటకుగాను తప కారణావస్థను విడిచినాడు. జగన్నాదవస్థను దాల్చినాడు. అతడు దేవత్వమునకు ఈశ్వరుడు. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం (ఋ 10వ మం. 90.2)

ఈ బ్రహ్మాండమంతయు అతని మహిమయే. అతడు స్వయముగా తన మహిమను మించినవాడు. ఇతని ఒక పాదము అంశము = బ్రహ్మాండమున ఉన్నది. అవిశ్యములగు మిగిలిన మూడు పాదములు అంశములు దివ్యలోకమున ఉన్నవి. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 90.3)

మూడు అంశములవాడు పైకి లేచినాడు. అతని ఒక్క అంశము ఇహమున ఉన్నది. తదుపరి అతడు ఆహార సహిత = ఆహారరహిత = చేతనా చేతన పదార్థములందు వివిధ రూపములచే వ్యాపించినాడు. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 90.4)

ఆ విరాట్ పురుషుని నుండియే బ్రహ్మాండము ఏర్పడినది. బ్రహ్మాండ దేహమును ఆశ్రయించి జీవరూపుడు జన్మించినాడు. అతడు దేవ మనుష్య రూపుడు అయినాడు. అతడు భూమిని జీవుల శరీరమును సృష్టించినాడు. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 90.5)

నరులను వ్యాధుల నుంచి దాటించు వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 10వ మం. 97.3)

దేహ బాధను బయటికి గెంటి, రోగిని నిరోగిని చేయు ఓ వేంకటేశాయ మీకు నమస్కారం. (ఋ 10వ మం. 97.9)

భగవంతుడు సర్వవ్యాప్తి. అలాంటి వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 103.1)

ఆత్మను, బలమును ఇచ్చిన పరమాత్మకు నమస్కారం (ఋ 10వ మం. 121.2)

ఎవరి ఆదేశమును సమస్త దేవతలు పాటింతురో ఆ దేవదేవుడి వేంకటేశ్వరుడికి నమస్కారం. (ఋ 10వ మం. 121.2)

ఎవని ఛాయ అమృతమో, ఎవని వశమున మృత్యువు మసలునో. ఆ స్వామి వేంకటేశ్వరునికి నమస్కారం (ఋ 10వ మం. 121.2)

ఎవడు తన మహిమ వలన ప్రాణులకు, అనిమిషులకు అద్వితీయ ప్రభువో = ఎవరు ద్విపద, చతుష్పాదులకు స్వామియో అట్టి వేంకటేశ్వరస్వామికి నమస్కారం (ఋ 10వ మం. 121.3)

ఎవడు ఉన్నత ఆకాశమును, విశాల పృథ్విని తమ తమ స్థానములందు స్థిరపరచినారో = ఎవరు స్వర్గమును ఆదిత్యుని నిలిపి ఉంచినారో = ఎవడు అంతరిక్షమున జలము ఏర్పరచినారో. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 121.5)

ఎవరి ఆదేశమున సూర్యుడు ఉదయించునో, ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 121.6)

ఎవరు సమస్త దేవతలకు ఒక్కరే ప్రాణాత్మకుడు అగుచున్నారో అట్టి వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (ఋ 10వ మం. 121.8)

ఓ వేంకటేశ్వరా! మీరు లోక రక్షకులు. నేతృత్వమున నేర్పరులు. మీకు నమస్కారం (ఋ 10వ మం. 126.4)

ఓ వేంకటేశ్వరా! ఉత్తమ పదార్థ ప్రాపకుడవు. మీకు నమస్కారం. (ఋ 10వ మం. 140.5)

మీరు సర్వమూ వినగలరు. మీ వైశాల్యము నిరుపమానము. మీరు దేవలోక వాసి. మీకు నమస్కారం. (ఋ 10వ మం. 140.6)

ఓ వేంకటేశ్వరా! మీరు వరదుడవు. ప్రభువవు, సమస్త ప్రాణులందు నిలిచి ఉన్నారు. మీకు నమస్కారం. (ఋ 10వ మం. 191.1)

ఓ వేంకటేశ్వరా! మా పూజ్య వాక్కు మీ కొరకు ఉచ్ఛరించవలెను. నిత్య ప్రియ స్తుతులు ఉచ్చరించయోగ్యమగు వాణియే శ్రేష్ఠకర్మములందు మిమ్ము స్తుతించును. మీకు నమస్కారం. (య 3.8)

ఓ వేంకటేశ్వరా! మాకు దగ్గరి దేవతవు, రక్షకుడవు. మాకు శుభంకరుడవగుము. మాకు గృహపతివగుము. నీవు ధనస్వరూపుడవు, ధనదాతవని విఖ్యాతుడవు. మీకు నమస్కారం. (య 3.25)

ద్వేషించువారి నుండి, శత్రుకృత దౌర్భాగ్యముల నుండి రక్షించు ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (య 5.35)

ఓ వేంకటేశ్వరా! మీరు సమస్త ధనమార్గములు తెలిసినవారు. మమ్ము సన్మార్గమున ధనప్రాప్తి వైపు నడిపించుము. మా నుండి కుటిల పాపములను దూరము చేయుము. మీకు మా వినయపూర్వక నమస్కారములు. (య 5.36)

ఓ వేంకటేశ్వరా! మీరు శత్రుదమనులు. బలశాలి. శత్రుంజయులు. మాకు అభిముఖులు. ఉదారులు, విస్తరించువారు. మీకు మా నమస్కారం. (య 7.39)

ఓ వేంకటేశ్వరా! మీరు మా నిత్య సామ్రాట్టు. స్వేచ్ఛగా సర్వత్ర సంచరించువారు. మాకు సంతానపుష్టి, ధనపుష్టి కలిగించుచు వారు, సర్వత్ర వ్యాపించవలెను. మీకు మా నమస్కారం. (య 9.25)

ఓ వేంకటేశ్వరా! మీరు కాక మరొక దేవుడు ఈ భూత, భవిష్యద్, వర్తమానములందలి వివిధ ప్రాణులను సృష్టింప, సంహరింపగలవాడు లేడు. ఏ ఏ పదార్థములను కోరి మేము మిమ్ము స్తుతిస్తూ పూజిస్తున్నామో అవన్నియు మాకు లభించవలెను. మీకు నమస్కారం. (య 10.20)

ఓ వేంకటేశ్వరా! మీరు అహంకారహంత. పవిత్రులు. మాన ప్రవర్తకులు, దేవతల ఆహ్వానకర్త. పూజ్యులు. ఆహవనీయాది రూపమున యజ్ఞగృహమున నివసించువారు. ఉత్కృష్ట స్థానవాసి. యజ్ఞస్థితులు. మండలాకారమున ఆకాశమున ఉండువారు. మీకు మా నమస్కారం. (య 10.24)

ఓ వేంకటేశా! మీరే మహాసత్యము. మీకు నమస్కారం. (య 10.24)

ఓ వేంకటేశా! ఆదేశకారి= వాగ్రూప = రూపముల త్వష్ట = ప్రత్యక్ష ద్రష్ట = ఓజస్వి = తేజస్వి. మీకు నమస్కారం. (య 10.30)

ఓ వేంకటేశా! సత్యజిత్తువు. ధనజిత్తువు. స్వర్గజిత్తువు. ప్రవర్తమానమగుచున్న ఈ యజ్ఞమును నిర్విఘ్నముగ పరిసమాప్తి చేయించుము. మీకు నమస్కారం. (య 11.8)

ఓ వేంకటేశా! మా పూర్వజ పితరులు నీ అనుగ్రహముననే జ్ఞానవంతులైనారు. మీకు నమస్కారం. (య 19.53)

పవిత్రస్థానస్థితుడు. స్వయంధన స్వరూపుడు. అంతరిక్షస్థితుడు. దేవతల ఆహ్వానకర్త. అతిథిస్వరూపుడు. మానవులకు ప్రాణస్వరూపుడు. శ్రేష్ఠస్థానములందు వసించువాడు. అతడు పరమసత్యము. ఆ వేంకటేశ్వర స్వామికి నమస్కారం. (య 12.14)

అగ్ని! అంతరిక్షమందు నిన్ను ఆ వేంకటేశ్వరస్వామే సమింధితుని చేయుచున్నాడు. జలమధ్యమున బడబాగ్ని రూపమున వేంకటేశ్వరుడే నిన్ను ప్రజ్వలితుని చేయుచున్నాడు. ఆదిత్యరూపమున ద్యులోకపు స్తనమువలె నీవు వ్రేలాడుచుండుటకు సహితము వేంకటేశ్వరస్వామే కారణమగును. ఆ వేంకటేశ్వరుడికి మా నమస్కారం. (య 12.20)

ఎవడు సమస్త భూతములకు అధిపతియో, ఎవనిని సమస్త భూతములు ఆశ్రయించి ఉన్నవో, ఎవడు మహిమాన్వితులలో మహిమాన్వితుడో, ఎవరు సర్వసమర్థుడో, అట్టి ఆ వేంకటేశ్వరుడికి మా నమస్కారం. (య 20.32)

పర్జన్యుడు వర్షము = అందరి కొరకు సమముగా వర్షించును. అట్లే యజ్ఞము యజమానులందరకు సమాన ఫలమును ఇచ్చుచున్నది. యజమానులు యజ్ఞ ఫలమును అనుభవించుచున్నారు. నదీ తీరపు జనులందరు నీరు తీసుకుందురు. అట్లే వేంకటేశ్వరస్వామి కరుణ, దయ అందరికీ అందును. ఆ వేంకటేశ్వరస్వామికి మా నమస్కారం. (కృ.య 6వ ప్ర. 10.12)

ఎవడు పృథ్విని సృష్టించినాడో ఎవడు సత్యధర్మములను కలిగించినాడో = ఎవడు ద్యులోకమున వ్యాపించినాడో = ఎవడు ప్రథమజాతయో. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (య 12.102)

పరమాత్మ... విశ్వచక్షువు. విశ్వతోముఖుడు. విశ్వతో బాహువు. విశ్వపాత్తు. అతడు ఒక్కడే తన బాహువులచే భూలోక ద్యులోకములను సృష్టించినాడు. అతనికి బాహ్య ఉపకరణములతో పనిపడలేదు. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (య 17.19)

ఎవని గమనమును సకల దేవతలు అనుసరింతురో, ఎవని మహిమ వలన సకల దేవతలకు ఓజో తేజములు కలుగునో = ఎవడు సకల పార్థివ పదార్థములను సృష్టించినాడో అతడే మహిమాన్వితుడగు వేంకటేశ్వరుడు. ఆయనకు నమస్కారం. (య 11.6)

సర్వరక్షక పురమునందున్న సర్వమిత్రుడు వేంకటేశ్వర స్వామికి నమస్కారం (య 11.53)

వేంకటేశ్వరుడు... విశిష్టమనస్కుడు. వ్యాపకుడు. ధారణకర్త. పరమద్రష్ట. భక్తులను అనుగ్రహించువాడు. అతని భక్తుల కొరకు అభిమత పదార్థములు ఇస్తారు. సప్తర్షులు వేంకటేశ్వరునితో ఏకత్వము పొందినచోట అమృతరసమున రుచికరములగును.

వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (య 17.26)

అతడు మనపాలకుడు. ఉత్పాదకుడు. విధాత. సమస్తలోకజ్ఞాత. అతడు ఒక్కడే సమస్త దేవతల పేర్ల గలవాడు. ప్రశ్నవ్యుడు. అంత్యకాలమున అన్ని భూతములు అతని యందే చేరుచున్నవి.ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (య 17.27)

ఎవని మహిమకు ప్రతీకగా ఈ హిమవత్పర్వతము నిలిచి ఉన్నదో, ఎవని మహిమను నదుల సహితముగ సముద్రము గానము చేయుచున్నదో, ఎవని భుజములు ఈ విశాల దిశలగునో అట్టి వేంకటేశ్వరస్వామికి నమస్కారాలు అర్పించుచున్నాము. (య 25.12)

ఎవడు ఆత్మను, బలమును ప్రసాదించువాడో, ఎవని శాసనమున సకల విశ్వములు ప్రవర్తిల్లునో, ఎవని ఆజ్ఞను సకలదేవతలు అనుసరింతురో, ఎవని కరుణ అమృతస్వరూపమగునో అట్టి వేంకటేశ్వరస్వామికి నమస్కారాలు అర్పించుచున్నాము. (య 25.13)

ఓ వేంకటేశా! నీవు శత్రుహంతవు. మా శత్రువును జయించువాడవు. నీవు ప్రమాద రహితుడవగుము. (య 27.3)

వజ్రహస్త. ఓ వేంకటేశా మీకు నమస్కారం. (య 27.38)

నిత్యము వర్ధిల్లు ఓ వేంకటేశా మీకు నమస్కారం. (య 27.39)

ఓ వేంకటేశా ! నీవు అమరుడవు. బలయుతుడవు. జాతప్రజ్ఞవు. మీకు నమస్కారం. (య 27.42)

దర్భాసనములపై ఆసీనులగువారిలో శ్రేష్ఠుడు. అభీష్టవరదుడు. యజమానికి హితవు కలిగించువాడు. ఓ వేంకటేశా మీకు నమస్కారం. (య 28.4)

ఓ వేంకటేశా ! మీరు మిత్రులకు మాన్యత కలిగించువాడవు. కవివి. విశాల హృదయుడవు. మీకు మా నమస్కారం. (య 29.25)

అజ్ఞాని మానవునకు జ్ఞానము కలిగించిన వేంకటేశా మీకు నమస్కారం. (య 29.37)

అతడు మహా పురుషుడు. వేల తలలున్నవాడు. వేల కన్నులున్నవాడు. వేల పాదములన్నవాడు. అతడు భూమి యందంతటను వ్యాపించినాడు. ఆ వేంకటేశ్వరనుకి నమస్కారం. (య 31.1)

జరిగినది, జరుగుచున్నది అంతయు అతడే. ఆ మహాపురుషుడే వేంకటేశ్వరుడు. ఆయనకు నమస్కారం. (య 31.2)

అతడు అన్ని దిశలందు వ్యాపించియున్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (య 32.4)

అతని కన్న మున్ను సృష్టి లేదు. అతడేసర్వ భువన భూతుడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (య 32.5)

ఎవడు ఉగ్రమగు ద్యులోకమును ధరించినాడో, ఎవడు భూలోకమును స్థిరపరచినాడో, ఎవడు స్వర్గమును నిలిపి ఉంచినాడో, ఎవడు పరమ పదమునకు ఆధార భూతుడైనాడో, ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (య 32.6)

ఆ పరమ పురుషుడు సర్వ భూతములకు అతీతుడు. సర్వ లోకములకు అతీతుడు. సర్వ దిశ = విదిశలకు అతీతుడు. ఆతడు తొలుత కలిగిన సత్యవాక్కు నందు ప్రతిష్ఠితుడైనాడు. (య 32.11)

శోకనాశకుడగు ఓ వేంకటేశా మీకు నమస్కారం. (య 34.42)

ఓ వేంకటేశా! చక్కని సంతానమును, భృత్యులను ఇచ్చు మీకు నమస్కారం (య 2వ ప్ర. 12.7)

ఓ వేంకటేశా! పశువులు మున్నగు ధనములు ఇచ్చు మీకు నమస్కారం (య 2వ ప్ర. 12.7)

ఓ వేంకటేశా! ఐశ్వర్య, ప్రతిష్ఠ ప్రదాయి ఐన మీకు నమస్కారం. (య 2వ ప్ర. 12.7)

ఓ వేంకటేశా! మీ పాదరేణువులందు సకల ప్రపంచము అంతర్భూతమై ఉన్నది. మీకు నమస్కారం (య 2వ ప్ర. 13.4)

ఓ వేంకటేశా! మా ఈ జన్మను, రానున్న జన్మను పాలించువాడవు నీవే. మీకు నమస్కారం. (య 4వ ప్ర. 22.2)

ఓ వేంకటేశా! మీకు తేజస్సు పూజనీయము. మీకు నమస్కారం. (కృ.య 5వ ప్ర. 10.6)

నీవు శూరడవు, ధనదుడవు, బలములను పెంచువాడవు. ఓ వేంకటేశా మీకు నమస్కారం. (కృ.య 6వ ప్ర. 12.2)

వ్యాధి పీడితులను అనుగ్రహించుచున్నది. పరాభూతులను కరుణించుచున్నది మీరే ఓ వేంకటేశా. మీకు మా నమస్కారం. (కృ.య 7వ ప్ర. 2.15)

ఓ వేంకటేశా! దానగుణము కలవాడవు. మీకు నమస్కారం. (కృ.య 7వ ప్ర. 13.10)

సర్వయజ్ఞ స్వరూపా మీకు మా నమస్కారం. (కృ.య 2వ కాం. 2వ ప్ర. 9.1)

సర్వమానవులకు స్వామి. అతడు మహిమాన్వితుడు. లోకములకు సుఖములు సమకూర్చువాడు. అతడు మా పాపములకు క్షయము కలిగించును. మమ్ము పావనులను చేయును. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 9.2)

కోరికలు తీర్చువాడు. ధనదాత, స్వర్గము నివ్వగలవాడు. సహస్రాక్షుడు. వజ్రబాహువు. ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 14.14)

ఓ వేంకటేశా! మీరు విద్వాంసులకు విద్వాంసులు. మీకు నమస్కారం. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 14.10)

ఋషులు స్తుతించినందున ఓ వేంకటేశా! "ఋషిష్టుతుడు" అయినారు. మీకు నమస్కారం. (కృ.య 2వ కాం. 5వ ప్ర. 9.4)

గొప్ప మనసున్న ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 11.6)

మాకు తండ్రివి. వ్యాపించువాడవు. భాసించువాడవు. సుదర్శనుడవు. ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 11.2)

సర్వజనపాలక మీకు నమస్కారం (కృ.య 4వ కాం. 1వ ప్ర. 2.21) దేవతలకు ప్రియుడైన ఓ వేంకటేశా మీకు నమస్కారం (కృ.య 4వ కాం. 1వ ప్ర. 3.10)

ఎల్లరకు ప్రాణము కల్పించువాడు. అతడే శక్తిని ఇచ్చువాడు. అతని ఆజ్ఞను సమస్త లోకములు శిరసావహించును. శాసనమును దేవతలు అనుసరింతురు. ఆ వేంకటేశ్వర స్వామికి నమస్కారం. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 8.15)

హిమవత్పర్వతాదులు నిలిచి ఉన్నవో, భూమి, సముద్రము ఎవని అధీనమందున్నవని చెప్పుచున్నారో = ఎవనికి ఈ దిశలన్నియు స్వాధీనములని చెప్పుచున్నారో.ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 8.16)

సూర్యుడు ఏ దేవుడి ఆజ్ఞ వల్ల ఉదయించుచున్నాడో. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 8.17)

ద్యావాపృథ్వులను దృఢపరచినాడో, ఎవడు పుణ్యవంతుల కొరకు స్వర్గమును ఏర్పరచినాడో, దు:ఖము లేని అంతరిక్షమును రజోగుణుల కొరకు ఎవడు నిర్మించిడో. ఆ వేంకటేశ్వరస్వామి నమస్కారం. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 8.18)

మహద్విశ్వరూపము కలిగినదో, ఎవడు దేవతలకు జీవకారణమగు ప్రాణమును కలిగించినాడో. ఆ వేంకటేశ్వరస్వామి నమస్కారం. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 8.19)

మనస్సునకు, మేధకు ప్రేరణ కలిగించు వేంకటేశ్వరస్వామికి నమస్కారం. చిత్తమునకు, జ్ఞానమునకు ప్రేరణ కలిగించు వేంకటేశ్వరస్వామికి నమస్కారం. వాక్కునకు, విధృతికి ప్రేరణ కలిగించు. మానవులకు జనకుడైన. వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 9.1)

ఓ వేంకటేశా! నీ తేజస్సు దివి యందున్నది. భువి యందున్నది. ఓషధులందున్నది. జలములందు ఉన్నది. అంతరిక్షము నందంతటను వ్యాపించిన నీ తేజస్సు, అర్ణవమంత అయి నరులకు చెందుచున్నది. మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 4.7)

సత్యవంతునిగను మహా మహునిగను, సర్వజనులు పరిచారకులుగా గలవానిగను, విన్నపములు వినువాడవుగను, కీర్తిశాలివి. దేవతలకు హితుడవగు ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 7.9)

ఓ వేంకటేశా! సమస్త ఋతువులను కలిగించు ఋతుపతి మీకు మా నమస్కారం. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 11.5), (కృ.య 4వ కాం. 3వ ప్ర. 13.13)

ఓ వేంకటేశా! మీరు ద్యులోక, భూలోక, అంతరిక్షములను ప్రకాశింప చేయుచున్నావు. అంతరిక్షమును నియంత్రించుము. అంతరిక్షమును దృఢపరచుము. మీకు మా నమస్కారం. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 6.2)

మీరు నివాసకారకులు. మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 13.11)

ఓ వేంకటేశా! మీరు ఓషధుల జీవ స్వరూపము అగుచున్నారు. ప్రాణవాయు స్వరూపము అగుచున్నారు. అపాన వాయు స్వరూపులు అగుచున్నారు. దృష్టి స్వరూపము అగుచున్నారు. శ్రోత్రేంద్రియ శక్తి స్వరూపము అగుచున్నారు. మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 1.3)

ఓ వేంకటేశా! మీరు యశస్సు కలిగిస్తారు. తేజస్సును ఇస్తారు. వర్చస్సును కలిగిస్తారు. మీరు ధనమును ఇస్తారు. అలాంటి మీకు మా వినయపూర్వక నమస్కారములు. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 6.11)

మాకు క్షేమము, మోక్షము కలిగించు వేంకటేశా! మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 5వ ప్ర. 6.1)

వేదాంత ప్రతిపాద్యుడూ, వేద ప్రసిద్ధుడైన దేవుడవూ మీరే వేంకటేశా! మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 5వ ప్ర. 6.1)

కామ్యఫల ప్రధాత! సంపూర్ణ ఫలప్రదుడవైన వేంకటేశా! మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 5వ ప్ర. 8.1)

సంకల్ప మాత్రమున విశ్వముల సృష్టి, స్థితి, లయకారకుడైన ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 2.2)

ధాత, విధాత, సంహర్త, పరముడు, సర్వజ్ఞుడు అయిన ఓ వేంకటేశా! మీకు మా నమస్కారం. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 2.2)

సప్తర్షులకు వారు అపేక్షించిన స్థానములు ఏర్పరచి, వారు సంతసించేలా చేసిన ఓ పరమ పురుషా మీకు నమస్కారం. (కృ.య

4వ కాం. 6వ ప్ర. 2.2)

ఎవడు మా పోషకుడో, మమ్ము పుట్టించిన వాడో, ఎవడు విధాతయో, ఎవడు పాలకుడో, ఎవడు సమస్తమును 'సత్' నుండి సృష్టించినాడో అతడు ఏ పేర్లు పెట్టుకున్నవాడైనను ఏక ఏవ బభూవ. ఒక్కడే అయినాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 2.3)

జనురాలా! మీరు అజ్ఞానమనే మంచుచే ఆవరింపబడి ఉన్నారు. ఈ సమస్త లోకమును సృష్టించిన వేంకటేశ్వరుని... ఎవ్వారలును తెలిసికొనలేకున్నారు. ప్రాణులారా! అతని తత్త్వము అగమ్యగోచరము. ఆయనకు మా నమస్కారం. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 2.5)

పరమపురుషుడు సర్వత్ర కనులుగలవాడు. సర్వత్ర ముఖములు కలవాడు. సర్వత్ర హస్తములు కలవాడు. సర్వత్ర పాదములు కలవాడు. ఆ ఒక్క దేవుడే ద్యావాపృథ్వులను కలిగించినాడు. తన బాహువులచే విశ్వమును వశపరుచుకున్నాడు. అనిత్యమగు జగములను స్వాధీనము చేసికొన్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 2.10)

ఓ వేంకటేశా! మీ భూలోక రూపాన్ని స్తుతులచే సేవించుచున్నాము. నీవు ఆవిర్భవించిన స్థానమును పూజించుచున్నాము. మీకు నమస్కారం. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 5.12)

మీకు నమస్కారము. మమ్ము బాధించకుము. జగములకు శీర్షము వంటి ప్రదేశమున నిలిచి ఉన్నారు. మీ హృదయము సముద్రమగును. మీ మనసునందు సకల ప్రాణులు చేరి ఉన్నవి. మీరే సమస్త లోకములను ద్యావాపృథ్వులను ఏర్పరచినారు. మీకు మా నమస్కారం. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 13.4)

భరించగలవాడు. సత్పురుషులను పోషించువాడు. అభిజ్ఞాని. స్తుతివాక్కుల మధ్యన ఉన్నవాడు. అతడు పృథివి పైన ఉండి ఎంతో ప్రకాశించుచున్నాడు. ఆ వేంకటేశ్వరుడికి నమస్కారం. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 13.8)

ఊపిరి పీల్చుట, కనురెప్ప వాల్చుట గల ఈ సమస్త జగములు ఏ దేవుడి అధీనములు అగునో, పుట్టిన పుట్టనున్న సమస్త జగమునకు ఒకే ఆధారమగు ఏ పరమాత్మకలదో అట్టి వేంకటేశ్వరస్వామిని స్తుతించుచున్నాము. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 15.2)

ఉపాసకులకు శుభములు కూర్చువాడవైన ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 1వ అ. 3.6)

సకల భువన ద్రష్ట. సకల భూతజ్ఞాత మీకు నమస్కారం. (సా 1వ అ. 3.11), (సా పూర్వార్చిక 1వ అ. 4.1)

ఓ వేంకటేశా! నీవే రక్షకుడవు. నీవే సత్యము. నీవే జ్ఞానము. నీవే మహామహుడవు. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 1వ అ. 4.8)

సకల భూతములకు అంతర్యామివైన ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 1వ అ. 11.3)

ఓ వేంకటేశా! నీ ఉదారత సకల దిశలందు ప్రసిద్ధము. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 2.1)

నేడు ఆకసమున ప్రకాశించుచున్న దంతయు నీ అధీనమున ఉన్నది. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 2.2)

మానవులకు సామ్రాట్టుకు నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 3.10)

ప్రసన్నస్వభావికి నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 5.4)
చక్కని రూపమున్న వేంకటేశా! మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 5.6)

నిత్యము వర్ధిల్లువాడైన వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 6.5)

సకల స్తుతులందు వ్యాపించి ఉన్న వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 6.6)

మేధావి, అద్భుతుడు. ఎదురు లేని వాడైన వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (సా 2వ అ. 6.7), (సా పూర్వార్చిక 2వ అ. 7.5)

నిశ్చలుడు. విశ్వద్రష్టకు నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 9.7)

ఈ జగములు మీ యొక్క పాదధూళి రేణువులు వేంకటేశా! మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 2వ అ. 11.9)

దు:ఖ నివారక వేంకటేశా! మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 1.4)

నిత్యము వృద్ధి చెందించువాడు. విశ్వస్తుతి యోగ్యుడు. మహా బలశాలి వేంకటేశ్వరునకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 2.1)

సుఖములు కలిగించుటలో నిన్ను మించిన వాడు లేడు. బలములకు స్వామివి మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 2.5), (సా పూర్వార్చిక 3వ అ. 2.6)

సత్యవర్ధనుడు, దీప్తుడు, దివ్యుడు, సకలమును మేల్కొల్పువాడగు. సూర్యుని వేంకటేశ్వరుడు సృష్టించినాడు. అట్టి వేంకటేశ్వరస్వామికి స్తుతులతో నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 3.6)

శత్రుభయంకరుడు. బుద్ధిశాలి, సర్వత్ర స్తుతియోగ్యుడికి నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 4.3)

ఓ వేంకటేశా! భూమి యొక్క అడుగు పొరయందున్న ధనము నీదియే. మధ్య పొరయందున్న ధనమును పరిపుష్టము

చేయుదువు. విశ్వమందలి సమస్త ధనములకు నీవే స్వామి. మీకు నమస్కారాలు. (సా పూర్వార్చిక 3వ అ. 4.8)

నరులకు ప్రభువు. పాపనాశకుడైన వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 5.1)

ఓ వేంకటేశా! మీరు అభయప్రదాతవు. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 5.2)

ఓ వేంకటేశా! తేజస్సున అధికుడవు. నీ మహిమ గొప్పది. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 5.4)

ఓ వేంకటేశా! స్వర్గములు వందలయినను నీకు సాటిరావు. భూగోళములు వందలయినను నీ అంత కాజాలవు. సూర్యులు వందలయినను నీ ప్రకాశమునకు సరిరారు. పుట్టిన ఏ పదార్థమూ నీ అంతటిది లేదు. ద్యావాపృథ్వులు నీకు సరిబోలవు. నీవు అందరికన్న గొప్పవాడవు. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 5.6)

ఓ వేంకటేశా! నిన్ను తూర్పు, పడమర, ఉత్తర, దిగువ దిక్కుల నరులందరు స్తుతించుచు ఆహ్వానింతురు. మీకు మా నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 5.7)

ప్రేరణ కలిగించువాడు. తనకు ప్రేరణ అక్కరలేనివాడు. వేంకటేశ్వరుడికి నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 6.1)

సర్వద్రష్ట. సజ్జన పోషక మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 6.4)

నీవు దైవిక ఆపదలను తొలగించువాడవు. విఘ్నములను నివారించుచున్నావు. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 8.9)

భూమి మీద పుట్టిన వాడెవ్వడును నీకు సాటి రాలేడు. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 8.10)

ఓ వేంకటేశా! స్తోతలు నిన్ను మనమున ధరించి అంతరిక్షమును చూచుచున్నారు. మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 9.8)

జలముల కొరకు ఎవనిని పిలిచెదరో, వర్షము కొరకు ఎవనిని ఆశ్రయింతురో అతడు వేంకటేశ్వరుడు అగును. వేంకటేశ్వరుడే అగును. ఆయనకు నమస్కారం. (సా పూర్వార్చిక 3వ అ. 11.6)

గమ్యమునకు చేర్చు వేంకటేశా! మీకు నమస్కారం. (సా పూర్వార్చిక4వ అ. 1.1)

సర్వకర్మ పాలకుడు, బహుజన స్తుతుడైన వేంకటేశా! మీకు నమస్కారం. (సా పూర్వార్చిక 4వ అ. 1.8)
శూరవందనీయుడగు వేంకటేశా! మీకు మా నమస్కారం. (సా 4వ అ. 2.1)

సర్వజ్ఞుడా మీకు మా నమస్కారం. (సా పూర్వార్చిక 4వ అ. 2.2)

వరదుడా మీకు మా నమస్కారం. (సా పూర్వార్చిక 4వ అ. 2.3)

విశ్వద్రష్టవు. నీవు వినా అన్యుడు స్తుతియోగ్యుడు. మీకు మా నమస్కారం. (సా పూర్వార్చిక 4వ అ. 2.7), (సా పూర్వార్చిక 4వ అ. 3.4)

అర్చనీయుడవు. మాకు దగ్గరివాడవు. రక్షకుడవు. మీకు మా నమస్కారం. (సా పూర్వార్చిక 4వ అ. 11.2)

సత్ ప్రేరకుడు, సర్వప్రియుడవు మీకు మా నమస్కారం. (సా పూర్వార్చిక 4వ అ. 12.8)

అతడు ఈ లోకములను తాకకుండనే పైకి లేచినాడు. ఈ సమస్తము అతని ఒక అంశము మాత్రమే. అతడే విశ్వవ్యాప్తమై ఉన్నాడు. అతడే చేతనాచేతనములందు వ్యాపించి ఉన్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (సా పూర్వార్చిక 6వ అ. 4.4)

దృశ్యమానమగు సమస్తము అతడే అగును. ఈ సమస్త భూతములు అతనిలో పాతికవంతు అగును. మిగిలిన ముప్పాతిక ప్రకాశాత్మక అమృతత్వము అగును. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (సా పూర్వార్చిక 6వ అ. 4.5)

భూత, భవిష్యత్, వర్తమానములు ఆ పురుషుని మహిమ వలననే కలుగుచున్నవి. అతని మహిమ అంతకన్న గొప్పది. అతడు అమృతత్వమునకే ప్రభువు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (సా పూర్వార్చిక 6వ అ. 4.6)

ఆ మహాపురుషుని నుండి బ్రహ్మాండము ఉత్పన్నమైనది. అతడు వివిధ ప్రాణులను కల్పించినాడు. అతడు అప్పుడు భూమిని కల్పించినాడు. తదుపరి ఆ ప్రాణులకు రూపములు ఏర్పరచినాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (సా పూర్వార్చిక 6వ అ. 4.7)

నీకు సముడగు స్వర్గవాసి మరొకడు లేడు. నీకు సముడగు భూలోకవాసి మరొకడు లేడు. అట్టివాడు పుట్టలేదు. పుట్టబోడు. ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 1వ అ. 4.2)

సనాతనుడికి నమస్కారం. (సా ఉత్తరార్చిక 2వ అ. 1వ ఖం.1.2)

నీవు బహు పరాక్రమవంతుడవు. గొప్పదాతవు. భూరి ధనవంతుడవు. అనేక ఆయుధములు కలవాడవు. ఓ వేంకటేశా! మీకు నమస్కారంన (సా ఉత్తరార్చిక 2వ అ. 2వ ఖం.2.2)

వ్యాపకుడవు. భయరహితుడవు. మీకు మా నమస్కారం. (సా ఉత్తరార్చిక 2వ అ. 2వ ఖం.4.1)

పనులను పూర్తి చేయించువాడు. ఓ వేంకటేశా! మీకు మా నమస్కారం. (సా ఉత్తరార్చిక 2వ అ. 3వ ఖం.4.2)

ప్రియంకరుడు. చైతన్యము కలిగించువాడు. అమృతుడైన వేంకటేశ్వరునకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 2వ అ. 4వ ఖం.1.1)

నీవు మా స్తుతులను అందుకొనుము. ఓ వేంకటేశా! సమస్త స్తుతులు నిన్ను చేరునుగాత. మీకు మా నమస్కారం. (సా ఉత్తరార్చిక 3వ అ. 1వ ఖం.1.1)

ఓ వేంకటేశా! ఎనిమిది దిక్కులు, సూర్యసహితముగ తొమ్మిది స్థానములకు వ్యాపించిన స్తుతులచే నిన్ను కొలుచుచున్నాను. (సా ఉత్తరార్చిక 6వ అ. 3వ ఖం.3.3)

అన్నదాతవైన వేంకటేశా మీక నమస్కారం. (సా ఉత్తరార్చిక 6వ అ. 7వ ఖం.1.2)

మనసుకు ప్రేరణ కలిగించు వేంకటేశా మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 6వ అ. 3వ ఖం.1.3)

నీవు ఆరాధనీయుడవు. మాకు దగ్గరివాడవు. రక్షకుడవు. సుఖకారివి ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 7వ అ. 7వ ఖం.1.1)

నీవు వ్యాపకుడవు. బహు అన్నవంతుడవు. అందరకు ముందరివాడవు. మీకు మా నమస్కారం. (సా ఉత్తరార్చిక 7వ అ. 7వ ఖం.1.2)

ఓ వేంకటేశా! ద్యావాపృథ్వులు, సకల ప్రాణులు ప్రణమిల్లుదురు. మీకు మా నమస్కారము. (సా ఉత్తరార్చిక 8వ అ. 4వ ఖం.2.2)

వేంకటేశా! మీ మనసు గొప్పది. సకల దిశలందు స్తుతించబడునది. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 8వ అ. 6వ ఖం.3.3)

ఓ వేంకటేశా! ఉభయలోక వాసివి. ప్రకాశించువాడవు. జగదుపకారకుడవు. మీరే మాకు ముఖ్యులు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 9వ అ. 7వ ఖం.4.2)

అమిత పరాక్రమశాలి. వజ్రి, బహుస్తుతుడైన వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (సా ఉత్తరార్చిక 9వ అ. 9వ ఖం.3.1)

జగములను శాసించుచున్న వేంకటేశ్వరస్వామిని స్తుతించుచున్నాము. మీరు తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిశలందలి స్తోతలచే స్తుతించబడుచున్నారు. (సా ఉత్తరార్చిక 9వ అ. 7వ ఖం.3.1)

నీవు పరమానందప్రదవు. మహాశక్తి ప్రదవు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 10వ అ. 11వ ఖం.1.1)

నీవు ప్రేమగలవాడు. తీయని పలుకుల వాడవు. మీకు నమస్కారం (సా ఉత్తరార్చిక 11వ అ. 1వ ఖం.1.3)

నీవు మానవులకు హితకరుడవు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 11వ అ. 1వ ఖం.1.4)

సకల కర్మలు నీ కొరకే సంపూర్ణములు అగుచున్నవి. సకల భూతముల మనస్సులందు నీవే నిండియున్నావు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 13వ అ. 6వ ఖం.2.3)

మాకు దగ్గరి వారగు మిమ్మే అభ్యుదయము కొరకును శరణు వేడుతున్నాము. వేంకటేశా! మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 15వ అ. 1వ ఖం.4.2)

ఓ వేంకటేశా! మీరు తండ్రివంటివాడు. సకల జగత్తుల మహాపాలకుడు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 15వ అ. 2వ ఖం.1.2)

ఓ వేంకటేశా! మీరు మానవులకు సన్మార్గదర్శి. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 15వ అ. 3వ ఖం.1.1)

ఓ వేంకటేశా!ఊ! మీరు సకల లోకముల పైన ఉన్నవారు. మీరే సమస్త కోరికలు తీర్చువారు. (సా ఉత్తరార్చిక 17వ అ. 1వ ఖం.2.1,2)

ఓ వేంకటేశా! మీరు విశ్వవ్యాపివి. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 17వ అ. 2వ ఖం.3.3)

ఓ వేంకటేశా! ఈ సమస్త జగత్తు మీ పాదరేణువై ఉన్నది. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 18వ అ. 2వ ఖం.1.1)

ఎదురు లేనివాడు. జగద్రక్షకుడు. మూడు లోకములందు అగ్ని మున్నగు వానిని స్థాపించిన దేవాదిదేవా మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 18వ అ. 2వ ఖం.1.2)

ప్రాచీన స్తుతులన్నియు నీవే . మరొకడు స్వబలమున సాధించజాలడు. తేజోరూప ధనము సహితము మీదే. మరొకడు సాధించజాలడు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 18వ అ. 3వ ఖం.1.2)

ఎవడు ఋతువులను ఏర్పరచినాడో అతనిని స్తుతించుచున్నాను. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 1వ ఖం.2.1)

విశ్వవ్యాప్తమగు తన మహిమచే లోకములను పూరించిన ఓ దేవా! మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 1వ ఖం.3.2)

ఓ వేంకటేశా! మీరు కాల స్వరూపులు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 2వ ఖం.2.1)

ఓ వేంకటేశా! మీరు పుత్రుని వలెను, మాతృమూర్తి వలెను దగ్గర ఉండి రక్షించుచున్నారు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 5వ ఖం.2.2)

శ్రేష్ఠ. జ్ఞానవంతుడవు. ధనస్వామివి. ధనదాతవు. అట్టి నిన్ను మేము స్తుతించుచున్నాము. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 5వ ఖం.2.5)

ఓ వేంకటేశా! మీరు ఎవరితో స్నేహము చేయుదువో అతడు వీరపుత్రవంతుడు, అన్నవంతుడు, బలవంతుడు అగుచున్నాడు. అతడు మీ రక్షణలందు వర్ధిల్లుచున్నాడు. (సా ఉత్తరార్చిక 20వ అ. 6వ ఖం.1.1)

ఓ వేంకటేశా! మీ మైత్రి కలిగినంత నేను స్థిరనివాసిని అగుచున్నావు. మీకు నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 6వ ఖం.4.1)

మాకు తండ్రివి, సోదరుడవు, సుఖుడవు అగుచున్నావు. అట్టి నీవు మమ్ము జీవించు సమర్థులను చేయుము.
(సా ఉత్తరార్చిక 20వ అ. 7వ ఖం.3.2)

విశ్వరూపమగు తేజస్సు ఉన్నది. ఏది భూమి మీద ఉన్నదో అది తన మహిమచే ఆకాశమున ప్రకాశించుచున్నది. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 7వ ఖం.4.2)

స్వర్గలోక, భూలోకములను భరిస్తూ... జనులను పాలించుచున్న వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (సా ఉత్తరార్చిక 20వ అ. 7వ ఖం.4.3)

జలమును సహితము ఔషధము చేయగలవాడవైన ఓ వేంకటేశా! మీకు నమస్కారం. (అ 2వ కాండ 5వ అ. 1.6)

ఈ సమస్త సృష్టిని రచించినవాడు వేంకటేశ్వరుడు. అతడు తండ్రి యగుచున్నాడు. అతని నుండి నాదము ఆవిర్భవించినది. ఆయనకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 1.2)

అతడు లోక బంధువు. విద్వాంసుడు. సమస్త దేవతల జన్మములు తెలిసినవాడు. ఇతరులకు తెలియచెప్పగలవాడు. ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 1.3)

అతడే స్వర్గమును, పృథ్విని, ఋతస్థ మహా రోదసిని ఏర్పరచినాడు. వాని క్షేమము చూచుచున్నాడు. అతడు ద్యావాపృథ్వులను తన యందు నిలుపుకున్నాడు. వానిని తన వెలుగులతో వెలిగించుచున్నాడు. ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 1.4)

అతడు సృష్టికి మొదట పుట్టినవాడు. అతడు క్రింది నుంచి మీది వరకు అంతట వ్యాపించి ఉన్నవాడు. ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 1.5)

ఎవడు ప్రాణములు ఇచ్చువాడో, ఎవడు శక్తిని ఇచ్చువాడో, ఎవనిని సమస్త దేవతలు ఉపాసింతురో, ఎవని ఆదేశములను సమస్త జగత్తులు తలదాల్చునో, ఎవడు ద్విపాత్తులను, చతుష్పాత్తులను శాసించుచున్నాడో అట్టి ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 2.1)

ఎవడు తన మహిమ వలన గాలిపీల్చు వారికి, రెప్పవాల్చు వారికి, జంగమములకు అధిపతి అగుచున్నాడో, అమృతము ఎవని నీడయగుచున్నదో, మృత్యువు ఎవని అధీనమందున్నదో ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 2.2)

ఎవని వలన లోకములు కేకలు పెట్టుచున్నవో, ఎవరి ప్రభావమున ద్యావాపృథ్వులు కూలకుండ నిలిచి ఉన్నవో, ఎవని ద్యులోకమార్గము వృష్టి కారకమగుచున్నదో ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 2.3)

ఎవని మహిమ వలన ద్యులోకము విస్తృతమైనదో, పృథివి గొప్పగా విస్తరించినదో, అంతరిక్షము ఎల్లలెరుగని దైనదో, సూర్యుడు ఆకసమున వెలుగొందుచున్నాడో ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 2.4)

ఎవని మహిమ వలన హిమాలయాదులు పుట్టినవో, సముద్రములు నదులు కలిగినవో, ప్రధాన దిశలు ఎవని బాహువులయ్యున్నవో, ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 1వ అ. 2.5)

ఓ వేంకటేశా! మీరు పృథివిని ధరించారు. ద్యులోకమును ధరించారు. విశాల అంతరిక్షమును ధరించారు. దిశలను ధరించారు. షడుర్విని ధరించారు. విశ్వమందు, భువనములందు మీరే వున్నారు. మీకు మా నమస్కారం. (అ 4వ కాండ 3వ అ. 1.1)

అతడే భూత భవిష్యద్వర్తమానములు అగుచున్నాడు. అతడే పదార్థములను ఉత్పత్తి చేయుచున్నాడు. ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 3వ అ. 1.2)

విశ్వజిత్, విశ్వభృత్, విశ్వకర్మా అయిన ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 3వ అ. 1.5)

పరమేష్ఠి విరాట్ స్వరూపుడు ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 4వ కాండ 3వ అ. 1.7)

ఓ వేంకటేశా! నేను మీ మహత్తును తెలిసినాను. మీ ఆజ్ఞమీదనే ఈ సమస్త లోకములు ప్రకాశించుచున్నవి. ఈశానులగు మీరు మమ్ము పాప విముక్తులను చేయండి. మీకు మా నమస్కారం. (అ 4వ కాండ 6వ అ. 3.1)

సృష్ట్యాదిన మీరే సకల ప్రాణులను సృష్టించినారు. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 4వ కాండ 6వ అ. 3.4)

ఓ వేంకటేశా! మీరు కరుణించిన వానిని ఋషిని, మేధావిని చేయుచున్నారు. మీకు మా నమస్కారం. (అ 4వ కాండ 6వ అ. 5.3)
ఓ వేంకటేశా! తినుట, చూచుట, ఊపిరి పీల్చుట, వినుట అన్నియు మీ వలననే జరుగుచున్నవి. అంతర్యామినగు మిమ్ము తెలియని వారు నశించుచున్నారు. మీకు మా నమస్కారం. (అ 4వ కాండ 6వ

అ. 5.4)

ఈ సకల ప్రపంచ సృష్టికర్త అయిన మీకు మా నమస్కారం. (అ 4వ కాండ 6వ అ. 5.7)

పగటివలె ప్రకాశించువాడు, ముల్లోక రక్షకుడు, పాలకుడు, అహింసిత, అమృతమయ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 5వ కాండ 1వ అ. 1.1)

ఓ వేంకటేశ్వరా! మీరు సకల భువనములను వీక్షించుచున్నారు. మీకు నమస్కారం. (అ 6వ కాండ 4వ అ. 2.4)

అతడే ద్యులోక, భూలోక అంతరిక్షములు అగుచున్నాడు. అతడే విశ్వము అగుచున్నాడు. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (అ 7వ కాండ 1వ అ. 1.1)

అతడు విశ్వాత్మ. యజ్ఞాదులకు మూలము. దీప్యమానుడు. కర్మఫల ప్రాపకుడు. అతని దేహము విరాడాత్మకము. దానిచే అతడు సమస్త ప్రాణులకు దేహములను కలిగించుచున్నాడు. ఆ వేంకటేశ్వరునకు నమస్కారం. (అ 7వ కాండ 1వ అ. 1.2)

విష్ణువు ఆజ్ఞవలననే విశ్వము విరాజిల్లుచున్నది. కర్మఫలములు కలుగుచున్నవి. వారి శక్తి చేతనే లోకములు ప్రవర్తిల్లినవి. ప్రవర్తిల్లుచున్నవి. ప్రవర్తిల్లనున్నవి. అట్టి ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (అ 7వ కాండ 3వ అ. 1.2)

విష్ణువే పృథివి. అంతరిక్షము. స్వర్గములను నిర్మించినాడు. మహా కీర్తిశాలియైన విష్ణువు స్వర్గమును ధరించినాడు. అతడు వీనిని తన మూడు పాదములచే రచించినాడు. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (అ 7వ కాండ 3వ అ. 1.1(2)

విష్ణువు యొక్క పరమపదమును ఆకాశమునందలి సూర్యుని వలె విద్వాంసులు సర్వవేళల దర్శించుచున్నారు. ఆ వేంకటేశ్వరస్వామికి నమస్కారం. (అ 7వ కాండ 3వ అ. 2.1)

ఒక్క వేంకటేశ్వరుడినే ఇంద్రుడు, మిత్రుడు, వరుణుడు అనుచున్నారు. ఏకం సద్ విప్రా బహుధా వదని = ఒకే సత్యమును విద్వాంసులు బహుధా వచించుచున్నారు. (అ 9వ కాండ 5వ అ. 2.28)

మానవుని పార్ష్ణియులను, మాంసమును, కీళ్లను, ఎవరు ఏర్పరచినారు. సుందర అంగుళులకు ఎవరు పుష్టి కలిగించినారు? శ్లంఖములను, మధ్య స్థానమును ఎవరు నిర్మించినారు? ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.1)

ఎవరు అతని భుజములకు పుష్టి కలిగించినారు? ఎవరు వీర్యమును ఏర్పరచినారు? అంసములను ఎవడు చేసినాడు? కుసంధినతి ఎవడు పైన అమర్చినాడు? ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.5)

ముఖము తొలిచి ఎవడు 2 కన్నులు+రెండు చెవులు+రెండు నాసికారంధ్రములు+ఒక నోరు ఏడు రంధ్రములను ఏర్పరచినాడు? ఎవరి మహిమ వలన ద్విపాద, చతుష్పాద ప్రాణులున్నాయి. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.6)

బహుకదలిక గల నాలుకను దవడల మధ్య ఎవడు పెట్టినాడు? దానియందు మహావాణిని ఎవడు ప్రతిష్ఠించినాడు? ప్రాణులందు భ్రమించు జలాన్ని ఎవరు ఎరుంగుదురు?ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.7)

మానవుని యందు రూపమును, మహిమను, నామమును, జ్ఞానమును, చరిత్రలను, గతులను ఏర్పరచినవారెవ్వరు? ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.12)

ఎవరు మానవుని యందు ప్రాణ, అపాన, వ్యాన, సమాన వాయువులను స్థాపించినాడు? ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.13)

మానవుని దేహమును ఆచ్ఛాదించు చర్మమును ఎవడు ఏర్పరచినాడు? ఆయువును ఎవడు కల్పించినాడు? బలమును ఎవడిచ్చినాడు? వేగమును ఎవడు కల్పించినాడు? ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.15)

ఎవని వలన ఇతని యందు జలము విస్తరిల్లినది? ఎవడు వెలుగుకొరకు పగలు ఏర్పరచినాడు? ఎవని వలన ఉష దీప్తిమైనది? ఎవడు సాయంభవమును ఇచ్చినాడు? ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.16)

భూమిని, ఉత్తర ధ్రువమును ఎవడు స్థాపించినాడు? ఊర్ధ్వమును, తిర్యక్కును, ప్రాణులు సంచరించు అంతరిక్షమును ఎవరు కల్పించినారు? ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.24)

బ్రహ్మపురిని ఎరిగినవాడు పైన, క్రింద ఉన్న మాత్రమే కాదు = సకల దిశలందు వ్యక్తమగుచున్నాడు. పురుషుడు అగుచున్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 1వ అ. 2.28)

భువన మధ్యమున ఒక మహా పదార్థము ఉన్నది. అది సలిల పృష్ఠమున విరాజిల్లుచున్నది. తపస్సు వలన లభించుచున్నది. చెట్టు మొదలును ఆశ్రయించి కొమ్మలు వ్యాపించినట్లు సమస్త దేవతలు ఆ పదార్థముచే ఆశ్రయించి నిలిచినారు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 1.38)

దేవతలు ఎవని కొరకు హస్తములు, పాదములు, వాక్కు, నేత్రములు, చూపును సదా సమర్పించుకొనుచున్నారో, ఎవడు పరిమిత దేహమున అమితముగ ఉన్నాడో. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 1.39)

కదలువాడు, పడువాడు, నిలుచువాడు, ప్రాణిక్రియ చేయువాడు,

చేయనివాడు, కనురెప్పలు వాల్చువాడు, వాల్చనివాడు ఈ పృథివిని భరించుచున్నాడు. అతడు అనేకుడయ్యు ఏకమగుచున్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.11)

అతడు అనంతుడై అనేక స్థలములందు వ్యాపించి ఉన్నాడు. దగ్గరలోనే అనంతుడయ్యు అంతవంతునిగ గోచరించుచున్నాడు. స్వర్గము కోరు జీవి అతనిని అన్వేషించుచున్నాడు. అతడు విద్వాంసుడు. అతడే భూత భవిష్యత్తులు అగుచున్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.12)

అతడు పురాణుడు. విద్వాంసుడు. సకల దిశలందుండు వాడు. కొందరు అతనిని మధ్యనున్న వాడని వెనుక ఉన్నవాడని చెప్పుచున్నారు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.17)

అతనిని సనాతనుడు అనుచున్నారు. అతడు పునర్నవుడు అగుచున్నాడు. అతడు వివిధ రూపముల వాడై రాత్రింబవళ్లు కలిగించుచున్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.23)

నీవే స్త్రీవి. నీవే పురుషుడవు. నీవే కుమారుడవు, కుమారివి. నీవు జీర్ణుడవై ఉనికి లేని వాడవు అగుచున్నావు. ప్రకటితుడవు అయినపుడు విశ్వతోముఖుడవు అగుచున్నావు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.27)

నీవు పితవు, పుత్రుడవు, జ్యేష్ఠుడవు, కనిష్ఠుడవు అగుచున్నావు. తొలుత ఆవిర్భవించిన ఒకే దేవత మనసున ప్రవేశించుచున్నాడు. అతడే గర్భాంతరమున ఉన్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.28)

ఆ ఒక్కడే అనేకమంది కదలికలను గమనించుచున్నారు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.30)

ఆయన వలననే ఈ పచ్చని చెట్లకు పచ్చదనము కలుగుచున్నది. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.31)

అది జీర్ణము కాదు. అంతరించదు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.32)

దేని వలన వాయువు వీచుచున్నదో, ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.35)

సమస్త ప్రాణులు ఎందున్నవో ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.38)

జలములందున్న సృష్టికర్త వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 10వ కాండ 4వ అ. 2.40)

నీ తూర్పు, ఉత్తర, దక్షిణములకు నమః దివి మీద అంతరిక్షమువ ఉన్న నీకు నమః ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 1వ అ. 5.4)

పశుపతీ! నీ ముఖమునకు నమః నీ దృష్టికి నేత్రములకు నమః నీ చర్మమునకు, రూపమునకు, సమ్యక్ దృష్టికి ప్రత్యగాత్మ రూపమునకు నమః ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 1వ అ. 5.5)

నీవే చతుర్దిశలు, ద్యులోకము, భూమి, విశాల అంతరిక్షము అగుచున్నావు. ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 1వ అ. 5.10)

విశ్వభువనములు నిలిచి ఉన్న వసుధయను మహాకోశము నీవు యగుచున్నావు. ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 1వ అ. 6.1)

నీ అభిషేకమునకే జలములు వర్ధిల్లి ప్రవహించుచున్నవి. ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 1వ అ. 7.4)

ఇది సర్వము ఎవని వశమునందున్నదో, ఈ ప్రాణులందరకు సర్వేశ్వరుడు ఎవడో ఎవని యందు ఇది సొంతము నిలిచి ఉన్నదో అట్టి ప్రాణమునకు నమః ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 2వ అ. 4.1)

మహాప్రాణము వర్షము కురిపించి మహాపృథివిని తడిపినపుడు తమకు మహోత్సవము జరుగునని పశువులు సంబరపడుచున్నవి. ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 2వ అ. 4.5)

బయట ఉన్న నీకు ప్రణామము, నడుమన ఉన్న నీకు ప్రణామము. సమస్తమగు నీకు ప్రణామము. ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 2వ అ. 4.8)

విశ్వజన్ముడు. ఈశుడు. విశ్వచేష్టితుడు అయిన ఓ వేంకటేశ్వరా మీకు నమస్కారం. (అ 11వ కాండ 2వ అ. 6.3)

ద్యావాపృథ్వులను దృఢపరచినాడు. దుఃఖమెరుగని స్వర్గమును నిలిపినాడు. అతడే అంతరిక్షమును, అన్య లోకములను కల్పించినాడు. అతని వలననే దేవతలకు అమృతత్వము కలిగినది. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 1వ అ. 1.7)
దిశా, ప్రదిశలందును, పశువులందును, మానవులందును, స్థావరములందును యశస్సు కలిగి ఉన్న ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 1వ అ. 1.38)

స్తుతి : పైన నిలిచి ఇచటి వృత్తాంతములను ఎరుగుచున్నావు. ఇచటి నుండి అచటి వరకు సర్వమును వీక్షించుచున్నావు. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 1వ అ. 1.39)

పుట్టిన పుట్టనున్న ప్రాణులు నీ మీద నిలుచునుగాక. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 1వ అ. 1.54)

నీ మహిమచే రాత్రింబవళ్లను నానా రూపలను చేయుచున్నావు. అది నీ మహత్తు. నీ మహా యశస్సు. అట్టి వాడవు నీవు ఒక్కడవే. మరొకడు లేదు. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 2వ అ. 1.3)

విశ్వదర్శితుడవు. జ్యోతిష్కృతుడవు. విశ్వమును కాంతిచే ప్రకాశింపచేయుచున్నావు. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 2వ అ. 1.19)

విశ్వచర్షణి. విశ్వతో ముఖుడు. విశ్వతస్పాణి. విశ్వస్పృధుడు. భుజస్కంధముల మీద భువనములను వహించుచున్నాడు. 'దేవేక:' అతడు ఒక్కడే దేవుడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 2వ అ. 1.26)

పూజనీయుడు, జ్ఞానవంతుడు, మహిమాన్వితుడు. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 2వ అ. 1.32)

భూపాలుడు, మహిమామయుడు, భక్త శరణ్యుడు. విశ్వనేత్రుడు, సువిద్యావంతుడు, పూజనీయుడగువాడు. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 2వ అ. 1.44)

ఇతని మహిమ సర్వత్ర వ్యాప్తమై ఉన్నది. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 13వ కాండ 2వ అ. 1.45)

ఎవని వలన ఋతువులను అనుసరించి గాలి వీచుచున్నదో, ఎవని వలన నదులు ప్రవహించుచున్నవో ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 3వ అ. 1.2)

ఎవడు చంపుచున్నాడో, ఎవడు జీవింపచేయుచున్నాడో, ఎవడు సమస్త భువనములను బ్రతికించుచున్నాడో. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 3వ అ. 1.4)

ఎవని యందు విరాట్ పరమేష్టి, ప్రజాపతి, అగ్ని, వైశ్వానరుడు వరుసగా నిలిచి ఉన్నారో, ఎవడు పరమ ప్రాణమును, పరమ తేజమును దాచ్చినాడో ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 3వ అ. 1.5)

ఎవడు ముప్పది రాత్రింబవళ్లు సముదాయమును ఏర్పరచినాడో, ఎవడు పదమూడవ, అధిక మాసమును కల్పించినాడో.. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. '(అ 13వ కాండ 3వ అ. 1.8)

ఎవడు తాను ఆవిర్భవించి పృథివియందు వ్యాపించినాడో, ఎవడు సాగర జలమును అంతరిక్షమునకు చేర్చినాడో.. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 3వ అ. 1.22)

ఎవడు ప్రాణాదాతయో, బలదాతయో, ఎవనిని విశ్వములు ఉపాశించుచున్నవో, దేవతలు అర్పించుచున్నారో ఎవడు ద్విపాద, చతుష్పాద ప్రాణులకు ప్రభువు అగుచున్నాడో. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 3వ అ. 1.24)

సమస్తము అతనినే చేరుచున్నవి. అతడు ఒక్కడే ఏకవృతుడు. ఒక్కడే అతడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 1.12)

రెండవ వాడు, మూడవ వాడు, నాల్గవ వాడు అనబడుట లేదు. ఒక్కడే అయిన ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 2.3)

ఐదవ వాడు, ఆరవవాడు, ఏడవవాడు అనబడుట లేదు. ఒక్కడే అయిన ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 2.4)

అతని యందు సకల నక్షత్రయుత చంద్రుడు ఉన్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 3.7)

దినము అతని నుండి పుట్టినది. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 4.1)

రాత్రి అతని నుండి పుట్టినారు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 4.2)

అంతరిక్షము అతని నుండి వ్యక్తములైనారు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 4.3)

వాయువు అతని నుండి పుట్టినవి. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 4.4)

దిశలు అతని నుండి పుట్టినవి... ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. "అజాయంత" (అ 13వ కాండ 4వ అ. 4.6)

భూమి నుండి అతడి నుంచి పుట్టినది. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 4.7)

అగ్ని అతని నుండి పుట్టినది. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 4.8)

జలములు అతని నుండి పుట్టినవి. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 13వ కాండ 4వ అ. 4.9)

నీవు విశ్వజితుడవు. విశ్వాత్మవు. ఓ వేంకటేశ్వర మీకు నమస్కారం. (అ 17వ కాండ 1వ అ. 2.1)

నీవు అంతరిక్షమున, సహస్రధారల మేఘమున, వ్యాపించినవాడవు. స్వర్గప్రదాతవు. ఓ వేంకటేశ్వర మీకు నమస్కారం. (అ 17వ కాండ 1వ అ. 2.5)

నీవు చతుర్దిశలను, ద్యావాపృథులను, సమస్త భువనములను ప్రకాశింప జేయుచున్నావు. ఋతము యొక్క సకల మార్గములు తెలిసిన విద్వాంసుడవు. ఓ వేంకటేశ్వర మీకు నమస్కారం. (అ 17వ

కాండ 1వ అ. 2.6)

నీవు నిత్య స్తుత్యుడవు. ఓ వేంకటేశ్వర మీకు నమస్కారం. (అ 17వ కాండ 1వ అ. 2.7)

నీవు స్వచ్ఛ స్వరూపుడవై ప్రకాశించుచున్నావు. ఓ వేంకటేశ్వర మీకు నమస్కారం. (అ 17వ కాండ 1వ అ. 2.10)

అతడు వేల బాహువులవాడు. వేల కన్నులవాడు. వేల పదాములవాడు. అతడు విశ్వమును ఆవరింపగా దశాంగుళులు ఎక్కువైనాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 19వ కాండ 1వ అ. 6.1)

అతడు స్వరము తెలిసినవాడు. పుట్టినవి, పుట్టనున్నవి తెలిసినవాడు. అతడు అమృత దేవతలకు ఈశ్వరుడు. ఇతడే అన్యులందరకు ఈశ్వరుడు అగుచున్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 19వ కాండ 1వ అ. 6.4)

వేంకటేశ్వరుడు... స్తోతలకు ధనము లిచ్చువాడు. వరదుడు. కర్మఫల ప్రదాత. సూర్యుడు అట్టి వేంకటేశ్వరుని కొరకు ఉదయించునుగాక. (అ 20వ కాండ 1వ అ. 7.1)

వేంకటేశ్వరుడు.. అశ్వములను ఇచ్చినాడు. సూర్యుని ఇచ్చినాడు. అమృత దుగ్ధముల గోవులను ఇచ్చినాడు. దస్యులను హతమార్చి నరులకు బంగారమును, భోగ పదార్థములను ప్రదానము చేసినాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 20వ కాండ 1వ అ. 11.9)

వేంకటేశ్వరుని సన్నిధియందు మాకు సుబుద్ధి కలిగి ఉన్నది. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 20వ కాండ 1వ అ. 13.3)
ఓ వేంకటేశ్వరా ! పల్లమునకు పారు నీటివలె విశ్వము నిన్ను అనుసరించుచున్నది. సవన, యుజ్ఞములు నిన్ను అనుసరించుచున్నవి. మీకు మా నమస్కారం. (అ 20వ కాండ 2వ అ. 2.2)

వేంకటేశ్వరా ! మీ శక్తి అపారము. మేము మిమ్ము భజించుచున్నాము. మా కోరికలు తీర్చుము. మహా ద్యులోకము మీ శక్తి ముందు తలవంచుచున్నది. మీ బలమునకు పృథివి మోకరిల్లుచున్నది. మీకు మా నమస్కారం. (అ 20వ కాండ 2వ అ. 2.5)

ఓ వేంకటేశ్వరా! మీ తేజస్సులు అనేకములు. మీరు మానవ రక్షకులు. అట్టి మిమ్ము మేము ఆరాధించుచున్నాము. (అ 20వ కాండ 2వ అ. 2.4)
వేంకటేశ్వరుడు స్థిరుడు. విశ్వద్రష్ట. అతడు మా యందున్న మహా భయములను తొలగించుచున్నాడు. (అ 20వ కాండ 3వ అ. 3.5)

వేంకటేశ్వరుడు మమ్ము పాలించువాడైనచో మాయొక్క పూర్వపాపములు నశించుచున్నవి. భవిష్యత్తు భద్రమగుచున్నది. (అ 20వ కాండ 3వ అ. 3.6)

ఓ వేంకటేశ్వరా! నీవు అశ్వదాతవు. గోదాతవు. ధాన్యదాతవు. ద్రవ్య దాతవు. ప్రాచీనుడవు. నరశిక్షకుడవు. కర్మవర్ధనుడవు. మిత్రులకు మిత్రుడవు. మేము నీ స్తోత్రములు ఉచ్చరించుచున్నాము. (అ 20వ కాండ 3వ అ. 4.2)

ఓ వేంకటేశ్వరా! నీవు ప్రజ్ఞావంతుడవు. బహుకర్మవి. ప్రకాశముడవు. విశ్వమందలి ధనమంతయు నీదేనని మేము తెలియుచున్నాము. ఆ ధనమునంతను కూర్చి మాకు అందించుము. మేము నీ స్తోతలము. మాకు కొరత రానీయకుము. (అ 20వ కాండ 3వ అ. 4.3)

ఓ వేంకటేశ్వరా! నీవు అనుగ్రహించినవాడు అనేక అశ్వములు, గోవులు కలవాడు అగుచున్నాడు. సముద్రమును నదులు నింపిన రీతి అతనిని ధనములచే నింపుచున్నావు. (అ 20వ కాండ 3వ అ. 8.1)

ఓ వేంకటేశ్వరా! జలము పల్లమునకు పారినట్లు స్తుతులన్నియు స్తోతవ్యుడవగు నిన్ను చేరుచున్నవి. (అ 20వ కాండ 3వ అ. 8.2)

వేంకటేశ్వరుడు... ఆకాశమునందలి గ్రహనక్షత్రాదులను బలపరచి దృఢపరచినాడు. అందువలననే అవి రాలకున్నవి. (అ 20వ కాండ 3వ అ. 11.9)

క్రొత్త, క్రొత్త స్తుతులు నీకు ప్రియములు అగుచున్నవి. ఓ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 3వ అ. 13.11)

ఎవని బలమున రోదసి భయబడుచున్నదో, ఎవని శక్తి మహాభువి గడగడలాడుచున్నదో అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.1)

పృథివి దృఢపరచినవాడు. పర్వతముల రెక్కలు విరిచినవాడు. అంతరిక్షమును పరిణామ శూన్యము చేసినవాడు. ద్యులోకమును స్తంభింపచేసినవాడు. అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.2)
ఎవడు మేఘములను భిన్నము చేసి సప్తనదులను ప్రవహింపచేసినాడో, ఎవడు రెండు మేఘములను తాకించి విద్యుతాగ్నిని కలిగించినాడో, అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.3)

ఎవడు ఈ దృశ్యమాన విశ్వమును స్థిరపరచినాడో, అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.4)

ఎవడు ధనహీనుని ధనవంతుని చేయుచున్నాడో, స్తుతులకు మెచ్చి ఎవడు వరములిచ్చుచున్నాడో అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.6)

ఎవడు అశ్వములను, గోవులను గ్రామములను, రథములను ఇవ్వగలవాడో = ఎవడు సూర్యుని, ఉషస్సులను సృష్టించినాడో =

ఎవడు జలములకు అధినేత యగుచున్నాడో అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.7)

ఎవని అనుగ్రహము లేక జనులు జయించలేకకున్నారో, యుద్ధములందు తమను రక్షించుమని ఎవనిని ఆహ్వానించుచున్నారో, ఎవడు విశ్వమునకు ప్రతిబింబమగుచున్నావో, ఎవడు కదలని కొండలను కదలించినాడో. అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.9)

ఎవడు కోరికలను తీర్చుచున్నాడో, వర్షము కలిగించుచున్నాడో, ఎవడు నదులను ప్రవహింప చేసినాడో, అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.13)

ఎవనికి ద్యావాపృథులు నమస్కరించుచున్నవో. అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.14)

ఎవడు అభిషవించు వానిని, పచనము చేయువానిని, స్తుతించువానిని రక్షించుచున్నాడో. అతడు వేంకటేశ్వరుడు అగుచున్నాడు. (అ 20వ కాండ 4వ అ. 1.15)

వేంకటేశ్వరుడు అంతరిక్షమున వర్షజలమును వర్ధిల్లచేసినాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 20వ కాండ 5వ అ. 2.2)

వేంకటేశ్వరుడు ఆకసమున ప్రకాశించు గ్రహనక్షత్రాదులను స్థిరముగ స్థాపించినాడు. కావుననే అవి రాలకున్నవి. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 20వ కాండ 5వ అ. 2.4)
వేంకటేశ్వరుడు స్థిరుడు. సర్వదర్శి, నిశ్చలుడు. అతడు మాకు గల మహద్భయములను తొలగించుచున్నాడు. ఆ వేంకటేశ్వరునికి నమస్కారం. (అ 20వ కాండ 5వ అ. 20.8)

వేంకటేశ్వరుడు మాకు రక్షకుడై ఉన్నచో పాపములు శమించునుగాక. మా ముందు శుభములు నడుచునుగాక. (అ 20వ కాండ 5వ అ. 20.9)

వేంకటేశ్వరా! వరదుడవు. శత్రుదమనుడవు. హర్యశ్వ శ్రీమంతుడవగు నీ లోక కల్యాణ శక్తిని నుతించుచున్నాము.
(అ 20వ కాండ 5వ అ. 24.1)

వేంకటేశ్వరుని యందు కార్యసాధకమగు అమితశక్తి, జ్యోతి, అనంత దక్షిణ ఉన్నవి. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 5వ అ. 28.3)

వేంకటేశ్వరుడు... మానవులకు ఆనందకరుడు, మిత్రులకు ప్రసన్నుడు అగుచున్నాడు. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 6వ అ. 2.7)

తన మహిమచే ద్యావాపృథ్వులందు వ్యాపించుచున్నాడు. సమస్త భువనములందు వ్యాపించిన వేంకటేశ్వరుని ప్రభావము అనన్యమగుచున్నది. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 7వ అ. 6.5)

ఓ వేంకటేశ్వరా! దాతయు, పుణ్య కర్మలకు ధనమునిచ్చు వేంకటేశ్వరుని స్తుతించండి. (సా ఉత్తరార్చిక 10వ అ. 10వ ఖం.1.2)

వేంకటేశ్వరుడు.. ప్రచండుడు. వర్ధిల్లువాడు. ఋభ్వసుడు. అధృష్టుడు. తేజోవంతుడు. అతనిని సేవించువానికి ఎంతటి వాడును హాని కలిగింపజాలడు. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 8వ అ. 2.18)

వేంకటేశ్వరుడు... శరణ్యుడు. వాక్కులచే స్తుతించబడువాడు. ద్యులోక, భూలోకములచే స్తుతించబడుచున్నాడు. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 8వ అ. 2.19)

వేంకటేశ్వరా ! నీవు ధనవర్ధకుడవు. జనుల నేతవు. ఉత్సవ దేవుడవు. హిరణ్యుడవు. నీవు చేయు దానమును బాధలు అంటకున్నవి. నేను నిన్ను అర్థించిన వానిని నాకు అందించుము. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 9వ అ. 22.2)

వేంకటేశ్వరా! నీవంటి వాడు మానవులందును, దేవతలందును పుట్టలేదు. పుట్టబోడు. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 9వ అ. 25.2)

భువి మీద అన్నమును ఏర్పరచినారు. ఆ మహిమ వలననే మాకు దేవహిత అన్నము లభించునుగాక. వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (అ 20వ కాండ 9వ అ. 28.6)

వేంకటేశ్వరా ! వంద ద్యులోకములు ఒక్కటైనను మీకు సరితూగవు. వంద భూలోకములయనను మీకు సరిరావు. వంద మంది సూర్యులైనను మిమ్ము ప్రకాశింపచేయజాలరు. ఈ లోకమునందలి సృష్టిసొంతము, ద్యావాపృథ్వులు మీకు హద్దులు కాలేవు. ఆ వేంకటేశ్వరా! మీకు నమస్కారం. (ఋ 8వ మం. 59.5)

వేంకటేశ్వరా ! అద్వితీయ సుఖకరుడవు. మీకు నమస్కారం. (ఋ 187.3)

వేంకటేశ్వరా ! మీ చేతులలో ఒకటి ప్రశంసనీయము. రెండవది ఆపదలు హరించునది. (ఋ 2వ మం. 18.8)

వేంకటేశ్వరా ! ప్రభూత ఐశ్వర్యవంతుడవు. మీకు నమస్కారం. (ఋ 3వ మం. 38.10)

వేంకటేశ్వరా ! ఉదార హృదయుడవు. మీకు నమస్కారం. (ఋ 3వ మం. 39.6)

ఓ వేంకటేశ్వరా ! మీరు ఋణవినాశకుడు. మీకు నమస్కారం. (ఋ 4వ మం. 23.7)

వజ్రధారి, శూర వేంకటేశ్వరా ! మిమ్మల్ని రోజూ స్తుతించుచున్నాము.

వర్ధిల్లగోరుచున్నాము. మీరు పొంగున రీతి వర్ధిల్ల చేయుచున్నాము. మీకు నమస్కారం. (అ 20వ కాండ 9వ అ. 4.2)

ఓ వేంకటేశ్వరా ! మీరు సముద్రమంతటి విశాలుడు. వందలమంది ఋషులచే కీర్తించబడువారు. మీది సత్య మహిమ. సత్యబలము. అది యజ్ఞములందు వ్యక్తమగుచున్నది. మీకు నమస్కారం. (అ 20వ కాండ 9వ అ. 8.2)

ఓ వేంకటేశ్వరా ! సమస్త విశ్వము మీ యందు లీనమగుచున్నది. ఉత్సవములందు జనులు మిమ్ము స్తుతించుచున్నారు. మీకు నమస్కారం. (అ 20వ కాండ 9వ అ. 11.5)

ఓ వేంకటేశ్వరా ! సృష్టి ముందు వున్న విరాట్పురుషుడు మీరే. మీకు నమస్కారం. (అ 8వ కాండ 5వ అ. 2.1)

ఓ వేంకటేశ్వరా! అంధకార నాశకుడు మీరు. మహిమలు కలవారు. జగములను ప్రబోధితము చేయువారు. దర్శన యోగ్యము చేయువారు. తండ్రికి బిడ్డవలె మేము మీకు ప్రియతములము కావలెను. మీకు మా నమస్కారం. (ఋ 7వ మం. 81.4)

ఓ వేంకటేశ్వరా! మీరు భూతకాలమవు, భవిష్యత్కాలమవు అగుచున్నావు. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 5.1)

ఓ వేంకటేశ్వరా! మీరు దేవతల జ్ఞానమును పునీతము చేయువారు. వేదవాణిని ధరించువారు. మా జ్ఞానమును పావనము చేయుము. వాచస్పతి వగు మీరు మా స్తుతులను ఆలకింపుము. మీకు నమస్కారం. (య 11.7)

ఓ వేంకటేశ్వరా! మమ్ము అధికులను చేయండి. అందుకని మిమ్ము స్తుతించుచున్నాము.(కృ.య 4వ కాం. 7వ ప్ర. 15.18)

ఓ వేంకటేశ్వరా! మీరు సమస్కరించువారిని రక్షించువాడవు. అందువలన మా సేవలను స్వీకరించుము. (సా ఉత్తరార్చిక 1వ అ. 6వ ఖం.2.3)

# దీనజన బంధువుకు... నైవేద్యం

వేంకటేశ్వరస్వామిని ఆహ్వానించాం... స్తుతించాం...
తరువాత ఏమి చేయాలి?
సర్లే ఇక వెళ్లు అని మన ఇంటికి... గుడికి వచ్చిన వేంకటేశ్వరస్వామిని... అలాగే... పంపేద్దామా?
వేదంలో యజ్ఞంకు ఆహ్వానించిన దేవీదేవుళ్లకు ఇలాంటి పరిస్థితిలో... హవిస్సు ఇచ్చేవారు. ఇప్పుడు నైవేద్యం అంటున్నాం. నాలుగు వేదాల్లో నైవేద్య సమయంలో ఏఏ మంత్రాలను చెప్పారు. వాటితో వేంకటేశ్వరస్వామికి నైవేద్యాన్ని సమర్పించి నట్టు భావిస్తే ఎలా వుంటుందో ఈ అధ్యాయంలో తెలుసుకుందాం.

**కోరుకున్నది లభించేందుకు...**
వేంకటేశ్వరునికి నైవేద్యం సమర్పించిన మీరు కోరుకున్నది వెంటనే లభించును. (ఋ 2వ మం. 14.8)

**హితం కోసం నైవేద్యం...**
మా హితము కోసం మీకు నైవేద్యం సమర్పిస్తున్నాము. మహాస్తుతులనుగానము చేస్తున్నాము గాత. (సా పూర్వార్చిక 3వ అ. 4.3)

**స్తుతులతో నైవేద్యానికి ఆహ్వానం..**
స్తుతుల ద్వారా మిమ్ము నైవేద్యమునకు ఆహ్వానించుచున్నాము. (ఋ 4వ మం. 48.5)

జలములను సృష్టించిన ఓ వేంకటేశ్వరా! మేము ఆహ్లాదకరము. దీప్తము, అభిషుత నైవేద్యాన్ని సమర్పించుచున్నాము. రావలెను. సంతృప్తుడు కావలెను. (ఋ 3వ మం. 37.5), (ఋ 3వ మం. 40.4), (ఋ 3వ మం. 50.1)

అన్నప్రాప్తి కారకుడవైన ఓ వేంకటేశ్వరా ! ఈ నైవేద్యానికి సమీపమునకు విచ్చేయుము. ఇది ఎంతో కృషితో సిద్ధము చేయబడినది. కుశలమీది ఉంచబడినది. మీరు దీన్ని చక్కగా స్వీకరించండి. సంతృప్తులు కండి. (ఋ 3వ మం. 42.2), (ఋ 3వ మం. 43.8)

ఓ వేంకటేశ్వరా! స్త్రీని సేవించు కాముకుడు ప్రియురాలిని సేవించినట్లు సేవింపుము. (ఋ 2వ మం. 52.3)

అంధకారనాశక వేంకటేశా ! ఇది దధిమిశ్రిత నైవేద్యం. మీకు అర్పించుచున్నాము. పానము చేయుము. పరపూర్ణ తృప్తుడవగుము. (య 8.5)

వేదవాణి పాలకుడు. విశ్వవిధాత. మనో వేగవంతుడు. అయిన వేంకటేశ్వరా! నేడు మేము మా రక్షణకుగాను వేంకటేశ్వరుని ఈ యజ్ఞమునకు ఆహ్వానించుచున్నాము. రక్షించుటలో అత్యంత నైపుణ్యము కలవాడును అందరకు శుభములు కలిగించువాడును అగు విష్ణుమూర్తి మేము సమర్పించు సకల నైవేద్యాన్ని ఆస్వాదించవలెను. (య 17.23)

**ప్రసన్నులై ప్రసాదించండి..**
వేంకటేశ్వరా! మీరు సన్మార్గములు. ఈ యజ్ఞమునకు విచ్చేయండి. మీ కొరకు ఏర్పరచిన విశిష్ట స్థానమును అలంకరించండి. కుశల మీద ఉంచిన స్వధా హవిస్సులను ఆరగించండి. ప్రసన్నులై మాకు పుత్రయుక్త గో, అశ్వధనమును ప్రసాదించండి. (య 19.59)

**స్తుతి నైవేద్యం**
స్తుతి స్వీకరించండి. త్వరత్వరగా మా విపత్తులను దూరము చేయండి. (ఋ 7వ మం. 61.6)

**కీర్తన నైవేద్యం**
స్తోతలగానము చేయు కీర్తనలు మీకు నైవేద్యంగా లభించునుగాత. (ఋ 6వ మం. 69.2)

**మంచి మనసుతో నైవేద్యం స్వీకరించుము**
ఓ వేంకటేశ్వరా! మిమ్ము ఆహ్వానించుచున్నాను. మంచి మనసుతో విచ్చేయవలెను. నేను సమర్పించు హవిస్సులను ఆరగించవలెను. (కృ.య 5వ ప్ర. 10.9)

**కోపం విడిచి నైవేద్యం స్వీకరించుము...**
నైవేద్యం : నీవు చల్లని మనసు గలిగి, కోపము విడిచి మా హవిస్సులను స్వీకరించుము. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 14.3)

**భగవంతుడికి నైవేద్యం ఎలా సమర్పిస్తే.. జీవితం అలా...**
యజమాని శ్రద్ధగల మనస్సుతో సమర్పించి వేంకటేశ్వరునికి... పరిచర్యలు చేయునో, అతనికి సేవకులతో కూడిన అన్నము కలుగును. అతని ప్రజలు పన్నులు ఇచ్చువారు అగుదురు. అతనికి బ్రాహ్మణులు, పుత్రులతో కూడిన అన్నము లభించును. అతుడు బంధువులు, ధనముతో కూడినవాడు అగును. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 14.11)

**రక్షణ కోరి నైవేద్యం...**
ఓ వేంకటేశ్వరా ! మీరు శత్రువును తపింపచేయువారు. బాధించువారిని నశింపచేయువారు. మా రక్షణలు కోరి హవిస్సును అర్పించుచున్నాము. ఆరగించండి. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 13.10)

**స్వామికి... సువాసన గల నైవేద్యం**
హవిస్సులు ఎంతో రుచికరములు. సువాసనలు గల మా హవిస్సులను పరమాత్మ విశేషముగ స్వీకరించెదరు గాత. (కృ.య

4వ కాం. 3వ ప్ర. 13.21)

వేంకటేశ్వరస్వామిని భోజనమునకు ఆహ్వానించుచున్నాము. అతడు విశ్వశంభువు. సాధుకర్ముడు. ఆ విశ్వకర్మ మా వద్దనున్న హవిస్సులను సేవించుచున్నాడు. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 2.14)

ఓ వేంకటేశ్వరా ! మీరు అన్న సంపాదకులు. మా అన్నములను, ధనములను రక్షించండి. మీరు విజ్ఞులు. అమరులు. ఋతజ్ఞులు. మధురములగు ఈ భోజనములను ఆరగించండి. సంతుష్టులు కండి. సంతృప్తులై దేవమార్గముల పయనించి మీ తావుకు చేరికొనండి. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 12.4)

**స్వామికి కడుపు నిండా నైవేద్యం పెట్టాలనేంత భక్తి....**
ఓ వేంకటేశ్వరా ! మీరు అంతర్యామి. ఇదిగో ఈ నైవేద్యం మీకు అర్పితము. దీనిని కడుపునిండ స్వీకరించండి. (సా పూర్వార్చిక 2వ అ. 1.10)

**స్వామి కోసం.. దర్భాసనంపై నైవేద్యం...**
వేంకటేశ్వరా! మీ కొరకు దర్భాసనము మీద నైవేద్యం ఉంచబడినది. విచ్చేయుము. ఈ ద్రవమును పానము చేయుము. (సా ఉత్తరార్చిక 2వ అ. 2వ ఖం.1.1)

పానమునకు నిన్ను ఆహ్వానించుచున్నాము. తృప్తుడవగుము. (సా ఉత్తరార్చిక 2వ అ. 2వ ఖం.3.1)

**మీ ప్రసాదాన్ని స్వీకరించే మేము మీ బంధువులం కావాలి స్వామి...**
ఓ వేంకటేశ్వరా! నైవేద్యం సేవించుము. తృప్తుడవగుము. మీరు స్వీకరించిన తరువాత, అదే నైవేద్య ప్రసాదాన్ని... స్వీకరించే మమ్మల్ని మీ బంధువులను చేసికొనుము. మమ్ము వర్ధిల్లచేయుము. (సా ఉత్తరార్చిక 12వ అ. 5వ ఖం.3.1)

**దైవానికి నైవేద్యంతో... జీవితాంతం అన్నప్రాప్తి**
ఓ పరమాత్మ! ఎవడు ప్రతిరోజు మీకు నైవేద్యం సమర్పిస్తున్నారో... వారికి... జీవితాంతము అన్నము కలిగించుము. (అ 19వ కాండ 7వ అ. 1.6)

**స్వామి సంతృప్తుడయ్యేలా నైవేద్యం....**
వేంకటేశ్వరస్వామిని నైవేద్య స్తుతులతో సేవింపుము. ఓ పరమాత్మ సంతృప్తుడవగుము. (సా ఉత్తరార్చిక 3వ అ. 4వ ఖం.3.2)

**నైవేద్యం ఆరగించేందుకు ఆహ్వానం**
ఓం వేంకటేశ్వరా! మా హవిస్సులు ఆరగించుటకు విచ్చేయుము. మా స్తుతులు ఆలకించుటకు విచ్చేయుము. (సా పూర్వార్చిక 1వ అ. 1.1)
ఓ వేంకటేశ్వరా! మీరు ధనపతి. మా కిచ్చుటకు మీ వద్ద అపార ధనమున్నది. భూములున్నవి. మీరు స్తుతి యోగ్యులు. ధనవంతులు. మేము మీకు నైవేద్యం అర్పించి ఆహ్వానించుచున్నాము. (సా ఉత్తరార్చిక 10వ అ. 10వ ఖం.2.2)

**భగవంతుడి కార్యానికి... సమిధలూ తేవటమూ నైవేద్యమే...**
జాతవేది యగ్ని కొరకు సమిధలు తెచ్చినాము. ఆ వేంకటేశ్వరుడు మాకు శ్రద్ధ, మేధ ప్రసాదించునుగాక. (అ 19వ కాండ 7వ అ. 6.1(2)

జాతవేదాగ్నిని మేము సమిధలచే వర్ధిల్లచేయుచున్నాము. ఓ వేంకటేశ్వరా! మీరు మమ్ము ప్రజలు, ధనముచే వర్ధిల్లచేయుము. (అ 19వ కాండ 7వ అ. 6.2(2)

ఓ వేంకటేశా! ఇదిగో మీకు చేసే హెూమం కోసం సమిధలు తెచ్చినాము. ప్రజ్వరిల్లుము. నాకు ఆయువును, ఆచార్యునకు అమృతత్వమును ప్రసాదించుము. (అ 19వ కాండ 7వ అ. 6.4(2)

ఓ వేంకటేశ్వరా! ఇచటికి రండి. ఆసనము లందు ఆసీనులు కండి. పరిశుద్ధములగు హవిస్సులను ఆరగించండి. తృప్తులు కండి. మాకు వీరులగు పుత్రులను ప్రసాదించండి. (అ 18వ కాండ 3వ అ. 5.4)

ఓ వేంకటేశ్వరా! మీ హర్షము సమస్త జనులకు హితకరమగును. (ఋ 6వ మం. 36.1)

ఓ వేంకటేశ్వరా! ఆజ్యమును సేవించుము. తండ్రి కొడుకును రక్షించినట్లు = ఈ యజమానిని కాపాడుము. (య 3వ ప్ర. 14.12)

ఓ వేంకటేశ్వరా! యజమానులు కొందరు మీకు నైవేద్యం సమర్పింతురు. కొందరు నమస్కరించి పూజింతురు. అట్టివారికి మీరు అపార ఫలములు అందించి కాపాడండి. (ఋ 8వ మం. 51.5)

## నమస్కార నైవేద్యంతో ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! యజమానులు కొందరు నీకు నైవేద్యం సమర్పింతురు. కొందరు నమస్కరించి పూజింతురు. అట్టివారికి నీవు అపార ఫలములు అందింతువు. (ఋ 8వ మం. 51.5)

ఓ వేంకటేశ్వరా! శుభములను , సుఖములను ఇమ్ము. నైవేద్యాన్ని అందుకొనుము. మాకు పుత్ర, పౌత్రాదులను ప్రసాదించుము. (అ 7వ కాండ 2వ అ. 2.3(2)

**సూర్యరశ్మి వెలుగులంత వేగంగా... రండి.**
సూర్యరశ్మి వెలుగులు వచ్చినంత త్వరగా వచ్చి మా నైవేధ్యాన్ని స్వీకరించుటకు రండి (ఋ 3.8)

ప్రసిద్ధులు. మీ ఆనందమునకుగాను, ప్రకాశించు స్తుతివాక్కును, మంచి నైవేద్యాన్ని సిద్ధము చేసినాము. వేగముగ రండు. నైవేద్యాన్ని స్వీకరించుడు. (ఋ 109.4)

మీరు ఒకే రథమున ఎక్కి మేము సమర్పించు నైవేద్యం వద్దకు బరువు మోయు మేకువలె విచ్చేయండి. (ఋ 5వ మం. 43.8)

# జగద్రక్షకుడికి... ప్రార్థన

వేంకటేశ్వరస్వామిని ఆహ్వానించాం... స్తుతించాం...
మన శక్తి మేరకు పూలనో... స్తుతినో.. నీళ్లో... పంచదారో.. తేనెనో... అన్నం... మిఠాయినో... ఏదో ఒక ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించాం. నైవేద్యం అయిన వెంటనే ఒక పో స్వామి అని పంపేయలేము కదా...
కాసేపు వేంకటేశ్వరస్వామితో ఏదో కబుర్లు... చెప్పాలి.
ఒకే ఒక్క దేవుడు... వేంకటేశ్వరస్వామిని.. ప్రతి రోజూ ఇలా మీ ఇంటికి ఆహ్వానించి... నైవేద్యం పెట్టి... ఆ తరువాత మీరైతే... ఏం కబుర్లు... రోజూ స్వామికి చెపుతారో? ఆలోచించుకోండి.
వేదకాలంలో ఏం చెప్పారో ఈ అధ్యాయంలో చదవండి.

ఓ వేంకటేశ్వరా! మీరు మా మిత్రులు... మాకు బాధలు అంటవు. (ఋ 94.2)

## దాతల్లో ప్రఖ్యాతులను చేయమని...ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మమ్ము దాతలలో ప్రఖ్యాతులను చేయుడు (ఋ 17.4)

## సద్గుణమనే ధనం కోసం....ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! గోధనమును, సద్గుణ ధనమును, సంపూర్ణ ఆయుష్య ధనమును ప్రసాదించుము. (ఋ 9.7)

## మేధస్సు కోసం.. ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మేధను కోరి అర్థించుచున్నాము. (ఋ 18.6)

ఓ వేంకటేశ్వరా! బుద్ధి బలమును వృద్ధిచేయవలెను. (ఋ 27.11)

## జ్ఞానం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు జ్ఞానము ప్రసాదించుము. పాపములను నుండి రక్షింపుము. మమ్ము సమున్నతులను చేయుము. (ఋ 36.14)

## సన్మార్గం కోసం ప్రార్థన...
శోభజన ప్రజ్ఞగల ఓ వేంకటేశ్వరా! మమ్ములను సర్వదా సన్మార్గమున నడుపవలెను. మా ఆయువును పెంచవలెను. (ఋ 25.12)

మమ్ము గమ్యమునకు నడిపింపుము. మాకు మార్గదర్శకుడవు. (ఋ 42.1)

ఓ వేంకటేశ్వరా! మా పితరులను నడిపించువాడవు. అంతటను నీ రక్షణ కోరుచున్నాము. (ఋ 42.5)

## ధనాన్ని తృప్తిగా ప్రసాదించుస్వామి... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు నానారూప ధనములను ప్రసాదించుము. (ఋ 9.5)

ఓ వేంకటేశ్వరా! మాకు ధనమును తృప్తిగా ప్రసాదించుడు. (ఋ 17.3)

ఓ వేంకటేశ్వరా! మాకు ఇవ్వవలసిన ధనము ఇవ్వక బాధించువారిని కొట్టుము. శత్రువులను బలమున మమ్ముమించకుండ చేయుము. (ఋ 36.16)

## ధనము దానం చేసి... పరమాత్మను ధనాన్నే కోరడం
ఓ వేంకటేశ్వరా! మేము ధనమున దానముచేయుచున్నాము. మాకు ధనమును ప్రసాదించుడు. (ఋ 5వ మం. 27.6)

## పరమాత్మను తనవైపు వుండమని కోరటం...ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మీరు మా విషయమున పక్షపాతులగుడు. (అ 4వ కాండ 6వ అ. 3.7)

## ప్రోత్సహించమని... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ముమ్మ ప్రోత్సహించుము. (ఋ 10.4)

## సంతానం కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! సూర సంతానమును ప్రసాదించుము (ఋ 12.11)

## రుషిని చేయమని... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నన్ను ఈ నేల ప్రయోజనములు గల రుషిని చేయుము. (ఋ 10.11)

## తృప్తి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! తృప్తిని మాకు ప్రసాదించుము. (ఋ 46.6)

## స్వామి తమను పాలించాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మీరు మమ్ము సంపన్నులను చేసి పాలింపవలెను. విద్వాంసులను పాలింపవలెను. (ఋ 54.11)

## ఆనందమైన మనస్సు కోసం...
ఓ వేంకటేశ్వరా ! నాకు ఆనందకరమగు మనస్సును ఇవ్వండి. (య 3వ ప్ర. 11.1)

## స్వామితో మైత్రి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మేము మీ మైత్రిని పొందవలెను. (ఋ 89.2)

ఓ వేంకటేశ్వరా! మాకు మిత్రుడవు అగుము. మాకు అభ్యుదయము కలిగించుము. (ఋ 91.17)

## తండ్రిలాగా...
ఓ వేంకటేశ్వరా! తండ్రివలె మా మాటలు వినుము. (ఋ 104.9)

## శుభాలు వినాలని.. చూడాలని ప్రార్థన..
ఓ వేంకటేశ్వరా! శుభములనే వినవలెను. శుభములనే చూడవలెను. (ఋ 89.8)

## మంచి దారిలో నడిపించాలని... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మమ్ము మంచిదారిలో నడిపించవలెను. (ఋ 90.1)

## దేవత్వం కోసం..
ఓ వేంకటేశ్వరా! మాకు దేవత్వము ప్రసాదించుము. (ఋ 110.3)

## దంపతుల మధ్య స్నేహం కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మేము పరస్పరము స్నేహము గలవారలము కావలెను. మాకు పుత్ర పౌత్రులు కలుగవలెను. మేము పరస్పర ప్రేమాభిమానములు కలిగి ఉండవలెను. మాకు అన్నములు, అశ్వములు, రథములు కలుగవలెను. (ఋ 122.8)

## సద్గుణంతో సత్యం మాట్లాడేలా చేయాలని ప్రార్థన...
ఓ వేంకటేశ్వరా! మా వాకు సత్యయుతము, గుణవంతము కావలెను. (ఋ 134.1)

## పరమాత్మ దగ్గరి స్నేహితుడు కావాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నీవు దాతవు. శత్రునాశకుడవు. మాకు దగ్గరివాడవు అగుము. మేము అన్నము కోరుచున్నాము. మాకు మేకలను, గుఱ్ఱములను ప్రసాదించుము. నిన్ను స్తోత్రములతో ప్రసన్నుని చేయుచున్నాను. వర్షము కలిగించుము. నీ స్నేహమును దాచక ప్రకటించుము. (ఋ 138.4)

## పూర్తి వికాసం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నన్ను కష్టపెట్టకుము. అలసట కలిగించకుము. సోమరిని చేయకుము. సోమాభిషనము చేయరాదని మేము ఇతరులకు చెప్పము. స్వామి మీరు మా అభీష్టములను నెరవేర్చుతురు గాత. కోరిన దానము ఇచ్చెదరు గాత. యజ్ఞమును గ్రహించుము. గోసమూహ సహితుడయి అభిషవకర్త వద్దకు విచ్చేయుము. (ఋ 2వ మం. 30.7)

## మిత్రుడిలా కాపాడాలని...
ఓ వేంకటేశ్వరా! మిత్రభావమున మమ్ము కాపాడుము. (ఋ 4వ మం. 55.5)

## పాప ప్రక్షాళన కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మీరు మేధావి. మానవులకు వినాశకారకమగు పాపమును వినాశము చేయుము. (ఋ 4వ మం. 8.8)

నేను పాపము చేసి ఉండవచ్చును. ఇతరులను తిట్టి ఉండవచ్చును. అసత్యము పలికి ఉండవచ్చును. ఓ వేంకటేశ్వరా! అట్టిపాపములను మీరు కడిగివేయుడు (ఋ 23.22)

ఓ వేంకటేశ్వరా! జన్మ, పూర్వజన్మ పాపములను పరిహరించండి. పవిత్రులను చేయండి. (ఋ 10వ మం. 18.2)

## యుద్ధంలో రక్షణ కోసం... ప్రార్థన
ఆశ్రయించిన వారిని యుద్ధాల్లో రక్షించే ప్రచండ బలశాలివైన ఓ వేంకటేశ్వరా! మాకు సాయపడుము. మిత్రుడవు. రక్షకుడవగు నిన్నే ఆశ్రయించుచున్నాము. (అ 20వ కాండ 2వ అ. 1.2)

ఓ వేంకటేశ్వరా! శత్రువుల నుండి రక్షించవలెను. (ఋ 5వ మం. 25.1)

ఓ వేంకటేశ్వరా! యుద్ధములందును, అసామాన్య యుద్ధములందును రక్షింపుము. (ఋ 7.4)

ఓ వేంకటేశ్వరా! యుద్దమందు మా ముందుండి రక్షింపుము. మేము కోరినది నీ రక్షణయే. (ఋ 54.11)

## పరుషవాక్కుల నుంచి రక్షణ కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! పరుష వాక్కుల నుండి మమ్ము కాపాడుము. (ఋ 18.3)

## పాపాల నుంచి రక్షణ కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మానవులను పాపములనుండి కాపాడవలెను. (ఋ 18.5)

## రక్షణ కోసం... శరణాగతి... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! రక్షణ కొరకు మిమ్ము శరణుకోరుతున్నాము. దయతో రక్షించండి. (ఋ 10వ మం. 74.5)

## రక్షణ కోసం ప్రదక్షిణతో ప్రార్థన...
ఓ వేంకటేశ్వరా ! నీ పనులు అనేకములు. నీవు హింసకులను తిరస్కరించు వాడవు. ఎంతో సజ్జన రక్షకుడవు. మమ్ము రక్షించుమని, సుఖములు కలిగించుమని రథమువలె నీకు ప్రదక్షిణ చేయుచున్నాము. (సా ఉత్తరార్చిక 20వ అ. 1వ ఖం.3.1)

## సుఖముల కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! సుఖములను కోరి ప్రార్థిస్తున్నాను. (ఋ 5వ మం. 24.3,4)

## జయం కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు సర్వజయములు ప్రసాదించవలెను. (ఋ 17.7)

## రోగ నివారణ కోసం... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! జలములు మా శరీరములందలి రోగములను నివారించు ఔషధములు కావలెను. (ఋ 23.21)

## వర్చస్సు.. సంతానం కోసం.... ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నాకు వర్చస్సును యిమ్ము, సంతానమును యిమ్ము, ఆయువును యిమ్ము. నా కోరికలను మీరు ఎరుగవలెను. (ఋ 23.24)

## గొప్పవాడు కావటానికి ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నన్ను జనులందు గొప్పవాడిని చేయండి. (య 21.9)

## కీర్తి కోసం ప్రార్థన...
ఓ వేంకటేశ్వరా! నాకు కీర్తిప్రతిష్టలను ప్రసాదించండి. కీర్తి మిత్రునివలె పనిచేయును. ఇది సభలందు ప్రాముఖ్యత కలిగించును. కీర్తివలననే చెడుపేరు తొలగిపోవును. కీర్తి లభించినవాడు ప్రసన్నుడగును. కీర్తి వలన అన్నము లభించును. బలము కలుగును. ఎన్నో ఉపకారములు సమకూరును. (ఋ 10వ మం. 71.10)

## పూజనీయ ధనం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు పూజనీయం, అనింద్యము. అద్వేష్యము అయిన ధనమును కోరుచున్నాము. (ఋ 24.4)

## గోవులు... అశ్వముల కోసం...ప్రార్థన
వేంకటేశ్వరుడు... హర్యశ్వుడు. సత్పతి. సర్వచక్షువు. సంతృప్తుడు. అతనిని స్తుతులచే అర్థించుచున్నాము. అతడు మాకు వందల గోవులు = వందల అశ్వములు ఇచ్చునుగాక. (అ 20వ కాండ 2వ అ. 1.4)

ఓ వేంకటేశ్వరా! గోవులను, అశ్వములను శుభప్రదములను ఇమ్ము. మమ్ము ప్రశస్తులను చేయుము. (ఋ 29.1)

ఓ వేంకటేశ్వరా! గోవులను ప్రసాదించుము (ఋ 30.11)

ఓ వేంకటేశ్వరా! మా గృహాన్ని గోవులతోను, బంగారముతోను నింపుడు (ఋ 30.17)

ఓ వేంకటేశ్వరా! మా సేవకులకు, పశువులకు, సంతానములకు రుద్రియమగు ఔషధములు లభించవలెను. (ఋ 43.2)

ఓ వేంకటేశ్వరా! వంద మందికి సరిపడు సంపద ఇమ్ము. బలము కలిగించు ఆహారము ప్రసాదించుము. (ఋ 43.7)

## ఆహారం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! అన్నము అందింతువు. మరణము దూరము చేతువు. అన్నము, సుఖము సమకూర్చుచున్నావు. (ఋ 31.7)

ఓ వేంకటేశ్వరా! రాత్రిందివములందు మాకు బలముకలిగించు ఆహారమును ప్రసాదించుడు. (ఋ 34.3)

ఓ వేంకటేశ్వరా! మీ నుంచి ఆహారములు ఆశించుచున్నాము. (ఋ 30.1)

## సంతానం కోసం ప్రార్థన...
ఓ వేంకటేశ్వరా! మాకు సంతానము ప్రసాదించుము. సత్కర్మ చేయువారిని అనుగ్రహింపుము. (ఋ 31.9)

ఓ వేంకటేశ్వరా! ధనము, అన్నము సంతానము ప్రసాదించవలెను. (ఋ 54.11)

## క్షమాపణ ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మా వ్రత లోపమును మన్నింపుము. నీకు దూరమయి దోషము చేసినాము. దానిని కూడ క్షమింపుము. (ఋ 31.16)

## ఆనందకర కర్మల కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ఆనందకరమగు కర్మఫలమును మూడుసార్లు ప్రసాదించుడు. (ఋ 34.4)

## ఆయువు కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మా ఆయువులను పెంచగలరు. మీరు దయచేసి మా వద్ద ఉండగలరు. (ఋ 34.11)

ఓ వేంకటేశ్వరా! మేము మీ సేవకులము. మేము హవిస్సులు సమర్పించినాము. తృప్తినొందుడు. మాకు పూర్ణ ఆయుష్యము ప్రసాదించుడు. (ఋ 37.15)

ఓ వేంకటేశ్వరా! అధిక ఆయువును ప్రసాదించుము. (ఋ 44.6)

## శత్రువులను రూపుమాపమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మమ్ము బాధించు శత్రువులను రూపుమాపుము. (ఋ 36.20)

ఓ వేంకటేశ్వరా! శత్రువును మాదారి నుండి తొలగింపుము. (ఋ 42.2)

ఓ వేంకటేశ్వరా! తమ పాప వచనములతో మాకు అపకీర్తి కలిగించు గార్దభములవంటి శత్రువులను సంహరింపుము. (ఋ 29.5)

ఓ వేంకటేశ్వరా! మమ్ము బాధించు శత్రువులను దూరముగ తొలగించుము. మమ్ము సన్మార్గమున నడుపుము. మాకు రక్షణ కలుగచేయుము. (ఋ 42.7)

ఓ వేంకటేశ్వరా! మా ఇంటి నిండుగ సంపదలు ఉండునట్లు చేయుము. మాకు కడుపునిండ అన్నము పెట్టుము. మాకు రక్షణ కలుగచేయుము. (ఋ 42.9)

ఓ వేంకటేశ్వరా! శత్రుసంహారమునకు మీ ఆయుధములు సిద్ధరములు కావలెను. శత్రువులను ప్రతిబంధించుటకు మీరు దృఢచిత్తులు కావలెను. మీ బలములు కీర్తనీయములు కావెలను. మా యందు కపటము చూపిన వారి బలమును మీరు హరించవలెను. (ఋ 39.2)

## పరాక్రమ సంపద కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! పరాక్రమ సంపద ప్రసాదించుడు. (ఋ 40.2)

## పాపాలు... యుద్ధాలు దరి చేరకుండా ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మమ్ము పాపములందును, యుద్ధములందును పడనీయకుము. (ఋ 54.1)

## బలాన్ని ప్రసాదించమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! సుఖకరము, కీర్తిదము, శత్రుంజయము అగు బలమును ప్రసాదించవలెను. (ఋ 54.11)

## గృహ ప్రవేశ సమయంలో స్త్రీ ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మాకు సంతానము ప్రసాదించవలెను. వార్థక్యము వరకు మా దంపతులను కలిపి ఉంచవలెను. నేను మంగళమయినై పతి ఇంట ఉండవలెను.

మా మనుష్యులకు, పశువులకు శుభము కూర్చుము. (ఋ 10వ మం. 85.43)

ఓ వేంకటేశ్వరా! నా చూపు దోషరహితము కావలెను. నేను నా పతికి శుభదాయక కావలెను. మా పశువులకు క్షేమము కలిగించవలెను. నా మనసు ప్రఫుల్లము, సౌందర్యము శుభ్రముకావలెను.

నేను వీరమాత కావలెను. మీకు భక్తురాలు అవవలెను. మా మనుష్యులకు, పశువులకు శుభములు కూర్చుము. (ఋ 10వ మం. 85.44)

ఓ వేంకటేశ్వరా ! నాకు ఉత్తమ పుత్రులనిమ్ము. సౌభాగ్యవతిని చేయుము. (ఋ 10వ మం. 85.45)

## వర్చస్సు కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా ! బ్రహ్మవర్చస్సును ప్రసాదించు స్వామి. (కృ.య 2వ కాం. 1వ ప్ర. 4.2)

## పాపలను తొలగించమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా ! మా నుండి సమస్త పాపములను తొలగించును గాత. (య 2వ ప్ర. 1.4)

## ఉత్తమ దేహం కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా ! మీ అనుగ్రహమున నాకు ఉత్తమ దేహము, కాంతివంతమగు రూపము, పుత్ర, పౌత్రులు లభించగలరు. (య 3వ ప్ర. 11.1)

## జయం కోసం...

జయము కోరువాడు వేంకటేశ్వరస్వామిని... యజించవలెను. వేంకటేశ్వరుడే... అతనికి అవయవ పటుత్వమును, ఆగ్రహమును ధైర్యమును కలిగించును. అతడు యుద్ధమున జయించును. (కృ.య 2వ కాం. 1వ ప్ర. 3.4)

## శత్రువు దూరం కావటానికి...

ఎవడు పాపములచే బాధించబడువాడు. తనకు హాని తలపెట్టు శత్రువు కలవాడు అగునో అతడు శత్రుంజయుడగు వేంకటేశ్వరస్వామిని స్వభాగధేయమున యజించవలెను. ఆ వేంకటేశ్వరుడే... అతని పాపములను, హానితలపెట్టు శత్రువును దూరము చేసినవాడు అగును. (కృ.య 2వ కాం. 1వ ప్ర. 3.12)

## సకలం సుఖకరం కావాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! రాత్రి సుఖకరము కావలెను. ఉషస్సులు సుఖకరములు కావలెను. భూమి సుఖకరము కావలెను. మా తండ్రి ద్యులోకము సుఖకరము కావలెను. (ఋ 90.7)

## వృక్షాలు మధుర ఫలాలు ఇవ్వాలని...

ఓ వేంకటేశ్వరా! వృక్షములు మధుర ఫలములను ఈయవలెను. (ఋ 90.8)

## పుత్ర, పౌత్రులు... పరిచారకుల కోసం...

ఓ వేంకటేశ్వరా! మాకు పుత్ర, పౌత్రులను, పరిచారకులను, గోవులను, గుఱ్ఱములను సంపదలను ప్రసాదించుము. (ఋ 92.7)

## అర్చించువారికి ఇచ్చినట్టే... మాకూ...

ఓ వేంకటేశ్వరా! అర్చనలు చేసే వారికి ప్రసాదించునట్టి ధనమును మాకును సమకూర్చుము. (ఋ 92.8)

ఓ వేంకటేశ్వరా! మాకు ధనవర్థకులు, రోగనాశకులు, పుష్టిదాతలు కలుగవలెను. (ఋ 91.12)

## నేర్పరైన కుమారుడి కోసం...

ఓ వేంకటేశ్వరా! కర్మలందు నేర్పరి, ఉపయోగపడువాడు, యజ్ఞార్హుడు, సభలందు రాణించువాడు, తండ్రికి కీర్తి తెచ్చువాడు అగు పుత్రుని ప్రసాదించుము. (ఋ 91.20)

ఓ వేంకటేశ్వరా! సర్వకర్మ కుశలుడు, అజేయుడు, కాంతిమంతుడు, శత్రుదమనుడు, సంపన్నుడు, కీర్తనీయుడు అయిన పుత్రుని, పౌత్రుని మేము నూరు హేమంతముల వరకు పోషించునట్లు చేయుము. (ఋ 64.14)

ఓ వేంకటేశ్వరా! స్థిర సంకల్పులు, వీర్యవంతులు, శత్రుజయులు అగు పుత్రులను నూర్లకొద్దీ, వేలకొద్దీ వర్థించునట్లు అనుగ్రహించవలెను. (ఋ 64.15)

## కీర్తి కోసం...
ఓ వేంకటేశ్వరా! మేము కీర్తివంతులము కావలెను. (ఋ 73.5)

## శత్రువు నశించాలని...
ఓ వేంకటేశ్వరా! మమ్ము దగ్గరనుండి, దూరము నుండి బాధించు శత్రువు నశించవలెను. (ఋ 79.11)

ఓ వేంకటేశ్వరా! దుర్మార్గులను హతమార్చుము. (ఋ 94.9)

## ఉప ద్రవాల నుంచి రక్షణ కోసం..
ఓ వేంకటేశ్వరా! యుద్ధములందు మమ్ము ఉపద్రవముల నుండి రక్షింపుము. (ఋ 91.23)

## అన్న కోసం...
ఓ వేంకటేశ్వరా! మాకు సంపన్నములగు అన్నములు ప్రసాదించుము. (ఋ 95.11)

## పాపాలు నశింపజేయాలి...
## శత్రువులను బాధించాలని...
ఓ వేంకటేశ్వరా! పాపములు మమ్ము విడువవలెను. శత్రువులను బాధించవలెను. మా కొఱకు ధనద్వారములు తెరువుము. మా పాపము నశింపచేయుము. (ఋ 97.1)

## అంతా మంచి జరగాలని...
మంచి క్షేత్రము, మంచి తలంపు, మంచిదారి, మంచి ధనము కొఱకు వేంకటేశ్వరుని... పూజించుచున్నాము. (ఋ 97.2)

## యుద్ధంలో తోడుగా...
ఓ వేంకటేశ్వరా! యుద్ధములు కొద్దివైనను గొప్పవైనను నిన్ను ఆహ్వానింతుము. నీవు రథము సహితముగా యుద్ధమునకు విచ్చేయుము. (ఋ 102.10)

## స్తుతి చేసేవారందరూ బాగుండాలని...
ఓ వేంకటేశ్వరా! నిన్ను మేము మనసున గ్రహించినాము. నీ బలమును నమ్మినాము. అధిక ధనమునకు మమ్ము ప్రోత్సహించుము. ధనములేని ఇంట మమ్ము ఉంచకుము. ఇతర స్తుతి కర్తలకు కూడ అన్నము, పాలు ప్రసాదించుము. (ఋ 104.7)

## ధనము... అన్నము కోసం...
ఓ వేంకటేశ్వరా! శ్రేష్ఠమయిన ధనము, అన్నము కొఱకు మిమ్ము ప్రార్థించుచున్నాము. (ఋ 109.1)

## తరగని శక్తిగల పుత్రుల కోసం...
ఓ వేంకటేశ్వరా! తాత తండ్రులవంటి తరగని శక్తిగల పుత్రులను, పౌత్రులను ప్రసాదించమని మిమ్ము స్తుతించుచున్నాము. (ఋ 109.3)

## సత్కర్మల కోసం.. పుత్రులు... ధనం.. బలం కోసం..
ఓ వేంకటేశ్వరా! సత్కర్మమునకుగాను, మంచి పుత్ర పౌత్రులను, సంతానసహితులమయి జీవించుటకు ధనమును, బలమును ప్రసాదించుడు. (ఋ 111.2)

ఓ వేంకటేశ్వరా! మేము కర్మలు ఆచరించుటకు తగిన ధనము ప్రసాదించుడు. పుత్ర పౌత్రులకు ధనము ప్రసాదించుడు. అశ్వముల కొఱకు ధనము ప్రసాదించుడు. యుద్ధములందు బంధువునుకని, ఇతరునికని, మమ్ము లెక్కపెట్టని వానిని కాని మేము ఓడించవలెను. (ఋ 111.3)

ఓ వేంకటేశ్వరా! మమ్ము ధనార్జనకు, శత్రువును జయించుటకు ప్రోత్సహించవలెను. (ఋ 111.4)

## ప్రాత: కాల ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మా వాక్కును విహితకర్మయక్తం చేయుడు. మా బుద్ధికి సర్వము తెలియునట్లు చేయుడు. మమ్ము రక్షించాలని... మిమ్ము ప్రాత:కాలమున ప్రార్థించుచున్నాము. మాకు అభ్యుదయము కలిగించుడు. (ఋ 112.24)

## సమస్త ప్రాణుల కోసం...
ఓ వేంకటేశ్వరా! సమస్త ప్రాణిజాలము రోగరహితము కావలెను. వర్ధిల్లవలెను. (ఋ 114.1)

## సుఖముల కోసం...
ఓ వేంకటేశ్వరా! నీ అనుగ్రహము సుఖములను ఇచ్చునది. మంగళకరమయినది. మాకు సుఖములను రక్షణలను ప్రసాదించుము. (ఋ 114.9)

## ఆవులు, గుఱ్ఱాల కోసం...
ఓ వేంకటేశ్వరా! మా ఆవులను పాడిగలవానిని చేయుడు. మా గుఱ్ఱములను విజయవంతములను చేయుడు. మా పుత్ర పౌత్రాదులను వర్ధిల్లచేయుడు. (ఋ 118.2)

## మైత్రి లేని వారి ముందు...
ఓ వేంకటేశ్వరా! మైత్రిలేని వారిముందు మమ్ము నిలుపవద్దు. (ఋ 120.8)

## బాధలు పోయి... ఆనందం కోసం...
ఓ వేంకటేశ్వరా! మమ్ము బాధలనుండి విముక్తులను చేయవలెను. మాకు ఆనందము కలిగించవలెను. (ఋ 121.6)

## ఇంద్రియాల తృప్తి కోసం..
ఓ వేంకటేశ్వరా! పది ఇంద్రియములకు తృప్తి కలిగించునట్టి పదివిధముల అన్నములకొఱకు పదిమంది ఋత్వికులు యజించు మిమ్ము స్మరించుచున్నాము. మాకు మీరు ప్రభువులయి ఉండగా శత్రువులు మమ్ము ఏమి చేయగలరు? (ఋ 122.13)

## పాపాలను తొలగించాలని...
ఓ వేంకటేశ్వరా! నీవు పాప రహితుడవు, జగన్నిర్వాహకుడవు. మా పాపములను తొలగించుము. దు:ఖములను పరిమార్చుము.

సుఖములు ప్రసాదించుము. (ఋ 129.5)

## దుష్టుల దుర్బుద్ధి బాధించకూడదని...
ఓ వేంకటేశ్వరా! మాకు చెడు చేసేవారు... నశించవలెను. దోపిడిగాండ్ర దుర్బుద్ధి మమ్ము బాధింపకుండవలెను. (ఋ 131.7)

## అడ్డుతగిలే వారికి...బాధలు కలగాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాటతోనో, చేతతోనో అడ్డు తగులు వారికి ఆ బాధలే వారికి అధికముగా కలుగునట్లు చేయుము. (ఋ 147.4)

## యజ్ఞవ్యతిరేకులను నష్టపరచాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మా స్తుతులను వినుము. మా సైన్యము శత్రుసేనను నష్టపరగలది. నీవు దానిని రక్షింపుము. యుద్ధమునకు వచ్చిన శత్రువు కోపమును పోగొట్టుము. యజ్ఞాది కార్యములు నిర్వహించు యజమానులకుగాను వారి కార్యములు చెరచు సమస్త జనులకు నష్టపరచుము. (ఋ 6వ మం. 25.2)

## తేజస్సు కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు బ్రహ్మ తేజస్సు ప్రకాశించవలెను. (ఋ 157.2)

## రక్షణ కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! స్థావర జంగమాత్మకమగు సమస్త సృష్టినీ, మీ సంతానమునూ రక్షింపుడు. (ఋ 159.3)

## దానం కోరి ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! భూరి దానము భూరి అన్నము ఆశింతుము. (ఋ 185.9)

ఓ వేంకటేశ్వరా! నీవు దానము అందించిన మానవుడు గృహము, పశువులు సువర్ణయుక్త ధనవంతుడు అగును. (ఋ 3వ మం. 30.7)

## సుఖముల కోసం...
ఓ వేంకటేశ్వరా! మాకు సుఖములు ప్రసాదించవలెను. (ఋ 186.5)

ఓ వేంకటేశ్వరా! నా మనోకామన పూర్తి చేయుము. (ఋ 2వ మం. 6.8)

## మహా పురుషుల వంటి శక్తి కోసం..
ఓ వేంకటేశ్వరా! మహా పురుషులవంటి శక్తిని ప్రసాదించుము. (ఋ 2వ మం. 11.14)

## ధనం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ధనమును ప్రసాదించుము. (ఋ 2వ మం. 17.7)

ఓ వేంకటేశ్వరా! భూమి వడిలో శయనించినను మాకు ధనములు ప్రసాదించుడు. (ఋ 3వ మం. 8.1)

## దక్షిణ తమకు మాత్రమే ఇవ్వాలని...
ఓ వేంకటేశ్వరా! మీ దక్షిణ మాకు కాక మరెవ్వరికి ఇవ్వరాదు. (ఋ 2వ మం. 18.9)

## ప్రసన్నుడు కావాలని..
ఓ వేంకటేశ్వరా! ప్రసన్నుడవగుము. (ఋ 2వ మం. 23.8)

## శత్రువుకు తమపై వున్న క్రోధం నాశనం కావాలని....
ఓ వేంకటేశ్వరా! మనసులో మమ్ము హింసించదలచిన వాని పొగరు, మమ్ము వధించదలచిన వాని ఆయుధమూ మమ్ము తాకకుండవలెను. అట్టి బలవంతుడగు దుష్ట శత్రువు యొక్క క్రోధము నాశనము కావలెను. (ఋ 2వ మం. 23.12)

## వీరులుగా వుంటూ, అహింసకులుగా వుండాలని...
ఓ వేంకటేశ్వరా! మేము మహావీరులము, అహింసకులము కావలెను. (ఋ 2వ మం. 27.7)

## నిర్ణయ జ్యోతికోసం.. ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మేము కుడి ఎడమలు ఎరుగము. ముందు వెనుకలు ఎరుగము. మాది అపరిపక్వ బుద్ధి. మేము పిరికివారలము. మీరు మమ్ము వెంట తీసికొని వెళ్లుడు. మాకు నిర్భయ జ్యోతి ప్రాప్తించును. (ఋ 2వ మం. 27.11)

## దారిద్ర్యం గురించి చెప్పే అవసరం రాకూడదని...
ఓ వేంకటేశ్వరా! ధనికుడు, దానశీలుని ముందు నా దారిద్ర్యమును గురించి చెప్పుకొనవలసిన అవసరము కలుగరాదు. (ఋ 2వ మం. 27.17)

## పాప విముక్తి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! పాపములను త్రాళ్లు కట్టివేసినవి. విడిపించుము. (ఋ 2వ మం. 28.5)

## భయం విడవాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! భయమును దూరము చేయుము. (ఋ 2వ మం. 28.6)

## దుష్టులబారిన పడకుండా ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నీ యజ్ఞమున అపరాధము చేయువారిని హతమార్చు ఆయుధము మాకు దూరముగా ఉండవలెను. మాకు వెలుగులు దూరము కారాదు. మా జీవనము నుండి హింసకులను తొలగింపుము. (ఋ 2వ మం. 28.7)

## ఋణవిముక్తి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ఇతరులు ఆర్జించు ధనముమీద ఆధారపడు అవసరము కలుగరాదు. (ఋ 2వ మం. 28.9)

## ఋణం లేని జీవితం
ఓ వేంకటేశ్వరా! మా పూర్వులు చేసిన ఋణములు తీర్చుము.

ఇప్పుడు మేము చేసిన ఋణములను తీర్చుము. మాకు ఇతరులు ఆర్జించు ధనముమీద ఆధారపడు అవసరము కలుగరాదు. అప్పుల కారణముగా అప్పుచేసినవానికి అనేక ఉషస్సులు ఉదయించవు. మా జీవితమున అన్ని ఉషస్సులు ఉదయించవలెను. ఓ వేంకటేశ్వరా! అట్లని ఆదేశింపుము. (ఋ 2వ మం. 28.9)

## మాటల నుంచి రక్షణ కోసం, దొంగల నుండి రక్షణకోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నేను పిరికివాడను. నా బంధువులు నన్ను కలలలో కలవరము కలిగించు మాటలు అందురు. నన్ను వారి మాటల నుండి రక్షింపుము. దొంగలు తోడేళ్లవలె పొంచి ఉన్నారు. వారి నుండి రక్షింపుము. (ఋ 2వ మం. 28.10)

## భయం లేకుండా చేయాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మమ్ము హింసించు ద్వేషిని మీరు నిర్మూలనము చేయండి. యజమానులను శత్రువు మీదికి పురికొల్పండి. నన్ను రక్షించండి. ఈ భయస్థానమును భయశూన్య స్థానమును చేయండి. (ఋ 2వ మం. 30.6)

## సంతానం కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మేము సుఖాభిలాషులము. మిమ్ము స్తుతింతుము. మీకు సమస్కరింతుము. దైవికము, ప్రాదుర్భూతము, ఏకత్రితమయిన మీ బలమును కీర్తింతుము. అందువలన సంతానవంతులము కావలెను. ప్రశంసనీయ ధనమును పొందవలెను. దానిని అనుభవించ కలుగవలెను. (ఋ 2వ మం. 30.11)

## భగవంతునితో బంధం

ఓ వేంకటేశ్వరా! మనసునందు మా సుఖమును కోరవలెను. స్నేహమును గుర్తుంచు కొనవలెను. (ఋ 2వ మం. 32.2)

## రోగాలు తగ్గించమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నీవు మాకు ప్రసాదించు సుఖకరము అగు ఔషదమున మేము నూరేళ్ల జీవించవలెను. మా శత్రువులను నాశము చేయుము. మా సర్వపాపములను దూరము చేయుము. శరీరమునందు అంతట వ్యాపించిన రోగములను దూరము చేయుము. (ఋ 2వ మం. 33.2)

## రూపం కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! సుందరరూపమును ప్రసాదించవెలను. (ఋ 2వ మం. 3)

## ప్రజ్ఞావంతులను చేయాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! దయతో మమ్ము ప్రజ్ఞావంతులుగా... భయరహితులుగా చేయవలెను. (ఋ 2వ మం. 41.12)

## శత్రువులలో స్నేహం కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మా పురుషులతో శత్రు పురుషులను మా పుత్రులతో శత్రుపుత్రులను కలుపు స్వామి. (ఋ 6వ మం. 35.2)

## భద్రతను ప్రసాదించాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! ధనము ఉన్నంత మాత్రమున సరిపోదు. అభద్రత దానిని అనుభవించనీయదు. అనుభవించుటకు భద్రత అత్యవసరము. (ఋ 6వ మం. 44.9)

ఓ వేంకటేశ్వరా! మనుష్యులము మా రక్షణకుగాను నిన్ను ప్రార్థించుచున్నాము. (ఋ 3వ మం. 9.1)

## దేహాన్ని రక్షించాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నేను మిమ్ము స్తుతింతును. నా దేహమును రక్షింపుము. (ఋ 3వ మం. 1.1)

## యుద్ధంపై ఉత్సాహం వృద్ధి చెందాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! యుద్ధమందలి ఉత్సాహమున వృద్ధి చెందెదవు. (ఋ 3వ మం. 43.8)

## అభీష్ట ఫలప్రదానం చేయమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మా మనోరథము తెలిసినవాడవు. అభీష్ట ఫలప్రదానము చేయుము. (ఋ 3వ మం. 44.2)

## సంపద కోసం...

ఓ వేంకటేశ్వరా! సంపూర్ణ సంపదను అభివృద్ధి చెందించుము. (ఋ 3వ మం. 44.2)

## పుత్రప్రార్థన

ఓ వేంకటేశ్వరా! పుత్రుని, శత్రువులను పరాజితులను చేయువానిని ధనవంతుని మాకు ప్రసాదించుము. చెట్లను ఊపి పండిన పొందుదురు. అట్లే మాకు కోరికలు తీర్చ ధనమును ప్రసాదించుము. (ఋ 3వ మం. 45.4)

## భయరహితులను చేయమని

ఓ వేంకటేశ్వరా! సర్వత్ర భయరహితులను చేయుము. (ఋ 3వ మం. 47.2)

## ద్వేషుల పతనం కోరుతూ...

ఓ వేంకటేశ్వరా! మమ్ము ద్వేషించువాడు నికృష్టుడయి పతనము కావలెను. మేము ద్వేషించువానికి ప్రాణవాయువు లభించకుండవలెను. (ఋ 3వ మం. 53.21)

## శత్రువును పరాభవించే బలము కోసం..

ఓ వేంకటేశ్వరా! నేను శత్రువును పరాభవించగల బలమును యాచింతును. (ఋ 3వ మం. 62.5)

## ఎవ్వరి వద్దకు వెళ్లవద్దని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మమ్ము హింసించువాని యజ్ఞమునకు ఎన్నటికి వెళ్లకుము. దుష్టబుద్ధిగల పొరుగువాని యజ్ఞమునకు వెళ్లకుము. మమ్ము వదిలి ఇతర బంధువుల యజ్ఞములకు వెళ్లవద్దు. కుటిల చిత్తుగడకు భ్రాత హవిని కోరకుము. మేము సహితము మిత్రుడు

లేక శత్రువు ఇచ్చిన ధనమును అనుభవించుము. కేవలము నీవు ప్రసాదించిన ధనమునే వినియోగింతుము. (ఋ 4వ మం. 3.13)

## శత్రువును శిక్షించాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! శత్రుసేనను హింసించుము. శత్రువును నష్టపరచుము. అత్యంత తీక్షణ్ణ తేజముతో రాక్షస బేధనము చేయుము. (ఋ 4వ మం. 4.1)
పరాభవ, శత్రువును దగ్ధము చేయుము. శత్రుత్వముగలవానిని ఎండుకట్టెవలె కాల్చివేయుము. (ఋ 4వ మం. 4.2,4)

## ధనం కోసం...

ఓ వేంకటేశ్వరా! మేము మిమ్ము స్తుతిస్తున్నాము. మీరు సంపూర్ణ ధనముల స్వామి. పృథ్వియందలి ధనములన్నింటికి ద్యులోకమునందున్న ధనములన్నింటికి నీవే స్వామివి. మాకు ధనము లభించవలెను. (ఋ 4వ మం. 5.11)

## దుర్మతులను దూరం చేయాలని....

ఓ వేంకటేశ్వరా! దుర్మతులను దూరము చేయుము. (ఋ 4వ మం. 11.6)

## గత పాపాలతో విఘ్నాలు కలగకూడదని...

ఓ వేంకటేశ్వరా! పాపములు మాకు ఎట్టి విఘ్నములు కలిగించకుండవలెను. మా పుత్ర పౌత్రాదులను పాపరూప ఉపద్రవముల నుండి శాంతులను చేయుము. వారికి సుకృతజనిత సుఖములను ప్రసాదించుము. (ఋ 4వ మం. 12.5)

## భగవంతుడితో సఖ్యత చెడకూడదని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మీతో మా సఖ్యత చెడరాదు. అందుకు తగిన పరిచర్యలు చేసెదము. (ఋ 4వ మం. 16.20)

## మైత్రిని కోరి ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మేము నీ మైత్రిని కోరుకుంటున్నాము. దయచేసి మాకు రక్షకుడవగుము. (ఋ 4వ మం. 17.18)

## ఆయువు కోసం...

ఓ వేంకటేశ్వరా! మా ఆయువును పెంచవలెను. (ఋ 4వ మం. 39.6)

## దైవబలాన్ని ఇవ్వమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! అప్రతిహత మైన మీ దైవబల యుక్తులము కావలెను. (ఋ 4వ మం. 42.6)

## స్వేచ్ఛా పూర్వక ధనసంపాదన కోసం...

ఓ వేంకటేశ్వరా! నేను బలవంతుడను, బుద్ధిమంతుడను కావలెను. స్వేచ్ఛాపూర్వక ధనమును సంపాదించే వరాన్ని ప్రసాదించుము. (ఋ 4వ మం. 53.1)

## ముల్లోకాల్లోని సుఖాల కోసం...

ఓ వేంకటేశ్వరా! ముల్లోకములందలి సుఖములు ప్రసాదించవలెను. (ఋ 4వ మం. 53.6)

## దు:ఖాన్ని నివారించాలని...

ఓ వేంకటేశ్వరా! మా దు:ఖములను నివారించుము. (ఋ 4వ మం. 55.1)

## వరం బృహంతం... మహంతం కావాలని...

ఓ వేంకటేశ్వరా! మీరు ప్రసాదించు సుఖము బృహంతము, మహంతము, స్తుతియోగ్యము కావాలి. (ఋ 5వ మం. 1.10)

## రక్షణ కోసం...

ఓ వేంకటేశ్వరా! మీరు శూరులు. దయచేసి మాకు రక్షణ కల్పించుము. (ఋ 5వ మం. 33.7)

## ఉపద్రవాల నుంచి రక్షణ కోసం...

ఓ వేంకటేశ్వరా! మా స్తుతులను స్వీకరించి... ఉపద్రవములు నివారించి మమ్ము రక్షించుస్వామి. (ఋ 5వ మం. 41.15)

## వార్థక్యంను దూరం చేయాలని..

ఓ వేంకటేశ్వరా! వార్థక్యమును దూరము చేయుము. (ఋ 5వ మం. 41.17)

## హితకరమైన అన్నము కోసం...

ఓ వేంకటేశ్వరా! ప్రసన్న మనసుతో మాకు గోవులను దానము చేయుము. మాకు మేధావి పుత్రులను, హితకరమగు అన్నమును, ప్రసాదించుము. (ఋ 5వ మం. 42.4)

ఓ వేంకటేశ్వరా! లోక కళ్యాణమును ప్రసాదించుము. (ఋ 5వ మం. 42.11)

## చెడు తలంపులను దూరం చేయాలని...

ఓ వేంకటేశ్వరా! చెడు తలంపులు కలుగకుండా రక్షింపుము. (ఋ 5వ మం. 42.16)

## నిర్విఘ్నంగా మహా సుఖభోగాల కోసం...

ఓ వేంకటేశ్వరా! మాకు నిరంతరము నిర్విఘ్నముగా మహా సుఖభోగములు కలగాలి. (ఋ 5వ మం. 42.17)

## మర్యాదలతో... బాధలు లేకుండా... సుఖంగా...

ఓ వేంకటేశ్వరా! మర్యాదగల, బాధలులేని సుఖములు అనుభవించవలెను. (ఋ 5వ మం. 43.16)

## రక్ష ద్వారా ఆనందం, సుఖం

ఓ వేంకటేశ్వరా! మీ రక్షణలో మాకు ఆనందదాయకమైన జీవితం... సుఖసంపన్నమైన జీవితం కలగాలి. (ఋ 5వ మం. 43.17)

## అందరూ పనుల్లో... ప్రవర్తిల్లాలని...

ఓ వేంకటేశ్వరా! మానవులను పనులందు ప్రవర్తితులను చేయును. (ఋ 5వ మం. 47.1)

### దుర్మార్గ శత్రువులను దూరం చేయమని...
ఓ వేంకటేశ్వరా! దుర్మార్గంగా ప్రవర్తించే శత్రువులను దూరము చేయండి. (ఋ 5వ మం. 50.3)

### నిందకులైన శత్రువులను జయించాలని...
ఓ వేంకటేశ్వరా! నిందకులగు శత్రువులను జయించవలెను. మాకు శుభము కలుగవలెను. (ఋ 5వ మం. 53.14)

### సుగమ మార్గంలో ధనం కోసం...
ఓ వేంకటేశ్వరా! మమ్ము సుగమ మార్గమున ధనాదుల వద్దకు చేర్చుడు. (ఋ 5వ మం. 54.6)

మాకు ధనము, సంతానము, సమస్త కళ్యాణములను ప్రసాదించండి. (ఋ 5వ మం. 76.5)

### పరమాత్మకు ఇష్టంలేని పని చేసినా... బాధ కలిగించకూడదని...క్షమించాలని...
ఓ వేంకటేశ్వరా! మీకు ఇష్టంలేని పని మేము చేసి వుంటే... అందువలన మీకు కోపము కలిగి... మాకు బాధ కలిగించకండి. సుఖమును ప్రసాదించండి. స్నేహము చేయండి. (ఋ 5వ మం. 55.9)

ఓ వేంకటేశ్వరా! అపరాధము చేసి ఉన్నచో అట్టి అపరాధములను నాశము చేయుము. (ఋ 5వ మం. 85.7)

ఓ వేంకటేశ్వరా! మేము తెలిసియో తెలియకో ఏదేని అపరాధము చేసి ఉన్నచో వానిని విడిన ముడివలె విడిపింపుము. తదనంతరము మేము నీకు ప్రీతిపాత్రులము కావలెను. క్షమించి మమ్మల్ని ప్రీతిపాత్రులను చేసుకొనుము. (ఋ 5వ మం. 85.8)

### పరమాత్మకు ఇష్టంలేని పనులు చేయకుండా వుండాలని...
ఓ వేంకటేశ్వరా! పుత్ర పౌత్రాదులకు సుఖములు కలిగించవలెను. ఏ కర్మము చేయుట వలన మీరు నాశము చేసెదరో అట్టి కర్మను మేము చేయకుండవలెను. (ఋ 7వ మం. 52.2)

### సన్మార్గంలో నడిచిన వారికి మాత్రమే...
ఓ వేంకటేశ్వరా! మీరు సన్మార్గము నడిపించినవానికి సుఖముల నివ్వండి. (ఋ 7వ మం. 59.1)

ఓ వేంకటేశ్వరా! మేము తప్పుదారి పడకుండా కాపాడండి. భ్రమ, క్రోధము, జూదము, అజ్ఞానము మున్నగునవి తప్పుదారి పట్టించకుండా కాపాడండి. (ఋ 7వ మం. 86.6)

ఓ వేంకటేశ్వరా! మేము అజ్ఞానులము. వరుణస్వామి మాకు జ్ఞానము ప్రసాదించవలెను. (ఋ 7వ మం. 86.7)

### ప్రసవ సమయంలో ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! పది నెలలు తల్లిగర్భమున ఉన్న ప్రాణి సజీవముగా అక్షతరూపమున జీవించిన జననికి పుట్టవలెను. (ఋ 5వ మం. 78.9)

### భగవంతునికి చేసే ప్రార్థనలో సఫలం కావాలని... ఆయన్నే కోరటం...
ఓ వేంకటేశ్వరా! మీకు నమస్సులు. మీకు మేము... పరిచర్య చేయుదుము. స్తోత్రము, శస్త్రముతో వేదిమీద నిన్ను అర్చింతుము. నీ శుభంకర అనుగ్రహము పొందుటకు ప్రయత్నింతుము. మేము సఫలులము కావలెను. (ఋ 6వ మం. 1.10)

### పాప రహిత అన్నం కోసం...
ఓ వేంకటేశ్వరా! పాపరహితమయినట్టి సరిపోవునంత అన్నమును, సౌభాగ్యమును ప్రసాదించుము. (ఋ 6వ మం. 1.12)

### పుత్రుని కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ధనము, అన్నము, ఉత్కృష్ట వీర్యము కలిగి మానవులను పరాజితులను చేయగల పుత్రుని ప్రసాదించుము. (ఋ 6వ మం. 10.5)

ఓ వేంకటేశ్వరా! సూర్యుడు తన తేజస్సుతో భువిని ఆక్రమించిన రీతి యుద్ధమున శత్రువును ఆక్రమించగల పుత్ర ధనమును ప్రసాదించవలెను. ఆ పుత్రుడు వేనవేల విధముల ధనములకు స్వామి, సత్యపూర్ణ భూమికి అధిపతి, శత్రునిహంత కావలెను. (ఋ 6వ మం. 20.1)

### శత్రువును నష్ట పరచాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాపై ఆక్రమణచేయు శత్రువులను నష్టపరచుము. (ఋ 6వ మం. 4.5)

ఓ వేంకటేశ్వరా! కఠినవాక్కులాడువాడు మాకు ప్రభువుకారాదు. (ఋ 7వ మం. 94.7)

ఓ వేంకటేశ్వరా! శత్రువు వల్ల హింస కలుగరాదు. మాకు సుఖములను ఇవ్వండి. (ఋ 7వ మం. 94.8)

ఓ వేంకటేశ్వరా! దురాలోచనపరులను దుష్టజ్ఞానవంతులను చోరులను కుండలనుబ్రద్దలు కొట్టినట్లు కొట్టండి. (ఋ 7వ మం. 94.12)

### తమను తాము అధికులమనుకునే వారిని....
ఓ వేంకటేశ్వరా! మానవులందు తమనుతాము అధికులముగా భావించువారిని వశీభూతులను చేసికొనుము. (ఋ 6వ మం. 19.12)

### కళ్యాణయుక్తమైన సంపద కోసం...
ఓ వేంకటేశ్వరా! అహింసితము, సంగచ్ఛమానము,

కళ్యాణయుక్తమగు సంపద ప్రసాదించుము. నీ కళ్యాణ గుణములతో కర్మహీనులగు మానవులను కర్మయుక్తులను చేసినావు. (ఋ 6వ మం. 22.10)

ఓ వేంకటేశ్వరా! నిరంతరము మా ధనమును పెంచుము. (ఋ 6వ మం. 28.2)

## దొంగలు దోచుకోకూడదని...
ఓ వేంకటేశ్వరా! గోవులు మా వద్ద నష్టపడరాదు. దొంగలు మా గోవులను దొంగిలించరాదు. (ఋ 6వ మం. 28.3)

## మార్గదర్శిగా రక్షించాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మార్గదర్శివలె ముందునడిచి మమ్ము కనిపెట్టి ఉండుము. దు:ఖమునుండియు రక్షింపుము. (ఋ 6వ మం. 47.7)

## ఉపాసించిన వారికి మాత్రమే తోడుగా...
ఓ వేంకటేశ్వరా! ఉపాసించని వ్యక్తులను విడువుము. మిమ్ము భక్తితో సేవించువారితో అనేక వత్సరములు రక్షించుము. (ఋ 6వ మం. 47.17)

ఓ వేంకటేశ్వరా! మేము గెలువవలెను. మాకు తోడుగా వుండుము. (ఋ 6వ మం. 46.8)

## శత్రువు తనకు తాను శత్రువు అయ్యేలా.. ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! శత్రువు తన దేహమునకు తానే నష్టము కలిగించుకొను ఉపాయము చేయండి. (ఋ 6వ మం. 51.7)

## సదా దర్శనం కోసం...
ఓ వేంకటేశ్వరా! మేము సదా మిమ్ము దర్శించవలెను. (ఋ 6వ మం. 52.5)

## పాపప్రక్షాళన ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! పడవతో ఏరు దాటినట్లు పాపములను దాటవలెను. (ఋ 6వ మం. 68.8)

## ఎప్పుడూ ఇస్తూనే వుండాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నేడు, రేపు, నిత్యము ఇమ్ము. (ఋ 6వ మం. 71.6)

## బలం కోసం...
ఓ వేంకటేశ్వరా! బలము ప్రసాదించండి. (ఋ 6వ మం. 74.1)

## వ్యాధిని పారద్రోలాలని...
ఓ వేంకటేశ్వరా! దారిద్ర్యమును.... వ్యాధిని పారద్రోలండి. (ఋ 6వ మం. 74.2)

## పరమాత్మ మహిమ అనే కవచం కోసం...
ఓ వేంకటేశ్వరా! మీ మహిమ కవచమువలె నన్ను రక్షించవలెను. (ఋ 6వ మం. 75.1)

## పాపియైన శత్రువు...
ఓ వేంకటేశ్వరా! పాపియగు మా శత్రువు ప్రభుత్వము చేయరాదు. (ఋ 6వ మం. 75.10)

## రాతివంటి శరీరము కోసం
ఓ వేంకటేశ్వరా! శరీరము రాతివంటిది కావలెను. మా పక్షమున వాదించవలెను. సుఖములను ఇవ్వవలెను. (ఋ 6వ మం. 75.12)

## సంతానంతో... సంపన్న గృహంలో...
ఓ వేంకటేశ్వరా! మేము శూన్య గృహమున ఉండము. ఇతరుల ఇండ్లలో కూడా ఉండము. గృహహితైషి ఓ వేంకటేశ్వరా! మేము పుత్రశూన్యలము. గృహ రహితులము. నీ సేవచేయుచు మేము సంతాన సంపన్న గృహమున ఉండవలెను. (ఋ 7వ మం. 1.11)

## ఏది వద్దో తెలిపే ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మమ్ము సంతానహీనులను చేయకుము. మాకు చెడిన బట్టలు ఇవ్వకుము. కుబుద్ధి ఇవ్వకుము. రాక్షసులచేత పడనీయకుము. సత్యవంత ఓ వేంకటేశ్వరా! మమ్ము గృహమునగాని అరణ్యమునగాని బాధించకుము. (ఋ 7వ మం. 1.19)

ఓ వేంకటేశ్వరా! మా పుత్రులకు హాని కలుగరాదు. (ఋ 7వ మం. 1.21)

ఓ వేంకటేశ్వరా! మేము పుత్రరహితులము కారాదు. రూపరహితులముకారాదు. సేనా శూన్యలముకారాదు. (ఋ 7వ మం. 4.6)

ఓ వేంకటేశ్వరా! మా సంతానము అన్యజాతము అనౌరసము కారాదు. అవిదుష మార్గమును అనుసరించరాదు. (ఋ 7వ మం. 4.7)

## ప్రసన్నతయైన ధనం కోసం...
పుత్ర పౌత్రాది సంపన్నయుతము, ప్రసన్నతను అగు ధనమును ప్రసాదించుము. (ఋ 7వ మం. 1.24)

ఓ వేంకటేశ్వరా! సకల ధనములు మాకు శాంతి ప్రదములు కావలెను. సత్యవచనము మాకు శాంతి ప్రసాదించవలెను. (ఋ 7వ మం. 35.2)

## శత్రువుల గురించి..
ఓ వేంకటేశ్వరా! క్రోధుల క్రోధమును తలక్రిందులు చేయుము. (ఋ 7వ మం. 18.16)

ఓ వేంకటేశ్వరా! మేము మీ వలన ప్రసిద్ధులము అగుదుము. మేము సమర్థులము కావలెను. మీ సాయమున మీ బలముతో మేము శత్రువులను అణచివేసెదము. (ఋ 7వ మం. 48.2)

### దేహరక్షణ కోసం...
ఓ వేంకటేశ్వరా! కల్లోల సమయములందు మా దేహరక్షణ కల్పించుము. (ఋ 7వ మం. 30.2)

### శాంతి కోసం...
ఓ వేంకటేశ్వరా! ప్రథమ ఆహ్వానమునసే శాతి కలిగించవలెను. దర్శనీయ అంతరిక్షము మాకు శాంతి కలిగించవలెను. (ఋ 7వ మం. 35.5)

ఓ వేంకటేశ్వరా! సత్యపాలక శాంతిని ప్రసాదించవలెను. (ఋ 7వ మం. 35.12)

### ప్రకృతి నుంచి రక్షణ కోసం...
ఓ వేంకటేశ్వరా! పిడుగును మమ్ము తాకరాదు. (ఋ 7వ మం. 46.3)

ఓ వేంకటేశ్వరా! మమ్మల్ని నదులు బాధించరాదు. (ఋ 7వ మం. 50.4)

### ఆయువు పెంచాలని...
ఓ వేంకటేశ్వరా! మా ఆయువులను పెంచుము. (ఋ 7వ మం. 77.5)

### శుభాల కోసం..
శుభంకరుడైన ఓ వేంకటేశ్వరా! మీరు శుభములు మాత్రమే సమకూర్చుము. (ఋ 7వ మం. 96.3)

### శత్రువు కోపాన్ని తగ్గించాలని....
ఓ వేంకటేశ్వరా! మమ్మల్ని హింసించగోరు శత్రువు కోపమును నష్టపరచును. (ఋ 7వ మం. 36.4)

### పాత రోగాలను దూరం చేయాలని...
ఓ వేంకటేశ్వరా! మాకున్న సకల పాతరోగములను దూరము చేయండి. (ఋ 7వ మం. 38.7)

### అవమానించే వారిని దూరం చేయమని....
ఓ వేంకటేశ్వరా! మమ్మల్ని పరాభవించువాని వద్ద మమ్ము విడువవద్దు. (ఋ 8వ మం. 2.15)

### పరమాత్మ కోపించకు...
ఓ వేంకటేశ్వరా! మీరు మమ్ము కోపించకము. (ఋ 8వ మం. 2.19)

### కత్తివంటి పదునైన బుద్ధికోసం...
ఓ వేంకటేశ్వరా! మా బుద్ధికి కత్తివంటి పదను కలిగించుము. పాపవిమోచకా! (ఋ 8వ మం. 4.16)

### నిండైన గోశాల కోసం...
ఓ వేంకటేశ్వరా! గోశాల కనిపించుచున్నది. దానిని నింపుము. మమ్ము సుఖపెట్టుము. (ఋ 8వ మం. 6.25)

### వ్యాధులను, దుర్గతిని దూరం చేయమని...
ఓ వేంకటేశ్వరా! మా వ్యాధులను దూరము చేయండి. శత్రువులను దూరము చేయండి దుర్గతిని దూరము చేయండి. పాపములను దూరము చేయండి. (ఋ 8వ మం. 18.10)

### హింసకులను... దుర్బుద్ధిని దూరం చేయాలని...
ఓ వేంకటేశ్వరా! మా నుండి హింసకులను వేరు చేయండి. దుర్బుద్ధిని వేరు చేయండి. శత్రువులను వేరు చేయండి. (ఋ 8వ మం. 18.11)

### దుర్బుద్ధి శత్రువు కాకూడదని...
ఓ వేంకటేశ్వరా! నా దుర్బుద్ధి నాకు శత్రువుకారాదు. అది పాపము పెంచి నన్ను బాధించరాదు. (ఋ 8వ మం. 19.26)

### భోజ్యం... ధనం కోసం...
ఓ వేంకటేశ్వరా! నిన్ను నీ స్నేహము అర్థించుచున్నాము. భోజ్యము ధనము ప్రసాదించుము. (ఋ 8వ మం. 21.8)

### బుద్ధికి సిద్ధి కలిగించాలని...
ఓ వేంకటేశ్వరా! మా బుద్ధికి సిద్ధి కలిగించండి. (ఋ 8వ మం. 40.9)

### హింసకుల నుంచి రక్షణకు...
ఓ వేంకటేశ్వరా! పాపులు, హింసకులనుండి మమ్ము రక్షింపుము. (ఋ 8వ మం. 44.30)

### అపరాధాలకు శిక్ష వేయవద్దని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ఒక్క అపరాధము చేసినప్పుడు మమ్ము శిక్షించవద్దు. రెండు, మూడు, అనేక అపరాధములు చేసినప్పుడు కూడా శిక్షించవద్దు. (ఋ 8వ మం. 45.34)

### పరమాత్మ మనసు తన నుంచి మరల కూడదని...
ఓ వేంకటేశ్వరా! నీ మనసుమాత్రము నా నుండి మరల కుండవలెను. (ఋ 8వ మం. 45.36)

### అన్ని భయాలని దూరం చేయాలని...
మా నుంచి దైవ, అసుర, ఆయుధ భయము దూరము చేయుము. (ఋ 8వ మం. 50.16)

### ఎప్పుడూ రక్షిస్తూ వుండాలని...
ఓ వేంకటేశ్వరా! నేడు, రేపు, ఎల్లుండి మమ్ము రక్షింపుము. మేము నీ స్తోత్రముల రోజంతయు మమ్ము రక్షింపుము. (ఋ 8వ మం. 50.17)

### పక్షి తన పిల్లలను రెక్కల కిందదాచినట్టు...
ఓ వేంకటేశ్వరా! మీరు దు:ఖ నివారణము ఎరుగుదురు. పక్షులు తమ పిల్లను రెక్కల కింద దాచిన రీతి మాకు సుఖములు కల్పించండి. "మీ రక్షణలు ఉపద్రవరహితములు. (ఋ 8వ మం. 47.2)

ఓ వేంకటేశ్వరా! మీ వద్ద ఉన్న సుఖములు పక్షుల రెక్కల వంటివి. వానిని మాకు ప్రసాదించండి. (ఋ 8వ మం. 47.3)

## పాపాలు చేయటం ఆపేస్తాము... మమ్మల్ని రక్షించు పరమాత్మ

ఓ వేంకటేశ్వరా! పాపములను పరిత్యజింతుము. సుఖము, రక్షణ లభించవలెను. (ఋ 8వ మం. 47.5)

## సన్మార్గంలో నడిపించు పరమాత్మ

ఓ వేంకటేశ్వరా! గుఱ్ఱమును మంచి రేవునకు తీసికొని వెళ్లినట్లు మమ్ము సన్మార్గముల నడిపించండి. (ఋ 8వ మం. 47.11)

## తెలిసి చేసిన పాపాలు తెలియక చేసిన పాపాల నుంచి విముక్తికోసం...

ఓ వేంకటేశ్వరా! బయటపడిన పాపము, దాగిన పాపము ఆ రెండింటిలో ఏదియునను నాకు తగులురాదు. పాపములను దూరముగా ఉంచండి. (ఋ 8వ మం. 47.13)

## దుస్వప్నాలను తొలగించాలని...

ఓ వేంకటేశ్వరా! అప్పు దశలవారీగా తీర్చినట్లు, దుస్వప్నములను క్రమముగా తొలగించుము. (ఋ 8వ మం. 47.17)

ఓ వేంకటేశ్వరా! పీడకలతో భయపడినాము. ఆ భయమును తొలగించుము. (ఋ 8వ మం. 47.18)

## కోపాన్ని దండించమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మీ వారలము. మమ్ము తెలిసికొనుము. మా శత్రువు వర్ధిల్లుచున్నాడు. కోపము పెరుగుచున్నది. ఆ రెండింటిని దండించుము. మమ్ము ఉద్ధరింపుము. (ఋ 8వ మం. 48.8)

## బాధలను దూరం చేయమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! బాధలు బలవంతములగును. మమ్ము బాధించును. ఏడిపించును. అసాధ్యములు, అనివార్యములగు బాధలు దూరము కావలెను. (ఋ 8వ మం. 48.11)

## ద్రోహం తలపెట్టేవారిని శిక్షించాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నేలమీది ఎండు కట్టెను కాల్చినట్లు = మాకు ద్రోహము తలపెట్టు వానిని మా విషయమున దుర్బుద్ధిగలవారిని దహించుము. (ఋ 8వ మం. 49.7)

## రాక్షసత్వానికి దూరంగా పెట్టమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మా లోనికి రాక్షసులు ప్రవేశించరాదు. బాధకులు ప్రవేశించరాదు. దారిద్ర్యము, హింస, బలశాలి రాక్షసులను దూరమున ఉంచుము. (ఋ 8వ మం. 49.20)

## నిందల నుంచి విముక్తి... అద్భుతాలతో రక్షించాలని... ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నీవు మమ్ము ఈ దరిద్రము, ఈ ఆకలి, ఈ నిందల నుంచి విముక్తులను చేయుము. రక్షణలు, విచిత్ర కర్మములతో మాకు కోరిన పదార్థములను ప్రసాదించుము. (ఋ 8వ మం. 55.14)

## చెడును నాశనం చేయమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! ద్వేషించువారిని నాశము చేయండి. పాపులను నాశము చేయండి. జాలమును నాశము చేయండి. సర్వవ్యాపక పాపమును నాశము చేయండి. (ఋ 8వ మం. 56.21)

ఓ వేంకటేశ్వరా! హింసాప్రవృత్తిగల మానవులకు మమ్ము వప్పగించకుము. (ఋ 8వ మం. 60.7)

ఓ వేంకటేశ్వరా! గుఱ్ఱమును మంచి రేవునకు తీసికొని వెళ్లినట్లు మమ్ము సన్మార్గముల నడిపించండి. (ఋ 8వ మం. 47.11)

## మంచి వాక్కు కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మంచి వాక్కును, ప్రసాదించుము. ఆనందింప చేయుము. (ఋ 8వ మం. 86.6)

## భగవంతుడే బంధువుగా...

ఓ వేంకటేశ్వరా! నీవు మాకు బంధువవు మమ్ము విడవకుము. (ఋ 8వ మం. 86.7)

ఓ వేంకటేశ్వరా! భరించువాడవు అగుము. (ఋ 8వ మం. 87.11)

## భయాల నుంచి రక్షించమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! దుష్ట, అదుష్ట భయముల నుండి రక్షింపుము. (ఋ 10వ మం. 7.7)

## ఔషదాలకు పుష్టిని ఇవ్వమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! దేహములను రక్షించు ఔషధులకు పుష్టినిమ్ము. (ఋ 10వ మం. 9.7)

## పాపక్షమాపణ ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నేను దుష్కృత్యములు చేసి ఉండవచ్చును. హింసాకార్యములకు తలపడి ఉండవచ్చును. అభిసంపాతము చేసి ఉండ వచ్చును. అసత్యము పలికి ఉండవచ్చును. వాటిని అన్నింటిని దూరము చేయుము. (ఋ 10వ మం. 9.8)

## భయం లేని మార్గంలో నడిపించాలని...

ఓ వేంకటేశ్వరా! మమ్ము భయములేని మార్గమున నడిపించవలెను. మీ రూపము లోకములందు వ్యాపించి ఉన్నది. (ఋ 10వ మం. 17.5)

## సమర్ధవంతంగా ఆడుకోవాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! ఆడుటకు, పాడుటకు సమర్ధులము కావలెను. (ఋ 10వ మం. 18.3)

## మృత్యువును దూరం చేసి ఆయువు కల్పించాలని...
ఓ వేంకటేశ్వరా! మృత్యువును రాళ్లతో దూరము చేయండి. మా వారికి ఆయువు కల్పించుము. (ఋ 10వ మం. 18.4 -18.5)

## సకల ఆశలు... సదాశయాలు సుఖకరం కావాలని...
ఓ వేంకటేశ్వరా! మా సదాశయములు వృధాకారాదు. మా సకల ఆశలు ఫలవంతములు, సుఖకరములు కావలెను. (ఋ 10వ మం. 22.12)

## అనుగ్రహ ప్రసాదం కోసం...
ఓ వేంకటేశ్వరా! నీ అనుగ్రహమున మాకు బాధలు కలుగరాదు. జనులు ఆవు పాలను అనుభవించినట్లు మేము నీ అనుగ్రహ ప్రసాద ఫలములను అనుభవింతుము. (ఋ 10వ మం. 22.13)

## మనో శక్తి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మా మనసులు నిపుణములు, నిర్మనిష్ఠులు అగునట్లు చేయుము. (ఋ 10వ మం. 25.1)

## హని నుంచి రక్షణ కోసం..
ఓ వేంకటేశ్వరా! హని చేయువారి నుండియు, పాపముల నుండియు మమ్ము రక్షింపుము. (ఋ 10వ మం. 25.8)

## మనో వ్యథల నుంచి రక్షణ కోసం..
ఓ వేంకటేశ్వరా! నన్ను మనోవ్యథలు కొరకు చున్నవి. నాపై నీ కృపాకటాక్షములు కురిపింపుము. (ఋ 10వ మం. 33.3)

## రాజయోగ్యయుక్తమైన ఇంటి కోసం...
ఓ వేంకటేశ్వరా! మాకు ధనపూర్ణము, రాజయోగ్యమగు గృహమును ప్రసాదించండి. (ఋ 10వ మం. 35.12)

## శరీర ఆరోగ్యం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నిత్యము మేము ఆరోగ్యవంతులము కావలెను. సకల దోషములకు దూరముగా ఉండి నిన్ను దర్శించగలుగవలెను. (ఋ 10వ మం. 37.7)

మేము ఇంటి ఉన్నను, దారిలో ఉన్నను, ప్రయాణ మందున్నను శుభములు కలుగవలెను. (ఋ 10వ మం. 37.10)

## పెంపుడు జంతువుల క్షేమం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మా వద్ద ఉన్న ద్విపద, చుతుష్పాత్తులన్నింటికి సుఖములు కలుగవలెను. ప్రాణులన్నింటికీ ఆహారము కలుగవలెను. పుష్టివంతములు, బలిష్ఠములు కావలెను. (ఋ 10వ మం. 37.11)

## వివాహ ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మీరు కళ్యాణ కారకులు, సౌభాగ్య స్వరూపుడైన వరుడుని ఇవ్వండి. నేను భర్త ఇంటికి చేరి అతనికి ఇష్టురాలను కావలెను. తండ్రి బిడ్డకు బోధించినట్లు నాకు బోధించండి. నేను మిమ్ము స్తుతించుచున్నాను. అందుకు మీరు సంతుష్టులై నా పతి గృహమందు ధనము, సంతతి కలిగించండి. (ఋ 10వ మం. 39.3 ,39.6, 40.12, 40.13)

ఓ వేంకటేశ్వరా! మా ఇద్దరి మనసులను ఏకము చేయవలెను. మా ఇద్దరిని సంయక్తులను చేయవలెను. (ఋ 10వ మం. 85.47)

ఓ వేంకటేశ్వరా! నా స్వప్నావస్థలోగానీ, నిద్రావస్థలోగానీ నా సంతతికి నష్టము కలగకూడదు. వాటిని మీరే దూరము చేయుము. (ఋ 10వ మం. 162.6)

ఓ వేంకటేశ్వరా! మాకు సంతానము ప్రసాదించవలెను. ఆర్యమ వార్ధక్యము వరకు మమ్ము కలిపి ఉంచవలెను. నేను మంగళమయవై పతి ఇంట ఉండవలెను. మా మనుష్యులకు, పశువులకు శుభము కూర్చుము. (ఋ 10వ మం. 85.43)

ఓ వేంకటేశ్వరా! నా చూపు దోషరహితము కావలెను. భర్తకు శుభదాయకవగుము. పశువులకు క్షేమము కలిగించుము. నా మనసు ప్రఫుల్లము, సౌందర్యము శుభ్రముకావలెను. వీరమాత కావలెను. మీ భక్తురాలిని కావాలెను. మా మనుష్యులకు, పశువులకు శుభములు కూర్చుము. (ఋ 10వ మం. 85.44)

ఓ వేంకటేశ్వరా! ఈమెకు ఉత్తమ పుత్రులనిమ్ము. సౌభాగ్యవతిని చేయుము. ఈమె గర్భమున పది మంది పుత్రులనుంచుము. పతితో కలసి పదకొండమంది కావలెను. (ఋ 10వ మం. 85.45)

ఓ వేంకటేశ్వరా! ఈ వధువు... అత్తమామలు మరుదులమీద సామ్రాజ్ఞి కావలెను. అందరి మీద పెత్తనము చేయ వలెను. (ఋ 10వ మం. 85.46)

## పదునైన బుద్ధితో.. సంపన్నుడవ్వాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నా బుద్ధికి పదును పెట్టుము. నన్ను నిపుణుని చేయుము. నాకు సంపన్నడగునట్టి అదృష్టము కలిగించుము. (ఋ 10వ మం. 42.3)

## బలం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు భౌతకబలమును. ధన బలమును ప్రసాదించండి. (ఋ 10వ మం. 45.12)

## సన్మార్గం నుంచి దుర్మార్గంవైపుకు వద్దని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మేము సన్మార్గమునుండి దుర్మార్గమునకు పోరాదు. (ఋ 10వ మం. 57.1)

## వార్ధక్యం నిత్యం సుఖప్రదం కావాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! వార్ధక్యము ప్రతి నిత్యము సుఖముగా గడువ వలెను. (ఋ 10వ మం. 59.4)

## బోధనతో రక్షించమని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు రక్షణలు భోధించండి. నాశముచేయు దుర్గతినుండి మమ్ము రక్షించండి. (ఋ 10వ మం. 63.11)

## పాపబుద్ధిని పోగొట్టి... సుఖాలు... సుభాలు ఇవ్వమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మా రోగములను వదిలించండి. సకల ప్రకార పాపబుద్ధిని నష్టపరచండి. మాకు దాన శూన్య బుద్ధిని కలిగించకండి. దుష్టుని దుర్బుద్ధిని సహితము దూరము చేయండి. మా శత్రువులను దూరమునకు పంపండి. మాకు సుఖములు, శుభములు కలిగించండి. (ఋ 10వ మం. 63.12)

## మూడంతస్తుల ఇంటి కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మాకు మూడంతస్తుల ఇల్లు ప్రదానము చేయవలెను. (ఋ 10వ మం. 66.5)

## భయాలను దూరం చేయాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మా నుంచి దైవ, అసుర, ఆయుధ భయము దూరము చేయుము. (ఋ 8వ మం. 50.16)

## పరమాత్మ రక్షణ కోరుతూ ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నేడు, రేపు, ఎల్లుండి మమ్ము రక్షింపుము. మేము నీ స్తోతలము. రోజంతయు మమ్ము రక్షింపుము. (ఋ 8వ మం. 50.17)

## పరమాత్మ తన రెక్కల కింద దాచుకోవాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మీరు దు:ఖ నివారణము ఎరుగుదురు. పక్షులు తమ పిల్లను రెక్కల కింద దాచిన రీతి మాకు సుఖములు కల్పించండి. “మీ రక్షణలు ఉపద్రవరహితములు. (ఋ 8వ మం. 47.2)

ఓ వేంకటేశ్వరా! మీ వద్ద ఉన్న సుఖములు పక్షుల రెక్కల వంటివి. వానిని మాకు ప్రసాదించండి. (ఋ 8వ మం. 47.3)

## పాపాలను వదులుకుంటామని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! పాపములను పరిత్యజింతుము. సుఖము, రక్షణ లభించవలెను. (ఋ 8వ మం. 47.5)

## పాప విముక్తి కోసం

ఓ వేంకటేశ్వరా! ఇతనిని సకల పాప విముక్తుని చేసి పూర్ణ ఆయువు ప్రసాదించునుగాత. (ఋ 10వ మం. 161.3)

## ఉజ్వలుని చేయాలని

ఓ వేంకటేశ్వరా! మమ్ము ఉజ్వలులను చేయండి.
(ఋ 10వ మం. 93.9)

## ఆరోగ్యం కోసం

ఓ వేంకటేశ్వరా! నన్ను ఆరోగ్యవంతుని చేయండి.
(ఋ 10వ మం. 97.2)

ఓ వేంకటేశ్వరా! సమస్త అవయవముల నుండి వ్యాధిని పారద్రోలును. (ఋ 10వ మం. 97.11)

తొండ పరిగెత్తినట్లు రోగమా! నీవు వేగముగ దూరము కమ్ము. (ఋ 10వ మం. 97.13)

ఓషధీ! మనసునకు సుఖము ప్రసాదించగలవు. (ఋ 10వ మం. 97.18)

ఓ వేంకటేశ్వరా! పరిణామ శీలమగు నా దేహమునకు యౌవనము ప్రసాదించండి. (ఋ 10వ మం. 106.6)

నా దేహమును ఆపదల నుండి దాటించి ఆశించిన చోటునకు నడిపించండి. (ఋ 10వ మం. 106.7)

ఓ వేంకటేశ్వరా! మీరు ఔషధ సమమై మా హృదయములందు చేరుదురు గాత. కళ్యాణకరము, సుఖకరము అయి ఆయుర్దాయము పెంచునుగాత. (ఋ 10వ మం. 186.1)

ఓ వేంకటేశ్వరా! నీవు మాకు తండ్రివి. తల్లివి. బంధుడవు. మా జీవితమునకు ఔషదమవు అగుము. (ఋ 10వ మం. 186.2)

ఓ వేంకటేశ్వరా! మీ ఇంట అమృతనిధి ఉన్నది. అందు నుంచి మా జీవితము కొరకు అమృతము ప్రసాదించుము. (ఋ 10వ మం. 186.3)

ఓ వేంకటేశ్వరా! నీవు నేత్రపాలకుడవు. నా నేత్రములను సురక్షితముగా ఉంచుము. (య 2.16)

ఓ వేంకటేశ్వరా! నా దేహము దృఢముగా ఉండవలెను. (య 4.18)

ఓ వేంకటేశ్వరా! శరీరమునందలి ఏ భాగమున రోగజాతము ఉన్నను దానిని తీసి పారవేయండి. (య 12.83)

ఓ వేంకటేశ్వరా! యక్ష్మరోగం... వాత, పిత్త, కఫముల సహితముగా ఈ దేహము నుండి పారిపోవాలి. సర్వశరీరపీడక వ్యాధులూ దూరం కావాలి. (య 12.87)

ఓ వేంకటేశ్వరా! మీరే ఓషధులన్నింట శ్రేష్ఠలు. మీరు నా కోరికలు ఫలింపచేయు సమర్థులు. హృదయమున శాంతిని ప్రసాదించండి. (య 12.92)

## స్వీకరించే ఓషదిలో దైవ ప్రభావం కోసం

ఓ వేంకటేశ్వరా! నేను స్వీకరించు ఈ ఓషధియందు మీ దివ్య ప్రభావములను చేర్చండి. (య 12.94)

ఓ వేంకటేశ్వరా! నాప్రాణమును రక్షింపుము. అపానమును రక్షింపుము. వ్యానమును రక్షింపుము. నాకనులు దూరమును చూచునట్లు చేయుము. చెవులకు శబ్దము వినుశక్తి కలిగింపుము. జలములను పెంచుము. ఓషధులందు ప్రాణము చేర్చుము. రెండు కాళ్లమనుష్యులను రక్షింపుము. నాలుగు కాళ్ల గవాది జంతువులను రక్షింపుము. ద్యులోకము నుండి వర్షము కలిగించుము. (య 14.8)

ఓ వేంకటేశ్వరా! నా ఆయువును రక్షించండి. నాప్రాణమును రక్షించండి. నా అపానమును రక్షించండి. నావ్యానమును రక్షించండి. నా కన్నులను రక్షించండి. నా చెవులను రక్షించండి. నా వాక్కును సఫలము చేయండి. నా మనసును ప్రసన్నము చేయండి. నా ఆత్మను రక్షించండి. నాకు జ్యోతిని ప్రసాదించండి. (య 14.17)

## ఉత్తమ సుఖాల కోసం

ఓ వేంకటేశ్వరా! ఉత్తమ సుఖముల కొరకు మీ మైత్రీభావ ప్రభావమున మేము శత్రుంజయులము అగుదుము గాత. (ఋ 10వ మం. 132.2)

## జయం కోసం ప్రార్థన

జయము కోరువాడు స్వభాగధేయమున వేంకటేశ్వరస్వామినే యజించవలెను. వేంకటేశ్వరుడే అతనికి అవయవ పటుత్వమును, ఆగ్రహమును ధైర్యమును కలిగించును. అతడు యుద్ధమున జయించును. (కృ.య 2వ కాం. 1వ ప్ర. 3.4)

ఎవడు పాపములచే బాధించబడువాడు = తనకు హాని తలపెట్టు శత్రువు కలవాడు అగునో అతడు శత్రుంజయుడగు వేంకటేశ్వరస్వామిని స్వభాగధేయమున యజించవలెను. ఆ వేంకటేశ్వరుడే అతని పాపములను, హానితలపెట్టు శత్రువును దూరము చేసినవాడు అగును. (కృ.య 2వ కాం. 1వ ప్ర. 3.12)

## పర్వతాలపైనుంచి...
## నదుల సంగమ ప్రాంతాల్లో..

పర్వత ప్రదేశములందును, నదుల సంగమ స్థానములందును స్తుతించినప్పుడు మేధావి వేంకటేశ్వరుడు ప్రత్యక్షమగును. (సా పూర్వార్చిక 2వ అ. 3.9)

## పరమాత్మని దాన శక్తి కోసం...

ఓ వేంకటేశ్వరా! మేము మీ దానశక్తిని ఆహ్వానింతుము. మంగళము కొరకును = విపత్తు నుండి దాటుటకు నావను వలె అట్టి దానశక్తిని ఆశ్రయిస్తాను. (ఋ 10వ మం. 178.2)

ఓ వేంకటేశ్వరా! నేను వ్రతమును పూర్తిచేయదలచినాను. నాలో వ్రతము పూర్తిచేయు సామర్థ్యము పెంపొందించుము. (యజుర్వేద సంహిత 1వ అధ్యాయం 5)

## ధనం కోసం

ఓ వేంకటేశ్వరా! సువర్ణాది ధనమును ప్రసాదించుము. (య 3.25)

## సుబుద్ధి కోసం

ఓ వేంకటేశ్వరా! మా బుద్ధులను అనుకూలము చేయవలెను. (య 3.35)

## మనస్సును ఇవ్వమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మాకు మనసును ప్రసాదించుము. మేము మా భార్యాపుత్రులతో హాయిగా జీవించగలము. (య 3.55)

## వర్షం కోసం..

ఓ వేంకటేశ్వరా! వర్షము కలిగి మాకు ఉల్లాసము కలిగించవలెను. (య 4.1)

## బ్రహ్మ వర్చస్సు కోసం

ఓ వేంకటేశ్వరా! నాకు బ్రహ్మవర్చస్సు యొక్క కాంతిని ప్రసాదించుము. (య 4.3)

## ఆపదల నుంచి రక్షణ కోసం

ఓ వేంకటేశ్వరా! మమ్ము ఆపదల నుండి కాపాడవలెను. వారు మమ్ము రక్షించవలెను. (య 4.11)

## ప్రమాద రహితులు కావటానికి...

ఓ వేంకటేశ్వరా! మమ్ము ప్రమాద రహితులను చేయుము. (య 4.14)

## గర్భవతి ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మీ వంటి పుత్రులను నా గృహమున పురుష సంఖ్య పూరించునట్లు నా భార్య గర్భమున ప్రవేశపెట్టండి. (య 2.33)

## సంతానం కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నీవు సంతానముల స్వామివి. వీర్యము ధరింపచేయగలవాడవు. నీవు నాలో వీర్యమును నిలుపుము. నీవు ప్రజాపతివి. సేక్తవు. వీర్యాధారమవు. నీ వీర్యము వలన వీర్యధారి పుత్రుని కనగలను. (య 8.10)

ఓ వేంకటేశ్వరా! నీ దయవలన నాకు పుత్రుడు కలుగవలెను. (య 4.23)

## గర్భం/ప్రసవ సమయంలో ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మాయచుట్టిన పదినెలల పిండము కంపించవలెను. వాయువు వలెను, సముద్రతరంగములవలెను కంపించవలెను. దశమాస గర్భపిండము కంపించవలెను. (య 8.28)

ఓ వేంకటేశ్వరా! మీయందున్న బలవీర్యములు మాకు కలుగవలెను. మీయందున్న ధనము, సంకల్పము, అనేక తేజస్సులు మాకు కలుగవలెను. (య 9.22)

## పుట్టబోవు బిడ్డకు
## భగవంతుని ఆశీస్సులు పొందటం

పుత్రుని పేరు చెప్పి అతనికి అన్నాది సుఖములు కలుగవలెనని ప్రార్థించవలెను. తన కుమారునకు = పేరు చెప్పి = జ్యోతిష్మంతమగు దీవెనలు కోరుచున్నాను అనవలెను. అట్లు ప్రార్థించిన ఆ పుత్రుడు తేజస్సు, బ్రహ్మవర్చస్సు కలవాడు అగును. పుట్టబోవు పుత్రుని కొరకు జ్యోతిష్మంతమగు ఆశీస్సులు కోరుచున్నాను అని ప్రార్థించవలెను. ఆ విధముగా ప్రార్థించిన యజమానికి తేజస్వియు, బ్రహ్మవర్చస్సు గల పుత్రుడు కలుగుచున్నాడు. (కృ.య 5వ ప్ర. 8.14)

## నిందల నుంచి రక్షణ కోసం
ఓ వేంకటేశ్వరా! నిందల నుండి రక్షించునది. (య 5.5)

## అభ్యుదయం కోసం
ఓ వేంకటేశ్వరా! మేము మేధోజీవులము. మాకు అభ్యుదయము కలిగించుము. (య 5.7)

## జీవిక యాచనల నుంచి రక్షణ కోసం
ఓ వేంకటేశ్వరా! జీవిక కొరకు ఆటునిటు ఉరుకుచున్నాం. మీకు మాకు విత్తము ఇచ్చేవారు. మమ్ము యాచనల నుండి రక్షింపుము. దు:ఖముల నుండి రక్షింపుము. (య 5.9)

## వాక్ శక్తి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! శత్రువులను సింహినిలా వాక్ రూపంలో దనుమాడు శక్తిని ప్రసాదించండి. (య 5.10)

## దుష్టత్వాన్ని దూరం చేయమని
ఓ వేంకటేశ్వరా! మాలోని దుష్టత్వాన్ని దూరం చేయగలరు. మా నుంచి ద్వేషమును దూరము చేయండి. అదాతలను దూరము చేయండి. (య 6.1)

## తృప్తిగా జీవించాలని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నా మనసుకు తృప్తి కలిగించండి. వాక్కునకు తృప్తి కలిగించండి. చక్షుద్వయమునకు తృప్తి కలిగించండి. రెండు చెవులకు తృప్తి కలిగించండి. ఆత్మకు తృప్తి కలిగించండి. నా సంతానమునకు తృప్తి కలిగించండి. పశువులకు తృప్తి కలిగించండి. సహచరులకు తృప్తి కలిగించండి. (య 6.31)

## బ్రహ్మ వర్చస్సు కోసం
ఓ వేంకటేశ్వరా! నీవు బ్రహ్మవర్చస్సు ప్రదాతవు. నాకు బ్రహ్మవర్చస్సు, ధ్యానపుష్టి కలిగించుటకు స్వకర్మమున ప్రవర్తిల్లుము. (7.27)

ఓ వేంకటేశ్వరా! మేము బ్రహ్మవర్చస్సు = జలము = పుష్టి కల అవయములు నిర్మల మనస్సు గలవారము కావలెను. దాత త్వష్టమాకు ధనములు ప్రసాదించవలెను. మాయందున్న పాపములను = వైకల్యమును దూరము చేయవలెను. (య 8.16)

ఓ వేంకటేశ్వరా! నాకు పుష్టిని ధనమును కలిగించుము. మాయందలి బ్రహ్మవర్చస్సును, సామర్థ్యమును పెంచుము. (య 5వ ప్ర. 5.8)

ఓ వేంకటేశ్వరా! నేను పుట్టనున్న సంతానమునకు బ్రహ్మవర్చస్సు, ఆయురారోగ్యములు, ఐశ్వర్యాభివృద్ధి కలిగించుమని నీ ఆశీస్సులు కోరుచున్నాను. పుట్టి ఉన్న సంతానమునకు సహితము అట్టి ఆశీస్సులనే కోరుచున్నాను. (య 5వ ప్ర. 6.16)

## అభయం కోసం
ఓ వేంకటేశ్వరా! మాకు నలువైపుల అభయమిమ్ము. (య 7.37)

## మంచి కోరికలనే కలిగించాలని...
ఓ వేంకటేశ్వరా! నీవు మాకు మనసున నుంచి కోరికలను, సద్బుద్ధిని కలిగించుము. (య 8.15)

## గృహక్షేత్రాదుల కోసం
ఓ వేంకటేశ్వరా! గృహదాతవు. మాకు ధనమును, గృహక్షేత్రాదులను కలిగించుము. (కృయ 4వ కాం. 4వ ప్ర. 4.17)

## పాపాల పరిణామాల నుంచి రక్షణ కోసం
ఓ వేంకటేశ్వరా! మేము చేసిన పాపముల వల్ల మాకు విపరీత పరిణామములూ, హింసల నుంచి మమ్ము రక్షింపుము. (య 8.27)

## వీరులను ప్రసాదించాలని
ఓ వేంకటేశ్వరా! మాకు సమస్త వీరుల సహితమగు ధనము ప్రసాదించవలెను. (య 9.24)

## శత్రువును దూరదూరములకు పారద్రోలాలని
ఓ వేంకటేశ్వరా! నీవు శత్రుసేనను పరాభవించుట కాదు. దూరదూరములకు పారద్రోలుము. శత్రువులను దూరము చేసిన నీవు యజ్ఞమును నిర్వహించు యజమానికి బ్రహ్మవర్చస్సు ప్రసాదించుము. (య 9.37)

## ఎన్నటికీ బాధించబడకూడదని
ఓ వేంకటేశ్వరా! మేము ఎన్నటికిని బాధించబడరాదు. (య 11.75)

## మరల మరల వరాల కోసం
ఓ వేంకటేశ్వరా! మమ్ము మరల మరల బలవీర్యములచే సంపన్నులను చేయుము. మరల మరల మమ్ము అన్నము, ఆయువులచే సంపన్నులను చేయుము. రమ్ము. విచ్చేయము. మమ్ము మరల మరల పాపముల నుండి రక్షింపుము. (య 12.9)

## సంతానం బాగుండాలని...
ఓ వేంకటేశ్వరా! మా సంతానం హింసల పాలు కాకుండా కాపాడు. (య 12.32)

## ద్వేషాన్ని దూరం చేయమని
ఓ వేంకటేశ్వరా! మానుండి = ద్వేషములను, ద్వేషించువారిని దూరము చేయుము. (య 12.43)

## కుటిలత్వం దూరం చేయమని
మా నుండి ద్వేషమును తొలగించుము. కుటిలత్వము తొలగించుము. (య 38.20)

## జనన మరణ బంధం నుంచి దూరం చేయమని
ఓ వేంకటేశ్వరా! ఇనుమును మించిన జననమరణ బంధము నుండి విడిపింపుము. (య 12.63)

## లోక క్షేమం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ధర్మమును కాపాడుము. అంతరిక్షమును కాపాడుము. సృష్టిని ప్రోత్సహించుము. దినమును కాపాడుము. రాత్రిని కాపాడుము. (య 15.6)

ఓ వేంకటేశ్వరా! శాస్త్రజ్ఞానమును వర్ధిల్లచేయుము. శరీరమును వర్ధిల్లచేయుము. అధ్యయనమును వర్ధిల్లచేయుము. తేజస్సును వర్ధిల్లచేయుము. (య 15.7)

ఓ వేంకటేశ్వరా! నీవు విశాలుడవు. తేజో బలసంపన్నుడవు. దీప్తిమంతుడవు. మా శత్రువులను = రాక్షసులను = వ్యాధులను దూరము చేయుము. నీవు శరణ్యుడవు. మేము నీకు పరిచర్యలు చేయుచున్నాము. మాకు సుఖములను ప్రసాదించుము. (య 11.49)

## సాహస గుణం కోసం
ఓ వేంకటేశ్వరా! నీవు సాహసమవు. నాలో సాహసము నింపుము. (య 19.9)

## ఆయురారోగ్యాలను ఇచ్చే పనులు చేయించాలని
ఓ వేంకటేశ్వరా! ఆయుష్యము కలుగు పనులను మాచే చేయింతువు. మాకు ఆయుష్యము కలుగునట్టి బలము గల అన్నమును ఇమ్ము. దుష్ప్రవృత్తి గలవారిని మానుండి దూరము చేయుము. (య 19.38)

## దైవం విషయంలో తప్పిదాలకు క్షమాపణ కోరుతూ
ఓ వేంకటేశ్వరా! మేము మిమ్ము గురించి అపరాధములు చేసి ఉండినచో ఆ పాపముల నుండి మమ్ము విముక్తులను చేయవలెను. (య 20.14)

## పాప విముక్తి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మేము అంతరిక్షము, భూమి, ద్యులోకమున బాధించకోరినను = తల్లిదండ్రులను బాధించ కోరినను = గార్హపత్యాగ్ని మమ్ము అట్టి పాపముల నుండి విముక్తులను చేయును గాత. ఏ ఇతర పాపములు చేసినను వాటి నుండి విముక్తి కలిగించునుగాక. నన్ను సర్వపాప విముక్తుని చేయునుగాక. (కొన్ని సందర్భములందు సంకల్పము కూడ పాపము అగుచున్నది. ఇచట చేయకోరిన, చేసిన పాపముల నుండి విముక్తి కోరబడుచున్నది.) (కృ.య 8వ ప్ర. 5.11)

## నిద్రలో చేసిన పాపాలకు క్షమాపణ
ఓ వేంకటేశ్వరా! మేలుకొని ఉన్నప్పుడుగాని, నిద్రలోగాని పాపములు చేసి ఉన్నచో మమ్ము ఆ పాపముల నుండి విముక్తులను చేయవలెను. (య 20.16)

ఓ వేంకటేశ్వరా! మేము అపరాధములు చేసి ఉండవచ్చును. వానిని మన్నింపచేయుము. మహా హింసల నుండి మమ్ము పాహి. (య 4వ ప్ర. 45.6)

## శత్రువులున శిక్షించాలని
ఓ వేంకటేశ్వరా! మా శత్రువులను వేరుచేసి నష్టపరచవలెను. (య 20.52)

ఓ వేంకటేశ్వరా! మా సర్వాంగములు స్థిరములు కావలెను. మేము సదా మిమ్ము స్తుతించు చుండవలెను. మీరు ప్రసాదించిన ఆయువు మా దేహములందు నిలువవలెను. (య 25.21)

## దుర్గుణులాను పోగొట్టి... సద్గుణాలను ఇవ్వాలని
ఓ వేంకటేశ్వరా! మాలోని సమస్త దుర్గుణములను తొలగింపుము. శుభ గుణములను మాలో ప్రవేశపెట్టుము. (య 30.3)

## సన్మార్గంలో నడిపించాలని...
ఓ వేంకటేశ్వరా! మమ్ము సన్మార్గమున నడిపించుము. స్వామీ! నీవు సకల మార్గములు తెలిసినవాడవు. (య 4వ ప్ర. 43.3)

## అన్ని వేళల సుఖదముల కోసం
ఓ వేంకటేశ్వరా! మాకు పగళ్లు సుఖదములు కావలెను. రాత్రులు సుఖదములు కావలెను. (య 36.11)

## దాంపత్యంలో అన్యోన్యత కోసం
ఓ వేంకటేశ్వరా! ఈ భార్యాభర్తలను అన్యోన్యులను చేయుము. (య 33.12)

ఓ వేంకటేశ్వరా! నా పతితో కూడి బాధలు లేకుండ జీవింతును గాత. (య 37.20)

## అక్షయ రక్షణ కోసం
ఓ వేంకటేశ్వరా! అక్షయ రక్షణ కోరుచున్నాము. (య 33.17)

## పాపం... అపకీర్తి దూరం కావాలని
ఓ వేంకటేశ్వరా! పాపము = అపకీర్తి నుంచి విముక్తులను చేయండి. (య 33.42)

## కించపరిచే వారి నుంచి రక్షణకు
ఓ వేంకటేశ్వరా! కించపరచువారి నుండి రక్షించండి. (య 33.51)

## నవీన సుఖశాంతుల కోసం
ఓ వేంకటేశ్వరా! మాకు నవీన సుఖశాంతులు ప్రసాదించుము. ఎవడేని పాపియు, నిందకుడును మమ్ము మించిన సమర్థుడు కారాదు. (య 33.69)

ఓ వేంకటేశ్వరా! నామనసు జనులందు అపూర్వమును, ప్రకాశమానమగు జ్యోతియగును. (య 34.2)

## ఉభయ లోకాల్లో యోగ్యులను చేయాలని
ఓ వేంకటేశ్వరా! మమ్ము ఉభయ లోకములకు యోగ్యులమగునట్లు

ఆరోగ్యవంతులను గావించుము. (య 34.23)

## సేవకాదులు కలవారు కావాలని...
ఓ వేంకటేశ్వరా! మాకు ధనములనిమ్ము. మమ్ము ఉదారులను చేయుము. మమ్ము అశ్వ, గోసహితముగ వర్ధిల్లచేయుము. మేము సేవకాదులు కలవారము కావలెను. (య 34.36)

## సిద్ధి కోసం
ఓ వేంకటేశ్వరా! సిద్ధి కలిగించును గాత. (య 34.42)

## ద్వేషులను కట్టడి చేయాలని
ఓ వేంకటేశ్వరా! మా ఆయువును పెంచండి. పాపములను కడిగివేయండి. ద్వేషించు శత్రువులను కట్టివేయండి. (య 34.47)

## అందరూ మిత్ర దృష్టితోనే చూడాలని
ఓ వేంకటేశ్వరా! నీవు నా దేహమును పటిష్టము చేయుము. సర్వభూతములు నన్ను మిత్ర దృష్టిచే చూడవలెను. నేను సహితము సర్వ భూతములను మిత్ర దృష్టిచే చూడవలెను. ఉభయులము పరస్పరము స్నేహ దృష్టి కలిగియుందుము గాత. (య 36.18)

## నిర్భయులను చేయమని
ఓ వేంకటేశ్వరా! ఎవరి వలన మాకు భయముండునని నీవు గ్రహింతువో వారి వలన మమ్ము నిర్భయులను చేయుము. మా సంతానమును నిర్భయులను చేయుము. మా పశువులకు భయము లేకుండా చేయుము. (య 36.22)

ఓ వేంకటేశ్వరా! నీవు నాకు దర్శన శక్తిని ప్రసాదించుము. (య 37.12)

## ఇహపర లోకాల్లోని ఇండ్లు గట్టిగా వుండాలని
ఓ వేంకటేశ్వరా! ఇహ పరలోకములందున్న మా గృహములు గట్టిగా ఉండవలెను. (య 1వ ప్ర. 4.16)

## ఆయువును.. నేత్రాలను రక్షించాలని
ఓ వేంకటేశ్వరా!నీవు ఆయువును రక్షించువాడవు. నా ఆయువును రక్షించుము. నేత్రములను రక్షించువాడవు. నా నేత్రములను రక్షించుము. (య 1వ ప్ర. 13.5)

ఓ వేంకటేశ్వరా! నీవు ఆయువును ఇచ్చువాడవు. తేజస్సును ఇచ్చువాడవు. నాకు ఆయువును, తేజస్సును ప్రసాదించుము. తనువును రక్షించువాడవు. నా దేహమునందున్న లోపమును సరిచేయుము. (య 5వ ప్ర. 5.13)

## విఘ్నముల నుంచి రక్షణకు ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! నన్ను విఘ్నముల నుండి పాహి. దుష్ట ప్రవర్తననుండి పాహి. దుష్ట భోజనము నుండి పాహి. నిషిద్ధాచరణమునుండి రక్షింపుము. (య 1వ ప్ర. 13.10)

## సన్మార్గంలో ధనార్జన కోసం ప్రార్థన
ధనమునార్జించుటకు మమ్ము సన్మార్గమున నడిపించుము. నీవు సమస్త మార్గములు తెలిసినవాడవు. మమ్ము పాపమార్గమునుండి రక్షించుము. నిన్ను బహువిధములుగా నమస్కరించుచున్నాను. (య 1వ ప్ర. 14.9)

## ధారణ కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మాకు ధారణ సిద్ధించ వలెను. (య 2వ ప్ర. 2.1)

## నిద్రకుముందు ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మేము నిర్భయముగా నిద్రించేలా దీవించు స్వామి. మాకు మేల్కొను సామర్థ్యము ప్రసాదించుము. (య 2వ ప్ర. 3.3)

## వేటకు అవసరమైన బలం కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మృగమును పట్టుటకు పరచిన పాశము వంటి బలమును ఇమ్ము. (య 2వ ప్ర. 14.1)

## సమాజంలో గుర్తింపు కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మమ్ము విద్వాంసులతో కలుపుము. మాతో దేవతల కర్మలు చేయించుము. (య 4వ ప్ర. 44.2)

## సుఖముల కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మిమ్ము సేవించువారికి సుఖములు కలిగించుచున్నారు. అట్టి సుఖములనన్నింటిని మాకు కలిగించండి. మీరు కోరిన వరములు ఇచ్చువారు కదా! మాకు ధనమును సుపుత్రులను ప్రసాదించండి. (కృ.య 5వ ప్ర. 11.15)

మా శక్తిని క్షీణింప చేయకుము. (కృ.య 6వ ప్ర. 3.6)

ఓ వేంకటేశ్వరా! మమ్ము పవిత్రులను చేయుము. వర్చస్సు నిమ్ము. సామర్థ్యము కలిగించుము. పుష్టినిమ్ము. ధనము ప్రసాదించుము. (కృ.య 6వ ప్ర. 6.9)

## ఆయువు కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! ఆయువును ఇవ్వగలవాడవు. నాకు ఆయువును ఇమ్ము. వర్చస్సునిచ్చువాడవు. నాకు వర్చస్సునిమ్ము. (కృ.య 6వ ప్ర. 6.2)

## శత్రువులో కోపాన్ని పోగొట్టమని ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మమ్ము క్షీణింపచేయువాని కోపమును పోగొట్టుము. (కృ.య 6వ ప్ర. 12.15)

## రోగ రూప పాపాల నుంచి విముక్తి కోసం ప్రార్థన
ఓ వేంకటేశ్వరా! మా ఇంట చేరిన రోగరూపమగు నిర్ఋతిని అన్ని దిక్కుల నుండి అవతలికి పంపండి. తలవంచిన ఆ నిర్ఋతిని దూరమున ఉండగనే హింసించండి. అది మాకు కలిగించిన రోగరూప పాపముల నుండి మమ్ము విముక్తులను చేయండి. (కృ.య 8వ ప్ర. 22.16)

మీరు మా యందు సమస్త ఓషధులను ఏర్పరచండి. ఆ ఔషధముల చేత అనిష్టములను నశింపచేయండి. నిరృతి మాకు కలిగించిన రోగరూప పాపములను మా నుండి తొలగించండి. (కృ.య 8వ ప్ర. 22.17)

## మలిన రహిత ధనం కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నీవే మాకు మలినరహితమును, ప్రకాశమానమును అగు ధనమును కలిగించుము. పెంపొందించుము. (కృ.య 2వ కాం. 2వ ప్ర. 12.4)

## జీర్ణ శక్తి కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! జీర్ణమగు శక్తి ప్రసాదించుము.
(కృ.య 2వ కాం. 2వ ప్ర. 12.12)

## రక్షణ కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! బాధించకుము, రక్షింపుము. మమ్ము భరించుము. వదిలివేయకుము. (కృ.య 2వ కాం. 2వ ప్ర. 12.20)

## ఇహ పర లోక జ్ఞానం కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! నేను పగవారిని మించిన ఇహ, పరలోక జ్ఞానవంతుడను కావలెను. నేను అట్లు అగునట్లు అనుగ్రహించుము. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 10.10)

## పాపాల నుంచి రక్షణ

ఓ వేంకటేశ్వరా! నీవు సమస్త పాపముల నుండి మమ్ము కాపాడుము. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 14.2)

ఓ వేంకటేశ్వరా! నేనే దేవతల విషయమున చేసిన పాపములను రూపుమాపుము. మనుష్యుల విషయమున చేసిన పాపములను రూపుమాపుము. పితృదేవతల విషయమున చేసిన పాపములను రూపుమాపుము. స్వవిషయమున చేసిన పాపములను రూపుమాపుము. ఇతరుల విషయమున చేసిన పాపములను రూపుమాపుము. సర్వపాపములను రూపుమాపుము. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 5.15)

ఓ వేంకటేశ్వరా! మహాపరాధము నుండి విముక్తుని చేయుము. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 8.5)

## రక్షణ కోసం

ఓ వేంకటేశ్వరా! నీ వలన మాకు రక్షణలు కలుగవలెననియు నీ వలన భాగ్యము, యశస్సు కలుగవలెననియు, వసువిదుడవగు నిన్ను అనుసరించునట్లు చేయుమని ప్రార్థించుచున్నాము.
(అ 20వ కాండ 9వ అ. 22.1)

ఓ వేంకటేశ్వరా! మా భువనములను రక్షించండి. మా తనువులను రక్షించండి. పుత్ర, పౌత్రులను రక్షించండి. (అ 20వ కాండ 9వ అ. 45.1)

ఓ వేంకటేశ్వరా! మీరు ప్రసాదించిన సుఖములు అనుభవించుటకు గాను తూర్పు, పడమర, ఉత్తర దక్షిణ దిశలందలి శత్రువులను వధింపుము. (అ 20వ కాండ 9వ అ. 29.1)

## విజయం కోసం

ఓ వేంకటేశ్వరా! మా సేనలకు విజయమును, శత్రుసేనలకు పరాయజమును కలిగించుము. (అ 11వ కాండ 5వ అ. 5.4)

## పరమాత్మను చేరటమే చివరిగమ్యమని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! మీ పదమును చేరి తృప్తులు కావాలి. (ఋ 154.5,6)

## పాపాల నుంచి విముక్తి కోసం ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! జన్మ, పూర్వజన్మ పాపములను పరిహరించండి. పవిత్రులను చేయండి. (ఋ 10వ మం. 18.2)

## మిత్రుడిగా కోర్కెలు తీర్చాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! ఇంద్రుడు మీరు మా మిత్రులు. మీరు మా కోరికలు తీర్చవలెను. (ఋ 10వ మం. 43.11)

## వ్యాధిని తొలగించాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! శిరోరోగములను బయటికి పంపండి. (అ 9వ కాండ 4వ అ. 2.3)

ఓ వేంకటేశ్వరా! కనులనుండి, నాసారంధ్రముల నుండి, కర్ణపుటముల నుండి, ముఖము నుండి, మస్తిష్కము నుండి జిహ్వ నుండి సమస్త వ్యాధులను తొలగించండి. (అ 20వ కాండ 8వ అ. 6.17)

ఓ వేంకటేశ్వరా! ఆంత్రముల నుండి గుదములనుండి, వినిష్ఠము నుండి, ఉదరము నుండి, కుక్షల నుండి, ప్లాశము నుండి, నాభుల నుండి యక్ష్మాదోషమును తొలగించండి. (అ 20వ కాండ 8వ అ. 6.20)

ఓ వేంకటేశ్వరా! అస్థుల నుండి, మజ్జల నుండి, స్నానపు నుండి, ధమనుల నుండి పాణుల నుండి, అంగుళుల నుండి నఖముల నుండి యక్ష్మా దోషమును నివారించండి. (అ 20వ కాండ 8వ అ. 6.22)

ఓ వేంకటేశ్వరా! గ్రీవా ధమనులు, స్నాయువు, అస్థిసంధి, భుజములు, హస్తములు, స్కంధముల నుండి వ్యాధిని తొలగించండి. (ఋ 10వ మం. 163.2)

ఓ వేంకటేశ్వరా! అన్ననాడి, క్షుధనాడి, బృహద్దండము, హృదయ స్థానము, మూత్రాశయము, యకృతు, అన్యాన్యమాంస పిండముల నుండి వ్యాధిని తొలగించండి. (ఋ 10వ మం. 163.3)

ఓ వేంకటేశ్వరా! ఊరువులు, జఘనములు, జానవులు, గుల్మములు, పాదప్రాంతములు, నితం బములు, కటిప్రదేశము, మలద్వారము నుండి వ్యాధిని తొలగించండి. (ఋ 10వ మం. 163.4)

ఓ వేంకటేశ్వరా! మూత్ర విసర్జనస్థానము, లోమములు, నఖములు శరీరపు సర్వాంగముల నుండి వ్యాధిని తొలగించండి. (ఋ 10వ మం. 163.5)

ఓ వేంకటేశ్వరా! ప్రత్యేక అవయవము, ప్రత్యేక రోమము, సంధిస్థానము, సర్వాంగములందలి రోగ ఉత్పత్తి స్థానముల నుండి వ్యాధిని తొలగించండి. (ఋ 10వ మం. 163.6)

ఓ వేంకటేశ్వరా! నా దీక్షను ఆమోదించుము. తపమును ఆమోదించవలెను. (య 5.6)

## అన్ని దిక్కుల్లోనూ ఆపదల్లో రక్షించాలని ప్రార్థన

ఓ వేంకటేశ్వరా! తూర్పు దిక్కు నుండి వచ్చు ఆపదలను నివారించవలెను. నీకు పడమటి దిక్కు నుండి వచ్చు ఆపదలను నివారించవలెను. దక్షిణ దిశ నుండి వచ్చు ఆపదలను నివారించవలెను. ఉత్తరము నుండి వచ్చు ఆపదలను నివారించవలెను. (య 5.11)

## సకల క్షేమాల కోసం...

ఓ వేంకటేశ్వరా! సర్వభుక్కువు. సర్వ వ్యాపకుడవు. నీవు నన్ను అశనిపాతము నుండి రక్షింపుము. మృత్యుబంధము నుండి రక్షింపుము. దు:ఖకర దృష్టి నుండి రక్షింపుము. అనుచిత ఆహ్వానముల నుండి రక్షించుము. నా అన్నమును విష రహితము చేయుము. నన్ను సుఖప్రదమగు గృహమున ఉంచుము. (య 2.20)

ఓ వేంకటేశ్వరా! మేము బ్రహ్మవర్చస్సు, పాడి, పుత్రాదులు, శుభములు, సుమనస్సు గలవారము కావలెను. సమృద్ధి ప్రదాత ఓ వేంకటేశ్వరా! మాకు ధనములను ప్రసాదించవలెను. మా దేహపు వంకలను సరిదిద్దవలెను. (య 2.24)

ఓ వేంకటేశ్వరా! నీవు ఆయువును ఇచ్చు వాడవు. నాకు ఆయువు ప్రసాదించుము. నీవు బ్రహ్మ వర్చస్సును ఇచ్చువాడవు. నాకు బ్రహ్మ వర్చస్సును ప్రసాదించుము. (య 3.17)

ఓ వేంకటేశ్వరా! నాకు ఆయువు, బ్రహ్మవర్చస్సు, సంతానము, ధనము, అభ్యుదయములచే సాంగత్యము కలిగించుము. (య 3.19)

ఓ వేంకటేశ్వరా! నన్ను రక్షించండి. నాకు ధనాదులు అందించండి. నన్ను పరిపూర్ణుని చేయండి. నన్ను రక్షించండి. నా నమస్కారములు అందుకొనండి. నన్ను బాధించకండి. (య 5.34)

ఓ వేంకటేశ్వరా! మాకు ఆయువు = బ్రహ్మవర్చస్సు = సంతానము = ధనము = అభీష్టలబ్ధి = ధారణగల బుద్ధి = సువర్ణ అలంకారములు = గోవులు మున్నగువానితో కూడిన పుష్టి కలిగించుము. (య 12.7)

ఓ వేంకటేశ్వరా! ముమ్ము అనుగ్రహింపుము. శుభస్వరూపుడవగుము. మా ఇంటిని కాపాడుము. నీ అనుగ్రహము బాధారహితము. పాలనా సమర్థము. హితకరము. రమణీయము. ప్రియము. నీవు మమ్ము పాపాత్ములను చేయకుము. నిందించకుము. (య 4వ ప్ర. 24)

ఓ వేంకటేశ్వరా! నీవు వేదస్వరూపవు. నాకు ఆజ్యాది సమృద్ధిని ప్రసాదించుము. గృహాది వసతులు కలిగింపుము. అన్న సమృద్ధిని కలిగింపుము. (కృ.య 6వ ప్ర. 4.9)

ఓ వేంకటేశ్వరా! నిన్ను హర్షింపచేయుచున్నాను. నన్ను అనుగ్రహింపుము. అందువలన నాకు ప్రజ, సేవకులు, వీరులగు పుత్ర, పౌత్రాదులు, వర్చస్సు, బలము, ధనము, పుష్టి కలుగును గాత. సర్వపాత్రలందు సమష్టిగా ఉన్న సోమమా! నాకు ప్రాణ, అపానాది సర్వసిద్ధి కలిగించుము. బలము, వర్చస్సు మున్నగునవి ప్రసాదించుము. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 3.2)
ఓ వేంకటేశ్వరా! మాకు దారిద్ర్యము లేకుండునట్లును, ధనపుష్టి, సంతానవృద్ధి కలుగునట్లును, సంవత్సరములందు శుభములను కలిగించుము. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 8.7)

ఓ వేంకటేశ్వరా! మా జీవితమునకు సరిపోవునదియు, క్షణించనిదియు, అనుకూలమైనదియునగు ధనమును మాకు ధాత యగునట్టి వాడు ప్రసాదించును గాత. దేవుని అనుగ్రహమును అర్థించుచున్నాము. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 11.9)

ఓ వేంకటేశ్వరా! వీరపుత్రుని ప్రసాదించునుగాక. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 11.15)

ఓ వేంకటేశ్వరా! నీ మనసు మంచిది. నీవు మంచి పనులు చేయుదానవు. గొప్ప మనసున యజమానికి ధనములను ఇచ్చుచున్నావు. మనసు ఉంచుము. అనుగ్రహించుము. మాకు సహస్రసంఖ్యాక పుష్టిని కలిగించుము. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 11.16)

ఓ వేంకటేశ్వరా! ఈ గృహము అగ్నికి స్థానము. గార్హపత్యాగ్నీ! నీవు ఈ ఇంటికి రక్షకుడవు. <u>మేము గ్రామాంతరమునకు వెళ్లుచున్నాము.</u> మమ్ము మరువకుము. గుర్తించుకొనుము. మాకు సుఖ నివాసము కలిగించుము. మాకు రోగనివారకుడవు అగుము. నిన్ను ఏ కోరికలు కోరి ప్రార్థించుచున్నామో వానిని మాకు కలిగించుము. మాకును, మా పశువులకును సుఖములు కలిగించుము. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 10.1)

ఓ వేంకటేశ్వరా! వరుణదేవా! మేము మానవ మాత్రులము. అజ్ఞానము వలన <u>మీ విషయమున తప్పులు చేసి ఉండవచ్చును.</u> నీకు చేయవలసిన కర్మను చేసి ఉండకపోవచ్చును. ఆ రెండెంటి వలన కలిగిన పాపములకు గాను మమ్ము హింసించకుము. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 11.19)

పాప పరిహార ఓ వేంకటేశ్వరా!
ఋత్వికులు ధూర్తులయి ఉండవచ్చును. కర్మాంగమును వదలి ఉండవచ్చును. సద్వ్యవహారము చేయకుండవచ్చును. మేము తెలిసికొన్ని, తెలియక కొన్ని పాపములు చేసి ఉండవచ్చును. మమ్ము వాని నుండి విడిపింపుము. నీకు మేము ప్రీతిపాత్రులము అగుదుము. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 11.20)

ఓ వేంకటేశ్వరా! ఎంతో దూరమునకు వినిపించు కీర్తి ప్రతిష్ఠలను కలిగించుము. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 11.2)

ఓ వేంకటేశ్వరా! నీవు పుత్రపౌత్రాదులను కలిగించువాడవు అగుచున్నావు. సంతానమును సంప్రీతులను చేయుటకు నిన్ను స్మరించుచున్నాను. మాపై దయతలచుము. (కృ.య 3వ కాం. 5వ ప్ర. 1.10)

ఓ వేంకటేశ్వరా! నీవు ప్రాణములకు అధిపతివి. ప్రాణము కొరకు నిన్ను స్మరించుచున్నాను. ప్రాణములను సంప్రీతులను చేయుము. అందువలన ప్రజల యందు ప్రాణములను స్థాపించినట్లగును. (కృ.య 3వ కాం. 5వ ప్ర. 1.14)

ఓ వేంకటేశ్వరా! మా సంతానము వర్ధిల్లవలసి ఉన్నది. అందుకు ప్రమాదము కలిగించకుము. దేవతలకు హవిస్సులు అర్పించుము. మమ్ము పాలించుటకు అప్రమత్తుడవై ఉండుము.
(కృ.య 3వ కాం. 5వ ప్ర. 11.8)

ఓ వేంకటేశ్వరా! నీవు నివారించదగిన ఆటంకములను నివారించగలవాడవు. నిన్ను చేరుటకు సంకల్పించినాము. అందుకొరకు సర్వదా రక్షకుడగు మిమ్ము ప్రార్థించుచున్నాము. (కృ.య 3వ కాం. 5వ ప్ర. 11.9)

ఓ వేంకటేశ్వరా! శత్రువులు కలిగించిన అపకీర్తిని తొలగించుము. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 2.5)

ఓ వేంకటేశ్వరా! మేము నిన్ను ఆరాధించువారలము. మా అపరాధములు మన్నించుటకు శాంతము వహించుము. పాపములను మాన్పుము. మా ఇంట ప్రమాదము కలగకుండా దీవించుము. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.3)

ఓ వేంకటేశ్వరా! నీవు బలవంతుడవు. మా ఆయువులకు శుభంకరములు చేయుము. రక్షింపుము. మా బంధువుల మధ్యన ఉండుము. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.5)

ఓ వేంకటేశ్వరా! దురితములను అతిసహస్వ = పూర్తిగా నాశము చేయుము. వ్యాధులను అతిసహస్వ. అజ్ఞానమును అతిసహస్వ. శత్రువులను అతిసహస్వ. వేయేల సమస్త దురితములను సహస్వ. తదుపరి మాకు వీరులగు పుత్రులను, ధనమును ప్రసాదించుము. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.6)

ఓ వేంకటేశ్వరా! మా యిందలి ఆశలను, భయములను నివారింపుము. ఈ కర్మయందు వర్ధిల్లచేయుము. మమ్ము పరిపాలించుము. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.7)

ఓ వేంకటేశ్వరా! ఈ యజమాని బుద్ధిని పెంచుము. ఇతడు మొదటి నుంచి నిశిత బుద్ధి కలవాడే. అయినను నియంత్రించుము. ఇతనికి మహాసౌభాగ్యము కలిగించి వర్ధిల్లచేయుము. మీరు ఇతని యోగ్యతకు మోదింతురుగాక. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.8)

ఓ వేంకటేశ్వరా! మాకు మహా కీర్తిని కలిగించుము. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 4.16)

ఓ వేంకటేశ్వరా! నా వారిలో ప్రాముఖ్యత లభించేలా చేయుము. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 5.1)

ఓ వేంకటేశ్వరా! నీవు అన్నములకు స్వామివి. మాకు వ్యాధి రహిత అన్నమును ప్రసాదించుము. బలము కలిగించుము. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 3.1)
ఓ వేంకటేశ్వరా! సకల దిశలను శాంతములను చేయుము. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 5.3)

ఓ వేంకటేశ్వరా! మా పాపములు నశింపచేయుమనియు, పాప ఫలములగు దు:ఖములను నశింపజేయుమనియు ప్రార్థించుచున్నాము. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 6.4)

ఓ వేంకటేశ్వరా! ఎవడు భూమిని సృష్టించినాడో, ఎవడు సత్యధర్ముడో, ఎవడు దివిని సృష్టించినాడో, ఎవడు ఆనందకరములు, బృహత్తములగు జలములను సృష్టించినాడో అతడు మమ్ము బాధించకుండవలెనని. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 7.1)

ఓ వేంకటేశ్వరా! మే ఆయు: పాహి. మే ప్రాణం పాహి. మే అపానం పాహి. మే వ్యానం పాహి. మే చక్షు: పాహి. మే శ్రోత్రం పాహి. మే మన: జిన్వ = సంతోష పరచుము. మే వాచం పిన్వ = సంతృప్త పరచుము. మే ఆత్మానం పాహి. మే జ్యోతి: యచ్ఛ = నాకు జ్యోతిని ప్రసాదించుము. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 6.4)

ఓ వేంకటేశ్వరా! మా గృహములను వర్ధిల్లచేయుము. వ్యాధులను దూరము చేయుము. మాకు ధనము కలిగించుము. పుష్టివర్ధనుడవగుము. మిత్రుడవగుము. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 13.16)

ఓ వేంకటేశ్వరా! భూత భవిష్యత్తుల మధ్యనున్న నన్ను రక్షింపుము. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 12.4)
.
ఓ వేంకటేశ్వరా! నీ ఉగ్ర రూపమును మాకు దూరముగా నిలుపుము. శాంతమగు నీ రూపము ఉన్నది కదా! దానిని మా యందు చేర్చుము. ఇహ, పరములను వర్ధిల్ల చేయునట్టి నీవు మాకు సుఖములు ప్రసాదించుము. (కృ.య 4వ కాం. 5వ ప్ర. 10.6)

ఓ వేంకటేశ్వరా! మా నుంచి ఉగ్రబుద్ధిని తొలగించుము. మా పుత్ర పౌత్రులకు సుఖములు కలిగించుము. (కృ.య 4వ కాం. 5వ ప్ర. 10.8)

ఓ వేంకటేశ్వరా! విఘ్నములను పోగొట్టండి. మా కొరకు దేవలోకమునకు దారి ఏర్పరచండి. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 13.10)

ఓ వేంకటేశ్వరా! నన్ను అధికుని చేయండి. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 14.4)

ఓ వేంకటేశ్వరా! మా విరోధికి కార్యసిద్ధి కలిగించకుము. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 14.5)

ఓ వేంకటేశ్వరా! మా ఆయువు అత్యంత అధికమగునట్లు చేయుము. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 15.20)
ఓ వేంకటేశ్వరా! మాకు అనంత ధనము ప్రసాదించుము. మమ్ము లోభుల నుండి రక్షింపుము. ద్వేషించు వారి నుండి పాహి. (సా పూర్వార్చిక 1వ అ. 1.6)

ఓ వేంకటేశ్వరా! గుర్రము తన తోకతో తనను బాధించు వారిని తోలినట్లు శత్రువులను పారద్రోలుము. (సా పూర్వార్చిక 1వ అ. 2.7)

ఓ వేంకటేశ్వరా! మమ్ము పాపముల నుండి రక్షింపుము. మమ్ము హింసించు శత్రువులను నీ మంటలతో బూడిద చేయుము. (సా పూర్వార్చిక 1వ అ. 3.4)

ఓ వేంకటేశ్వరా! నిన్ను ప్రేమించుచున్న మాకు మంచి బుద్ధిని చక్కని మనసును కలిగించుము. మాకు మిత్రుడవై సర్వత్ర రక్షింపుము. (సా పూర్వార్చిక 1వ అ. 7.4)

ఓ వేంకటేశ్వరా! నీతి యుక్తమును, పలువురు ప్రశంసించు నట్టి కీర్తి రూపధనమును మాకు ప్రసాదించుము. (సా పూర్వార్చిక 1వ అ. 4.9)

ఓ వేంకటేశ్వరా! నాకు సాధన కలిగించుము. (సా పూర్వార్చిక 1వ అ. 8.4)

ఓ వేంకటేశ్వరా! నీవు మమ్ము సంతృప్తులను చేయుము. (సా పూర్వార్చిక 2వ అ. 12.8)

ఓ వేంకటేశ్వరా! శత్రువు యొక్క ఆయుధములను దూరమున ఉంచుము. (సా పూర్వార్చిక 3వ అ. 4.4)

ఓ వేంకటేశ్వరా! మాకు భయము కలిగించు వారినుండి మమ్ము నిర్భయులను చేయుము. మమ్ము రక్షించుటకు మా శత్రువులను నష్టపరచుము. మమ్ము బాధించువారిని నష్టపరచుము. (సా పూర్వార్చిక 3వ అ. 5.2)

ఓ వేంకటేశ్వరా! నీవు బలములకు ఈశ్వరుడవు. మాకు శత్రువులను అణచగల బలమును ప్రసాదించుము. (సా పూర్వార్చిక 6వ అ. 4.11)
ఓ వేంకటేశ్వరా! మా ఆయుష్యములను పెంచుము. (సా పూర్వార్చిక 6వ అ. 5.1)

ఓ వేంకటేశ్వరా! నీ చేతులు పెద్దవి. ద్యమంతము, చిత్రము, గ్రహణయోగ్యమగు ధనమును మా ముందు నిలిచి కుడిచేతితో అందించుము. (సా ఉత్తరార్చిక 2వ అ. 2వ ఖం.2.1)

ఓ వేంకటేశ్వరా! మేము నీ మిత్రులము. శత్రువులకు భయపడకుందుము గాక. మాకు అభయమునిమ్మని విజేతవు. అపరాజితుడవగు నిన్ను ప్రార్థించుచున్నాము. (సా ఉత్తరార్చిక 3వ అ. 6వ ఖం.2.2)

ఓ వేంకటేశ్వరా! మమ్ము దక్షులను చేయుము.
(సా ఉత్తరార్చిక 7వ అ. 2వ ఖం.1.3)

ఓ వేంకటేశ్వరా! మాకు సుఖములు, పుత్రమిత్రాదుల నిమ్మని నిన్ను ప్రార్థించుచున్నాము. (సా ఉత్తరార్చిక 7వ అ. 7వ ఖం.1.3)

ఓ వేంకటేశ్వరా! మాకు ప్రసిద్ధుడు, బలవంతుడు, సుందరుడు, మధురతముడు శక్తివంతుడగు పుత్రుని ప్రసాదించుము. (సా ఉత్తరార్చిక 8వ అ. 4వ ఖం.1.3)

ఓ వేంకటేశ్వరా! నీవు ఏ ఆహారం పరమోత్తమము అనుకొనుచున్నావో అట్టి దానిని మాకు ప్రసాదించుము. (సా ఉత్తరార్చిక 8వ అ. 6వ ఖం.3.2)

ఓ వేంకటేశ్వరా! ఎచట మాకు భయము కలుగుచున్నదో అచట మమ్ము నిర్భయులము చేయుము. (సా ఉత్తరార్చిక 10వ అ. 10వ ఖం.2.1)

ఓ వేంకటేశ్వరా! మాకు నీ రక్షణలు కలిగించుము. మమ్ము ద్వేషించు వారిని భంగపరచుము. మమ్ము హింసించు వారిని భ ంగపరచుము. (సా ఉత్తరార్చిక 10వ అ. 10వ ఖం.2.1)

ఓ వేంకటేశ్వరా! ఆనందదాయక సువర్ణమునిమ్ము. భూలోక ఐశ్వర్యములనిమ్ము. వానిని అనుభవించ దగిన సామర్థ్యము నిమ్ము. జమదగ్నికి ఇచ్చినటువంటి ఋషి యోగ్య ధనమునిమ్ము. (సా ఉత్తరార్చిక 12వ అ. 6వ ఖం.1.2,3)

ఓ వేంకటేశ్వరా! పుత్రులకు తండ్రి ధనము ఇచ్చేలా... మాకు ధనము నిమ్ము. (సా ఉత్తరార్చిక 13వ అ. 3వ ఖం.2.1)

ఓ వేంకటేశ్వరా! మా ఆయువులను పవిత్రము చేయుము. (సా ఉత్తరార్చిక 13వ అ. 4వ ఖం.3.3)

ఓ వేంకటేశ్వరా! వెంటనే దరిద్రమును దూరము చేయునట్టియు.(సా ఉత్తరార్చిక 14వ అ. 4వ ఖం.1.2)

ఓ వేంకటేశ్వరా! మా జీవితమునకు గాను చక్కని జ్ఞానయుక్తము, జీవితాంతము దేహపోషకము, సుఖప్రదయగు ధనమును ప్రసాదించుము. (సా ఉత్తరార్చిక 14వ అ. 4వ ఖం.1.3)

ఓ వేంకటేశ్వరా! మా సంతానమునకు బ్రహ్మతేజము ప్రసాదించుడు. (సా ఉత్తరార్చిక 19వ అ. 5వ ఖం.2.2

ఓ వేంకటేశ్వరా! మమ్ము సువీర్యమగు బృహత్ అన్నమున స్థాపించుము.(సా ఉత్తరార్చిక 20వ అ. 2వ ఖం.1.1)

ఓ వేంకటేశ్వరా! మాకు పుట్టించు శక్తి కలిగించుము. (సా ఉత్తరార్చిక 20వ అ. 7వ ఖం.2.3)

ఓ వేంకటేశ్వరా! మీరు విశ్వరూపధారులై ఉన్నారు. సర్వత్ర పరివ్యాప్తులై ఉన్నారు. మీ సమస్త బలములను నా యందు ప్రవేశపెట్టుము. (అ 1వ కాండ 1వ అ. 1.1)

ఓ వేంకటేశ్వరా! మా శరీరములను శిలలవంటి గట్టి వానిని చేయుము. మా శత్రువులను వారు తలపెట్టు అపకారములను తొలగించుము. (అ 1వ కాండ 1వ అ. 2.2)

ఓ వేంకటేశ్వరా! ఏ పాపము నాశనమగుటకు నీవు మాకు ప్రేరణ కలిగించుచున్నావో, ఆ పాప క్షయమునకు గాను నిన్ను తలచుచున్నాను. (అ 1వ కాండ 1వ అ. 5.3)

ఓ వేంకటేశ్వరా! నీవు మా గ్రహపీడలు దూరము చేయవలసిన వాడవు. కోరికలు తీర్చవలసినవాడవు. అనర్థములు నివారించ వలసినవాడవు. (అ 1వ కాండ 2వ అ. 1.6)

ఓ వేంకటేశ్వరా! ద్వేషించు శత్రువు యొక్క క్రూర మనమును అణచివేయుము. మాకు మహా సుఖసంపదలను ప్రసాదించుము. (అ 1వ కాండ 4వ అ. 5.4)

ఓ వేంకటేశ్వరా! మీరు మమ్ము మృత్యు పాశము నుండి రక్షించండి. (అ 1వ కాండ 6వ అ. 3.2)

ఓ వేంకటేశ్వరా! మా తల్లికి, తండ్రికి, గోవులకు, సమస్త లోకములకు స్వస్తియగును గాక. (అ 1వ కాండ 6వ అ. 3.4)

ఓ వేంకటేశ్వరా! మాకు విషయవాసనలందు కలిగిన దోషములను హతమార్చుము. శరీరమును శుష్కింప చేయు రోగములను దూరము చేయుము. పాప బుద్ధిని తొలగించుము. మా శత్రువులను సంహరింపుము. మా సకల దుర్గతులను దూరము చేయుము. మాకు పుత్ర, పౌత్రాది సహిత ధనమును ప్రసాదించుము. (అ 2వ కాండ 2వ అ. 1.5)

ఓ వేంకటేశ్వరా! నన్ను మృత్యువు నుంచి రక్షించండి. = స్వాహా. (అ 2వ కాండ 3వ అ. 6.1)

ఓ వేంకటేశ్వరా! నాకు శ్రవణ శక్తి కలిగించి కాపాడండి. = స్వాహా. (అ 2వ కాండ 3వ అ. 6.2)

ఓ వేంకటేశ్వరా! నాకు చూపునిచ్చి కాపాడుము. = స్వాహా. (అ 2వ కాండ 3వ అ. 6.3)

ఓ వేంకటేశ్వరా! పరిపూర్ణ జఠరాగ్నిచే రక్షించుచు నన్ను కాపాడుము. = స్వాహా. (అ 2వ కాండ 3వ అ. 6.5)

ఓ వేంకటేశ్వరా! నీవు ఓజస్సువు. నాకు ఓజస్సు ప్రసాదించుము. = స్వాహా. (అ 2వ కాండ 3వ అ. 7.1)

ఓ వేంకటేశ్వరా! మమ్ము ద్వేషించు వారిని, మేము ద్వేషించువారిని నీకు సంహరించు శక్తి ఉన్నది. దానితో సంహరించుము. (అ 2వ కాండ 4వ అ. 2.1,2)

ఓ వేంకటేశ్వరా! నీవు తేజస్సు గల వాడవు. మా శత్రువులను నిస్తేజులను చేయుము. (అ 2వ కాండ 4వ అ. 2.5)

ఓ వేంకటేశ్వరా! మా యాతనలను, మాకు హాని కలిగించు ఆయుధములను, దొంగలు మున్నగు వారిని త్రిప్పిపంపండి. (అ 2వ కాండ 4వ అ. 7.5)

ఓ వేంకటేశ్వరా! రక్తము త్రాగు రోగములను నాశనము చేయుము. వృద్ధిని నిరోధించు రోగములను నాశనము చేయుము. కడుపును తిను రోగములను, కడుపుకు హాని కలిగించు వానిని నాశము చేయుము. (అ 2వ కాండ 4వ అ. 8.3)

ఓ వేంకటేశ్వరా! ప్రాణభయము కలిగించు రోగకారక పాపములను గుట్టమీదికి తీసుకొని పొమ్ము. (అ 2వ కాండ 4వ అ. 8.4)

ఓ వేంకటేశ్వరా! ఎవడు తన యుక్తిచే ఓడించునో వాని ప్రతికూల ప్రశ్నలను పరిమార్చుము. నీవు నీ శక్తిచే నన్ను ప్రతివాది ప్రశ్నలను తిప్పికొట్టు వానిని చేయుము. (అ 2వ కాండ 5వ అ. 1.7)

ఓ వేంకటేశ్వరా! ఈ బాలుడు నిన్ను సేవించువాడు. ఇతనిని వర్ధిల్లచేయుము. ఇతడు రోగములు, మృత్యువు తాకక వార్ధక్యము వరకును, నూరేళ్లు జీవించును గాక. తల్లివలె ఇతని దగ్గర ఉండి రక్షించును గాక. మిత్ర సంబంధమైన ద్రోహ జనిత పాపముల నుండి రక్షించును గాక. (అ 2వ కాండ 5వ అ. 2.1)

ఓ వేంకటేశ్వరా! నీవు పుట్టిన, పుట్టనున్న పశువులకు, ప్రజలకు సామ్రాట్టువు. ఈ బాలుని ప్రాణములకు అపానములకు హాని కలిగించకుము. మిత్రుల గాని అమిత్రులు గాని ఇతనిని వధించకుందురు గాక. (అ 2వ కాండ 5వ అ. 2.3)

ఓ వేంకటేశ్వరా! ఈ బాలకునకు ఆయుష్యము, తేజస్సు కలిగించుము. ఇతనికి సంతానోత్పాదక శక్తి ప్రసాదించండి. తల్లివలె ఇతనికి సుఖములు కలిగించుము. వార్ధక్యము వరకు ఇతనిని

సర్వసంపన్నుని చేయండి. (అ 2వ కాండ 5వ అ. 2.5)

ఓ వేంకటేశ్వరా! ఈ బాలకునకు... నీవు పుత్ర, పౌత్రాది అధిక సంతానము నిమ్ము. నీవు ధన, సంపద సమృద్ధిని, శతశరత్తుల ఆయువును కలిగించుము. (అ 2వ కాండ 5వ అ. 3.2)

ఓ వేంకటేశ్వరా! ఇతనికి జలము ప్రసాదించండి. ఇతనికి కోరిన అన్నము, బలము ప్రసాదించినారు. (అ 2వ కాండ 5వ అ. 3.5)

ఓ వేంకటేశ్వరా! నేను ప్రేమించు దానిని నా వద్దకు చేర్చండి. ఆమెను నాకు కూర్చండి. మీ ఉభయుల భాగ్యములు నా యందు చేరును గాక. మీ మనసులు, వ్రతములు నాలో ప్రవేశించును గాక. (అ 2వ కాండ 5వ అ. 4.2)
ఓ వేంకటేశ్వరా! ఈ కన్యను భాగ్య సహితముగా వరించు వానిని మాకు చూపుము. అతడు సహృదయులగు తన బంధువులతో కూడి వచ్చును గాక. వారు మెచ్చుదురు గాక. ఆమెకు పతి సౌభాగ్యము కలిగింతురు గాక. (అ 2వ కాండ 6వ అ. 5.1)

ఓ వేంకటేశ్వరా! ఈమె కన్య. పతిని చేరును గాక. ప్రభువగు సోమ దేవత ఈమెకు సౌభాగ్యము కలిగించును గాక. పతిని చేరి మంచి భార్యయై పుత్రులను కనును గాక. అట్లు ఈమె సౌభాగ్యవతి, పరమ తేజస్వి అగును గాక. (అ 2వ కాండ 6వ అ. 5.3)

ఓ వేంకటేశ్వరా! భోగ్య పదార్థములతో కూడిన ప్రదేశము మృగములకు ప్రియము, సుఖ ఆవాసము అయినట్లు ఈమె పతి ప్రేమ కలిగి విలాస వస్తువులను వర్ధిల్ల చేయుచు భాగ్యవతి అగును గాక. (అ 2వ కాండ 6వ అ. 5.4)

ఓ వేంకటేశ్వరా! శత్రువుల హృదయములందు మమ్ము అణచి వేయవలెను. ఆరాటమున్నది. దానిని మోహపరవశను చేయుము. (అ 3వ కాండ 1వ అ. 2.2)

ఓ వేంకటేశ్వరా! మా శత్రువుల చిత్తములను మోహింప చేయుము. వారి హృదయములందు దు:ఖమును నింపుము. (అ 3వ కాండ 1వ అ. 2.5)

ఓ వేంకటేశ్వరా! ఆయుక్షీణమునకు కారణములగు పాపములను తొలగించి నూరు శరత్తులు జీవింప చేయునుగాక. (అ 3వ కాండ 3వ అ. 1.3)

ఓ వేంకటేశ్వరా! నీలో వసించు మేము పుత్ర పౌత్రులతో సంపన్నులమై శత శరత్తులు జీవింతుము గాక. (అ 3వ కాండ 3వ అ. 2.6)

ఓ వేంకటేశ్వరా! నడిచి చాల దూరము వచ్చినాము. అందువలన కలిగిన వ్రతలోపములను మన్నించుము. మేము దూర దేశమునకు వచ్చినాము. అందువలన కలుగు బాధలు భరించు శక్తి ప్రసాదించుము. (అ 3వ కాండ 3వ అ. 5.4)

ఓ వేంకటేశ్వరా! తేజస్సును నాయందు ప్రవేశపెట్టుము. (అ 3వ కాండ 5వ అ. 2.3)

ఓ వేంకటేశ్వరా! సర్వ సమర్థుడగు మీరు, మమ్ము పాపముల నుంచి వేరు చేయుదురు గాత. (అ 3వ కాండ 6వ అ. 6.2)

ఓ వేంకటేశ్వరా! అసన్మంత్రముల వలన కలుగు దు:ఖముల నుండి, దుస్స్వప్నముల దు:ఖము నుండి, జన్మాంతర పాపముల దు:ఖముల నుండి, ఇతర పాపముల దు:ఖము నుండి, దూషితమన దు:ఖము నుండి, భ్రష్టుకంటి చూపునుండి నన్ను రక్షించుము. (అ 4వ కాండ 2వ అ. 4.6)

ఓ వేంకటేశ్వరా! మా దుష్కృత్యములను దూరము చేయండి. రాక్షసులను, కృత్యలను మానుండి తొలగించండి. (అ 4వ కాండ 5వ అ. 5.4)

ఓ వేంకటేశ్వరా! కవులు = క్రాంత దర్శనులు. గోవులందు దుగ్ధములను, ఓషధులందు రసమును, అశ్వములందు వేగమును చేర్చిన సర్వ సమర్థులగు మీరు మాకు సుఖశాంతులు ప్రసాదించండి. (అ 4వ కాండ 6వ అ. 2.3)
ఓ వేంకటేశ్వరా! నీవు మా పాపములను పోగొట్టుము. మాకు ధనసమృద్ధి కలిగించుము. "ఏడిపించు పాపమును దూరము చేయుము". (అ 4వ కాండ 7వ అ. 3.1)

ఓ వేంకటేశ్వరా! కంటి యందలి సంహారశక్తీ! మనసు నందలి సంహార శక్తీ! మంత్రములందలి సంహార శక్తీ! తపస్సు నందలి సంహారీ శక్తీ! ఇవి ఆయుధములను మించిన ఆయుధములు. మమ్ము దెబ్బతీయ దలచినవారి ఈ ఆయుధ హీనులు అగుదురు గాక. (అ 5వ కాండ 2వ అ. 1.9)

ఓ వేంకటేశ్వరా! మమ్ము కంటి శక్తి, మనసు, బలము, చిత్తవృత్తి ప్రభావమున నష్టపరచు వారిని భస్మము చేయుము. = స్వాహా. (అ 5వ కాండ 2వ అ. 1.10)

ఓ వేంకటేశ్వరా! నా ఆయువును ఉత్కృష్టము చేయండి. బలమును ఉత్కృష్టము చేయండి. కృత్యను ఉత్కృష్టము చేయండి. ఇంద్రియములను ఉత్కృష్టములు చేయండి. మీరు ఆయువును పెంచువారు, రక్షించువారు. మీరు నాలో ఉండండి. రక్షించండి. నన్ను నష్టపరచకండి. (అ 5వ కాండ 2వ అ. 4.7)

ఓ వేంకటేశ్వరా! మా కొరకు నాలుగు దిశలను శత్రు శూన్యములను చేయుము. (అ 6వ కాండ 4వ అ. 5.3)

ఓ వేంకటేశ్వరా! ధనస్సు నుండి నారిని తొలగించినట్లు నా మనసునందలి కోపమును తొలగించుము. (అ 6వ కాండ 5వ అ. 1 సూక్తము, వినియోగము1)

ఓ వేంకటేశ్వరా! పిల్లనిచ్చు తలిదండ్రుల ఇల్లు పాడి పంటలచే వర్ధిల్లునుగాక. (అ 6వ కాండ 8వ అ. 3.1)

ఓ వేంకటేశ్వరా! మధుర భావమున ప్రజాబలము కలిగించండి. శత్రువుల వలన కలిగిన పాపముల నుండి మమ్ము విముక్తులను చేయండి. (అ 6వ కాండ 10వ అ. 2.2)

ఓ వేంకటేశ్వరా! ఏ మేధస్సును ఋభువులు ఎరుగుదురో, దేనిని అసురులు ఎరుగుదురో, ఋషులు ఎరుగుదురో అట్టి మేధస్సు నాయందు నలుదిశల నుండి ప్రవేశించునుగాక. (అ 6వ కాండ 11వ అ. 3.3(2)

ఓ వేంకటేశ్వరా! దేనిని ఋషులు తెలిసినారో, భూత జాతములను కల్పించినవారు ఎరంగినారో అట్టి మేధస్సుచే నన్ను మేధావిని చేయుము. (అ 6వ కాండ 11వ అ. 3.4(2)
ఓ వేంకటేశ్వరా! తెలిసి కొన్ని, తెలియక కొన్ని పాపములు చేసినాము. అనుగ్రహించి ఆ పాపముల నుండి మాకు విముక్తి కలిగించండి. (అ 6వ కాండ 12వ అ. 1.1 (2

ఓ వేంకటేశ్వరా! జాగ్రదావస్థలోను, సుషుప్తావస్థలోను పాపములు చేసినాము. అట్టి పాపముల నుండియు, భూత భవిష్యత్ పాపముల నుండియు, శృంఖలల నుంచి వలె, మమ్ము విముక్తులను చేయండి. (అ 6వ కాండ 12వ అ. 1.2 (2)

ఓ వేంకటేశ్వరా! శృంఖలలు విడినవాని వలెను, స్నానముచే మలిన రహితుని వలెను విముక్తుడను అయినాను. జల్లెడచే ఘృతము శుద్ధమైనట్లు దేవతలు నన్ను పరిశుద్ధమైనట్లు మీరు నన్ను పరిశుద్ధుని చేయుదురుగాత. (అ 6వ కాండ 12వ అ. 1.3 (2)

ఓ వేంకటేశ్వరా! తలిదండ్రుల విషయమున మేము చేసిన పాపము శాంతించునుగాక. (అ 6వ కాండ 12వ అ. 2.2)

ఈ పాపము తల్లి, తండ్రి, అన్నదమ్ముల ఆగ్రహము వలన కలిగినను, పుత్రునకు హృదయ బాధ వల్ల కలిగినను వారి ఆగ్రహము శాంతించునుగాక. (అ 6వ కాండ 12వ అ. 2.3)

ఓ వేంకటేశ్వరా! నీవు సర్వపాప విమోచకుడవు. మమ్ము ఆ పాశ బంధముల నుండి విడిపింపుము. (అ 6వ కాండ 12వ అ. 2.1.(2)

ఓ వేంకటేశ్వరా! కాళ్లు, చేతులు పాపము చేసి ఉండవచ్చును. ఇంద్రియలోలత్వమున అప్పులు చేసినాము. మూడు లోకములందు మేము రుణ విముక్తులము అయినాము. దేవయాన, పితృయానములందును, పరలోకము నందును మేము రుణ విముక్తులము అగుదుము గాక. (అ 6వ కాండ 12వ అ. 2.3.(2), (అ 6వ కాండ 12వ అ. 3.1)

ఓ వేంకటేశ్వరా! మేము పాపములు చేసినాము. నిషిద్ధ కర్మలు అచరించినాము. అట్టి పాపముల నుండి మాకు విముక్తి కలిగించండి. (అ 6వ కాండ 12వ అ. 3.2)

ఓ వేంకటేశ్వరా! వ్యవహార జ్ఞానము లేక తీర్చెదనని ప్రతిజ్ఞ చేసిన రుణమును తీర్చలేకపోయినాను. కావున ప్రాణులకు హితకారివి. వైశ్వానరుడవు, అధిపతివి అయినా వేంకటేశ్వరా నాకు పుణ్యలోక ప్రాప్తి కలిగించుము. (అ 6వ కాండ 12వ అ. 3.1.(2)

ఓ వేంకటేశ్వరా! నన్ను పునీతుడను చేయుము. అసత్యాది పాపములను నేను తొలగించుకొందును. (అ 6వ కాండ 12వ అ. 3.3.(2)

ఓ వేంకటేశ్వరా! మేము చేసిన అపచారములను మన్నించి, పరలోక భ్రష్టుడను కాకుందును గాక. మాకు సుకృత లోకములు కలిగించును గాక. (అ 6వ కాండ 12వ అ. 4వ సూక్తము, వినియోగము1, 2)

ఓ వేంకటేశ్వరా! ఎచట వ్యాధిరహితులై తనువును విడిచిన వారు సుఖములు అనుభవించుచున్నారో మేము అట్టి స్వర్గలోకమునకు చేరి మాతాపితరులను, పుత్రులను చూచేలా ఆశీస్సులు అందించండి. (అ 6వ కాండ 12వ అ. 4వ సూక్తము, వినియోగము3)

ఓ వేంకటేశ్వరా! మాకు రాత్రింబవళ్లు, నక్షత్రములు, సూర్యచంద్రులు శుభప్రదులగునట్లు చేయుము. (అ 6వ కాండ 13వ అ. 2.3)

ఓ వేంకటేశ్వరా! మాకు బుద్ధిని కలిగించుము. మేధస్సును కలిగించుము. ఆత్మ బలమును, తపమును ప్రసాదించుము. (అ 6వ కాండ 13వ అ. 5.4)

ఓ వేంకటేశ్వరా! పరిపూర్ణము చేయుము. మాకు మంగళకర ద్రవ్యమును ప్రసాదించుము. (అ 7వ కాండ 2వ అ. 2.5(2)

ఓ వేంకటేశ్వరా! సుబుద్ధితో జీవించేలా అనుగ్రహించండి. (అ 7వ కాండ 2వ అ. 2.7(2)

ఓ వేంకటేశ్వరా! విష్ణుదేవా! దివి, పృథివి, అంతరిక్షములందు గల సంపదలను కుడి, ఎడమ చేతులతో అందుకొని మాకు ప్రసాదించుము. (అ 7వ కాండ 3వ అ. 2.2)

ఓ వేంకటేశ్వరా! మా దేహమందు మేము చేసిన పాపములను తొలగించి వానిని ధ్వంసము చేయండి. (అ 7వ కాండ 4వ అ. 1.2(3)

ఓ వేంకటేశ్వరా! ఈర్ష్యా అగ్గిలా నా పనులను బూడిద చేస్తోంది. దావాగ్ని వలె నా యొక్క విశేష కార్యములను భస్మము చేస్తోంది. నీరు, అగ్నిని చల్లార్చినట్టు... నా ఈర్ష్య బుద్ధిని శాంత పరచుము. (అ 7వ కాండ 4వ అ. 2.1)

ఓ వేంకటేశ్వరా! నా పాపములను కడిగివేయుము. నిందా రూప మలమును, దురితమును, ద్రోహమును, అసత్యమును, రుణము తీసికొని దూషించిన దోషమును తొలగించుము. (అ 7వ కాండ 8వ అ. 2.3(5)

ఓ వేంకటేశ్వరా! జారుని వీర్యమును వాని నుంచి దూరము చేయండి. అది స్త్రీని చేరకుండును గాక. స్త్రీ యోని యందు ప్రవేశించి అంగమును, దాని స్తంభనను నష్టపరచండి. (అ 7వ కాండ 8వ అ. 2.3(6)

ఓ వేంకటేశ్వరా! మమ్ము మాయము చేయు శత్రువులున్నారు. మమ్ము హతమార్చదలచిన వారున్నారు. మా కీర్తిని భంగ పరచగల వారున్నారు. బంధువులందు, ఇతరులందును మమ్ము హతమార్చదలచువారున్నారు. నీవు అట్టి శత్రువులను ఇల్లు వాకిలి లేని వారిని, పిల్లా పాపలు లేనివారిని చేయుము. (అ 7వ కాండ 10వ అ. 1.1(6)

ఓ వేంకటేశ్వరా! మేము నిద్రించునపుడు, మేల్కొని ఉన్నపుడు, కూర్చున్నపుడు, తిరుగునపుడు బాధించు శత్రువులు ఉన్నారు. వారి జఠరాగ్నిని ఆర్పి వారిని భస్మము చేయుము. (అ 7వ కాండ 9వ అ. 1.2(6)

ఓ వేంకటేశ్వరా! నీవు క్రాంత ప్రజ్ఞుడవు. కావున నాలుగు దిశలందు మమ్ము రక్షింపుము. నీవు నాకు మిత్రుడవు. మిత్రుడనగు నన్ను రక్షించుము. నీవు అమరుడవు. మర్త్యుడనగటు నన్ను రక్షింపుము. (అ 8వ కాండ 2వ అ. 2.10)

ఓ వేంకటేశ్వరా! వృత్తి హీనతను నా నుంచి తొలగించుము. (అ 9వ కాండ 1వ అ. 2.4)

ఓ వేంకటేశ్వరా! మా దుర్బుద్ధులను మా నుంచి తొలగించండి. (అ 9వ కాండ 1వ అ. 2.25)

ఓ వేంకటేశ్వరా! మా పాపములు దూరము చేయండి. (అ 10వ కాండ 3వ అ. 1.24)

ఓ వేంకటేశ్వరా! మీరు మా ఎదుట ఉన్నను, వెనుక ఉన్నను నమస్కారం. కూర్చున్నా, నిల్చున్నా మీకు నమస్కారం. (అ 11వ కాండ 1వ అ. 6.5)

ఓ వేంకటేశ్వరా! మా యందు క్షాత్రమును, వర్చస్సును ప్రవేశ పెట్టుము. (అ 16వ కాండ 1వ అ. 1.13)

ఓ వేంకటేశ్వరా! నీవు మమ్ము దుస్వప్నము నుండి రక్షింపుము. (అ 16వ కాండ 2వ అ. 1.3)

ఓ వేంకటేశ్వరా! మాకు వివిధ పశువులను ప్రసాదించుము. (అ 17వ కాండ 1వ అ. 1.7)

ఓ వేంకటేశ్వరా! మమ్ము రక్షించుము. నీ మంచి మనసున నిలుపుకొనుము. (అ 17వ కాండ 1వ అ. 1.8)

ఓ వేంకటేశ్వరా! హింసకుల నుండి రాత్రింబవళ్లు మమ్ము రక్షింపుము. (అ 17వ కాండ 1వ అ. 1.9)

ఓ వేంకటేశ్వరా! అక్షయ లోకములు కలిగించుము. (అ 17వ కాండ 1వ అ. 1.10)

ఓ వేంకటేశ్వరా! పరలోకమున పితరులకు మీ అనుగ్రహం అందిచండి. (అ 18వ కాండ 4వ అ. 3.10)

ఓ వేంకటేశ్వరా! మాకు ఆయువు ప్రసాదించండి. సంతానము, సంపద, పుష్టి కలిగించండి. (అ 18వ కాండ 3వ అ. 7.2)

ఓ వేంకటేశ్వరా! మాకు భయము కలిగిన చోట అభయములను చేయుము. మఘవా! (అ 19వ కాండ 2వ అ. 6.1)

ఓ వేంకటేశ్వరా! ఋతవుల కొరకు, ఆర్తవముల కొరకు, మాధ్యముల కొరకు, సంవత్సరముల కొరకు, ధాత్రి కొరకు, విధాత్రి కొరకు, సమృద్ధి కొరకు, భూతపతి కొరకు నిన్ను యజించుచున్నాను. (అ 19వ కాండ 5వ అ. 4.4)

ఓ వేంకటేశ్వరా! నీ సమస్త శక్తులచే నాయందు ద్రాత్రుత్వమును ప్రవేశపెట్టుము. తదుపరి నీవు నాకు సాయపడుము. (అ 20వ కాండ 5వ అ. 23.2)

ఓ వేంకటేశ్వరా! సర్వవేళల మాకు శుభములు కలిగించుచు మమ్ము పాలింపుము. (అ 20వ కాండ 4వ అ. 4.11)

ఓ వేంకటేశ్వరా నీ భక్తులతో కటువుగ పలుకకుము. అనుగ్రహ భాషణ చేయుము. (అ 20వ కాండ 5వ అ. 12.2)

ఓ వేంకటేశ్వరా! శత్రువును జయించగల ధనమును మాకు ప్రసాదించుము. (అ 20వ కాండ 5వ అ. 20.6)

ఓ వేంకటేశ్వరా! మేము మీ మిత్రులము. మాకు హితము చేకూర్చమని వేడుచున్నాము. (అ 20వ కాండ 5వ అ. 25.2)

ఓ వేంకటేశ్వరా! మాకు గల సమస్త భయకారణములను తొలగించుము. మమ్ము శత్రుదమనులను చేయుము.
(అ 20వ కాండ 7వ అ. 9.2)

ఓ వేంకటేశ్వరా! నీ కర్ణములు అంతటిని ఆకర్షించగలవు. జాగుచేయక మా పిలుపు వినుము. (ఋ 10.9)

ఓ వేంకటేశ్వరా! మమ్ము సహస్ర వర్చస్సులందు సుందర భవనములందు, ధనములందు నిలుపుము. (సా ఉత్తరార్చిక 9వ అ. 3వ ఖం.1.8)

ఓ వేంకటేశ్వరా! మీరు మంచి నివాసము కలవారు. ధనము కలవారు. మాకు దీర్ఘాయువును, అధిక ధనమును, సుపుత్రులను కలిగించుము. మా బుద్ధి మాంద్యమును, పాప బుద్ధిని పూర్తిగా నశింపచేయుము. యజ్ఞకర్తకు ధనపుష్టిని సర్వత్ర కలిగించుము. అతని స్వర్గమందు పుష్టిని కలిగించుము. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 4.3)

ఓ వేంకటేశ్వరా! మిమ్ము కీర్తించుచున్నారు. దయతో వినుము. మాకు కళ్యాణకారవి అగుము. (య 27.3)

ఓ వేంకటేశ్వరా! నీవు మా మిత్రులకు = నీ స్తోతలకు రక్షకుడవగుము. (య 27.41)

ఓ వేంకటేశ్వరా! మా శరీరములందున్న సమస్త వ్యాధి స్థానములను విడువుము. మేము ఎవరినైనా దర్భాషలాడినచో ఆ పాపము నుండి మాకు విముక్తి కలిగింపుము. (అ 7వ కాండ 8వ అ. 1.8)

ఓ వేంకటేశ్వరా! నేను చూచుచున్న చూడకున్న ప్రాణులను నాకు అనుకూలురను చేయుము. (అ 17వ కాండ 1వ అ. 1.7)

ఓ వేంకటేశ్వరా! ప్రియధామమునకు సుఖములు, శుభములు కలిగించుము. (అ 17వ కాండ 1వ అ. 1.10)

ఓ వేంకటేశ్వరా! మీ దివ్య మనమును ఉదారము చేయుము. (య 34.23)

ఓ వేంకటేశ్వరా! వ్యాధులను నివారించుమని మీకు సమస్కరించుచున్నాము. (అ 1వ కాండ 3వ అ. 1.2)

# సంకల్పంతో ఆశీస్సులు...

కార్యారంభంలో సంకల్ప ప్రార్థన ఏకాగ్రత ప్రసాదిస్తుంది. వైదిక జీవనంలో ప్రతి క్షణం పరమాత్మను తలుచుకుని... సకల్పంతో జీవించటం చాలా ముఖ్యం. వేదంలోని సంకల్పాలు చదువు కుంటే... వాటిని నిత్య జీవితంలో అలవరుచుకుంటే... జీవితంలో ఎంతో మేలు జరుగుతుంది. "నా కోరిక ఫలించును గాత అనుట వలన వాస్తవముగనే కోరికలు తీరుతాయి". ఇది సత్యం.

నిత్య సంకల్పంతో ఎలా జీవించటం? దాన్ని ఎలా ఆచరణలోకి తెచ్చుకోవాలో మేము త్వరలో అందుబాటులోకి తీసుకురానున్న "గోవింద దీక్ష" పుస్తకంలో వివరిస్తాం. ఈ అధ్యాయంలో వేదకాలంలో సంకల్పాలను తెలుసుకుందాం.

ప్రజల మనస్సు నాకు అనుకూలమగును గాత (కృ.య 2వ కాం. 3వ ప్ర. 1.5)

జ్ఞానహీనులకు జ్ఞానమును, రూపహీనులకు రూపాన్ని ప్రసాదించుముగాత. (ఋ 6.3)

## పాలు తాగేపుడు సంకల్పం :

నవనీతమా! నీవు ఆవుపాలనుండి వచ్చిన దానవు. స్నిగ్ధతయు వర్చస్సు కలుగజేయుదానవు. నాకు వర్చస్సు కలిగించుము. (య 2వ ప్ర. 1.7)

మేము దాతలలో ప్రఖ్యాతులను అగుదుము గాత. (ఋ 17.4)

ధనము, విజ్ఞానము, సంపద, శక్తి, సమృద్ధి సంపద కలుగును గాత. (ఋ 1.3)

యశస్సు, సంతానం కలుగు గాత. (ఋ 1.3)
మా దోషములను దూరము అగును గాత. (ఋ 1.7)

ఆ వేంకటేశ్వరస్వామి..... నా గృహము నందు నిత్యనివాసి అగును గాత. (ఋ 1.8)

ఆ వేంకటేశ్వరస్వామి..... మాకు తండ్రివలె సమస్తము సమకూర్చును గాత. (ఋ 1.9)

ఆ వేంకటేశ్వరస్వామి..... ఆదర బుద్ధితో మా స్తుతులు స్వీకరించును గాత. (ఋ 3.2)

ఆ వేంకటేశ్వరస్వామికి మేము చేయు పూజలు ఫలప్రదం అగును గాత. (ఋ 3.10)

అజ్ఞాతులు, పాపచరిత్రులు, దుష్టబుద్ధులు, అశుభులు మమ్ము గెలువకుందురు గాత. (సా ఉత్తరార్చిక 13వ అ. 3వ ఖం.2.2)

ఆ వేంకటేశ్వరస్వామి... తండ్రి కొడుకునకువలె, బంధువు బంధువునకువలె మిత్రుడు మిత్రునకువలె నా కోరికలు తీర్చును గాత. (ఋ 26.3)

నదులు తమ తరంగములచే కాలువలను సంపన్నము చేసినట్లు, నీరు మా కోర్కెలను తీర్చును గాత. (ఋ 27.6)

మేము ఆ వేంకటేశ్వరుని పూజిస్తాము. సమర్థులము అవుతాము. (ఋ 27.13)

ఆ వేంకటేశ్వరుడు మా పిలుపులను వినును. వెంటనే వేలకొలది రక్షణలతోను, ద్రవ్యములతోను మాదరికి చేరును. (ఋ 30.8)

మా కోరికలు ఆ వేంకటేశ్వరుని ఇష్టప్రకారము తీరును. మా అభీష్టములు స్వామి అనుగ్రహమును బట్టి నెరవేరును గాత. (ఋ 30.12)

వేంకటేశ్వరుడు... అనుగ్రహించువాడు. అతనిని మేము ఆహ్వానించుచున్నాము. అందువలన మేము ప్రజా, పశు సమృద్ధులము అగుదుముగాక. శత్రుసేన మమ్ము అడ్డగించకుండునుగాత. నలు దిశల మా పగతురను పరిమార్చుము. (అ 19వ కాండ 2వ అ. 6.2)

సత్కర్మలు ఆరభించిన వారికీ... వాటిలో నిమగ్నులైన వారికీ... శ్రద్ధగలవారికీ.. ఫలితము దక్కును గాత. (అ 6వ కాండ 12వ అ. 5.3)

అన్నదానము చేసే వారికి శుభములు కలుగును గాత. (అ 6వ కాండ 12వ అ. 5.3)

పాపకర్ములను సయితం వేంకటేశ్వరుడు యోగ్యులను చేయును గాత. (ఋ 31.6)

వేలకొలది సంపదలు సంప్రాప్తములు అగును గాత. (ఋ 31.10)

ఓ వేంకటేశ్వరా! నేడు మేము జయింతుము. నేడు మేము సుఖింతుము. నేడు మేము పాపరహితుల మగుదుము గాత. (ఋ 8వ మం. 47.18)

నేను బయటికి వెళ్లుట ప్రీతికరము కావలెను. తిరిగి వచ్చుట ప్రీతికరము కావలెను. నేను వెళ్లిన చోటన ప్రియము ఎదురు పడవలెను. వేంకటేశ్వరుడు తన దివ్యశక్తిచే సమస్త

విషయములందు మమ్ము సంతుష్టులను చేయును గాత. (ఋ 10వ మం. 24.6)

ఆ వేంకటేశ్వరస్వామి... మా కర్మములందలి దోషములను రోజుకు మూడు సార్లు పరిహరించును గాత. (ఋ 34.3)

మా విషయమున ఆ వేంకటేశ్వరస్వామి... మంచిమనసు కలవాడు అగును గాత. (ఋ 36.2)

ఆ వేంకటేశ్వరస్వామి... ఎవరిని తన బాహువులుగా భావింతురో, ఎవనికి సంపదలు ఇత్తురో, ఎవనిని శత్రువుల నుండి కాపాడుదురో ఆ యజమాని అన్యభయములేక వర్ధిల్లును గాత. (ఋ 41.2)

ఆ వేంకటేశ్వరస్వామిని నిత్యం పూజించే భక్తుడు ఎవరితోను బాధింపబడడు గాత. సర్వసంపదలను, తనకు సాటివచ్చు సంతానమును పొందను గాత. (ఋ 41.6)

హవిస్సులను ఇచ్చువారు మహత్తును, బలమును, స్థిరపుంస్త్వమును పొందుదురు గాత. (ఋ 54.8)

ఆ వేంకటేశ్వరస్వామి... రక్షణ పొందిన నరుడు అందరికన్న బలవంతుడు అగును గాత. (ఋ 64.13)

ఆ వేంకటేశ్వరస్వామి... సకల బలములను ప్రసాదించును గాత. (ఋ 84.9)

దేవతలందరు మా అభ్యుదయమును ఆశించెదరు గాత. అనుగ్రహించెదరు గాత. (ఋ 89.1-2)

ఓ వేంకటేశ్వరా! మిమ్ము పూజించువాడు వినయవంతుడగును గాత. రథవంతుడు అగును గాత. శత్రుంజయుడు అగును గాత. ప్రసిద్ధుడు అగును గాత. దాత అగును గాత. శూరుడు అగును గాత. యుద్ధములందు నిర్భయుడు అగును. నరులకు బెదురనివాడు అగును గాత. (ఋ 122.10)

ఆ వేంకటేశ్వరస్వామిని సేవించి హవిస్సులు అర్పించు మర్త్యుడగు యజమానిని ఆయన పాపముల నుండి రక్షింతురు గాత. సన్మార్గవర్తనుడగు యజమానిని అతని కర్మలను అనుసరించి రక్షించును గాత. (ఋ 136.5)

మాకు అన్నము, బలము, ధనము కలుగును గాత. (ఋ 182.8)

ఉష:కాలము శుభంకర యుక్తము అగును గాత. (ఋ 3వ మం. 7.10)

## ఔషధ సేవనం సంకల్పం

ఓ వేంకటేశ్వరా! ఈ ఔషదం మా సర్వాంగములందు సర్వ సంధులందు ప్రవేశించి, వ్యాధులను ప్రచండ వాయువు మేఘమును వలె అదృశ్యము చేయును గాత. (అ 4వ కాండ 2వ అ. 4.4)

నాతో ఎవరూ ప్రతికూలురుగా మాట్లాడుకుందురు గాత. నా మనవిని మనసునందు ఉంచుకొందురు గాత. (అ 6వ కాండ 12వ అ. 3.3)

ప్రేమించిన స్త్రీ యందు చేరుదురు గాత. ఆమె నా కొరకు శోకించును గాత (అ 6వ కాండ 13వ అ. 3.1(2)

ఆమె నన్ను ప్రియునిగా స్మరించునుగాత. నేను మాత్రము ఆమెను తలచను గాత, ఆమెను కామార్తను చేయండి. ఆమె నా కొరకు విలపించును గాత. (అ 6వ కాండ 13వ అ. 3.2(2)

మా ద్విపద చతుష్పద సంపదలు రోగ రహితములు అగునుగాత. (ఋ 10వ మం. 97.20)

మా విషయమున నిత్యము ప్రసన్నుడు అగునుగాత. సర్వకార్యములు పరిపూర్ణములు అగునుగాత. (ఋ 10వ మం. 100.4)

మా కుటుంబంలో మా సంకల్పములు సమానములు అగునుగాత. మా హృదయములు సమములు అగునుగాత. మా మనసులు సమానములు అగునుగాత. మేము సంపూర్ణముగ సంఘటితులు అగుదురుగాత.

ఓ వేంకటేశ్వరా! ఘృతమున తడిసిన హవిర్యుక్తమగు ఈ సమిధ నిన్ను చేరవలెను. నీవు తేజస్వివి. నేను సమర్పించిన ఈ సమిధలు నీకు ప్రీతి పూర్వకములు కావెలను. నిన్ను సేవించవలెను. (య 3.4)

నా దేహము పవిత్రము అవును గాత. (య 3.17)

పక్వమున ఖర్జూర ఫలము వలె కన్యలను వివాహమైనంత పితృ గృహము నుండి విముక్తులను చేయుము. కాని పతి గృహము నుండి ఎన్నటికీ విముక్తులను చేయకుము. (య 3.60)

కత్తీ! నీవు మమ్ము బాధించకుము. హింసించకుము. (య 3.63)

నేను నిన్ను పవిత్ర బుద్ధితోను = ఉదార కుశల దృష్టితోను దర్శింతును గాత. (య 4.23)

మేము సత్యవాదులము. మాకు కోరిన ధనము, సౌభాగ్యము, సత్యము లభించును గాత. (య 5.7)
కోరికయే ఇచ్చును. కోరికకే ఇచ్చును. కోరికయే దాత. కోరికయే గ్రహీత. కోరికా! అట్లుదాత = గ్రహీత ఇలా ఇరు రూపాలైనది. ఇచ్చిపుచ్చుకొనుట వలన సర్వధనాదులు నీవే అవుతుంది గాత.

(య 7.48)

ఓ వేంకటేశ్వరా! మీబుద్ధి అనుగ్రహము గలది. అది మా వైపు మరలును గాత. మీ అనుగ్రహాత్మకమగు బుద్ధి పాపులకు ధనము కలిగించరాదు. (య 8.4)

పరలోకమును అందుకొనెదను గాత. (య 8.9)

ఆనందమయుడవైన పరమాత్మా! మేము సుప్రజలము. మేము సుప్రజావంతులము కావలెను. అన్నాదుల సమృద్ధికలిగి స్వప్రజను పోషించువారలము అవుదుము గాత. (య 8.53)

వేంకటేశ్వరస్వామి... జలమునుండి, ఓషధుల నుండి = సృసించినాడు. ఆ జలములు, ఓషధులు మాకు మధురములు అవుతుంది గాత. (య 9.23)

మేము మిమ్ము నిశ్చల చిత్తమున ఆరాధింతుము గాత. (య 11.26)

మేము సన్మార్గగాములము. సన్మనస్కులము. నిన్ను సందీప్తుని చేయుదుము గాత. (య 11.34)

వేంకటేశ్వరా! సకలప్రజ నిన్నే వాంఛించవలెను. సమస్త దేశము నీ పరిచర్యలను కోల్పోరాదు. (య 12.11)

నేను వాడుచున్న ఓషధీ! నీవు వాతనాశనివి. మూల వ్యాధినాశనివి. వ్రణాదుల నాశనివి. ముఖక్షత = మందాగ్నుల నాశనివి. వేయేల యక్ష్మభేదముల గల వందలాది రోగముల నాశనివి అవుదువు గాత. (య 12.97)
మాకు ఓషధులు మధురములు కావలెను. (య 13.27)

బాహ్య విషయ జ్ఞానము కలుగును గాత. మనసు కలుగును గాత. జ్ఞానేంద్రియ కౌశలము కలుగును గాత. కర్మేంద్రియ కౌశలము కలుగును గాత. (య 18.2)

బలము కలుగును గాత. ఆత్మశక్తి కలుగును గాత. పుష్టి కల శరీరము కలుగును గాత. సుఖము కలుగును గాత. సర్వము కలుగును గాత. ఆయువు కలుగును గాత. (య 18.3)

ఆధిపత్యము కలుగును గాత. తేజస్సు కలుగును గాత. బలము కలుగును గాత. జయము కలుగును గాత. మహిమ కలుగును గాత. విశాలత్వము కలుగును గాత. గృహక్షేత్రాది విస్తారము కలుగును గాత. దీర్ఘ జీవనము కలుగును గాత. అవిచ్ఛిన్న వంశము కలుగును గాత. విద్యాది గుణోత్కర్ష కలుగును గాత. (య 18.4)

శ్రద్ధ కలుగును గాత. తేజస్సు కలుగును గాత. మోదము కలుగును గాత. సంతానము కలుగును గాత. వంశ పరంపర కలుగును గాత. పుణ్యము కలుగును గాత. (య 18.5)

దీర్ఘాయుష్యము కలుగును గాత. అశత్రుత్వము కలుగును గాత. అభయము కలుగును గాత. సుఖము కలుగును గాత. నిద్ర కలుగును గాత. శుభమార్గములు కలుగును గాత. సుదినము కలుగును గాత. (య 18.6)

విజ్ఞాన సామర్థ్యము కలుగును గాత. ప్రేరణ సామర్థ్యము కలుగును గాత. (య 18.7)

ఐహిక సుఖములు కలుగును గాత. పారలౌకిక సుఖములు కలుగును గాత. ప్రియము కలుగును గాత. ప్రియ పదార్థము కలుగును గాత. విషయ సుఖము కలుగును గాత. ప్రేమ భావము కలుగును గాత. సౌభాగ్యము కలుగును గాత. ధనము కలుగును గాత. ఇహ శుభములు కలుగును గాత. పరశుభములు కలుగును గాత. గృహాదులు కలుగును గాత. యశస్సు కలుగును గాత. (య 18.8)

అన్నము లేని బాధ కలుగకుండును గాత. (య 8.10)

సుఖ గమ్య ప్రదేశము కలుగును గాత. స్వకర్మ సామర్థ్యము కలుగును గాత. మతి కలుగును గాత. సుమతి కలుగును గాత. (య 18.11)

మాకు మిత్రుడు కలుగును గాత. ధాత కలుగును గాత. (య 18.17)

ప్రసన్నమనమున ఉండెదము గాత. (య 20.52)

## ఆత్మసంకల్పం :

ఆత్మా! వేంకటేశ్వరస్వామిని స్తుతించుము. ఆయన సమస్త ఓషధులకు ఈశ్వరుడు. ఆత్మా! నీవు అట్టి వేంకటేశ్వరస్వామిని యజింపుము. ఆయన ద్యుతిమంతుడు. బలవంతుడు. ప్రాణదాత. ఆత్మా! అట్టి వేంకటేశ్వరస్వామికి పరిచర్యలు చేయుదువు గాత. (ఋ 5వ మం. 42.11)

అంతరాత్మా! వేంకటేశ్వరస్వామిని స్తుతించి పరిపూర్ణ మనోరథుడవు అగుము. (ఋ 5వ మం. 44.1)

## చెడు జరుగకుండా సంకల్పం :

మేము హింసకునకు శుభనాశకునకు, శత్రువునకు ఒప్పగించబడము గాత. కోరలుండి కాటువేయు పాములకు ఒప్పగించ బడము గాత. దంతములులేని కొమ్ములుగల జంతువులకు ఒప్పగించ బడము గాత. హింసకులు రాక్షసాదులకు ఒప్పగించ బడము గాత. (ఋ 189.5)

పాపములకు దూరముగా భయరహిత స్థానమున నివసించెదము గాత. (ఋ 3వ మం. 39.7)

మేము పరంజ్యోతి స్వరూపుడైన వేంకటేశ్వరస్వామిని దర్శింతుము గాత. అంధకారమును దాటుదుము గాత. (య 27.10)

ఓ వేంకటేశ్వరా! మిమ్ము సకల దిశలు సేవించును గాత. (య

29.2)

మీరందరు నేడు మాకు అనుకూలురు అవుదురు గాత. (య 33.51)

నా మనసు శుభసంకల్పములది అగును గాత. (య 34.1)

ఆయుష్యము, బ్రహ్మవర్చస్సు, ధనసమృద్ధి, శత్రుభేదనము, వెండి బంగారములు, తేజస్సు ఇవన్నియు జయము కలిగించుటకు గాను నాలోన కూడును గాత. (య 34.50)

## బంగారు ఆభరణాలు ధరించినపుడు సంకల్పం

నేను శతశరదాయుష్యము కొరకు స్వర్ణాభరణములు ధరించుచున్నాను. అందువలన నేను ఆయుష్మంతుడను, బుద్ధిమంతుడను అగుదును గాత. (య 34.52)

## ఓషదులు తీసుకునేపుడు సంకల్పం

ఓషధులు మాతో నిజమైన స్నేహము చేయును గాత. (య 35.12)

ఓషధులు మాకు మంచి మిత్రులు కావలెను గాత. (య 4వ ప్ర. 45.7)

ఓషధులు సారము కలవి. లతలు సారము కలవి. పాలు సారము కలవి. నేను వాటన్నింటి సారములతో చేరెదను గాత. (కృ.య 5వ ప్ర. 10.7)

మా ఆయువు రోగరహితము అవును గాత.
శత్రువులు దూరముగనే వుందురు గాత. (య 5వ ప్ర. 5.7)

ఔషధమా! నిన్ను వాడగనే వ్యాధిని దూరము చేయుము. మరల వచ్చు వ్యాధులను నష్టపరచుము. నీ జాతివారు అనేకులున్నారు. వారిలో నీవు శ్రేష్ఠమవు. నీవు రోగమును నివారించుట మాత్రము కాదు. నిర్మూలించు దానవు. (అ 2వ కాండ 1వ అ. 3.2)

నిన్ను సేవించు వారికి క్షయము కలుగకుండును గాక. వారికి యశస్సు కలిగించుము. (అ 2వ కాండ 2వ అ. 1.2)

దేహమునందున్న కంటికి కనిపించు, కనిపించని క్రిములు నిర్మూలన కావాలి. లోన వ్యాపించిన క్రిములను నాశము చేయుము. రక్త మాంసములను చెరచు 'అల్గండు' 'శల్గ' ఇతర క్రిములను ధ్వంసము చేయుము. (అ 2వ కాండ 5వ అ. 5.2)

క్రిములను మహా సాధనమున నశింపచేయుము. (అ 2వ కాండ 5వ అ. 5.3)

క్రిముల పొట్టలను, క్రిముల చేరి చెరచిన అవయవములను ఛేదించుము. (అ 2వ కాండ 6వ అ. 1.2)

క్రిముల బీజము ధ్వంసం కావాలి. సూక్ష్మాతి క్రిములు ధ్వంసం కావాలి. (అ 2వ కాండ 6వ అ. 1.5)

విద్వాంసులు మృత్యుకారకములగు ఏ వందల వ్యాధులను చెప్పుచున్నారో వాటి నుండియు అన్య మృత్యుకారక వ్యాధుల నుండియు విముక్తి కలుగును గాక. (అ 3వ కాండ 3వ అ. 1.5)

విద్వాంసులు మృత్యు కారకములగు ఏ వందల వ్యాధులు చెప్పుచున్నారో అవి నీకు దూరముగ ఉండును గాక. (అ 3వ కాండ 3వ అ. 1.7)

ఎముకలను కదిలించు, కీళ్లను సడలించు, శక్తిని క్షీణింపచేయు హృదయమునకు బాధ కలిగించునట్టి సర్వాంగములందు వ్యాపించిన శ్లేష్మ రోగము హరించునుగాక. (అ 6వ కాండ 2వ అ. 3.4)

జలములకు శాంతి కలుగును గాక. ఓషధులు సుఖప్రదములు అగును గాక. (అ 6వ కాండ 3వ అ. 2.3)

హిమవంతము నుండి బయలుదేరిన నదులు సముద్రమున కలియుచున్నవి. అట్టి జలములు నా హృదయమునకు శాంతి కలిగించు ఓషధులను ప్రసాదించునుగాక. (అ 6వ కాండ 3వ అ. 2.4)

నా కళ్లను, పాదములను, పిక్కలు, తొడలను బాధించు వ్యాధులను తొలగించును గాక. వ్యాధులను తొలగించు ఓషధుల చికిత్స విజయవంతమవును గాత. (అ 6వ కాండ 3వ అ. 2.5)

భూమి మీద ఉన్న ఓషధులన్నియు వేలకొలది ఆకులు గలవి. అవి మమ్ము మృత్యుదాయక పాపముల నుండి రక్షించును గాక. (అ 8వ కాండ 4వ అ. 1.13)ఔ

ఔషధములచే రక్షించబడు 'వైయాఘ్ర' మణి రోగములను పాపముల నుండి కాపాడును. అది వ్యాధులను, జంతువుల వ్యాధులను నావ నదిని వలె దాటించును గాక. (అ 8వ కాండ 4వ అ. 1.14)

## నీరు తాగేపుడు సంకల్పం

జలము మాకు సుఖప్రదమగును గాత. జలములు మాకు సుఖము కలుగునట్లు ప్రవహించును గాత. (య 36.12)

ఓ వేంకటేశ్వరా! ఈ భూమీ... మాకు సుఖ స్వరూపమగును గాత. కంటక రహితమగును గాత. సుఖ నివాసయోగ్యం అవును గాత. (య 36.13)

## నూరు శరత్తుల సంకల్పం

మేము నూరు శరత్తులు దర్శింతుము గాత. నూరు శరత్తులు జీవింతుము గాత. నూరు శరత్తులు వినుచుందము గాత. నూరు శరత్తులు చక్కగా మాట్లాడుదుము గాత. నూరు శరత్తులు దీనులము కాకుందుము గాత. నూరేండ్లు దాటి మరింత జీవింతుము గాత. (య 36.24)

మానవుడు కర్మ చేయుచునే నూరేండ్లు జీవించ నిచ్ఛగించవలెను. అందుననే ముక్తి ఉన్నది. మరొక మార్గములేదు. ఆ విధముగా చేయువానికి కర్మలు చుట్టుకొనవు. (య 40.2)

## సంకల్ప బలంకోసం సంకల్పం

ప్రసిద్ధమహాబలము నాలో చేరవలెను. సంకల్ప సంపద నాలో చేరవలెను. సంకల్పబలము నాలో చేరవలెను. ఆదిత్యజ్యోతి, వేదజ్యోతి, బ్రహ్మజ్యోతి సహితమగు ధర్మము నాలో చేరవలెను. (య 38.27)

## సంతానంతో కలిసి జీవించాలని సంకల్పం

నేను సంతానంతో కూడియుందునుగాక. సంతానము నాతో కూడి యుండును గాక. నేను ధన సమృద్ధితో కూడి యుందునుగాక. ధన సమృద్ధి నాతో కూడి యుండును గాత.

## బిడ్డ కోసం సంకల్పం

భర్త రేతస్సును ధరించినాను. వీరుడగు పుత్రుని పొందగలను గాత. (య 2వ ప్ర. 5.7)

నేను ధనసమృద్ధి కల దానను అవుదును గాత. (య 2వ ప్ర. 5.8)

## సంకల్పాలకు ప్రభువు వేంకటేశ్వరుడే...

మనసులందు సంకల్పము కలిగించినాడు. ద్యులోకమున సూర్యుని నిలిపినాడు. (య 2వ ప్ర. 8.4)

ఓ వేంకటేశ్వరా! మీరు నిత్యము మాకు సామర్థ్యము కలిగించెదరు గాత. (య 2వ ప్ర. 14.8)

అతిక్రమింపనలవికాని మాయలను ధ్వంసము చేసేదరు గాత. (య 2వ ప్ర. 14.17)

మంచి సంతానమును ఇచ్చెదరు గాత. (య 3వ ప్ర. 1.10)

మమ్ము ద్వేషించు శత్రువులను మానుండి వేరుచేసేదరు గాత. (య 3వ ప్ర. 2.5)

మాకు శ్రేయస్సులు కలిగించును గాత. సంతుష్టడగును గాత. (య 3వ ప్ర. 4.1)

ఓ వేంకటేశ్వరా! మీ అభయం పొందిన వారు... అధిక కాంతివంతులు అగుచున్నారు. అపాయములు లేని వారలు అగుచున్నారు. మేము మీ అభయమును పొందెదము గాత. (య 3వ ప్ర. 6.7)

నేను శత్రు రహితను అగుదును గాత. (య 3వ ప్ర. 8.9)

నిన్ను భజించువారు జ్యోతిర్మూర్తులయిన దేవతాస్వరూపులు అగుదురు గాత. (య 3వ ప్ర. 14.28)

మీ అను గ్రహబుద్ధి మాయందు నిలుపవలెను. మీరు మా పాపములను నశింపచేయువారలు. మేము చేయు పరిచర్యలను గ్రహించెదరు గాత. (య 4వ ప్ర. 22.3)

కోరిన ధనమును ప్రసాదించును గాత. మా దేహములను శుద్ధము చేయునుగాక. పాపములను దూరము చేయును గాత. (య 4వ ప్ర. 44.3)

విఘ్నములను మాన్పుము గాత. (య 4వ ప్ర. 45.4)

మాకు పరిచారకులను ప్రసాదించును గాత. శత్రువులను దునుమాడుచు అగ్రగామి అగును గాత. (య 4వ ప్ర. 46.10)

మాకు మిక్కిలి సన్నిహితుడవు అగుము. మాకు రక్షకుడవు అగుము. శుభంకరుడవగుము. మా గృహమందు నిత్యము మాకు దగ్గరగా ఉండుము. (య 5వ ప్ర. 6.8)

నీవు కర్మలకు అధిపతివి. నేను కర్మలు ఆచరించువాడను. నన్ను కర్మలు చేయుటకు సమర్థుని చేసెదవు గాత. (కృ.య 5వ ప్ర. 10.8)

నీవు ఎంతో పవిత్రడవు. ఎంతో ప్రకాశించువాడవు. మేము నీకు మిత్రులము అగుదుము. కావున మా దరి చేరుము. (య 5వ ప్ర. 6.9)

## మనో సంకల్పం

అత్యంత తేజోవంతమనసు. నీవు దానిచే యజమానిని రక్షించినావు. నీ అధీనపు వారలమై మేము ధనవంతులము, స్తుతివంతులము అగుదుము గాత. (య 3వ ప్ర. 14.18)

మాయందు బ్రహ్మవర్చస్సును, సామర్థ్యమును పెంపొందించుము. (య 3వ ప్ర. 14.24)

మా బుద్ధులకు ప్రేరణ కలుగును గాత. (య 5వ ప్ర. 6.12)

నన్ను ఆయుష్యముతో సంధానము చేసెదవు గాత. నన్ను మంచి హితము నందు స్థాపించెదవు గాత. (కృ.య 5వ ప్ర. 10.4)

ఇతడు నాకు సువీర్యమును ప్రసాదించును గాత. (కృ.య 5వ ప్ర. 10.5)

నీవు సర్వదిశలందు వ్యాపించి ఉన్నదానవు. నన్ను సర్వకార్య సమర్థుని చేయుము. నన్ను పరిపూర్ణుని చేయుము. నీవు క్షయము లేని దానవు. నన్ను అక్షయుని చేయుము.
(కృ.య 6వ ప్ర. 5.3)
నీ అనుగ్రహమున మాకు భంగము వాటిల్లలేదు. మేము చేయు తపములకు సహితము భంగము కలుగకున్నది. (కృ.య 6వ ప్ర. 6.1)

నేను సూర్యునంతటి తేజస్సు కలవాడను అగుదును గాత. (కృ.య

6వ ప్ర. 6.4)

నేను సంతానముతో కలసి ఉందును గాత. సంతానము నాతో కలసి ఉండును గాత. నేను ధనసమృద్ధితో కలసి ఉందును గాత. ధనసమృద్ధి నాతో కలసి ఉండను గాత. (ఉత్తరమునకు తిరుగవలెను.) (కృ.య 6వ ప్ర. 6.6)

నేను సహితము ప్రకాశవంతుడను అగుదును గాక = స్వాహా. (కృ.య 6వ ప్ర. 6.7)

మాకు శుభములను కలిగించును గాత. (కృ.య 6వ ప్ర. 12.16)

మాకు బాధలు లేని ఇల్లు ప్రసాదించెదవు గాత. విద్వాంసులగు యజమానులందు మేము నీకు ప్రీతిపాత్రులము అగుదుము గాత. (కృ.య 6వ ప్ర. 12.17)

ఆశీస్సులు సత్యములు అగునుగాక. ఆశీస్సులే యజ్ఞఫలము అగును గాత. (కృ.య 7వ ప్ర. 1.4)

సంతృప్తిని పొందెదను గాత. (కృ.య 7వ ప్ర. 1.17)

ధనవంతులందు అధికుడను అగుదునుగాక. (కృ.య 7వ ప్ర. 6.11)

మాకు విజ్ఞానము కలిగించును గాత. (కృ.య 7వ ప్ర. 7.1)

నేను సంతానముతో కూడి ఉన్నాను. సంతానము నాతో కూడి యుండునుగాత. నేను ధన సమృద్ధితో కూడియున్నాను. ధనసమృద్ధి నాతో కూడి యుండును గాత. (కృ.య 7వ ప్ర. 9.6)

మా మనస్సులు నరుల ప్రశంసాపాత్రములు కావలెను. పితరుల మనసులను మురిపించునవి కావలెను గాత. (కృ.య 8వ ప్ర. 5.8)

దేహపుష్టిని వర్థిల్లచేయువాడు. తొడిమ నుండి దోసపండు స్వయముగనే విడిపోవును. అట్లే నేను మృత్యు విముక్తుడను అగుదునుగాక. (కృ.య 8వ ప్ర. 6.9)

సర్వావయములందు ఒకే తీరుగ ఆయువు కలుగును గాత. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 2.6)

స్త్రీలు నాకు మనసా అనుకూలురు అగుదురు గాత. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 9.2)

వీరులగు భృత్యులు కలిగి, కను ముక్కు తీరు చక్కగా ఉన్న పుత్రులను ఇమ్ము. నీవు ప్రసాదించిన పుత్రుల వలన మేము అగ్రగణ్యులము అగుదుగాత. (కృ.య 2వ కాం. 2వ ప్ర. 12.17)

వేయి విధములుగ ఋషితుల్యులగు పుత్రులను ఇచ్చును గాత. (కృ.య 2వ కాం. 2వ ప్ర. 12.19)

ఉషస్సులు, స్వర్గమును వలె నా గృహమున ప్రకాశవంతము చేయును గాత. (కృ.య 2వ కాం. 2వ ప్ర. 12.18)

పాలు చేపుచున్న గోవులు దూడలను వీడవు కదా! అట్లే సమస్త దేవతలు మమ్ము విడువకుందురు గాత.(కృ.య 2వ కాం. 6వ ప్ర. 11.8)

ఓ వేంకటేశ్వరా! నా ఆయువు తృప్తిచెందును గాత. ప్రాణం తృప్తిచెందును గాత. అపానం తృప్తిచెందును గాత. వ్యానం తృప్తిచెందును గాత. చక్షువులు తృప్తిచెందును గాత. శ్రోత్రం తృప్తిచెందును గాత. మనస్సు తృప్తిచెందును గాత. వాక్కు తృప్తిచెందును గాత. ఆత్మ తృప్తిచెందును గాత. అంగాని తృప్తిచెందును గాత. మా ప్రజా తృప్తిచెందెదరు గాత. మా పశు పక్షాదులు తృప్తిచెందును గాత. మా ఇల్లు తృప్తిచెందును గాత. నాయొక్క పుత్రభృత్యాదులను తృప్తి చెందును గాత. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 8.1)

ధనము ప్రసాదించునుగాత. మేము అన్నవంతులము ఆయుష్మంతులము అగుదుముగాక. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 9.2)

మేము మాధ్యందిన కర్మను అనుష్ఠించుచున్నాము. మమ్ము వేంకటేశ్వరుడు... సర్వదేవతలు విడువకుందురుగాత. మేము దీర్ఘాయువులము అగుదుముగాక. దేవతలకు ఇష్టములగు స్తోత్రములు చదువుదుముగాక. దేవతలు మమ్ము తమ అనుగ్రహ వీక్షణములందు ఉంచుకొందురుగాత. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 9.3)

ఓ వేంకటేశ్వరా! మాటలలో మధురమైన వానిని నా నాలుక మీద నిలిపెదవు గాత. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 10.1)

విష్ణుదేవా! నీవు మాకు ఎంతో దగ్గరివాడవు. మా అపరాధములను మన్నించువాడవు. మాకు సుఖములను ప్రసాదించెదవు గాత. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 10.9)

ప్రతిదినము కీర్తిదాయకము, సుపుత్రదాయకమగు ధనమును పొందెదము గాత. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 11.1)

పొద్దుపొడుపు కనిపించకుండ మబ్బులు క్రమ్మును గాత. పంట భూములు పండి యశోవంతములు అగునుగాక. నీటి కొరకు తపించు భూములు సస్యశ్యామలములు అగునుగాత.
(కృ.య 3వ కాం. 1వ ప్ర. 11.17)

నేలమీద పారు నీటిచే ఓషధులను సారవంతమవును గాత. మీరు చక్కని నీటి ప్రవహింపచేసిన ప్రదేశమందు సారవంతమగు అన్నమును, మంచి బుద్ధిగల జనులను కలిగించును గాత. (కృ.య 3వ కాం. 1వ ప్ర. 11.27)
వేంకటేశ్వరా ! మీరు గోవులకు సుఖశాంతులు కలిగింతురు గాత. ప్రజలకు సుఖశాంతులు కలిగింతురు గాత. అశ్వములకు సుఖశాంతులు కలిగింతురు గాత. ఓషధులకు సుఖశాంతులు కలిగింతురు గాత. ధనపతీ! వేంకటేశ్వరా! మీ అనుగ్రహమున మాకు అవిచ్ఛిన్న సంతానము, ధన సమృద్ధి కలుగునుగాత. మేము

దాతలము అగుదుము గాత. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 3.1)

స్వ్య: స్వస్తి: = స్వ్య: అను యజ్ఞసాధనము మంగళకరము అగును గాత. విఘన: స్వస్తి:. పర్శు: స్వస్తి:. పరశు: స్వస్తి:. వేదిర్వ: స్వస్తి: = వేది మాకు మంగళకరము అగునుగాత. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 4.1)

మా కంటికి, మనసుకు సంధానము కలుగును గాత. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 8.4)

హింసను విడిచిన పతీ పత్నులకు ధనము కలుగునుగాత. యజమాని రోగములనుండియు, దుర్బుద్ధుల నుండియు విముక్తుడు అగునుగాత. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 8.10)

భార్య అవయవ పుష్టికలదియు, కోమల స్వరము కలదియు అగునుగాత. అతని పుత్రులు పరిపూర్ణ అవయవములు కలవారును, క్షీణించనివారును అగుదురుగాత. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 8.11)

ప్రజలెల్లరు వ్యాధి రహితులుగను, సుమనస్కులుగను అగుదురు గాత. సర్వదిశలందలి ప్రజలు మాకే అధీనులగుదురు గాత. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 8.17)

వేంకటేశ్వరాక్మ నీతో స్నేహము చేయువారు... సంతానవంతులు, అన్నవంతులు అగుదురు గాత. నీ రక్షణలు కలవారు అగుదురు గాత. సంసార దు:ఖములను దాటిపోవుదురు గాత. (కృ.య 3వ కాం. 2వ ప్ర. 11.1)

మేము యజ్ఞము చేయుచున్నాము. దానిని నిరాటంకముగా పూర్తి అవును గాత. అందుకని మీకు హవిస్సు నర్పించుచున్నాను. మిమ్ము సంతోషపెట్టుచున్నాను.

నాకు దీక్షా సంబంధియు, తపస్సంబంధియునగు కాంతి కలుగును గాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 1.1)

ఎన్నటికిని తేజస్సు నన్ను విడువకుండునుగాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 1.2)

నేను ఆయుష్మంతుని, ఓజోవంతుని అవుదును గాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 1.3)

తీయని ఆలోచనలనే మనసునందు ఉంచుదును గాత. తీయని ఫలము లిచ్చు పనులనే చేయుదును గాత. తీయనిదే మాట్లాడుదును గాత. తీయగనే చెప్పుదును గాత. వేంకటేశ్వరస్వామి కొరకు... దేవతల కొరకు, సవన త్రయమున, తీయని స్తుతులు చేయుదును గాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 2.3)

తండ్రి పుత్రుని రక్షించిన విధమున ఈ యజమానిని అంతటను రక్షించెదవు గాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 8.1)

సమస్త పాపనివారకమగు వేంకటేశ్వరా! మాకు ఆహారమును, బలమును, ఆవాసమును, ధనమును కలిగింతురుగాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 8.4)

ధాత, జగత్పతి యగువాడు మాకు ధనములను ప్రసాదించునుగాత. అతడు మాకు పరిపూర్ణ సంపద ప్రసాదించునుగాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 11.7)

చిత్తము నా యందు ఉండునుగాక. చిత్తి: అను నిర్వికల్ప జ్ఞానము నాకు కలుగునుగాక. ఆకూతమను సంకల్పితము నాకు కలుగునుగాత. ఆకూతి యనుసంకల్పము నాకు కలుగునుగాక. విజ్ఞానము నాకు కలుగునుగాక. అంత:కరణము నాకు కలుగునుగాక. చక్షురాది బాహ్యేంద్రియ శక్తులు నాకు కలుగునుగాక. దర్శయాగము, పూర్ణమాస యాగము, బృహద్ యాగము రథంతరసామము నాయందు నిలుచునుగాత. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 4.1)

వేంకటేశ్వరా ! నీకు సంబంధించిన కర్మను అనుష్ఠించువాడు కర్మఫలయుక్తుడు అగునుగాక. నీ రక్షణలందు ఉన్నవానికి వ్యాధులు కలుగకుండునుగాత. శత్రువుచే ఓడించబడకుండునుగాత. పాపము అతని దరికి చేరకుండునుగాత. అది దూరము నుండియే మరలిపోవునుగాత. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 11.17)

వేంకటేశ్వరా! మీకు సంబంధించిన ఏ కొద్ది కర్మనైనను నిత్యము ఆచరించెదము గాత. (కృ.య 3వ కాం. 4వ ప్ర. 11.18)

నేను నా వారియందు అధికుడను అగుదునుగాత. (కృ.య 3వ కాం. 5వ ప్ర. 5.2)

వేంకటేశ్వరా! మీరే నాలో నైపుణ్యమును పెంచెదరు గాత. (కృ.య 3వ కాం. 5వ ప్ర. 8.1)

వేంకటేశ్వరా! మాకు సౌభాగ్యము కలుగునట్లు ప్రేరణ కలిగించుము. గంధర్వులు మా మనస్సులను పావనము చేయుదురుగాక. మా వాక్కు మృదువుగా చేయునుగాక. మనసును నిలుపునుగాక. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 1.7)

వర్చస్సును, బలమును వర్ధిల్లచేయుచున్నాను. నా మంత్రశక్తిచే శత్రుబలమును క్షీణింపచేయుచున్నాను. స్వకీయులను వృద్ధి చెందించుచున్నాను. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 10.10)

నీ క్షాత్రము సుస్థిరము అగునుగాక. నిన్ను పూజించు వారికి బాధలు కలుగకుండునుగాక. వారు వర్ధిల్లుదురుగాక. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.4)
వేంకటేశ్వరా! నా తనువు మీకు ప్రియము అగునుగాక. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 4.4)

అనుగ్రహ బుద్ధికలవాడను అగుదును గాత. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 11.17)

ఓషధులారా! స్వకార్య సమర్థులు కండు. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 6.8)

వెలుపలనున్న ఓషధులు ఉదరమున ప్రవేశించును. గోశాలలో ప్రవేశించిన దొంగ వలె దేహమందంతటను వ్యాపించును. దేహమునకు చెందిన వ్యాధులను అన్నింటిని నశింపచేయును గాత. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 6.11)

వ్యాధులారా! మీరు శ్లేష్మముతో వచ్చిన వారైనను పిత్తముతో వచ్చిన వారయినను వదలిపొండు. వాత రోగ వ్యాప్తి వలన వచ్చిన వారైనను వదలిపొండి. బాధలన్నింటితో వెళ్లిపొండి.
(కృ.య 4వ కాం. 2వ ప్ర. 6.13)

ఫలసహిత ఓషధులు, ఫల రహిత ఓషధులు పుష్ప సహిత ఓషధులు, పుష్ప రహిత ఓషధులు అన్నింటికి వేంకటేశ్వరస్వామి ప్రేరణ కలిగించునుగాత. అవన్నియు మమ్ము బాధల నుండి విముక్తులను చేయునుగాత. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 6.15)

ఓషధీ! నీవు శ్రేష్ఠమవు. మాకు జీవనౌషధము అగుము.(కృ.య 4వ కాం. 2వ ప్ర. 6.16)

నేను ప్రార్థించుచున్నాను. దానిని దగ్గర నుండి విను ఓషధులును, దూరమున ఉండి తక్కువగా విను ఓషధులు అన్నియు ఈ కర్మయందు మాకు తోడ్పడవలెను. ఈ యజమానికి చికిత్సకులు కావలెను. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 6.18)

వనస్పతులు మధురములగును గాత. గోవులు మధుర రసోపేతలు అగునుగాక. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 9.9)

మమ్ము సమర్థులను చేయునుగాక. (కృ.య 4వ కాం. 2వ ప్ర. 9.10)

నా కన్నులకు విశాల దృష్టి కలుగును గాత. చెవులు మంచి మాటలు విను శక్తి గలవి అగును గాత. (కృ.య 4వ కాం. 3వ ప్ర. 4.7)

ఓ వేంకటేశ్వరా! మాకు దగ్గరివాడవు అగుము. రక్షకుడవగుము. శుభప్రదుడవగుము. నిత్యము మా ఇంటియందు వసించెదవు గాత. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 4.27)

నా శక్తి శత్రువునకు అసాధ్యమగునుగాత. నా బలమును ఎవరును మించకుందురు గాక. నా బలము వేల స్థానములు కలది అగును గాక. (కృ.య 4వ కాం. 4వ ప్ర. 12.5)
ఓ వేంకటేశ్వరా! మాకు ఇహ, పర సుఖములు కలిగించుమనియు, మా పాపములను నశింపచేయుమనియు నిన్ను నమస్కరించి సేవించుచున్నాము. దు:ఖమెరుగని సుఖములను అన్నింటిని మేము అనుభవించగలము గాత. (కృ.య 4వ కాం. 5వ ప్ర. 10.4)

విద్వాంసులను, జగములను ధరించు యజ్ఞములను అనుష్ఠించునట్టి యజమానులు అంతరిక్షమును ఆరోహించెదరు గాత. రోదసిని ఆరోహించెదరు గాత. తదుపరి స్వర్గమునకు చేరుదురు గాత. వారికి ఇతర కోరికలు వుండవు గాత. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 5.4)

బంధువులను అధీనమందు ఉంచు కొనగలవాడను అగుదును గాత. వర్చస్సు కలుగును గాత. దేవతలకు హవిస్సులు అర్పించువాడను అగుదును గాక. (కృ.య 4వ కాం. 6వ ప్ర. 3.2)

చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వీజ, కార్తీక, మార్గశీర్ష, పుష్య, మాఘ, ఫాల్గుణ మాసములు శుభప్రదములు అగును గాక. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 11)

తూర్పు, పడమర, దక్షిణ, ఉత్తర దిక్కులు నాలుగు. ఊర్ధ్వ, మధ్యమ, అధమ దిక్కులు మూడు. ఈ సప్త దిశలు మాకు అన్నప్రదములు అగును గాత. అట్టి అన్నము ఈ ధనప్రదేశమున ఉండి, విశ్వేదేవతల ప్రేరణతో మమ్ము రక్షించును గాక. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 12.1)

నేడు వేంకటేశ్వరస్వామి... సకల దేవతలు మమ్ము రక్షింతురు గాక. మాకు రక్షకులగుచు విచ్చేయుదురు గాక. సమస్త ధనములు, అన్నములు మాకు లభించును గాక. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 12.2)

ఏ లోకమున అనాది సిద్ధులు ఆది పురుషులగు మహర్షులు వసింతురో, పుణ్య పురుషులు వసింతురో అట్టి లోకమునకు మేము నీ పక్షములను ఆశ్రయించి చేరుకొందుము గాత. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 13.2)

సర్వత్ర సంపదలు సమకూర్తును గాక. నాకు కోరిన ఫలము లభించును గాక. అనాది సిద్ధులైన దేవ ఋత్విజులు మా యజ్ఞమును సేవింతురు గాక. మేము హింసా రహితులమై పుత్రయుక్తులము అగుదుము గాక. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 14.3)

నా సంకల్పములు సత్యములు అగును గాక. ఎటువంటి పాపములు చేయకుందును గాక. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 14.4)

మమ్ము పుత్రులు విడువకుందురు గాక. దేహపుష్టి మమ్ము విడువకుండును గాక. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 14.5)

మా శత్రువుల కోపము మాపుచు మా ముందు నడచెదవు గాక. మమ్ము రక్షింతువు గాక. శత్రువులు వెనుదిరిగి మాటికొక చోటికి పారిపోవుదురు. మా శత్రువుల మనసులకు ప్రేరణలేక కూలును గాత. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 14.6)

పాప విముక్తులను చేయును గాక. (కృ.య 4వ కాం. 7వ ప్ర. 15.2)

మానవ కారణముగ గాని, దేవకారణముగ గాని నాకు కలుగు

దు:ఖములు, బాధలను నివారణ అగును గాత. (కృయ 4వ కాం. 7వ ప్ర. 15.14)

పరిశుద్ధ మనస్కులై క్రతువులు నిర్వహింతురు గాత. (సా పూర్వార్చిక 1వ అ. 2.9)

ఓ వేంకటేశ్వరా! మీరు యజమాని గృహమున నిత్య నివాసము చేయుదురు గాత. (సా పూర్వార్చిక 1వ అ. 4.5)

మాకు నివాసమును ప్రసాదించునుగాత. (సా పూర్వార్చిక 1వ అ. 5.5)

కలిగిన వ్యాధులను శాంతింపజేయునుగాత. కలుగని వ్యాధులను దూరము చేయును గాక. (సా పూర్వార్చిక 1వ అ. 3.13)

నీ కళ్యాణ రూపము, దానగుణము మాకు వర్తించును గాక. (సా పూర్వార్చిక 1వ అ. 8.3)

నీ సహృదయము మా పరములు అగును గాత. (సా పూర్వార్చిక 1వ అ. 8.4)

మాకు మంగళకరుడవు అగుము. చక్కని ధనముల వాడా! మాకు మంగళమయ దానము కలిగించుము. మా యజ్ఞములు మంగళకరములు అగును గాత. మా స్తుతులు మంగళ మయములు అవును గాక. (సా పూర్వార్చిక 1వ అ. 12.5)

మాకు రోగశాంతి కలిగించినట్టియు, సుఖములు ప్రసాదించునట్టి ఓషధులను ప్రసాదించును గాత. (సా పూర్వార్చిక 2వ అ. 7.10)

నీ యశస్సు వినదగిన చోటునకు మేము చేరుదుముగాక. నీ కీర్తి గల చోటునకు చేరుదుము గాత. (సా పూర్వార్చిక 2వ అ. 10.6)

గమ్యమును ఎరింగిన వారు. వారు మమ్ము సన్మార్గమున గమ్యమునకు చేర్చెదరు గాక. (సా పూర్వార్చిక 2వ అ. 11.5)

భూమి, నీరు, గాలి మంగళకరములు అగును గాత. వర్షములు శు భప్రదములు అగును గాత. (సా పూర్వార్చిక 3వ అ. 4.4)

వేంకటేశ్వరస్వామి సృష్టించిన, సృష్టించనున్న ధనములందు = మాకు తండ్రి ధనపు భాగము వంటిది. = లభించును గాత. (సా పూర్వార్చిక 3వ అ. 4.5)

ఇంటిని నిలుపు స్తంభము గట్టిది అగును. అవయవములు పటిష్ఠములు అగును గాత. (సా పూర్వార్చిక 3వ అ. 5.3)

వేంకటేశ్వరా! మీకు మిత్రుడు అగువాడు అశ్వంతుడు, రథవంతుడు, గోమంతుడు, శోభన ధనవంతుడు, నిత్య అన్నవంతుడు, స్తోత్రవంతుడు అయి సభలందు గౌరవము పొందును గాత. నేను మీ మిత్రుడను అయ్యెదను గాత. (సా పూర్వార్చిక 3వ అ. 5.5)

హితము కూర్చుమని నీకు ప్రేరణ కలిగింతురు. స్తుతింతురు గాత. (సా పూర్వార్చిక 3వ అ. 5.7)

కీర్తనలను వేంకటేశ్వరుడు మా ముందుండి వినును గాత. (సా పూర్వార్చిక 3వ అ. 6.8)
పరమేష్టి దివి యందు ద్యోతమానుడై ఉన్నాడు. అతడు నా యందు బ్రహ్మ తేజమును పెంచి స్థిరపరచును గాత. నాకు కీర్తి కలిగించి స్థిరపరచును గాత. (సా పూర్వార్చిక 6వ అ. 3.1)

వసంతము రమణీయము. గ్రీష్మము రమణీయము. వర్షము రమణీయము. శరత్తు రమణీయము. హేమంతము రమణీయము. శిశిరము రమణీయము. అలాగే మా జీవితాలు రమణీయంగా ఉండాలి. (సా పూర్వార్చిక 6వ అ. 4.2)

బంగారపు వర్చస్సు, సత్యపు వర్చస్సు, వేదముల వర్చస్సు మాకు కలుగునుగాత. (సా పూర్వార్చిక 6వ అ. 4.10)

వేంకటేశ్వరస్వామి. మా సంతానమునకు రక్షకుడు అగునుగాత. (సా ఉత్తరార్చిక 1వ అ. 6వ ఖం.1.2)

అతడే ధనములకు స్వామి. మహానుడగు వేంకటేశ్వరుడు మాకు అన్నదాత అగును గాక. ఆయన మాకు ధనాదులు అందించును గాత. (సా ఉత్తరార్చిక 2వ అ. 1వ ఖం.1.3)

వేంకటేశ్వరుడు మా పురుషార్థములకు సిద్ధి కలిగించును గాక. మాకు ధనము కలిగించును గాత. సద్బుద్ధి కలిగించును గాక. దానయోగ్య అన్నములను కలిగించును గాత. (సా ఉత్తరార్చిక 2వ అ. 3వ ఖం.2.3)

మేము వినిపించుచున్నది. అందరను ఆనందపరచు ఈ స్తుతులు నిన్ను చేరునుగాక. (సా ఉత్తరార్చిక 3వ అ. 3వ ఖం.2.1)

వేంకటేశ్వరుడు... మా స్తుతులను ప్రత్యక్షముగ స్వీకరించును గాత. (సా ఉత్తరార్చిక 4వ అ. 1వ ఖం.1.3)

వేంకటేశ్వరుడు... కర్రరూపమును దిద్దు వడ్రంగి వలె మమ్ము సరిదిద్దువాడు అగును గాక. ఆయన మాకు జ్ఞానము, యశస్సు కలిగించును గాత. (సా ఉత్తరార్చిక 5వ అ. 7వ ఖం.1.2)

యుద్ధములందు పరిపూర్ణ రక్షణ కలిగించును గాత. (సా ఉత్తరార్చిక 6వ అ. 5వ ఖం.1.1)

ఆహారమా! నీవు ప్రసాదించిన జ్ఞానము వలన నీవు కలిగించిన రక్షణలందు మేము చిరకాలము పరమాత్మను దర్శింతుము గాత. (సా ఉత్తరార్చిక 7వ అ. 2వ ఖం.1.6)

ఇక మాకు ఎవరివలనను భయము ఉండకుండును గాత. (సా ఉత్తరార్చిక 7వ అ. 3వ ఖం.1.2)

మాకు సత్సాంగత్యము కలుగును గాక. (సా ఉత్తరార్చిక 7వ అ. 3వ ఖం.2.3)

నీవు అన్యులకు చలించనివారికి, నిశ్చలురగు వారికి, ఆలోచనాపరులకు ధనము అందించెదవు గాత. (సా ఉత్తరార్చిక 7వ అ. 3వ ఖం.3.3)

ఓ వేంకటేశ్వరా! మీ వంటి మహిమాన్వితుడు మమ్ము అనుగ్రహించునుగాత. (సా ఉత్తరార్చిక 7వ అ. 5వ ఖం.1.2)

వేంకటేశ్వరుని దానములు శుభప్రదములు గాత. వేంకటేశ్వరుని మనసు దానములకు ప్రేరణ కలిగించును గాత. వేంకటేశ్వరుని ఆరాధించు వారి కోరికలు నిష్ఫలములు కావు గాక. (సా ఉత్తరార్చిక 10వ అ. 10వ ఖం.1.2)

మాకు రక్షణలు కలుగును గాక. మమ్ము పాపముల నుండి తరింప చేయుదురు గాక. (సా ఉత్తరార్చిక 11వ అ. 1వ ఖం.2.2)

వేంకటేశ్వరా! మీ మైత్రి లభించినంత మాకు శత్రుభయము లేకుండును గాక. (సా ఉత్తరార్చిక 16వ అ. 4వ ఖం.1.1)

నిష్ఠగల వాని స్తుతులు నిన్నే చేరునుగాత. (సా ఉత్తరార్చిక 20వ అ. 1వ ఖం.2.2)

మాకు ధనములు మరిన్ని ఇచ్చును గాత. భూములు ఇచ్చును గాత. (సా ఉత్తరార్చిక 18వ అ. 2వ ఖం.3.2)

మేము చెవులతో శుభములనే విందుము గాక. కనులతో శు భములనే కాంచుదుము గాక. స్థిరమగు అవయవములు దేహములు కలిగి నిన్ను స్తుతించుచు దేవతలు నిర్ణయించిన ఆయువును పొందుదుము గాక. (సా ఉత్తరార్చిక 21వ అ. 1వ ఖం.9.2)

వేంకటేశ్వరుడు బహుస్తుతులవాడు. అతడు మాకు అక్షయ శు భములు కలిగించును గాక. (సా ఉత్తరార్చిక 21వ అ. 1వ ఖం.9.3)

నాకు ఆనందము కలిగించుము. నేను విన్నది నాలోన నిలుచును గాక. (అ 1వ కాండ 1వ అ. 1.2)

ధనస్సు రెండు కొనలను అల్లె త్రాడు కలిపినట్లు నాకు ఇహ పరములను కలిగించుము. అట్లు నాకు కలిగినవి నా యందే నిలిచునుగాక.(అ 1వ కాండ 1వ అ. 1.3)
వేంకటేశ్వరా! నీ అనుగ్రహమున మేము చదువుదుము గాక. చదివినవి మరువకుండుము గాక. (అ 1వ కాండ 1వ అ. 1.4)

## ఆహార సంకల్పం

జలమా! వ్యాధి నివారకములకు ఔషధములను నా దేహమందు ప్రవేశపెట్టుము. నన్ను చిరకాలము సూర్యుని దర్శించు వానిని చేయుము. (అ 1వ కాండ 1వ అ. 6.3)

మరుభూమిలోని జలము మాకు సుఖప్రదమగును గాక. జలప్రదేశమందలి జలము సుఖప్రదమగును గాక. కూప జలము సుఖప్రదమగును గాక. నదులు, చెరువుల నుంచి కుండలో ఇంట ఉంచిన జలము సుఖప్రదమగును గాక. వర్ష జలము సహితము మాకు సుఖము కలిగించునుగాక. (అ 1వ కాండ 1వ అ. 6.4)

## ప్రసవ సమయంలో సంకల్పం

ఈ స్త్రీకి సుఖప్రసవము అగును గాక. ప్రసవ సంబంధ ఆటంకములు తొలగిపోవుటను గాక. (అ 1వ కాండ 2వ అ. 5.1)

దివి యందలి నాలుగు దిశలు, భూమి యందలి నాలుగు దిశలు, దేవతలు ఈ గర్భముతో కూడి ఉన్నారు. ఇప్పుడు ఆ దేవతలే గర్భము నుండి బయట పడుటకు తెర తొలగింతురు గాక. (అ 1వ కాండ 2వ అ. 5.2)

పరమాత్మ ! నేను చేయునట్టి ఈ సుఖప్రసవ కార్యమునకు ప్రసన్నవగుము. గర్భిణి యొక్క సంధి బంధములను విడువుము. మావిని వేరు చేయుము. మేము సహితము సుఖప్రసవము కొరకు గమన మార్గమును వెల్లడి చేయుచున్నాము. గర్భముఖమును దిగువకు ప్రేరేపించుము. (అ 1వ కాండ 2వ అ. 5.3)

ప్రసవినీ! 'మావి' మాంసము కాదు. దానికి ధాతువులు, స్నాయువులతో సంబంధం లేదు. అది నీటి మీది నాచు వంటిది. అట్టి మావి కుక్కలు తినుటకు క్రింద పడిపోవును గాక.(అందువలన నీ బలము తగ్గదు అని) (అ 1వ కాండ 2వ అ. 5.4)

గర్భిణీ! నేను నీ యోనిని శిశు నిర్గమన యోగ్యము చేయుచున్నాను. నిర్గమన ప్రతిబంధకములగు నాడులకు వ్యాప్తి కలిగించుచున్నాను. తల్లిని బిడ్డను వేరు వేరు చేయుచున్నాను. బిడ్డ నుండి మావిని తొలగించుచున్నాను. మావి క్రింద పడును గాక. (అ 1వ కాండ 2వ అ. 5.5)

గర్భమున ఉన్న శిశువా! నీవు గాలివలె, మనసువలె, ఆకాశమున ఎగురు పక్షులవలె నిరాటంకముగ పది నెలలు తల్లి కడుపున ఉండి మావి సహితముగ గర్భము నుండి వెడలుము. (అ 1వ కాండ 2వ అ. 5.6)

## ఆరోగ్య సంకల్పం :

అతడు వాత, పిత్త కఫముల వలన కలిగిన రోగములు నివారించి దేహమునకు సుఖము కలిగించును గాక. (అ 1వ కాండ 3వ అ. 1.1)

నా శరీరపు పై భాగమునకు సుఖము కలుగును గాక. క్రింది భాగమునకు సుఖము కలుగును గాక. నా యొక్క నాలుగు అవయవములకు = 2 కాళ్లు + చేతులు = సుఖము కలుగును గాక. నా తనువునకు సుఖము కలుగును గాక. (అ 1వ కాండ 3వ అ. 1.4)

అపకీర్తి నన్ను చేరకుండును గాక. నేను ద్వేషించు శత్రుసేన నన్ను తాకకుండును గాక. ఓటమి కలిగించు నట్టియు ఫలితములకు

ఆటంకము కలిగించు పాపములు నన్ను ముట్టకుండును గాక. (అ 1వ కాండ 4వ అ. 4.1)
నా రాక మధుమయము నా పోక మధుమయము అగును గాక. నా మాట మధురము, నా చేత మధురమగును గాక. అన్యులకు నేను మధుమయుడను అగుదును గాక. (అ 1వ కాండ 6వ అ. 6.3)

## దాంపత్య సంకల్పం :

ధర్మపత్నీ! చెరకు గడ అంతటను మాధుర్యము నిండి ఉండును కదా! అట్లే నాలో మొత్తము మధుర రసము నింపుకొని నిన్ను పరిగ్రహించుచున్నాను. మనము ఉభయులము పరస్పరము ద్వేషరహితులమై ఉందుము గాక. భార్యగా నీవు నన్ను కోరునట్లును, నన్ను విడువకుండునట్లును ఉండుటకు చేరినాను. (అ 1వ కాండ 6వ అ. 6.5)

దుర్గతి నుండి విముక్తుడను అగుదును గాత. ద్రోహముల నుండి, పాశముల నుండి, గ్రహ బాధల నుండి విముక్తుడను అగుచున్నాను గాక. (అ 2వ కాండ 2వ అ. 5.6)

మము బాధల పాశములతో బంధించిన వారు, మా మనసులను హింసించిన వారు మృత్యువుకు గురి అగుదురు గాక. (అ 2వ కాండ 3వ అ. 2.2)

మా ఇంట పశువులు చేరును గాక. అశ్వములు చేరునుగాక. సేవకులు ఎక్కువ మంది చేరుదురు గాక. యవలు మున్నగు ధాన్యములు వృద్ధి చేరును గాక. (అ 2వ కాండ 4వ అ. 9.3)

వేంకటేశ్వరా! నేను నిన్ను సేవించువాడను. ప్రతివాదియగు శత్రువు ఏనాటికి నన్ను జయించకుండును గాక. నీవు సహజముగనే శత్రువును ఓడించుదానవు కదా! "ప్రతివాది గొంతును పూడ్చుము. అతనికి మాట పెకలకుండును గాక"(అ 2వ కాండ 5వ అ. 1.1)

వేంకటేశ్వరా! నీ ప్రభావమున నేను శత్రువులను నిరుత్తరులను చేయుదును. (అ 2వ కాండ 5వ అ. 1.5)

## ప్రేయసి కోసం సంకల్పం :

ఆరోగ్యవంతుడగు ప్రేమికుడు వెలిబుచ్చదలచునో అట్టి నా సందేశము దేహములోనికి బాణము వలె నా ప్రియురాలి మనసున దూరును గాక. (అ 2వ కాండ 5వ అ. 4.3)

మనసేదో మాట అదే. మాట ఏదో మనసు అదే. అట్టి అనాఘ్రాతలు, అందకత్తెలగు కన్యల నిర్మల మనసులను, నా వైపు మరలిందెవు గాత. (అ 2వ కాండ 5వ అ. 4.4)

నాకు ప్రతికూలురగు ప్రజ అనుకూలురై నాకు సహకరింతురు గాక. నాకు ప్రతికూలురైన మిత్రులు అనుకూలురై స్నేహమున వర్తింతురు గాక. నాకు ప్రజలను రక్షించు శక్తి కలిగింతురు గాక. (అ 3వ కాండ 1వ అ. 3.5)

పరస్పర విరుద్ధ భావముల వారిని విరుద్ధ రహితులు, ప్రసన్నులు కావాలి. నా మాటలు, చేతలు, సంకల్పములను విరోధ భావ రహితులను, అనుకూలురు కావాలి. ఇది వరకు నేను చేసిన పరస్పర విరుద్ధ కర్మములు అనుకూలం కావాలి. (అ 3వ కాండ 2వ అ. 3.5)

మీ ప్రతికూల మనషులను నా మనసుచే అనుకూలము చేయుచున్నాను. మీరు సహితము నా చిత్తముతో అనుకూలురై వెంట సాగండి. నా పనులందు మీ మనసులు లగ్నము చేయండి. నేను నడుచు మార్గమున మీరు నా వెంట రండి. (అ 3వ కాండ 2వ అ. 3.6)

శత్రువు మనసులందు వివిధ విరుద్ధ సంకల్పములు కలుగును గాక. వారికి చిత్తభ్రమ కలుగును గాక. శత్రువుల మనసులందు యుద్ధమునకు ఉద్యమించు ఆలోచనలు ధ్వంసమగును గాక. (అ 3వ కాండ 1వ అ. 2.4)

గృహమా! నీ యందు గుణవంతులు, రోగ రహితులు, అరిష్ట రహితులగు పుత్రులతో కూడి నివసింతురు గాక. (అ 3వ కాండ 3వ అ. 2.1)

మాకు పుత్రసహిత ధనము కలుగును గాక. (అ 3వ కాండ 3వ అ. 2.5)

ఈ ఇంటికి పసి పిల్లలు, ప్రాయపు బిడ్డలు వచ్చెదరు గాక. గోవుల సహితముగా దూడలు వచ్చును గాక. పొంగి పొరలు తేనెకుండలు, పాల బిందెలు, పెరుగు కడవలు చేరును గాక. (అ 3వ కాండ 3వ అ. 2.7)

మేము చేయు శ్రౌత, స్మార్త కర్మలు దీనిని చోరులు, అగ్ని నుండి రక్షించును గాక. (అ 3వ కాండ 3వ అ. 2.8)

నేను చేయు వ్యాపారము వలన లాభము కొద్దిగా కాదు. మరింత వచ్చును గాక. (అ 3వ కాండ 3వ అ. 5.5)

ధనము పెట్టి ధనము కోరు నేను ఏ ధనముతో వ్యాపారము చేయుచున్నానో దానియందు వేంకటేశ్వరస్వామి నాకు శ్రద్ధ కలిగింతురు గాక. (అ 3వ కాండ 3వ అ. 5.6)

ఈ కర్మానుష్ఠామున మేము సౌభాగ్యవంతులము అగుదుము గాక. ఉదయ, మధ్యాహ్న, సాయంకాలములందు మేము సౌభాగ్యవంతులము అగుదుము గాక. వేంకటేశ్వరుడు.. మా విషయమున మంచి మనసు గలవారలు అగుదురు గాక. (అ 3వ కాండ 4వ అ. 1.4)

వేంకటేశ్వరుడు.. మాకు ధనము ప్రసాదించును గాక. మాకు ధనము అందింతురు గాక. (అ 3వ కాండ 4వ అ. 5.3)

మనసునందు కోరిన, హృదయమున సంకల్పించిన కోరికలు ఫలించును గాక. (అ 3వ కాండ 4వ అ. 5.9)

## తేజస్సు కోసం సంకల్పం

వేంకటేశ్వరుని తేజస్సు నాయందు ప్రవేశించును గాక. నా దేహమునకు పుష్టి కలిగించును గాక. నేను తేజస్సు కోరువాడను. నాయందు గజము యొక్క తేజస్సు ప్రవేశించును గాక. (అ 3వ కాండ 5వ అ. 2.1)

విశ్వమును భరించునట్టి వేంకటేశ్వరుడు నాకు తేజస్సు కలిగింతురు గాక. (అ 3వ కాండ 5వ అ. 2.2)

నాలుగు దిశలు ఎంత వరకు వ్యాపించి ఉన్నవో, ఈ నేత్రము ఎంతవరకు చూడగలుగునో అంతవరకు వ్యాపించి ఉన్న వేంకటేశ్వరుని తేజము హస్తి వర్చస్సు నాయందు ప్రవేశించును గాక. (అ 3వ కాండ 5వ అ. 2.5)

అట్టి భాగ్య రూపమగు తేజస్సుచే నేను అభిషిక్తుడను అగుచున్నాను. (అ 3వ కాండ 5వ అ. 2.6)

## ధాన్యం కోసం సంకల్పం

నదీ జన్మ స్థానమున నీరు శత, సహస్రధారలుగా పడినను తరగదు. అట్లే ఈ గృహమున గల ధాన్యము వందల, వేల ధారలుగా పోయినను అక్షయ మగును గాక. (అ 3వ కాండ 5వ అ. 4.4)

పుత్రుడు తండ్రికి అనుకూలముగ ప్రవర్తించునుగాక. తల్లి తన బిడ్డలతో ఏకమనస్య అగునుగాక. భార్య భర్తతో మధుర, సుఖమయ వాక్కులు పలుకునుగాక. (అ 3వ కాండ 6వ అ. 5.2)

సోదరుడు సోదరుని ద్వేషించకుండునుగాక. అక్కచెల్లెండ్రు అన్నదమ్ములను ద్వేషించకుందురుగాక. అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు సమాన మనస్కులై, మంచి కార్యములు చేయుచు మధుర భాషణులు అగుదురుగాక. (అ 3వ కాండ 6వ అ. 5.3)

మీరు చిన్నాపెద్దను గుర్తించి మాట్లాడండి. సమాన మనస్కులై, సత్కార్యములు చేయుచు విడిపోకుండ ఉండండి. మీరందరు మధుర భాషణములు చేయుచు రండి. మానవులారా! నేను సహితము మిమ్ము ఉమ్మడిగా కార్యములు నిర్వహించుటకు నియమించుచున్నాను. (అ 3వ కాండ 6వ అ. 5.5)

సామానస్యాభిలాషులారా! మీకు ఒకే జలశాల అగునుగాక. ఒకేచోట మీరు భుజింతురుగాక. ఆకుల చక్రమును ఆశ్రయించి ఉన్నట్లు మీరు ఒకే ఫలమును ఆశించుచు అగ్నిని యజించండి. (అ 3వ కాండ 6వ అ. 5.6)

మీ మనసులు రాత్రింబవళ్లు కళ్యాణ కరములు అగునుగాక. (అ 3వ కాండ 6వ అ. 5.7)

నా మనస్సంకల్పములు సత్యములు అగును గాక. నన్ను ఎటువంటి పాపము అంటకుండును గాక. ''సమస్త దేవతలు నన్ను పరిరక్షింతురు గాక''. (అ 5వ కాండ 1వ అ. 3.4)

మా వ్యతిరేకులగు శత్రువులు కొన్ని అనర్థకర్మలు ఆచరించినపుడు అవి పుత్ర, పౌత్రులను, శూర వీరులను నష్టపరచకుండు గాక. (అ 5వ కాండ 2వ అ. 1.6)

నాకు ఆయువు, తేజస్సు కలిగించుటకు ఋతువుల, మాసముల, సంవత్సరముల తేజస్సును పొందెదను గాత. (అ 5వ కాండ 6వ అ. 2.13)

మమ్ము ధనములందు నిలుపును గాక. మేము ఆయుష్మంతులమై, సహ భోజనులము అగుదుముగాక. (అ 6వ కాండ 5వ అ. 3.1)

ప్రియ భాషణముల ఆయుష్మంతులము అగుదుముగాక. దేవతల మనసులందు నిలుతుముగాక. (అ 6వ కాండ 5వ అ. 3.2)

సమ మనస్కులు కాదలచిన వారలారా! మీ దేహములు, మనసులు పరస్పర అనురాగ పూరితములు అగునుగాక. మీ కార్యములు అనుకూలములు అగునుగాక. బ్రహ్మణస్పతి, భగదేవతయు, మిమ్ము మరల మరల ఆహ్వానించునుగాక. (అ 6వ కాండ 8వ అ. 1.1)

## ప్రేమ సంకల్పం

అగ్నిని అనుసరించు ధూమము వలె నీ మనసు నన్నే అనుసరించును గాక. నీ మనసునకు, హృదయమునకు దగ్గర అవుదును గాత. (అ 6వ కాండ 9వ అ. 4.2)

పెద్దలు నిన్ను నాతో కూర్చెదరు గాక. పరమాత్మ నిన్ను నాకు అనుకూలవతిని చేయును గాక. భూమి మధ్యన, భూమి అడుగున, భూమి మీద ఉన్న ప్రాణులన్నియు నీకు నా విషయమున ప్రేమ కలిగించును గాక. (అ 6వ కాండ 9వ అ. 4.3)

## వాహన సంకల్పం :

అశ్వమా! రథమున పూన్చినపుడు నీకు వాయు వేగము కలుగును గాక. పరమాత్మ ప్రేరణచే మనో వేగమున గమ్యము చేరుదువుగాక. విశ్వజ్ఞానులు నీలో చేరుదురుగాక. నీ పాదములందు వేగమును చేర్చునుగాక. (అ 6వ కాండ 9వ అ. 5.1)

వాహనమా! నీ యొక్క ఏ వేగము గుహయందున్నదో, గాలియందున్నదో, డేగయందున్నదో ఆ వేగమున బలశాలివై విజయము సాధించుము. (అ 6వ కాండ 9వ అ. 5.2)

జవనాశ్వమా! నీ దేహబలము నీపై స్వారీ చేయు వానిని యుద్ధభూమికి చేర్చి విజయము కలిగించునుగాక. నిన్ను ఆయుధము తాక కుండును గాక. సుఖముగా సాగుదువు గాక. సూర్యసమాన తేజస్సుచే నీ గమ్యమునకు చేరుము. (అ 6వ కాండ 9వ అ. 5.3)

## ప్రజా సంబంధాల సంకల్పం

మీ మనసులు కలిసి ఉండునుగాక. మీ కార్యములు కలసినవి అగునుగాక. సంకల్పములు సమానములు అగును గాక. మీ

పూర్వపు విమనస్కతను దూరము చేయుచున్నాము. (అ 6వ కాండ 10వ అ. 1.1)

మీవి ప్రతికూల మనసులు. నా మనసుచే మీ మనసులను స్వాధీనము చేసికొనుచున్నాను. మీరు అనుకూల చిత్తములతో నన్ను అనుసరించండి. నా మార్గమున మీరు నడచిరండి. (అ 6వ కాండ 10వ అ. 1.2)

## సంసార సంకల్పం :

పురుషా! ఆబోతువలె ఆచరించుము. నీ అంగము పెరుగును గాక. దేహము బలపడునుగాక. వర్ధిల్లిన అంగముతో రతిని అభిలషించు స్త్రీ వద్దకు చేరదవు గాత. (అ 6వ కాండ 10వ అ. 4.1)

ఏరసము బలహీనుని బలకరుని చేయుచున్నదో, ఏ రసము పురుషుని కామాతురుని చేయుచున్నదో దానిచే ఇతని అంగమును ఎక్కుపెట్టిన ధనస్సు వంటి దానిని చేయును గాత. (అ 6వ కాండ 10వ అ. 4.2)

వీర్యాభిలాషీ! నీ పురుషాంగమును ధనస్సుకు బిగించిన నారివంటి దానిని చేయుచున్నాను. నీవు ఆబోతు వలే గంతులు వేయుచు స్తంభిత అంగముతో నిత్యము భార్యను చేరెదవు గాత. (అ 6వ కాండ 10వ అ. 4.3)

ప్రేయసీ! అశ్వరాజము త్రాటితో తనను కట్టిన గూటమును పెల్లగించినట్లు నీ మనసును పెల్లగించుచున్నాను. గాలికి ఎగిరిన గడ్డిపరకల వలె నీ మనసు నా చుట్టు భ్రమించుచుండును గాక. (అ 6వ కాండ 10వ అ. 4.2(2)

## జల సంకల్పం :

మా ఇంట జలములు ఉండును గాక. (అ 6వ కాండ 11వ అ. 2.2)

## గృహ సంకల్పం :

గృహమా! నీ చుట్టు శైవల యుక్త శీతజల కాసారము ఏర్పరచుచున్నాము. మా విషయమున చల్లని మనసు దానవగుము. (అ 6వ కాండ 11వ అ. 2.3)

## వ్రత సంకల్పం

మేము ఎన్నటికిని నీ వ్రతమును విడుదటవకుందుము గాక. నిన్ను స్తుతించుచున్నందున మాకు హాని కలుగకుండును గాక. (అ 7వ కాండ 1వ అ. 2.3(3)

## ఇతర సంకల్పాలు

నీవు నన్ను సౌభాగ్యవంతుని చేయుము. శత్రువులు పలాయనము చిత్తగింతురు గాక. (అ 6వ కాండ 13వ అ. 3.2)

కృషీవలుడు అక్షయుడు అగును గాక. ధాన్యము అక్షయ మగును గాక. ఇంటికి చేర్చువారు అక్షయులు అగుదురు గాక. భోక్తలు అక్షయులు అగుదురు గాక. (అ 6వ కాండ 13వ అ. 9.3(2)

సుమనస్కుడై బలము ప్రసాదించును గాత. ప్రజలు ఏకమనస్కులై, ఏక కార్య రతులై ఉందురు గాత. (అ 7వ కాండ 2వ అ. 2.1(2)

ఇతని కోపమున పడకుందుము గాక. దేవత యొక్క సుఖప్రద అనుగ్రహ బుద్ధి యందు నిలుతుము గాక. (అ 7వ కాండ 2వ అ. 2.4(2)

సత్కర్మలు చేయు వారికి సత్ఫలితములు ఇచ్చును గాక. (అ 7వ కాండ 3వ అ. 2.3)

మమ్ము ద్వేషించు శత్రువు బోర్ల పడునుగాక. మేము ద్వేషించువాడు ప్రాణములు వదలును గాక. (అ 7వ కాండ 3వ అ. 2.1(4)

ప్రాణాపానములు ఇతనిని విడిచి పోకుండును గాక. ఇతనిని సప్తర్షులకు వప్పగించుచున్నాను. వారు ఇతనికి వార్ధక్యము వరకు శుభములు కలిగింతురు గాక. (అ 7వ కాండ 5వ అ. 1.5(2)

ద్యులోకమునకు దిగువన ఉన్న దారులు నీవు ఏర్పరిచినవే. ఆ దారులందే పలనుకు ప్రేరణ లభించుచున్నది. విశ్వప్రేరణ సాధకములగు ఆ మార్గములందు మాకు సుఖములు కలుగును గాత. (అ 7వ కాండ 5వ అ. 2.2)

మేము నిందించకున్నను మమ్ము దూషించి బెదిరించినట్టియు, కఠోర వాక్యములచే మమ్ము ఆడిపోసు కొనువారు పిడుగు పడిన చెట్టువలె సమూలముగ నాశనమగుదురు గాక. (అ 7వ కాండ 5వ అ. 3.1(3)

గృహములారా! మీరు భూరి ధనము, మిత్రరూప, మధుర పదార్థములు కలవారలగుదురు గాక. ఆకలి, అసంతృప్తిలేని వారు కండి. (అ 7వ కాండ 6వ అ. 1.4)

ఈ ఇంట గోవులు ఉండును గాక. మేకలు ఉండును గాక. అన్నములు ఉండును గాక. సారవంతములు ఉండును గాక. (అ 7వ కాండ 6వ అ. 1.5)

గృహములారా! మీలో సత్యవాణి ప్రతిధ్వనించును గాక. శుభములు, సంపదలు కలిగి ఉండండి. అన్నవంతులు కండి. మీ యందున్న వారు సదా నవ్వుచుందురు గాక. గృహములు, ఆకలి, కలవరము లేనివి అగును గాక. (అ 7వ కాండ 6వ అ. 1.6)
మాకు వేదము ప్రియమగును గాక. మంచి బుద్ధి, దీర్ఘాయుష్యము కలుగును గాక. (అ 7వ కాండ 6వ అ. 1.1(2)

మేము తపము చేయుచున్నాము. ఆ తపము నీ ముందే చేయుచున్నాము. మా ఇంట వేదము వినిపించును గాక. మాకు సుబుద్ధి, దీర్ఘాయువు కలుగను గాక. (అ 7వ కాండ 6వ అ. 1.2(2)

గాలి మాకు సుఖముగా వీచును గాక. సూర్యుడు మాకు సుఖము కలుగునట్లు వెలుగును గాక. ఎండ బాధించకుండును గాక. పగళ్లు, రాత్రులు శుభప్రదములు అగును గాక. మాకు సుఖము

కలిగించుచు ఉదయించును గాక. (అ 7వ కాండ 6వ అ. 3.1(2)

శత్రువు మనసుతోను, వాక్కుతోను, యజ్ఞముతోను, హవిస్సుతోను మాకు హాని కలిగించదలచినపుడు అవి పూర్తికాక ముందే.. మృత్యువు వానిని హతమార్చును గాక. (అ 7వ కాండ 6వ అ. 3.1(3)

మాకు తలపెట్టిన హాని ఫలించకుండును గాక. విపరీత ఫలములు కలిగి వారికే హాని కలిగించును గాక. (అ 7వ కాండ 6వ అ. 3.2(3)

వేంకటేశ్వరా! నీవే సృష్టికర్తవు. మేము ఏది కోరి నీకు హవిస్సులు అర్పించుచున్నామో అది మాకు కలుగును గాక. (అ 7వ కాండ 7వ అ. 3.3)

## రాత్రి సంకల్పం :

సకల స్వప్నములు నాకు శుభము లగునుగాక. (అ 7వ కాండ 9వ అ. 2.1(5)

దుష్కర్ముల జీవనము సుఖమయము కాకుండును గాక. ద్రోహము తలచి మమ్ము ఒక్కసారి బాధించిన వాని జీవితము దు:ఖమయము అగును గాక. (అ 8వ కాండ 2వ అ. 4.7)

మనసు పండి, మమ్ము అనృత భాషణమున శపించువారు దోసిలిలోని నీరు వేళ్ల సందుల నుండి కారిపోయినట్లు వ్యర్థులు అగుదురు గాక. (అ 8వ కాండ 2వ అ. 4.8)

శక్తి = బలము వచ్చును గాక. స్వధవచ్చును గాక. సత్యవాక్కు = వచ్చును గాక. ఇరావతి వచ్చును గాక. (అ 8వ కాండ 5వ అ. 3.4)

ఈ గృహము పరమాత్మ రక్షింతురుగాక. (అ 9వ కాండ 2వ అ. 1.19)

నేను దేనిని కోరి మిమ్ము అభిషించితము చేయుచున్నానో అట్టి నా కోరికలను మీరు తీర్చెదరు గాక. (అ 11వ కాండ 1వ అ. 3.7)

మాకు ప్రజామృతత్వమును, దీర్ఘాయువును, ధనపుష్టిని కలిగించును గాక. (అ 11వ కాండ 1వ అ. 4.4)

సుకృతలోకమగు నాకనుమ స్వర్గమునకు చేరుదుము గాక. (అ 11వ కాండ 1వ అ. 4.7)
వేంకటేశ్వరస్వామి! మమ్ము సమస్త ఉపద్రవముల నుంచి రక్షించును గాక. (అ 11వ కాండ 1వ అ. 5.8)

వేంకటేశ్వర స్వామి, ధీరుడై నాయందు నిలుచునుగాక. (అ 11వ కాండ 2వ అ. 6.4)

ప్రాణ, అపానములు, చక్షువులు, శ్రోత్రములు, క్షయ, అక్షయములు, వ్యాన, ఉదానములు, వాక్కు, మనస్సు ఇవి మానవుని సంకల్పమును ఫలింప చేయును గాత. (అ 11వ కాండ 3వ అ. 4.4)

పృథివి తొలుత జలములందు ఉండెను. మహా పురుషులు తమ ప్రభావమున దీనిపై సంచరించినారు. భూమి హృదయము సత్యమయము. అమృతమయము. అది పరమ వ్యోమమున ప్రతిష్ఠతమై ఉన్నది. అట్టి భూమి మాకు ఉత్తమ రాజ్యమున నివాసము కల్పించునుగాక. దీప్తిని, బలమును ప్రసాదించునుగాక. (అ 12వ కాండ 1వ అ. 1.8)

పృథివి మీద నలువైపుల జలములు అహోరాత్రులు సమానముగా ప్రవహించుచు ప్రమాదములు కలిగించుకున్నవి. అట్టి భూరి ధారల భూమి పాల వంటి సారభూత, ఫలములను ప్రసాదించునుగాక. మమ్ము వర్చస్సంపన్నులను చేయునుగాక. (అ 12వ కాండ 1వ అ. 1.8)

తల్లి బిడ్డకు పాలిచ్చినట్లు రసవత్పదార్థములను ఇచ్చునుగాక. (అ 12వ కాండ 1వ అ. 1.10)

మాకు సంతానమును, మధుర వాక్కును ప్రసాదించునుగాక. నాకు మధుర పదార్థములను ప్రసాదించును గాత. (అ 12వ కాండ 1వ అ. 1.16)

భూమీ! నీవు మహా ఆవాసమవు. మహా వేగవంతవు. కంపనవు. పరమాత్మ నిన్ను అప్రమత్తుడై రక్షించుచున్నాడు. మాకు బంగారము వంటి తేజస్సు కలిగించుము. మమ్ము ఎవడను ద్వేషించకుండునుగాక. (అ 12వ కాండ 1వ అ. 1.18)

సంకల్పం : భూమి మీద అలంకృత యజ్ఞములందు దేవతలకు హవి అర్పించబడుచున్నది. మర్త్యులగు మానవులు భూమి మీద జలము, అన్నము వలన జీవించుచున్నారు. అట్టి భూమి మాకు ప్రాణ, ఆయువును ప్రసాదించి, మమ్ము వార్ధక్యము వరకు జీవింప చేయునుగాక.(అ 12వ కాండ 1వ అ. 1.22)

నన్ను ద్వేషించువాడు లేకుండునుగాక. (అ 12వ కాండ 1వ అ. 1.23)

మేము కుడి, ఎడమ కాళ్లచే నడుచుచున్నాము. కూర్చొనుచున్నాము. నిలుచుచున్నాము. త్రొక్కుచున్నాము. ఇది భూమికి బాధ కలిగించకుండునుగాక. (అ 12వ కాండ 1వ అ. 1.28)

నిన్ను చూచుచున్నంత వరకు రానున్న సంవత్సరములందు నా నేత్రములు క్షీణించకుండునుగాక.(అ 12వ కాండ 1వ అ. 1.33)

సమం దిశలను పరమాత్మ మా కొరకు, రమణీయములను చేయునుగాక.(అ 12వ కాండ 1వ అ. 1.43)

అనేక నిధులను తనలో దాచుకున్న భూమి నాకు మణులు, హిరణ్యము ఇచ్చునుగాక. ధనములనిచ్చు భూమి ప్రసన్నమనమున నాకు సంపదలనిచ్చునుగాక. (అ 12వ కాండ 1వ అ. 1.44)

జనులారా! వార్ధక్యము వరకు ఆయువును కోరండి. అప్పటివరకు జీవించండి. మీరు సుజన్ములు, సశక్తులు అగుదురుగాక. మీకు

పరిపూర్ణ ఆయువును ప్రసాదించునుగాక. (అ 12వ కాండ 2వ అ. 1.24)

స్త్రీలు విధవలు కాకుందురుగాక. పతి సహితులై ఆనందింతురుగాక. ఘృతసంపన్నులు అగుదురుగాక. బాష్పరహితులు, రోగరహితులై ఆభరణ యుక్తలగుదురుగాక. సంతానవతులు అగుదురుగాక. (అ 12వ కాండ 2వ అ. 1.31)

అతడు నన్ను విడువకుండునుగాక. నాకు గోసమృద్ధి, పుత్ర పౌత్ర సమృద్ధి కలిగించునుగాక. (అ 13వ కాండ 1వ అ. 1.12)

పరమేష్ఠీ! నీకు వర్చస్సు, ఆయుష్యము ప్రసాదించునుగాక. (అ 13వ కాండ 1వ అ. 1.17)

మా మనసు సుమనస్సు అగునుగాక. (అ 13వ కాండ 1వ అ. 1.19)

మాకు సంతానము కలిగించుము. మాకు మిత్రులుగ మా ప్రాణములు మాయందే నిలుచునుగాక. (అ 13వ కాండ 1వ అ. 1.19)

పరమాత్మ క్షేమంకరుడు అగునుగాక. (అ 13వ కాండ 1వ అ. 1.27)

సుమనస్సును, ప్రజను, సౌభాగ్యమును కోరుదానవై పతికి అనుకూలవై ప్రవర్తించుము. అతనికి అమృతత్వము కలిగించుము. (అ 14వ కాండ 1వ అ. 1.42)

## సంసార సంకల్పం :

మామలకు సామ్రాజ్ఞివగుము. బావలకు సామ్రాజ్ఞివగము. మరదులకు సామ్రాజ్ఞివగుము. అత్తలకు సామ్రాజ్ఞవగుము. (అ 14వ కాండ 1వ అ. 1.44)

పరమాత్మ దయతో నీవు సంతానవతివి అవుదువు గాత. సౌభాగ్యవతిని చేయునుగాక. పతి వెంటా వార్ధక్యము వరకు ఉండెదవు గాక. (అ 14వ కాండ 1వ అ. 1.49)

కన్యా! నేను నీ పతిని. నాకు సౌభాగ్యము కలుగునట్లును, నాతో వార్ధక్యము వరకు ఉండునట్లును నీ చేతిని అందుకొనుచున్నాను. (అ 14వ కాండ 1వ అ. 1.50)
నీవు నాకు ధర్మపత్నివి. నేను నీకు గృహపతిని అగుచున్నాము. (అ 14వ కాండ 1వ అ. 1.51)

ఈమె నన్ను పోషించునుగాక. నిన్ను పరమాత్మ ఈమెను నాకు ఇచ్చినాడు. (అ 14వ కాండ 1వ అ. 1.52)

ఈమె నా పత్ని. నన్నే మనసున పెట్టుకున్నదని నాకు తెలియును. (అ 14వ కాండ 1వ అ. 1.56)

నేను ఆమెను నాయందు చూచుచున్నాను. తన మనోజలాశయమున నన్ను చూచుచున్నది. (అ 14వ కాండ 1వ అ. 1.57)

నీవు నా పత్నివి. నీ సహితుడనై ఈ విశాల లకపు మార్గములను సుఖకరము చేయుచున్నాను. సంతానవతి అవును గాత. (అ 14వ కాండ 1వ అ. 1.58,62)

ఆయుష్యము, వర్చస్సు సహితముగ పత్నిని ప్రసాదించినాడు. పత్నికి దీర్ఘాయువు కలుగునుగాక. (అ 14వ కాండ 1వ అ. 2.2)

మీ మనసున గల మంచి కోరికలు, మీ అనుగ్రహపు సమృద్ధి మాకు కలిగించండి. మాకు రక్షకులు కండి. మిత్రులు కండి. (అ 14వ కాండ 1వ అ. 2.5)

బంది పోటులు దంపతులను చేరకుందురుగాక. (అ 14వ కాండ 1వ అ. 2.11)

స్వాభిమానము గల మహా యువతి వచ్చినది. నరుడు ఆమె యందు బీజమును ఆరోపించును గాక. ఆమె వృషభము వంటి రేతస్సును ధరించి దుగ్ధ సహితముగ సంతానవతి అగునుగాక. (అ 14వ కాండ 1వ అ. 2.14)

వధువా! నీవు చల్లని మానసుదానవై, బిడ్డలను కని, స్నిగ్ధ దృష్టి కలిగి, పతికి క్షతి కలిగించక, అందరను అందుపునందుంచుకుని = సుఖదాయినివై ఇల్లు చేరుము. నీ వలన మాకు అభ్యుదయము కలుగును గాక. (అ 14వ కాండ 1వ అ. 2.17)

భర్తకు క్షతి కలిగించకుము. పశువులకు శుభంకరివగుము. కాంతి వంతవగుము. నియమములను పాటించుము. ప్రజా సంపన్న వగుము. వీరులను కనుము. సుఖదాయివి అగుము. భర్త క్షేమము కోరుదువు గాత. (అ 14వ కాండ 1వ అ. 2.18)

నీవు సుమంగళివి. గృహిణివి. పతికి శుభము, మామకు మదము, అత్తకు సుఖము కలిగించుటకు గృహమున ప్రవేశించుము. (అ 14వ కాండ 1వ అ. 2.26)

ఈమె సుమంగళి. ఈమె వెంట రండి. చూడండి. సౌభాగ్యము కలిగించండి. దౌర్భాగ్యములను తీసికొని పొండి. (అ 14వ కాండ 1వ అ. 2.28)
సమనస్యమానవై తల్పమును ఎక్కుము. నీ పతికి బిడ్డలను కనుము. (అ 14వ కాండ 1వ అ. 2.31)

నీవు విశ్వరూప సూర్యసమవై నీ మహిమచే పతివెంట ఉండుము. ప్రజా సంపన్నవగుము. (అ 14వ కాండ 1వ అ. 2.32)

ప్రసన్న మనస్కుడవై భార్యను ఆలింగనము చేయుము. మీరు ఉభయులు మోదభరితులై పిల్లలను కనండి. (అ 14వ కాండ 1వ అ. 2.39)

మీకు ప్రజాపతి సంతానము నిచ్చునుగాక. మిమ్ము రాత్రింబవళ్లతో

కలుపును గాక. (అ 14వ కాండ 1వ అ. 2.40)

కలిసి సంతానము కనెదరు గాక. (అ 14వ కాండ 1వ అ. 2.71)

మమ్ము నదులు అనుగ్రహించును గాక. మాకు మంచి దాతయగు పుత్రుడు కలుగునుగాక. మేము బాధలులేని వారలము అగుదుము గాక. బృహదన్నమునకు కృషి చేయుదుము గాత. (అ 14వ కాండ 1వ అ. 2.72)

పాపము మా నుండి తొలగును గాక. (అ 16వ కాండ 1వ అ. 1.10)

దుస్వప్నములు దూరమై పోవును గాక. (అ 16వ కాండ 1వ అ. 1.11)

నా చెవులు చక్కగా వినునుగాక. భద్రములు వినును గాక. ప్రశంసలు వినును గాక.(అ 16వ కాండ 1వ అ. 2.4)

నా చెవులు దూరము నుంచి వినును గాక. దగ్గర నుండి వినును గాక. నా నేత్రములు గరుడ నేత్రములు అగును గాక. నిరంతరము జ్యోతిని దర్శించునుగాక. (అ 16వ కాండ 1వ అ. 2.5)

పాప రహితులము అగుదుము గాక. (అ 16వ కాండ 2వ అ. 2.1)

మమ్ము ద్వేషించు వాని ఆత్మ వానిని ద్వేషించునుగాక. మేము ద్వేషించువాని ఆత్మను వాడు ద్వేషించునుగాక. (అ 16వ కాండ 2వ అ. 3.5)

మమ్ము ద్వేషించు వారు మా అధీనమున ఉందురు గాక. మేము ద్వేషించువారి అధీనమున ఉండకుందుము గాక. (అ 17వ కాండ 1వ అ. 1.6)

నేను వార్ధక్యము వరకు ఆరోగ్యముగ శక్తివంతుడనై వేయేళ్లు సుకృతము చేయుచుందును గాక. (అ 17వ కాండ 1వ అ. 3.7)

సంసార సంకల్పం :
యమి యముని కామించుచున్నది. పతికి పత్ని తన దేహమును అర్పించిన రీతి అసాధారణ శయ్యమీద నా దేహమును అతనికి అర్పింతునుగాక. తదుపరి రథ చక్రముల వలె కలసి సాగుదుముగాక. (అ 18వ కాండ 1వ అ. 1.8)
వేంకటేశ్వరుడు మాకు శుభములు కలిటించెదరు గాత. రోగశాంతి కలిగించెదరు గాత. (అ 18వ కాండ 1వ అ. 6.1)

వేంకటేశ్వరుడు అపరాధములకు మమ్ము శిక్షించకుందురు గాత. (అ 18వ కాండ 1వ అ. 6.2)

ఎచటి పుణ్యాత్ములు ఉందురో, ఎచటికి పుణ్యాత్ములు చేరుదురో అట్టి లోకమునకు సవిత నిన్ను చేర్చునుగాక. (అ 18వ కాండ 2వ అ. 6.5)

మేధస్సును ప్రసాదించునుగాక. (అ 18వ కాండ 3వ అ. 2.1)

కాంతిని, జీర్ణ శక్తి గల దీర్ఘాయువును ప్రసాదింతురు గాక. (అ 18వ కాండ 3వ అ. 2.2)

ఓషధులు రసవంతములు అగునుగాక. వానిచే మా దేహములు రసవంతములు అగునుగాక. జలములు రసవంతములు అగునుగాక. అవి మమ్ము కాంతివంతులను చేయునుగాక. (అ 18వ కాండ 3వ అ. 6.6)

ఈ స్త్రీలు విధవలు కాకుందురుగాక. సుమంగళులై కంటికి కాటుక అలంకరించుకొందరుగాక. వారు అశ్రు రహితులు. రోగరహితులై ఆభరణములు ధరింతురుగాక. బిడ్డలను కనెదరు గాక. (అ 18వ కాండ 3వ అ. 6.7)

జీవించి ఉన్న వారలకు, మరణించినవారలకు, పుట్టినవారలకు మధు ప్రవాహము ఘృతనదులు ప్రాప్తించునుగాక. (అ 18వ కాండ 4వ అ. 6.7)

ఎడారి జలము శుభప్రదము అగునుగాక. జలసమృద్ధ దేశజలము శుభప్రదము అగునుగాక. బావి జలము శుభప్రదము అగునుగాక. కుండలోని నీరు శుభప్రదము అగునుగాక. (అ 19వ కాండ 1వ అ. 2.2)

అయిదు ఇంద్రియములు, ఆరవ మనసును హృదయ మందలి ఆత్మ నియంత్రించుచున్నది. ఆత్మవలన నాకు కలిగిన ఆపదలను ఆత్మయే శాంతింపజేయునుగాక. (అ 19వ కాండ 1వ అ. 10.5)

పరమాత్మ ప్రసాదించు బలము నన్ను చేరునుగాక. కీర్తి, తేజస్సు, ఓజస్సు, నిత్య యవ్వనము, బలము నాయందు ప్రవేశించునుగాక. ముప్పది మూడు వీర్యములను నాకు ప్రసాదించునుగాక. (అ 19వ కాండ 5వ అ. 4.1)

ఓజస్సు, వయస్సు, బలసహితముగ వర్చస్సును నా తనువున ప్రవేశపెట్టుము. శత శరత్తులు జీవించుటకు నిన్ను ఇంద్రియములు, కర్మములు, వీర్యములందు పరిగ్రహించుచున్నాను. (అ 19వ కాండ 5వ అ. 4.2)

నా మనసునందలి లోపమును, వాక్కునందలి లోపమును మన్యుమంత పరమాత్మ పూరించునుగాక. (అ 19వ కాండ 5వ అ. 7.1)

మా మేధలు, మా దీక్షలు మా తపములు భంగపడకుండునుగాక. మాకు శుభములు కలుగునుగాక. మా ఆయువులు సుఖములగునుగాక. మా మాతరులు శుభప్రదలు అగుదురుగాక.
(అ 19వ కాండ 5వ అ. 7.3)

దీక్ష, తపస్సు, సహితులైన బ్రహ్మ విధులు ఎచటికి చేరుచున్నారో అగ్నిదేవుడు మమ్ము అచటికి చేర్చునుగాక. మాకు మేధస్సు నిచ్చునుగాక. (అ 19వ కాండ 5వ అ. 10.1)

పాశముల నుండి విముక్తి కలుగును గాత. (అ 19వ కాండ 5వ అ. 11.4)

మా యందు, మా గోవులందు, మా గృహములందలి దుస్స్వప్న దోషములను, అనామకుడగు దుష్ట బుద్ధి ప్రియముగ ధరించునుగాక. (అ 19వ కాండ 5వ అ. 12.2)

పరమాత్మ నన్ను రక్షించునుగాక. ప్రాణము, అపానము, ఆయుష్షు, వర్చస్సు, ఓజస్సు, తేజస్సు, శుభములు కలిగించునుగాక. (అ 19వ కాండ 5వ అ. 12.6)

నా వాక్కున వాణి = నాసిక యందు ప్రాణము, నేత్రములందు దృష్టి, కేశములందు నలుపు, దంతములందు పటిమ, భుజములందు బలము నిలిచి ఉండుగనుగాక. (అ 19వ కాండ 7వ అ. 6.1)

నా ఊరువులందు ఓజస్సు, పిక్కలందు బలము, పాదములందు శక్తి, ఆత్మయందు శుద్ధి కలుగునుగాక. నా సర్వావయవములు పాపరహితములు అగునుగాక. (అ 19వ కాండ 7వ అ. 6.2)

నా దేహము శత్రుదేహమును అణచ కలుగునుగాక. జీవితాంతము దంతములతో నమ కలుగుదునుగాక. పవమానాగ్నీ! నీవు సుఖముగ నా ముందు ఆసీనుడవగుము. స్వర్గమున నన్ను సుఖములందు ముంచుము. (అ 19వ కాండ 7వ అ. 6.3)

ఓ వేంకటేశ్వరా! నన్ను దేవతలకు ప్రియుడను = రాజులకు ప్రియుడను, చూడగలుగు వారలందరకు ప్రియుడను, ఆర్యులకు ప్రియుడను, శూద్రులకు ప్రియుడను చేయుము. (అ 19వ కాండ 7వ అ. 6.4)

జీవింతుముగాక. పూర్తిగా జీవింతునుగాక.
స్వరమాయువు జీవింతునుగాక.
ఉపజీవింతునుగాక.
పరులకొరకు జీవింతునుగాక. సర్వమాయుర్జీవ్యాసమ్.
సంజీవింతుముగాక.
చక్కగ జీవింతుముగాక. సర్వమాయుర్జీవ్యాసమ్.
ప్రాణాధారముగ జీవింతుముగాక. సర్వమాయుర్జీవ్యాసవమ్.
(అ 19వ కాండ 7వ అ. 6.11)

వేంకటేశ్వరుడు... మాకు శుభంకరుడు అగునుగాక. మిత్రుడు అగునుగాక. జలపాతము వలె నిత్యము మాకు గోవులను, అశ్వములను, ధ్యానమును ఇచ్చునుగాక. (అ 20వ కాండ 1వ అ. 7.3)

వేంకటేశ్వరుడు... మమ్ము వెనుక నుంచి, ముందునుంచి, దిగువనుండి వచ్చు ఆపదల నుండి రక్షించునుగాక. వేంకటేశ్వరుడు... ముందునుంచి మధ్య నుంచి వచ్చు ఆపదల నుండి రక్షించుమిత్రుడై మాకు ధనము ప్రసాదించునుగాక. (అ 20వ కాండ 2వ అ. 4.11)

వేంకటేశ్వరా! నిన్ను వినా అన్యులను స్తుతించను. నీ స్తోత్రము మాత్రమే ఎరుగుదును. (అ 20వ కాండ 3వ అ. 1.2)
మా మీద నీ అనుగ్రహదృష్టి ఉండునుగాక. (అ 20వ కాండ 3వ అ. 2.2)

అజ్ఞాత పాపములు మమ్ము ఆక్రమించకుండును గాక.
దుష్టవార్తలు మమ్ము చేరకుండును గాక.
దుష్టపరిణామములు సంభవించకుండును గాక.
మేము మానవ సంపన్నులమై సర్వదా కర్మల సారము చేరుదము గాక. (అ 20వ కాండ 7వ అ. 8.2)

వేంకటేశ్వరుడు... మమ్ము పశ్చిమ, ఉత్తర, దక్షిణ, అధో దిశ నుండి కలుగు పాపముల నుండి రక్షించునుగాక. (అ 20వ కాండ 8వ అ. 4.11)

వేంకటేశ్వరా ! గోవులు హింసించబడకుండునుగాక. వానిని రక్షించు గోపాలుడు నష్టపడకుండును గాక. చోరులు ఇచట ప్రభావహీనులు అగుదురుగాక. (అ 20వ కాండ 9వ అ. 31.13)

వేంకటేశ్వరా ! నీ సూక్తమున మమ్ము ప్రసన్నులను చేయుము. మేము మా శుభవచనములచే నిన్ను ఆనందింప చేయుచున్నాము. నీవు అంతరిక్షము నుండి మా వాణిని ఆలకించుము. మేము ఎన్నటికి నష్టపడకుందుముగాక. (అ 20వ కాండ 9వ అ. 31.14)

వేంకటేశ్వరా ! ఇతనికి ఉభయ లోకములందు ధనమును, వీరపుత్రులను ప్రసాదించండి. మిమ్ము స్తుతించువారు సంపన్నులు అగుదురుగాక. (అ 20వ కాండ 9వ అ. 47.6)

మా కొరకు ఓషధులు మధుమంతములు అగునుగాక. ద్యులోకము మధుమంతము అగునుగాక. అంతరిక్షము మధుమంతము అగునుగాక. క్షేత్రపతి మధుమంతుడగునుగాక. మాకు హాని కలుగకుండ సంచరింతుము గాక. (అ 20వ కాండ 9వ అ. 47.8)

వేంకటేశ్వరా ! నా విన్నపమును ఆలకించునుగాక. (అ 13వ కాండ 2వ అ. 1.45)

# వైదిక... ప్రార్థనా... ఆశీర్వచనం....

వాక్ శుద్ధి... ఆత్మశుద్ధి... మనోశుద్ధి... ఇవ్వన్నీ వయసు పెరిగే కొద్ది అందుకుంటుంటారు. అందుకే పెద్దల నుంచి ఆశీస్సులు తీసుకునేది. పెద్దలు కూడా పరమాత్మను ప్రార్థన చేస్తూ ఆశీస్సులు అందిస్తారు తప్ప... తామే దేవుళ్లులాగా ఆశీస్సులు అందించరు. అలా ప్రార్థన చేస్తూ ఆశీస్సులు అందించటం కూడా వేదం నుంచి నేర్చుకోవాల్సిన అవసరం వుంది. ముఖ్యంగా చిన్నారులకు... వారి వారి తల్లిదండ్రుల నుంచి, అవ్వాతాతల నుంచి ప్రార్థనా... ఆశీస్సులు అందాల్సిన అవసరం వుంది. వేదకాలంలో ప్రార్థనా ఆశీస్సులను కొన్నింటిని తెలుసుకుందాం.

## దీర్ఘాయువు ఇవ్వమని ఆశీస్సులు...

ఓ వేంకటేశ్వరా! ఇతనికి దీర్ఘాయువును, బలమును ప్రసాదించుము అనుట వలన అతనికి నిశ్చయముగా ఆయుష్యము, బలము కలుగుచున్నవి. ఇతనికి అకాల వార్థక్యము కలిగించకండి అనుట వలన ఇతనికి నిశ్చయముగా అకాల వార్థక్యము కలుగకున్నది. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 10.11)

ఓ వేంకటేశ్వరా! ఈ యజమానికి పాప విముక్తి కలిగించండి. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 13.1)

ఓ వేంకటేశ్వరా! ఈ యజమానికి సుఖమును, పుత్రాదులతో కలయికను కలిగించండి. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 14.8)

ఓ వేంకటేశ్వరా! ఈ యజమానికి ఆయుష్యము కోరుచున్నాను. ఈ యజమానికి సంతానము కోరుచున్నాను అనుట వలన అది యజమాని కోరినట్లు అగును. (కృ.య 2వ కాం. 6వ ప్ర. 9.19)

ఆశీస్సులు కోరునపుడు యజమాని పేరు నిర్దిష్టముగ చెప్పకున్న ఆ ఆశీస్సులు ఇతరులకు చెందును. ఈ యజమాని అని అతని పేరు చెప్పుట వలన అది యజమానికే చెందును. అతనికి స్వర్గ ప్రాప్తి కలుగును. (కృ.య 2వ కాం. 6వ ప్ర. 9.18)

నీకు వార్థక్యము వరకు మృత్యువు కలిగించకుందురు గాక. భూదేవి ఒడిలో ప్రాణాపానములతో "శతంహిమా:" నూరు హేమంతములు జీవింతువు గాక. (అ 2వ కాండ 5వ అ. 2.4)

ఆశీస్సులు : ఈ యజమాని పతిపత్నులు కోరిన ధనమును అనుభవింతురుగాక. వీరికి పురుషత్వోపేత పుత్రులు కలుగుదురు గాక. ఆ పుత్రులకు అధిక ధనము లభించునుగాక. వారు తమ ఇంటనే ఉండి పుత్ర = ధనాదులచే వర్ధిల్లుదురుగాక. (య 8.5)

సోమహవి సమర్పించు యజమానికి వివిధ రత్నములు ప్రసాదించండి. (య 7.33)

దీర్ఘాయువును, తేజస్సును కలిగించండి. ఇతనికి పుత్రోత్పాదకమగు రేతస్సు కలిగించండి. వేంకటేశ్వరా! ఇతనికి తండ్రివలె సుఖములను కలిగించుము. ఇతనికి అకాల జర కలుగకుండ చేయండి. (కృ.య 2వ కాం. 3వ ప్ర. 10.5)

ఆ యజమానిని సత్కర్మలకు ప్రోత్సహించుము. వేదపఠనమునకు ప్రోత్సహించుము. భక్తి కలవాడు అగునుగాత. అగ్నియందు భక్తి కలవాడు అగునుగాత. అతడు పుట్టిన వారితో వర్ధిల్లును గాక. పుట్టబోవు వారితో వర్ధిల్లును గాక.(కృ.య 4వ కాం. 2వ ప్ర. 2.9) నీ సమస్త అవయవములను = నేత్రములను, పరమాయువును సాధించినాను. (ఋ 10వ మం. 161.5)

నీ నేత్రముల, శ్రోత్రముల, నాసికా రంధ్రముల, చుబుక, శిర, మస్తిష్క, జిహ్వల నుండి వ్యాధిని వివృదోమహే, తొలగించుచున్నాము. (ఋ 10వ మం. 163.1)

అవిచ్ఛన్నముగ పుత్రులను కని తల్లి వగుము. (అ 3వ కాండ 5వ అ. 3.3)

ధేనువు వలె పుత్ర సహితవై వర్ధిల్లుము. మృత శిశువు కాకుండును గాక. (అ 3వ కాండ 5వ అ. 3.4)

నీకు సుఖము నిచ్చునట్టి = నీవు సుఖము నిచ్చునట్టి పుత్రుని కనుము. (అ 3వ కాండ 5వ అ. 3.5)

నీవు మనసున కూడా మృత్యువును తలచకుము. బంధువుల నుండి ప్రమాదములు తెచ్చికొనకుము. పితరుల వద్దకు వెళ్లకుము. సమస్త దేవతలు నిన్ను అభిరక్షింతురు గాక. (అ 8వ కాండ 1వ అ. 1.7)

జలములందున్న వేంకటేశ్వరుడు నిన్ను రక్షించునుగాక. జాతవేది వైశ్వానరాగ్ని నిన్ను రక్షించునుగాక. ఆకాశమునందలి విద్యుతాగ్ని నీకు హాని కలిగించకుండును గాక. (అ 8వ కాండ 1వ అ. 2.1)

అచేతనత నుండి నిన్ను జాగృతుని చేయుచున్నాను. మృత్యువు నుండి దాటించుచున్నాను. క్రవ్యాదాగ్నిని నీకు దూరమున నిలుపుచున్నాను. నీకు ప్రాకారము నిర్మించి రక్షించుచున్నాను. (అ 8వ కాండ 1వ అ. 3.9)

## సంసార ఆశీస్సులు :

దంపతులు కలసి ఉండండి. విడిపోవద్దు. దీర్ఘాయువులు కండి. సుఖములు అనుభవించండి. పుత్ర పౌత్రులతో ఆడుచు పాడుచు

ఉండండి. మీకు శుభములు కలుగును గాక. (అ 14వ కాండ 1వ అ. 1.22)

మీరు ఉభయులు సత్య సందర్భములందు సత్యము చెప్పండి. భాగ్యమును సముపార్జించండి. (అ 14వ కాండ 1వ అ. 1.31)

దీర్ఘాయుష్యము కలిగించునుగాక. (అ 14వ కాండ 1వ అ. 1.47)

ఓ వేంకటేశ్వరా! ఈ ఋషికి బాధలులేని, విశాల గృహమును ప్రదానము చేయండి. అతని శత్రువులను దూరము చేయండి. (ఋ 8వ మం. 9.1)

## వధువుకు ఆశీర్వాదం

ఈమె వధువు. సుమంగళి. ఆశీర్వదించువారందరు వచ్చి చూడండి. ఈమె భర్తకు ప్రేమ పాత్రురాలగునట్ల ఆశీర్వదించండి. (ఋ 10వ మం. 85.33)

ఆశీర్వాదములు యాచించుచున్నాము. (య 4.4)

ఓ వేంకటేశ్వరా! ఇతడు వార్ధక్యము వరకు జీవించును గాక. ఇతడు మృత్యువాత పడక ఈ లోకమున ప్రసిద్ధుడగును గాక. (6) (అ 7వ కాండ 5వ అ. 1.4(2)

## వరుడికి ఆశీస్సులు...

ఓ వేంకటేశ్వరా! పోషక ఓషదులందున్న వీర్యము నంతటిని ఇతని శరీరమున చేర్చుము. (అ 4వ కాండ 1వ అ. 4.4)

ఓ వేంకటేశ్వరా! ఇతనికి వీర్యము ప్రసాదించి ఎక్కుపెట్టిన ధనుస్సు వంటి వానిని చేయుము. (అ 4వ కాండ 1వ అ. 4.6)

## రోగికి ప్రార్థనా ఆశీస్సులు

రోగీ! నీ ప్రాణము క్షీణించకుండును గాక. అపానము మూత పడకుండును గాక. అధిపతి యగు వేంకటేశ్వరుడు తన ఆశీస్సులతో నిన్ను మృత్యువు నుండి కాపాడును గాక. (అ 5వ కాండ 6వ అ. 4.15)

## ఈర్ష్యను పోగొట్టేందుకు ప్రార్థన ఆశీస్సులు...

ఈర్ష్య దృక్కులందు మొదటి దానిని, తరువాతి దానిని శాంత పరచుచున్నాము. ఈర్ష్యాళువా! నీ కోపతాపములను నీ నుండి తొలగించుచున్నాము. (అ 6వ కాండ 2వ అ. 4.4)

ఓ వేంకటేశ్వరా! ఈ భూమి మనసు చచ్చినది. మనసును మించినది అగుచున్నదో = ఎట్లు మృత దేహము నుండి మనసు వెడలి పోవుచున్నదో = అట్లే ఈర్ష్యాళువు నుండి ఈర్ష్య తొలగిపోవును గాక. (అ 6వ కాండ 2వ అ. 4.5)

ఈర్ష్యాళువా! ఎట్లు కొలిమి తిత్తి నుండి గాలి వెడలిపోవునో అట్లే నీ మనసు నుండి అటునిటు తిరుగు ఈర్ష్యను వెడలగొట్టుచున్నాను. (అ 6వ కాండ 2వ అ. 4.6)

## వ్యాధులను పోగొట్టేందుకు ప్రార్థనా ఆశీస్సులు

మనసు మనోవేగంతో అతిశీఘ్రంగా ధ్రువాన్ని సైతం చేరుకుంటుంది. అట్లే దగ్గు మున్నగు శ్లేష్మ వ్యాధులారా! ఈ వ్యక్తిని విడిచి మనోవేగంతో సాగిపొండి. (అ 6వ కాండ 11వ అ. 2.1)

ఓ వేంకటేశ్వరా! మీ భక్తులు మీ స్నేహము విడువరాదు. వారికి మృత్యుభయము ఉండదు గాత. (ఋ 10వ మం. 48.5)

సమాజంలో సత్కర్మలను ప్రేరేపించే వారు హింసితులు కాకూడదు. అతడు ఎన్నడూ క్షీణించడు గాత. పీడింపబడడు గాత. అతనికి ఎటువంటి బాధ కలుగదు గాత. అతని రక్షణలకు, ధనమునకు నష్టము వాటిల్లదు గాత. (ఋ 5వ మం. 54.7)

రోగికి శక్తిని ప్రసాదించునుగాత. (ఋ 10వ మం. 97.19)

దానములిచ్చి ప్రజలను సమృద్ధులను చేయు యజమానికి ధనములు అందించవలెను. (య 8.17)

ఓ వేంకటేశ్వరా ! మీరు ఈ యజమానిని శత్రురహితుని చేయండి. మహారాజ్య కార్యమున నిలుపండి. మహాజనరాజ్య కార్యమున నిలుపండి. మీరు ఈయనకు పరమోత్కృష్ట బలమును ప్రసాదించును గాత. యజమాని పుత్రుని దేశవాసుల ఆధిపత్యమున నిలుపండి. (య 9.40)

కీర్తి ఉభయ లోకములకు వ్యాపించవలెను. అమృతమూర్తి ప్రజాపతి యొక్క, దేవ పుత్రులందరు ఈ యజమాని కీర్తిని వినవలెను. వారు తాము అధిష్ఠించిన దివ్య స్థానములందుండి ఇతని కీర్తిని ఆకర్షించవలెను. (య 11.5)

## గోవులకు ఆశీస్సులు

గోవులారా! చక్కగా గడ్డిమేయండి. వర్ధిల్లండి. వీరు రసవతులు. దుగ్ధవతులు. సంతానవతులు. క్రిమిదోష రహితలు. రోగరహితలు. క్రూర జంతువులు హింసిచకుండునుగాక. (య 1వ ప్రపాఠము, 1.5)

పశువులారా! మీరు ఈ భూలోకమున ఉండండి. మా ఇంట ఉండండి. ఇచ్చోటనే ఆడండి. ఇచటి నుండి తొలగిపోకండి. నా కొరకు మీరు సంతాన పరంపరాభివృద్ధినొందండి. (య 5వ ప్ర. 6.3)

ధాతయు, ప్రజలకు, ధనములకు స్వామి యైనవాడు సమస్త విశ్వమును సృష్టించినాడు. అతనికి మేము ఘృతయుక్త హవిస్సులను అందించుచున్నాము. ఆ స్వామి యజమానికి సంతానము ప్రసాదించును గాత. (కృ.య 3వ కాం. 3వ ప్ర. 11.8)

యజమాని సంతానమునకు సామర్థ్యము కలిగించి, కాపాడుము.

(య 4వ ప్ర. 10లో 2వ పేరా)

ఈ యజమానుని యజ్ఞమునకు ప్రోత్సహించుము. (కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.2)

ఓ వేంకటేశ్వరా! నిన్ను ఆరాధించువారికి బాధలు కలుగకుండవలెను. కీర్తివంతులు కావలెను.(కృ.య 4వ కాం. 1వ ప్ర. 7.2)

మీ మనసునకు, హృదయమునకు జ్ఞానము కలుగు కార్యము చేయుచున్నాను. (అ 6వ కాండ 8వ అ. 1.2)

నీ మానసిక వ్యథలు తొలగును గాక. రాక్షస బాధ తొలగును గాక. అగ్ని రాక్షసులను హతమార్చును గాక. ఇతరులకు హాని కలిగించు వారిని నష్టపరచును గాక. (అ 7వ కాండ 10వ అ. 3.2(2)

మృత్యువు దయదలచును గాక. నిన్ను చేరకుండును గాక. (అ 8వ కాండ 1వ అ. 1.5)

బోధులు, ప్రతిబోధులు, స్వప్న రహితులు, నిద్రారహితులు గోపాయనులు, జాగరణశీలురు నిన్ను రక్షింతురు గాక. (బోధులు నిత్య జ్ఞానులు. ప్రతిబోధులు ప్రతివస్తు, ప్రతిక్షణ జ్ఞానులు)
(అ 8వ కాండ 1వ అ. 2.3)

నిన్ను పోషింతురు గాక. వారు నిన్ను రక్షింతురు గాక. వారికి నమస్సులతో స్వాహా. (అ 8వ కాండ 1వ అ. 2.4)

ఇతడు నీవాడగును. దయతలచుము. ఇతడు మృత్యువు నుండి ఉదయించును గాక. ఇతడు బాధలు లేనివాడై నేత్రములు మున్నగు సర్వాంగసంపన్నుడై, నూరేళ్లవాడై స్వయంశక్తితో జీవించును గాక. (అ 8వ కాండ 1వ అ. 3.8)

ఓషధులు నీకు శివములు అగును గాక. నిన్ను అధోపృథ్వి నుండి ఉత్తర పృథ్వికి ఉద్ధరించుచున్నాను. అచట నిన్ను ఆదిత్యులు, సూర్య చంద్రాదులు రక్షింతురు గాక.
(అ 8వ కాండ 1వ అ. 4.5)

నీ ధర్మపత్ని తల ఎత్తు కొనునట్లు చేయుము. (అ 11వ కాండ 1వ అ. 1.7)

దంపతులారా! ఇతరుల క్రోధము మిమ్ము చేరుకుండునుగాక. (అ 11వ కాండ 1వ అ. 3.2)

నీవు వ్యాధి రహితమగు దేవగృహమున ప్రవేశించుము. పతి ఇంట శుభములు, సుఖములు కలిగించును విరాజిల్లుము. (అ 14వ కాండ 1వ అ. 1.64)

# కృతజ్ఞతా... నీరాజనం ...

ఓ వేంకటేశ్వరా! మీరే గోవులను, అశ్వములను, ఓషధులను కలిగించినారు. వర్షము కలిగించినారు. ధనములు కలిగించినారు. మీకు కృతజ్ఞతలు. ఋ 103.6)

ఓ వేంకటేశ్వరా! నాకు గల బుద్ధి, మేధస్సు మీరు ప్రసాదించినదే. మీకు కృతజ్ఞతలు. (ఋ 109.1)

ఓ వేంకటేశ్వరా! మీ అనుగ్రహమున మాకు సంపదలు కలిగినవి. ఆనందము, దీప్తి కలిగించు అన్నము కలిగినది. గోవులను అశ్వములను కలిగి ఉన్నాము. సద్బుద్ధి కలిగి ఉందుము. మీకు కృతజ్ఞతలు. (ఋ 53.5)

ఓ వేంకటేశ్వరా! గోవులకై యుద్ధముచేయు యజమానిని రక్షింతురు. భూమి కొఱకు, పుత్రుల కొఱకు, ధనము కొఱకు పోరువారిని రక్షింతురు. యజమాని రథములను, అశ్వములను రక్షింతురు. మీ రక్షణకు... మా కృతజ్ఞతలు. (ఋ 112.22)

నేను వేంకటేశ్వరస్వామికి... ఆహుతులు అర్పించినాను. వాని వలన మా స్వామి రాక్షసాదులను జయించినాడు. వేంకటేశ్వరుని వల్లనే నేను సహితము విజేతను అయినాను. ఆయనకు కృతజ్ఞతలు. (కృ.య 6వ ప్ర. 4.2)

ఓ వేంకటేశ్వరా! మీ ఆశీస్సులతో... దయతో బిడ్డలు కలవాడను అగుచున్నాను. మీకు కృతజ్ఞతలు. (కృ.య 6వ ప్ర. 4.8)

అవరోధముల నుండి రక్షించువాడగు వేంకటేశ్వరా! మీకు నమస్కారాలు. కృతజ్ఞతలు. (కృ.య 6వ ప్ర. 12.16)

ఓ వేంకటేశ్వరా! ఇది అరిష్టములను అధిగమించిన యజ్ఞము. దీన్ని మీరు పరిసమాప్తి చేయించినారు. ఈ యజ్ఞమును స్వీకరించండి. మాకు ధనము ప్రసాదించండి. మీకు కృతజ్ఞతలు.

ఓ వేంకటేశ్వరా! పృథ్విలోని ఓషధులతో మాకు ఆయువు, ఆరోగ్యం కలిగిస్తున్నారు. మీకు కృతజ్ఞతలు. (అ 12వ కాండ 1వ అ. 1.2)

ఓ వేంకటేశ్వరా! పృథివి మీద సముద్రము, నదులు, జలములు, వ్యవసాయము, అన్నము కల్పించారు. ఈ పృథివి మీద సమస్త ప్రాణులతో కలిసి రసవత్పదార్థములతో జీవించే అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు. (అ 12వ కాండ 1వ అ. 1.3)

ఓ వేంకటేశ్వరా! మాకు గోవులు, అన్నము , ధనము, తేజస్సు ఇలా ఎన్నో ఇచ్చారు. మీకు కృతజ్ఞతలు. (అ 12వ కాండ 1వ అ. 1.4,5)

ఓ వేంకటేశ్వరా! మా జీవితంలో పరస్పర సహకారం అందిస్తున్న వడ్రంగులకు కృతజ్ఞతలతో కూడిన నమోవాకములు. రథములు చేయువారికి కృతజ్ఞతలతో కూడిన నమోవాకములు. కుమ్మరులకు కృతజ్ఞతలతో కూడిన నమోవాకములు. కమ్మరులకు కృతజ్ఞతలతో కూడిన నమోవాకములు. ఇలా ఎంతో మందికి పలు వృత్తుల్లో నైపుణ్యాన్ని, మేధను ఇచ్చి మాకు వారు తోడుగా... వారికి మేము తోడుగా వుండేలా చేసిన కృతజ్ఞతలతో కూడిన నమోవాకములు. (య 16.27)

ఓ వేంకటేశ్వరా! నీ అనుగ్రహమున మా పుత్ర పౌత్రాదులు వీరులు అగుచున్నారు. మీకు కృతజ్ఞతలు. (య 2వ ప్ర. 10.2)

ఓ వేంకటేశ్వరా! అన్యోన్య విరోధముల నుండి మమ్ము రక్షించుచున్నావు. మీకు కృతజ్ఞతలు. (య 2వ ప్ర. 10.6)

ఓ వేంకటేశ్వరా! హింసకుల నుండి మమ్ము రేయింబవళ్లు రక్షించు మీకు కృతజ్ఞతలు. (య 2వ ప్ర. 14.16)

ఓ వేంకటేశ్వరా! మేము మీ అనుగ్రహముతో బలము, క్షీరాదులు, శోభన శరీరము, శ్రద్ధగల మనసు గలవారలమైనాము. మీకు కృతజ్ఞతలు. (య 4వ ప్ర. 44.3)

ఓ వేంకటేశ్వరా! మంచి కర్మల యజమానులకు ఉన్నత స్థానములు కల్పించుచున్నావు. అందువలన వారు అశ్వవంతులు. పుత్రవంతులు, వీరవంతులు. గోమంతులు, ధనవంతులు అగుచున్నారు. మీకు కృతజ్ఞతలు. (య 4వ ప్ర. 46.2)

ఓ వేంకటేశ్వరా! మేము నిత్యము ఉదయము, సాయంకాలము మనస్ఫూర్తిగా నీకు నమస్కరించుచున్నాము. మిమ్ము అందుకొనుచున్నాము. మీకు కృతజ్ఞతలు. (య 5వ ప్ర. 6.5)

ఓ వేంకటేశ్వరా! నీవు నాకు స్వామివి. నేను నీ శరణు జొచ్చినాను. మీకు కృతజ్ఞతలు. (సా పూర్వార్చిక 1వ అ. 11.1)

# వేద మార్గంలో పరమాత్మ చెంతకు...

"వేదం" అంటే పవిత్ర విద్య
భారతీయులకు వేదం అంటే అపారమైన గౌరవం. అయితే వేదంలో ఏముందో చాలా మందికి తెలియదు.
వేదాలు నాలుగు. అవి. 1.ఋగ్వేదం, 2. యజుర్వేదం, 3. సామవేదం,4. అథర్వవేదం
1.ఋగ్వేదంలోని మంత్ర సంఖ్య 10,580
2. శుక్ల యజుర్వేదంలోని మంత్ర సంఖ్య 1,975
2. కృష్ణ యజుర్వేదంలోని మంత్ర సంఖ్య 2,198
3. సామవేద మంత్ర సంఖ్య 1,875
4. అథర్వ వేద మంత్ర సంఖ్య 5,977

## ఇంద్రుడైనా... వేంకటేశ్వరుడైనా ఒక్కరే... ఒక్కరే దైవం....

వేదంలో ప్రధానమైన దైవం ఇంద్రుడు.
ఆయన కాకుండా అగ్ని మొదలు ఎంతో మంది దేవీ, దేవతల స్తుతి, ప్రార్థనలు కనిపిస్తాయి.
ఇంద్రుడిని వర్ణించిన వేదమంత్రాలను అర్థం చేసుకున్న తరువాత ఇంద్రుడైనా... విష్ణువైన... శివుడైనా... బ్రహ్మ అయినా ఒకటే అని స్పష్టంగా అర్థమవుతుంది.

అథర్వవేదంలోని ఓ మంత్రం దీన్నే స్పష్టం చేస్తుంది.
**ఒక్క దేవుడినే ఇంద్రుడు, మిత్రుడు, వరుణుడు అనుచున్నారు. ఏకం సద్ విప్రా బహుధా వదని = ఒకే సత్యమును విద్వాంసులు బహుధా వచించుచున్నారు. (అ 9వ కాండ 5వ అ. 2.28)**

బైబిల్ పాత నిబంధనలో యెహోవాను... ఖురాన్‌లో అల్లాగా పేరు మార్చుచేసుకున్నారు.

హిందుమతంలో కూడా వైదిక మతానికి... తాత్విక మతానికి జరిగిన సౌద్ధాంతిక భిన్నత్వం... తరువాత పరిణామాల వల్ల వైదిక దేవుడిని... తాత్వికులు అవమానిస్తూ కథలు రాశారు.

తాత్వికుల దేవుడిని అవమానిస్తూ వైదికులు కథలు రాశారు.
ఆ క్రమంలో దేవుళ్లను రేపిస్టులను చేయటానికి వెనుకాడలేదు.
వేదంలోని దేవుళ్ల పోయి... కథల్లోంచి కొత్త దేవుళ్లు కూడా వచ్చారు. కథలను పక్కన పెట్టి సత్యాన్వేషణ చేయాల్సిన అవసరం వుంది.

ఆ వివరాలన్నీ ఇప్పటికే మనం అందించిన "బ్రహ్మోత్సవ ఉపనిషత్తు" గ్రంథంలో వుంది. చూడగలరు.

## వేదంలో ఏముంది?

పరమాత్మకు చేరువకావాలంటే... వేదం... ఏం చెప్పింది?
సత్యాన్వేషణలో ఈ ప్రశ్న కీలకం...
పరమాత్మతో అనుబంధం... నుంచి దైనందిన జీవితం వరకు వేదం ఏం చెప్పింది? ఎలా పరమాత్మతో అనుబంధం కల్పించుకోవాలి?
ఇది తెలుసుకోవటానికి...
నాలుగు వేదాలను సమగ్రంగా అధ్యయనం చేశాం.
ఇంగ్లీషు, తెలుగు వేద అనువాదాలను అనేక చదివాం.
వేదాన్ని ఇలా అందించాం.
ఇప్పుడు నెట్‌లో ఉచితంగా ఈ పుస్తకాన్ని అందుబాటులోకి తెచ్చాం. పుస్తక రూపంలో తెచ్చేపుడు సమగ్రమైన ముందుమాటతో తీసుకువస్తాం.

**- ఓం నమో వేంకటేశాయ**